# Thine is the Kingdom

**THE MESSAGE OF ORIGINAL CHRISTIANITY**

**పీటర్. జె. సౌత్‌గేట్**

*Peter. j. Southgate*

## రచయిత ముందుమాట

బైబిలు గ్రంథమంతటిలోనున్న సంపూర్ణ వర్తమానము ఈ పుస్తకమునందలి పేజీలు అన్నిటిలోను బలముగా వివరించి అందించుచున్నాము. దేవుని కుమారుడైన యేసు క్రీస్తును తిరిగి పంపి దేవుని రాజ్యమును స్థాపించుటనుగూర్చి బైబిలు చాటించుచున్న దేవుని ఉద్దేశ్యమును పఠనము చేసి ఇందు వివరించబడినది.

ఈ సందేశమును మనము బాగుగా అర్థము చేసుకొనుటకు శ్రద్ధకలిగిన వారమైనయెడల బైబిలు గ్రంథమును అర్థముచేసుకొనుటకు అది ఒప్పింపజేసి సత్యమును గ్రహించుటయందు నిర్దోషులనుగా చేస్తుంది. అందుచేత ఈ పుస్తకమునందు అనేక రెఫరెన్సులు ఇచ్చియున్నాను.

ఈ పుస్తక గ్రంథమందలి ఋజువులు బహు కొద్దిగాకనిపించి యున్నను మరియు ఇందలి సత్యమును గుర్తించుట బహు కష్టతరముగావున్నందున ఒకొక్క పేజీ జాగ్రత్తగా పరిశీలించాలి అని మా చదువరులను కోరుచున్నాను.

ఈ పుస్తకములోని రెఫరెన్సులు 400 సం॥లకు పూర్వము తర్జుమా చేయబడిన ఆంగ్ల "ఆథరైజ్డ్ ఇంగ్లీష్ బైబిలు" తర్జుమానుండి చూపించిన వచనములు మాత్రమే వాడబడినవి. గానా పరిశీలించకోరుచున్నాను. నాతో సహకరించిన అనేకమంది బైబిలు విద్యార్థుల సలహాలు మరియు వివరములకు నా వందనములు చెల్లిస్తున్నాను. వారిలో మార్టిన్ ఇవాన్స్, ఎరిక్ టామ్స్ మరియు జాన్‌యంగ్ ముఖ్యులు. ఏమైనా చిన్న తప్పులు దొర్లి ఉంటే అవి నా సొంత తప్పులుగానే భావిస్తున్నాను. రోయ్ మరియు జెనిటామ్స్‌లు ఈ పుస్తకమునందలి చిత్రములు వేయుటయందును, కెయిత్ గేయింజర్ ఇందలి మ్యాపులు వేయుటకును, నోరా హరత్ ఈ పుస్తకములోని విషయ సూచికను ఇచ్చుటకు సహకరించారు.

అందరికన్నా ఎక్కువగా వాక్కును అనుగ్రహించి మన పఠనముకొరకు భద్రపరచిన వానికి అత్యధిక వందనములు సమర్పించుచున్నాను. ఈ సత్యము లోకమంతా వ్యాపించి దేవుని దీవెనలు పొందెదరుగాక.

# ఆదిమ క్రైస్తవ్యముయొక్క వర్తమానము


ఆంగ్ల గ్రంథకర్త

పీటర్. జె. సౌత్‌గేట్

అనువాదము

సి.హెచ్. జాన్

సహాయకులు

యస్. లూథర్ బాబు

తెలుగు ఎడిటర్

సి.హెచ్. జాన్


# *Thine is the Kingdom*

***THE MESSAGE OF ORIGINAL CHRISTIANITY***


Author: Peter, J. Sougthgate
Light Bible Publications
Christadelphians, ENGLAND.

Translated into Telugu by. Ch. John
Assisted by S. Luther Babu



All rights reserved:



First Telugu Edition - March 1999

విషయ సూచిక


1. బైబిలునందు రాజ్యము
(క్రీస్తు బోధనయొక్క సారాంశము. దేవుని రాజ్యము మరియు మానవుల రాజ్యము)

2. దేవుని రాజ్యము భూమిమీదే
(భూమియొక్క భవిష్యత్తునుగూర్చి బైబిలు తెలియజేయుచున్నది).

3. విశ్వవ్యాప్తమైన రాజ్యము
(దేవుడు శక్తిమంతుడు, జ్ఞానవంతుడు, నీతిమంతుడు)

4. దేవుని రాజ్యముయొక్క ప్రామాణిక గ్రంథము
(బైబిలును మనము విశ్వసించగలుగుచున్నామా?)

5. రాజ్యమును సిద్ధపరచుట
(అబ్రాహాము మరియు అతని సంతతికివ్వబడిన వాగ్దానము)

6. రాజ్య పరిపాలన
(దావీదు కుమారుడు యెరూషలేములో పరిపాలించుట)

7. రాజ్యమునుగూర్చి బోధింపబడెను
(యేసు మరియు అపొస్తులులయొక్క వర్తమానము

8. రాజ్యమునుగూర్చి వ్రాయబడలేదు
(రాజ్యమును గూర్చిన భావము ఏలాగు మార్చబడింది?

9. దేవుని రాజ్యము సేధ్యపరచబడెను
(యేసు ద్వారా పాపక్షమాపణ కలిగెను)

10. మొదట మీరు దేవుని రాజ్యమును వెదకుడి
(క్రైస్తవుని జీవముయొక్క మార్గము)

11. వచ్చుచున్న రాజు
(భూమి మీదికి క్రీస్తు రాకడకు గురుతులు)

12. దేవుని రాజ్యము ఏర్పాటు
(తిరిగి వచ్చిన తదుపరి యేసు చేయు కార్యము)

13. సంపూర్ణ రాజ్యము
(దేవుని ఉద్దేశ్యము పూర్తియాయెను)

అనుబంధము

# 1వ అధ్యాయము

# బైబిలుయొక్క రాజ్యము

సుమారు రెండువేల సంవత్సరములకు పూర్వము యేసు ఈ లోకమున జీవించిన కాలములో **"దేవుని రాజ్యము"**గూర్చిన బోధయే ఆయన ముఖ్యోద్దేశముగా బోధించెననుటలో సందేహము లేదు. ఈ అంశముపై ఆయన చేసిన బోధయొక్క అసలు భావముగూర్చి చెప్పుటకే ఈ పుస్తక రచన ప్రయత్నమైనది. దీని మూలముగా **"దేవుని రాజ్యమును"**గూర్చి ఇందు వ్రాయబడిన ఆ విధముగా యోచించి అంగీకరించిన క్రైస్తవుని జీవితమును సరియైన కేంద్రస్థానమున ఉంచునట్లు చేస్తుంది.

దేవుడున్నాడని విశ్వసించుచూ, ఈ లోకమున ఏమి జరుగుచున్నదో తెలిసికొనలేక ఆయన క్రియలలో వారు ఏవిధముగా పాలిభాగస్తులుకావలెనో తెలియనివారినిమిత్తమే ఈ గ్రంథమును వ్రాయుచున్నాను.

ఆలాగే **"దేవుని రాజ్యమును"** గూర్చి పలువిధములైన అభిప్రాయములు గలిగియున్న అవిశ్వాసులుకూడా దీనిని చదివినప్పుడు – సర్వశక్తిమంతుడును అధికజ్ఞాన సంపన్నుడునగు దేవునికి ఉనికిగలదనుటకును ఈ భూమిగూర్చియు, మానవునిగూర్చియు ఆయనకుగల సంకల్పము ఏవిధముగా సంపూర్ణమగుటకై సమీపించుచున్నదో గ్రహించుటకు తగిన సాక్ష్యాధారములు వారికి లభించగలవని, తద్వారా వారు క్రైస్తవ సందేశమును మరల ఆలోచించగలరని ఆశించుచున్నాను.

## దేవుని రాజ్యమునుగూర్చి యేసు ఏమి చెప్పినాడు?

ప్రార్థించుట నేర్పుమని ఒక సందర్భములో శిష్యులు యేసు క్రీస్తును అడిగినప్పుడు యేసు నేడు అధికముగా వాడబడుచున్న "పరలోక ప్రార్థనను" (ప్రభువు ప్రార్థనను) వారికి అనుగ్రహించినాడు. ఆ కొద్ది మాటలలోనే ఆయన దేవుని రాజ్యమునుగూర్చి రెండు సందర్భములలో పలికినాడు. మొదటిగా "నీ రాజ్యము వచ్చుగాక" అని ప్రార్థించుమన్నాడు. ప్రార్థన చివరిలో "రాజ్యము... నీవైయున్నవి, ఆమేన్" (మత్తయి 6:9-13) అని చెప్పబడినది.

యేసు ఈ మాటను అనేక మారులు వాడియున్నట్లు సువార్తలలో చూచెదము గనుక దేవుని రాజ్యము నిశ్చయమని సాధారణముగా చదువు వారందరికి తెలియును. క్రీస్తు బోధలోని ముఖ్యోద్దేశము ఈ రాజ్యమునుగూర్చిన సమాచారమందించుటయేయని మనము కనుగొందుము. జనసమూహము ఒకచోట తమ్మును విడచి ఎక్కడకు పోవద్దని అడిగినప్పుడు యేసు వారిని గద్దించి ఈ విధముగా జవాబిచ్చినాడు.

**"నేనితర పట్టణములలోను దేవుని రాజ్యసువార్తను ప్రకటింపవలెను; ఇందునిమిత్తమే నేను పంపబడితిని"** అని చెప్పినాడు. (లూకా 4:43).

మనము బైబిలును నిశితముగా పరిశీలించినప్పుడు దేవుని రాజ్యమునుగూర్చి కేవలము సువార్తలలో సుమారు వంద మారులు, మిగిలిన క్రొత్త నిబంధనలో ముప్పది మారులు ఉదహరించబడినట్లు చూచెదము.

## దేవుని రాజ్యమునుగూర్చిన బైబిలు వాక్యములు

ఈ పుస్తకముయొక్క ఉద్దేశ్యమునుగూర్చి వివరముగా తెలిసికొనుటకు ముందుగా దేవుని రాజ్యముతో బైబిలు ఏ విధముగా ఏకీభవించి చెప్పుచున్నదో దానిని పొందుపరచితిని. "దేవుని రాజ్యము" మాటకు ఈ క్రింది వివరములు కొన్ని భావములను తెలియపరచగలవు:

1. దేవుని రాజ్యము – అనగా అది "శుభవార్త" అని అర్థము – సువార్తయొక్క అర్థమిదియే: ***"యేసు వారి సమాజమందిరములో బోధించుచు, (దేవుని) రాజ్యమునుగూర్చిన సువార్తను ప్రకటించుచు... గలిలయయందంతట సంచరించెను"*** (మత్తయి 4:23)

2. క్రీస్తు కాలములో దేవుని రాజ్యము భవిష్యత్తులో సంభవించనైయున్నది: ***"వారు ఈ మాటలు వినుచుండగా తాను యెరూషలేమునకు సమీపమున ఉండుటవలనను, దేవుని రాజ్యము వెంటనే అగుపడునని వారు తలంచుటవలనను,..."*** (లూకా 19:11).

3. దేవుని రాజ్యమువచ్చుటకు ముందు, అది సమీపించియున్నదని తెలియజేయు కొన్ని సూచనలు కనిపించును:

**"ఈ సంగతులు జరుగుట చూచినప్పుడు దేవుని రాజ్యము సమీపమాయెనని తెలిసికొనుడి"** (లూకా 21:31).

4. రాజ్యము వచ్చినప్పుడు కొందరు అందు ప్రవేశింపగా మరికొందరు విస్మరించబడుదురు:

**"అబ్రాహామును, ఇస్సాకును, యాకోబులును, సకల ప్రవక్తలును దేవుని రాజ్యములో ఉండుటయు, మీరు వెలుపలికి త్రోయబడుటయు మీరు చూచునప్పుడు మీరు ఏడ్చుచు పండ్లు కొరుకుదురు. మరియు జనులు తూర్పునుండియు, పడమటినుండియు,ఉత్తరమునుండియు, దక్షిణమునుండియు వచ్చి దేవుని రాజ్యమందు కూర్చుందురు".** (లూకా 13:28,29).

**"...అనేక శ్రమలననుభవించి మనము దేవుని రాజ్యములో ప్రవేశింపవలెననియు వారిని హెచ్చరించిరి"** (అపో.కా. 24:22).

**"శరీర కార్యములు స్పష్టమైయున్నవి... యిట్టి వాటిని చేయువారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరని మీతో స్పష్టముగా చెప్పుచున్నాను"** (గలతీ 5:19-20). **"నా తండ్రి రాజ్యములో మీతో కూడ నేను ఈ ద్రాక్షారసము క్రొత్తదిగా త్రాగు దినమువరకు, ఇకను దాని త్రాగనని మీతో చెప్పుచున్నాననెను"** (మత్తయి 26:29).

5. ఈ రాజ్యములో ప్రవేశించువారు ఒక విధమైన మార్పుజెందవలసియున్నది.

**"సహోదరులారా నేను చెప్పునదేమనగా రక్తమాంసములు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొననేరవు"** (1కొరింథీ.15:50).

**"ఒకడు నీటిమూలముగాను, ఆత్మమూలముగాను జన్మించితేనేగాని దేవుని రాజ్యములో ప్రవేశింపలేడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను"** (యోహాను 3:5).

6. మొట్టమొదటిగా దేవుని రాజ్యమును వెదకవలెనని యేసు తన శిష్యులకు సలహా యిచ్చినాడు: **"కాబట్టి మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి...."** (మత్తయి 6:33).

## క్రైస్తవ విశ్వాసముయొక్క పునాది

యిట్టి వాక్యములు క్రొత్త నిబంధనలోను, క్రీస్తుయొక్క ప్రామాణిక గ్రంథమైన పాత నిబంధనలోను తరచుగా కనబడుచున్నందున, నేడు సంఘాలలో దేవుని రాజ్యమునుగూర్చిన బోధ ముఖ్యముగా ఉండవలెనని, దీనిద్వారా సంఘ సభ్యులు దీని ప్రాముఖ్యము నెరిగి, దేవుని రాజ్యమునుగూర్చిన కొంత అవగాహనను కలిగియుందురని భావించుచున్నాను. అయినను క్రైస్తవులమనుకొను వారిలో అధికులు వ్యక్తిగతముగా దేవుని రాజ్యమును చూపించుట కష్టమని చెప్పుచు దాని అర్థమును గ్రహించలేకున్నారు. అనుదిన ప్రార్థనలో "నీ రాజ్యము వచ్చుగాక" అని ప్రార్థించుచున్నను, దాని అర్థమును వారెరుగకున్నారు. ఇది చాలా విచారించదగిన విషయము.

దేవుని రాజ్యము మీలోనేవున్నదని యేసు చెప్పినందున దేవుని రాజ్యమనగా *"విశ్వాసి హృదయమందలి ఒక కృపాసామ్రాజ్యమని"* కొందరు చెప్పుదురు. *"సంఘమే ఈ లోకములో దేవుని రాజ్యమనియు,"* ప్రజలందరు క్రైస్తవులయినప్పుడు దేవుని రాజ్యము వచ్చునని మరికొందరు చెప్పుచున్నారు. పరలోకమే దేవుని రాజ్యమని మరికొందరు చెప్పవచ్చును. ఆయన అచ్చట నివసించుచు, పరిపాలించుచున్నాడని, విశ్వాసులు మరణించి అక్కడికే వెళ్ళెదరని మరికొందరి వాదన. కాని ఈ వాదనలన్నీ క్రీస్తు బోధకు ఏకీభవించుచున్నవా? పైవాటిని బైబిలు ప్రవచనములుగాని క్రీస్తు బోధలు గాని ఏ మాత్రము ఏకీభవించుటలేదు అని ఖండితముగా చెప్పవచ్చును.

బైబిలులో **"దేవుని రాజ్యమును"** మాటకు సరిపడునట్టుగా వేరొకమాటను ప్రయోగించిచూడుము. ఇది అతి సున్నితమైన పరిశీలన. ఉదాహరణగా పైన వ్రాయబడిన 6 అంశములలోని బైబిలు వచనములందు "దేవుని రాజ్యము"నకు బదులుగా

“**హృదయమందలి కృపారాజ్యము**” అని చదివి చూచిన సరియైన అర్థము స్ఫురించునా? “**సంఘము**” - “**పరలోకము**” - అనే మాటలు కూడా పెట్టి చదువుము సరియైన భావము రానియెడల ఈ ఉద్దేశ్యములన్నియు వ్యర్థమే.

ఈ పై అభ్యాసమునుబట్టి - బైబిలులో మనము సర్వసాధారణముగా చూచు ఈ పరలోక రాజ్యమను పదమునకు ఉత్కృష్ట భావమున్నదని తెలియును. బైబిలు వాక్యములకు సరిపడునట్లు దీని భావము ప్రాముఖ్యము, ఒక అసాధారణమైనదని భావించరాదు. క్రైస్తవ్యానికి అతి ముఖ్యాంశమైన దేవుని రాజ్యమును ఐక్యపరచునట్టి ఒక భావమున్నది. అనగా ఈ భూమి, మానవాళి విషయములో దేవునియొక్క పరిపూర్ణ సంకల్పమును వర్ణించుటకే “**దేవుని రాజ్యము**” అను మాట ప్రయోగింపబడినది.

## లౌకిక రాజ్యము

పూర్వకాలపు రాజ్యమును ఈ దినములలో సులువుగా మర్చిపోగలము. బైబిలునందు వ్రాయబడిన రాజ్యముయొక్క అనుదిన నడిపింపు అనుభవమునుబట్టి “రాజ్యమనగా నేమిటో” వర్ణించవచ్చు. దీనినిబట్టి రాజ్యమునకు ఒక విస్తీర్ణతగల స్థలము, ఒక రాజు, పరిపాలింపబడు ప్రజలు, ప్రభుత్వము చేయుటకైన్యాయవిధులు అను ఈ నాలుగు ముఖ్య విషయములు (రాజ్యమునకు) ముఖ్యము.

పాత నిబంధనలో దావీదు, సొలొమోను మొదలగు వారిచే పరిపాలించబడిన ఇశ్రాయేలు రాజ్యమీలాటిదే. మరియు ఇశ్రాయేలు రాజ్యము మాదిరిగానే దేవుని రాజ్యమును కూడా గౌరవించెదమని యేసు పునరుత్థానానంతరము యేసు శిష్యులు ప్రకటించిరి. యేసు తన పునరుత్థానము - ఆరోహణమునకు మధ్యగల స్వల్ప వ్యవధిలో అపొస్తలులైన తన శిష్యులకు దేవుని రాజ్య విషయములనుగూర్చి బోధించినట్టు అపొ.కా. 1:3లో చూడగలము. ఈ సందేశముయొక్క ప్రాముఖ్యతను గుర్తించుము. యేసు ఈ భూమిపై జీవించిన చివరి ఘడియలలో దేవుని రాజ్యమునుగూర్చి బోధించినాడు. శిష్యులు భౌతిక రాజ్యమునుగూర్చి కనిపెట్టి - “**ప్రభువా, యీ కాలమందు ఇశ్రాయేలునకు రాజ్యమును మరల అనుగ్రహించెదవా**” (అపొ.కా. 1:6) అని అడిగిరి.

ఇట్టిదే దేవుని రాజ్యమని బైబిలు ప్రోత్సహించుచున్నదా?

## మానవ రాజ్యము మరియు దేవుని రాజ్యము

పూర్వమునుండి కాలము గడచినకొలది జనులు గుంపులుగా యేర్పడి, ఆ గుంపులకు ఒక్కొక్కరిని అధికారులుగా యేర్పరచుకొనినారు. ఈ విధముగా మానవులను మానవుడే పరిపాలించినాడు. పూర్వకాలమున గిరిజనులకు  ఆది నాయకులుండెడివారు, నేడు ఆధునిక కాలములో కూడా అధిక శక్తిగల్గిన అధ్యక్షుని ఎన్నుకొనుచున్నారు. మానవుడు తానేర్పరచుకొనిన సంఘము, సంస్థను ఆధీనముచేయుట అను విధానమును అనగా ప్రభుత్వ విధానమును బైబిలులో “మానవ రాజ్యము” అని పిలువబడినది. నేడు ఈ రాజ్యము ఈ లోకమందలి వివిధ రాజకీయ పద్ధతులననుసరించి అనేక రాజ్యములుగా (జనాంగములు) కనుపించుచున్నవి. ఈ “మానవ రాజ్యము”లో మానవ ఉద్దేశ్యములు అనుసరించబడుచు, మానవ చిత్తము అమలుచేయబడుచున్నది.

కాని ఈ మానవ రాజ్యము రహస్యమందున్న దేవుని  ఆధీనమందున్నదని బహుకొద్ది మంది గుర్తించియున్నారు. “**సర్వోన్నతుడగు దేవుడు మానవుల రాజ్యముపైన అధికారియైయుండి, తానెవనికి దానిననుగ్రహింప నిశ్చయించునో వానికి అనుగ్రహించునని నీవు తెలిసికొనువరకు...**” (దాని. 4:32). తెరవెనుక వుండి దేవుడు మానవులను పరిపాలన చేయుటలో దేవుని ఉద్దేశ్యమున్నది. అదేమనగా ఒకానొక దినమున ఆయన బాహాటముగా వచ్చి ఈ మానవుల రాజ్యములను తానే పరిపాలన చేయునని రూఢియగుచున్నది. వేరొక విధముగా చెప్పవలెననిన, మానవుల రాజ్యము దేవుని రాజ్యమునకు తావిచ్చునని భావము.

## బహు లోహప్రతిమ

నెబుకద్నెజరునుగూర్చిన నీవు ఎప్పుడైనా వింటివా? ఒకే మనుష్యుడు యీ

లోకమంతటిని ఒకే రాజ్యముగా అధికారము కలిగి, మానవుల రాజ్యపరిపాలనకు నిబంధనలను సిద్ధపరచుకొనినవాడు ఈ నెబుకద్నెజరే. ఇతడు క్రీ.పూ. 600 సం॥ల కాలములో నూతన బబులోనును పరిపాలించిన రాజే. యితని సెనిక మరియు వైజ్ఞానిక పాటవములనుబట్టి గొప్ప సామ్రాజ్యము యేర్పడినది. యిట్టి సుందర సామ్రాజ్యము ప్రపంచములో ఎన్నడూ యేర్పడలేదు. బబులోను సామ్రాజ్యమనగా నిదియే, ఈ సామ్రాజ్యమునకు ముఖ్య పట్టణము బబులోను. యిది యూఫ్రటీసు నది ఒడ్డున గలదు. ఇచ్చటినుండి ఈ రాజ్యము వృత్తాకారములో అరేబియా ఎడారి దక్షిణ భాగమువరకు విస్తరించియున్నది. ఆ కాలమందలి వివిధ రాజ్యములను నేడు ఇరాక్, టర్కీ, సిరియా, లెబనోను, జోర్డాను, ఇశ్రాయేలు మరియు ఐగుప్తు, ఇరాన్ దేశములలో కొంత భాగములుగా పిలువబడుచున్నవి.

ఈ దేశమును నెబుకద్నెజరను రాజు తన చిత్తమును బలవంతముగా ప్రజలపై రుద్ది, బలవంతమైన సెనిక పాటవములతో నిరంకుశముగా పరిపాలించినాడు. యితను బబులోనును పూర్తిగా పునర్నిర్మించినాడు బబులోను దేవాలయాలను, రాజనగరులను, యితర నివాస స్థలములను పునర్నిర్మించి పట్టణముచుట్టు బలమైన ప్రాకారములను నియమించినాడు. **"ఈ మహా విశాలపట్టణము నా బలాధికారమునను నా ప్రభావఘనతను కనపరచుటకై నా రాజధాని నగరముగా నేను కట్టించినది కాదా అని తనలో తాననుకొనెను"** అని ఈ నెబుకద్నెజరునుగూర్చి బైబిలు వర్ణించినది (దాని. 4:30). నేటి కాలమందున్న మానవుల రాజ్యమునకు యితడు మాదిరిగానున్నాడు.

కాని దేవుని రాజ్యమునకు పైచెప్పబడిన మానవ రాజ్యములకు పోలిక యేమిటి? అదియు చూచెదము. తాను చనిపోయిన తరువాత తన రాజ్యము యేమికానున్నదని రాజైన నెబుకద్నెజరు పడక మీద పరుండి యోచించుచు నిద్రించినాడు, ఆ రాత్రి యందే రాబోవు 2500 సం॥ల కాలములో జరుగనున్న విషయాలను దేవుడతనికి ఒక కలరూపములో చూపించినాడు. ఈ విషయము దానియేలు గ్రంథము రెండవ అధ్యాయములో వ్రాయబడినది. ఆ కలలో నెబుకద్నెజరు గొప్ప ప్రకాశమానమైన ప్రతిమను (విగ్రహము) చూచినాడు. అది ఒక అసాధారణ ప్రతిమ, దాని అవయవములు వివిధ లోహములతో నిర్మించబడినవి ఆ ప్రతిమలోని లోహములు ఈ విధముగా అమర్చబడినవి.

శిరస్సు - మేలిమి బంగారము

రొమ్ము, భుజములు - వెండి

ఉదరము, తొడలు - ఇత్తడి

మోకాళ్ళు - ఇనుము

పాదములు - ఇనుమును, మట్టియు కలిసిన పాదములు

ఈ విచిత్ర ప్రతిమను కలలో చూచి, నెబుకద్నెజరు కలతజెంది, తన యొద్ద బందీగావున్న యూదా ప్రవక్తయగు దానియేలును - ఈ కల భావము చెప్పవలెనని ప్రాదేయపడినాడు.

## నలుగురు రాజుల క్రమము

ఈ రాజ్యమును యేలబోవు నలుగురు రాజులకు ఈ ప్రతిమ సాదృశ్యముగానున్నదని దానియేలు దేవుని నడిపింపునుబట్టి చెప్పగలిగినాడు. ఈ ప్రతిమయొక్క బంగారు శిరస్సు రాజైన నెబుకద్నెజరును బబులోను రాజ్యమును సూచించుచున్నది.

**"తామే ఆ బంగారు శిరస్సు"** (దాని. 2:38)

బబులోను రాజ్యము గతించిన తరువాత మరియొక మూడు రాజ్యములు యేలుబడిచేయును. ఆ మూడు రాజ్యములకు ప్రతిమలోని మిగిలిన మూడు లోహములు సాదృశ్యముగానున్నవి. **"తాము చనిపోయిన తరువాత తమరి రాజ్యముకంటె తక్కువైన రాజ్యమొకటి లేచును, అటుతరువాత లోకమంత యేలునట్టి మూడవ రాజ్యమొకటి లేచును. అది యిత్తడివంటిదగును. పిమ్మట నాలుగవ రాజ్యమొకటి లేచును. అది ఇనుమువలె బలముగా ఉండును"** (దానియేలు 2:39-40).

ఈ ప్రవచనము పూర్తి సత్యమని చరిత్ర చూపించినది. బబులోను సామ్రాజ్యము క్రీ.పూ. 540లో పారశీకుల వశమయినది. ఇది ప్రతిమయొక్క రొమ్ము భుజములయొక్క వెండిని సూచించుచున్నది. మరియు 210 సం॥ల తరువాత గ్రీకులు ఈ పారశీకులనోడించి,

ఈ మానవ రాజ్యమును స్వాధీనపరచుకొనిరి. గ్రీకు సామ్రాజ్యము చాలా విస్తీర్ణమైనది. ఇది భారత దేశ సరిహద్దులవరకు విస్తరించినది. దానియేలు చెప్పినట్టుగా ఈ లోకమంత పరిపాలించవలసినదే, అనగా ఆ కాలమున జనములు విస్తరించిన భూభాగమని అర్థము. కంచు లేక యిత్తడి అనునది గ్రీకు సైన్యమునకు గురుతు. గ్రీకులు "ఇత్తడి పూయబడిన వారని" ప్రతీతి.

ఆ తదుపరి చరిత్రలో రోమీయులున్నారు. వీరు గ్రీకులనుండి సామ్రాజ్యమును స్వాధీనపరచుకొని రాజ్యముచేసిరి. రోమీయులకు సాదృశ్యముగా గెక్కొనబడిన లోహము కూడా చాల తగినట్టిది. ఇనుమువలె గట్టిది – అనేది సామెత. రోమా సైన్యముకూడా అతి శక్తివంతమైనట్టిది. ఈ లోకమున అందరికన్నా బలమైన సైన్యము రోమా సైన్యము.
ఆ ప్రతిమలోవున్న లోహముల సమ్మేళనము ఈ క్రింది విధముగాయున్నది:

| | | |
|---|---|---|
| శిరస్సు | మేలిమి బంగారము | |
| | బబులోను సామ్రాజ్యము | క్రీ.పూ. 610-540 |
| రొమ్ము, భుజములు | వెండి – పారశీకుల రాజ్యము | " 540-330 |
| ఉదరము, తొడలు | ఇత్తడి – గ్రీకు సామ్రాజ్యము | " 330-190 |
| మోకాళ్లు | ఇనుము – రోమా సామ్రాజ్యము | " 190 – క్రీ.శ. 475 |

(పైన వ్రాయబడిన సంవత్సరములు సుమారుగా వ్రాయబడినవి)

## ఐదవ సామ్రాజ్యము లేదు

క్రీ.శ. 5వ శతాబ్దమువరకు రోమా సామ్రాజ్యము ఏలుబడిలోయున్నది. అయితే దానిముందు రాజులవలె ఈ సామ్రాజ్యమును ఐదవ రాజెవ్వరూ జయించలేదు. ఉత్తర రాజులైన గాట్స్ (Goths), హూణుల (Huns) దండయాత్రల మూలముగా రోమా సామ్రాజ్యము క్రమ క్రమముగా క్షీణించినది. ఇట్లు ప్రపంచమును ఏలు ఐదవ రాజు రాడు – అని దానియేలు 1000 సం॥లకు ముందుగానే వ్రాసినాడు. ప్రతిమయొక్క పాదములు ఇనుము, మట్టితో కలిపిచేయబడినవి. దీనిని దానియేలు ఏ విధముగా చెప్పెనో చూచెదము.

**“పాదములును, వ్రేళ్లను కొంతమట్టునకు కుమ్మరి మట్టిదిగాను, కొంత మట్టునకు ఇనుపదిగానున్నట్టు తమరికి కనబడెను గనుక ఆ రాజ్యములో భేదములుండును. అయితే ఇనుము బురదతో కలిసియున్నట్టు కనబడెను గనుక ఆ రాజ్యములో ఆలాగుననుండును. ఆ రాజ్యము ఇనుమువంటి బలముగలదైయుండును. పాదముల వ్రేళ్లు కొంతమట్టునకు ఇనుపవిగాను కొంతమట్టునకు మట్టివిగాను ఉన్నట్లు ఆ రాజ్యము ఒక విషయములో బలముగాను, ఒక విషయములో నీరసముగాను ఉండును.”** (దాని. 2:41-42).

ఇది పూర్తి సత్యమని ఋజువుచేయబడినది. రోమా సామ్రాజ్యము ముగియుటకు ముందుగా ఈ భూమిపై ఏ సామ్రాజ్యము అంత పూర్తి అధికారముగల బలమైన సామ్రాజ్యము మరొకటి లేదు. ఈ విధముగా బలప్రదర్శనకు చాలామంది రాజులు ప్రయత్నించారు. గాని సాధ్యపడలేదు. ఆ యినుము, మట్టి కలువదు అదేవిధంగా బలమైన, బలహీనమైన రెండు రాజ్యములు ఐక్యముకాలేవు, ఈ పాదములు నేటి లోక రాజ్యములను సూచించుచున్నవి. నేటి కాలములోకూడా రాజ్యములు ఈ విధంగానేవున్నవి. నేడు ఈ లోకమునంతటిని పరిపాలన చేయగలమని ఏ ఒక్క సామ్రాజ్యము తలంచినా అది వట్టి విధియేయగును.

## ముందుగానే చెప్పబడిన చరిత్ర

నెబుకద్నెజరునకు దేవుడనుగ్రహించిన స్వప్నము మానవాళికి చాలా ప్రాముఖ్యమైన ప్రకటన. రాజు కోరికలు తీర్చుట దాని ముఖ్యోద్దేశము కాదు గాని ప్రపంచ సంఘటనలన్నియు దేవుని ఆధీనమందున్నట్లు భావితరాల వారికి తెలియజెప్పుటయే ఈ కలయొక్క ముఖ్యోద్దేశము. అదియుగాక మానవ రాజ్యములో మానవుడే ఉత్కృష్టుడు. అతడు పరలోక రాజు ఆధీనములో ఈ లోక రాజ్యమును ఏలగలడు.

ఈ 2500 సం॥ల ప్రపంచ చరిత్ర అనగా పూర్తివివరములతో కూడిన ఈ ప్రవచనము లేక భవిష్యత్ వాణి ఒక సామాన్య మానవునిద్వారా వ్రాయబడగలదా? ఈ విచిత్రమైన సత్యము ఒక ఊహాచిత్రమా? లేక ఎవరినైనా తృప్తిపరచుటకైన మాటలా! దానియేలు చెప్పిన యీ క్రిందిమాటలను అంగీకరించుటయా, లేక ఆ కారణముగా వాటిని తిరస్కరించుటయా?

**"అయితే మర్మములను బయలుపరచగల దేవుడొకడు పరలోకమందున్నాడు"** (దానియేలు 2:28).

**"ఆ రాజుల కాలములో పరలోకమందున్న దేవుడు ఒక రాజ్యమును స్థాపించును. దానికెన్నటికిని నాశనము కలుగదు. ఆ రాజ్యము దాని పొందినవారికేగాక మరెవరికి చెందదు. అది ముందు చెప్పిన రాజ్యములన్నిటిని పగులగొట్టి నిర్మూలముచేయును గాని అది యుగయుగములవరకు నిలుచును"** (దాని. 2:44).

పై వాక్యములు బైబిలునందంతటిలో ప్రస్ఫుటముగావ్రాయబడినవే. దేవుని వాక్యమునుగూర్చిన విషయములన్నియు యిందు వ్రాయబడినవి. దీనినిగూర్చి యింకనూ చర్చించెదము.

### "ఆ రాజుల కాలములో"

ఎవరీ రాజులు? ఇనుము, మట్టితోచేయబడిన ఆ ప్రతిమయొక్క పాదములను తుత్తునియలుగా చేయబడినది. రోమా రాజ్యపతనము తరువాత ప్రస్తుత ప్రపంచ స్థితికి యిది సాదృశ్యముగానున్నది. గత 1500 సం॥లనుండి ఈ రాజ్య పరిస్థితి యిట్లేయున్నది. చేతి సహాయములేకుండ తీయబడిన రాయి ఆ ప్రతిమను పడగొట్టినది. అనగా ఇప్పుడు మనము జీవించుచున్న కాలమే ప్రతిమను పడగొట్టిన కాలమును సూచించుచున్నది.

### "పరలోకమందున్న దేవుడు ఒక రాజ్యమును స్థాపించును"

త్వరలో కూలిపోనున్న రాజ్యములు ఈ భూమిమీద ఉన్నవి. ఇదే విధముగా వెంటనే దేవుని రాజ్యముకూడా ఈ భూమిపైకి రానైయున్నది. అనగా దేవుని రాజ్యము అలంకరించుకొనియున్న మానవ రాజ్యమునకేమాత్రమును తక్కువది కాదు. ఆ రాయియే – "దేవుని రాజ్యము". ఈ భూలోకమును (అనగా పరలోకమును కాదు) నింపునంతగా ఆ రాయి పెరిగినది.

### "ఆ రాయి రాజ్యములన్నిటిని పగులగొట్టి, నిర్మూలము చేయును"

ఆ కాలమున బబులోను, పారశీకులు, గ్రీకులు, రోమా రాజ్యములు మరియు యితర ప్రపంచ రాజ్యపాలనలు పూర్తిగా నాశనమగును. ఇట్టి మానవ రాజ్యమునుండి నెమ్మదిగా దేవుని రాజ్యమునకు మార్పుజెందుననుటకెట్టి ఆస్కారము లేదు. ఆ మార్పు అకస్మాత్తుగా జరుగునట్టిది. ఈ లోక రాజులకు ఈ భూమిపైస్థానముండదు.

### అది మరెవరికిని చెందదు!!

బబులోనును పారశీకులు జయించి, దాని శోభనంతటిని అనుభవించారు. కొంతకాలానికి పారశీకులను గ్రీకులు జయించి దాని ఆస్తులనన్నిటిని పొందగలిగారు. ఇదే విధంగా రోమీయులు గ్రీకులను జయించారు. అయితే దేవుని రాజ్యవిధానము వేరు. అది ఒక సారి స్థాపించబడి యుగయుగములకు యిక నశించదు, వేరొక రాజునకు అది లొంగదు. చివరిగా అది యుగ యుగములు నిలుచునని వ్రాయబడినది. అనగా దానికి నాశనము లేదని భావము.

## రాయి గుర్తింపు

మానవ రాజ్యమును నాశనముచేయుటకు చేతి సహాయము లేకుండ తీయబడిన ఒక రాయి ఏర్పరచబడినట్టు ప్రవచనమున్నది. యితర లేఖనములు చూచినప్పుడు యీ రాయి యేసునుగూర్చి మాత్రమే చెప్పబడినట్టు చూడగలము. ఒక సందర్భములో యేసు కూడా ఈ నెబుకద్నెజరు కలను జ్ఞప్తికి తెచ్చుకొని తనను ఒక రాయిగా పోల్చుకొని చెప్పినాడు. అది పడినవాడు నలుగునని చెప్పినాడు.

**"మరియు ఈ రాతిమీద పడువాడు తునకలైపోవును. గాని అది ఎవనిమీద పడునో వానిని నలి చేయుననెను"** (మత్త. 22:43,44).

యేసు కన్యగర్భమున జన్మించినాడు. అయినను కన్య మరియ పరిశుద్ధాత్మవలన గర్భము ధరించినది, ఆయనకు మానవ తల్లియున్నది గాని మానవ తండ్రి లేడు. ఈ కారణమువలననే చేతిసహాయము లేకుండ తీయబడిన రాయి యేసు క్రీస్తనిచెప్పగలము.

వివిధ లోహములు మిళితమైన ప్రతిమను ధ్వంసము చేయుట ఆ రాయియొక్క పనియైయున్నది. ఈ లోకమందంతట దేవుని రాజ్యమును స్థాపించుట యేసుయొక్క పని. గనుక ఆయన బోధించిన రాజ్యము దానియేలు చేత అంతకుముందు కాలమున ప్రవచించబడిన దేవుని రాజ్యమునకు పోలికగాయున్నది.

## సారాంశము

బైబిలులో మనము కనుగొను దేవుని రాజ్యముయొక్క ప్రాథమిక విషయములను ఆ అధ్యాయములో మనము చూచితిమి. ఇవి మనము అతి విపులముగా చదువబోవు వాటి ముఖ్య విషయములు. దేవుని రాజ్యమునుగూర్చి పూర్తిగా తెలిసికొనుటకు బైబిలునందలి అనేక యితర వచనములను చూడవలసియున్నది, ఈ పాఠముయొక్క సాధారణ రూపము స్పష్టముగాయున్నది.

1. దేవుని రాజ్యమునుగూర్చి బోధించుట యేసుయొక్క కార్యము.

2. ఇది ఈ లోకమందలి అక్షరార్థమైన రాజ్యమనియు, క్రీస్తు అనుచరులందరూ లౌకిక పాలిభాగస్థులై పనిచేయుటకు పిలువబడెదరని క్రొత్త నిబంధనలోని అనేక వచనములు తెలియజేయుచున్నవి.

3. దేవుని రాజ్యము ఈ లోక రాజ్యములన్నిటిని నాశనముచేసి, భూలోకమందంతట వ్యాప్తిజెందును, దానికి అంతమనునది లేదు.

4. ఈ రాజ్యమును స్థాపించగల వానిగా దేవుడు యేసును ఏర్పరచుకొనినాడు.

2వ అధ్యాయము

ఈ భూమిపై దేవుని రాజ్యము

కొందరు పుస్తకములు చదువునప్పుడు చాలా క్రమశిక్షణతో పాటించెదరు. వారు పుస్తకము మొదటి పేజీలో ప్రారంభించి, నిలకడగా పుస్తకమును చదువుచు, చివరివరకు సమయము ప్రత్యేకించి పట్టుదలతో చదువు చుందురు. మనలో చాలా మందికి ఈలాంటి నిగ్రహత వుండదని నా ఉద్దేశ్యము. ఆలాంటి పుస్తకాల్లో – కథా నాయకుడు మరణకరమైన ఉచ్చులన్నిటిని తప్పించుకొనునా? దుష్టుల చేతిలో చిక్కుకున్న ఆస్తికి అతడు వారసుడు కాగలడా? చివరికి కథా నాయికను పొందగలడా? అను ఈ ప్రశ్నల జవాబుకొరకై కంగారుగా చివరి పేజీలు తిరుగవేసి చివరిగా కథానాయకుడేమి చేసినాడో గ్రహించి, సుఖాంతమగునని నిర్ధారించు కుంటారు.

పాఠకులు పూర్తిగా గ్రహించి మేలు పొందు నిమిత్తము ఈ అధ్యాయము వ్రాయబడినది. ఇది పాఠములో చివరి భాగము గనుక, యిది చివరిగానే సంభవించవలసి యున్నది. విధానముయొక్క వర్ణన చివరి దశలోయున్నది గనుక యిది ఈ పుస్తక పాఠ్యములోని చివరి సన్నివేశము. ఈ లోకముయొక్క అంతమందు దేవుడు తన్ను విశ్వసించిన వారు అందరు గొప్ప హామీలను పొందుదురని ఈ అధ్యాయములో సవివరముగా రాసితిని. మరియు దేవుడు మనకొరకు దాచియుంచిన ఈ అధ్యాయములో సవివరముగా రాసితిని. మరియు దేవుడు మనకొరకు దాచియుంచిన గొప్ప భవిష్యత్తును ఆత్మ నేత్రముద్వారా నీవు చూచినప్పుడు మాత్రమే, ఈ హామీలు ఏ విధముగా పొందవలెనో అని శతవిధాలా ఆత్రుతతో యోచించి సాధించగలవు. గనుక దేవుని రాజ్యమేవిధముగా నుండునో ఈ అధ్యాయములో కనుగొనెదము.

నీ గతానుభవములను జ్ఞాపకముంచుకొనుచు, చివరివరకు వాటిని తలంచుకొని, పట్టుదలతో ఈ పుస్తకము చదివిన వారిలో నీ వొకడవైన యెడల, ఇందలి 12 అధ్యాయములు చదువుట ముగిసిన వెంటనే దీనిని చదువుట కంగీకరించెదవు.

సుందరమైనదేగాని కష్టములతో కూడిన భూమి

స్వాభావికసిద్ధమైన ప్రకృతి శోభతోకూడిన ప్రపంచములో మనము జీవించుచునానము. ఈ భూగోళము లక్షలాది జీవులకనువైన వాతావరణమును కలుగజేయు కొండలు, పర్వతాలు, అరణ్యాలు, సారవంతమైన మైదానాలు, నదులు, సముద్రాలు మొదలైన వాటితో నింపబడియున్నది. వీటన్నిటిపైన అధ్యక్షుడు నరుడు. ఈ సృష్టిలో అత్యున్నత జీవికూడా నరుడే. తను తలంచిన గమ్యము చేరుటకైన జ్ఞానము, తన పరిసరాలను వాటి సౌందర్యమును ఆస్వాదించగల ప్రేరణ, స్నేహము, ప్రేమ అనువాటితో కూడిన హృదయముగల్గిన వాడు ఈ నరుడు.

అయినను ఈ లోకము పొందవలసిన మార్పునుగూర్చి ఘోషించుచున్నది.

నీలి సముద్రపు జలాల అడుగుభాగమును మునిగి ఓడలు పయనిస్తున్నవి. వాటిలో అతిభయంకరమైన, మరణకర అణుబాంబులు నిండియుండి ఏ క్షణాన్నయినా, ప్రపంచమందలి మహానగరాల్ని నేల కూల్చగల సామర్థ్యముగలిగియున్నవి. మహానగరాల్లో నేరములు, దౌర్జన్యములు కలిగిన భయంకరమైన వీధులు, రహదారులతో అలరారుచు, అమాయకులు, బలహీనులు శ్రమల పాలగుచున్నారు. ఈ భూమిపైమరొకొన్ని స్థలములలో ఒంటరులై దుర్భర జీవితం గడుపుతున్న కోట్లాది ప్రజలున్నారు. చిక్కిన వారి శరీరాలు, బక్కచిక్కిన ఎముకల గూళ్ళు వారనుభవిస్తున్న కరువుకాటకాలకు తార్కాణంగా నిలిచియున్నవి. ప్రతి రాత్రి ఈ లోకజనాభాలో మూడవవంతు ఆకలితోనే నిద్రిస్తున్నారు. అస్వస్థతగావున్న మన శరీరాలను శస్త్ర చికిత్సలద్వారా స్వస్థపరచుకోడానికి జనులు బారులు అభివృద్ధి జెందినట్టు భావించుకొనుచున్న ఈ ప్రపంచం నేడు జనుల మానసిక క్షోభను బట్టి అతిశోకయుక్తమైన పంటను కోయుచున్నారు.

మనకు కనుపించె ప్రతీది మనలను ఆనందపరుస్తుంది గాని మానవుడు చాలా నీచమైనవాడు అని రెజినాల్డ హెర్బర్ చెప్పిన విధానములను మనము యిప్పుడు అర్థము చేసికొనగలము.

## భవిష్యత్తును గూర్చి కలలు గనుట

ఏ రోజైనా మంత్రశక్తివల్ల ఒక్కక్షణంలో ఈ లోకమందలి సమస్త చెడుగులను బాగు చేయునట్లు నీవెన్నడైనా పగటికలగన్నావా? అది చాలా సంతోష సమయం. నీ ఎదురుగా సంతోషం, శాంతి, సమాధానం నీ మదిలో తాండవిస్తుండగా నీ కల చెదరిపోయి, నీవు స్పృహలోకి వస్తే, అప్పుడు నీకు అర్థమవుతుంది ఈ లోకపు సమస్యలు పరిష్కరించలేనివని.

కాని నీవు నిజంగా కలగని, నిరంతరం నీ కలలోని సంగతులన్నీ యథార్థములైతే?అవును యథార్థము కావచ్చును. అవి ఎప్పుడు? యిట్టివి ఏదో మంత్రాల ద్వారా యథార్థము కాజాలవు కాని, దేవునియొక్క యదార్థ కోరికనుబట్టి యథార్థము కావచ్చును. జనులు పరిశుద్ధ గ్రంథాన్ని విప్పి చదివితే, దేవుని రాజ్యము స్థాపించబడినప్పుడు ఈ భూమిపై సంతృప్తికరమైన, ఆశ్చర్యకరమైన జీవితములనుగూర్చిన వర్ణనను కనుగొనగలము, మరియు ఈ భూగోళమందలి సమస్త అనర్థములు స్వస్థపరచబడుననియు, దాని సమస్యలు తీర్చబడుననియు గ్రహించెదము.

దేవుని రాజ్యమునుగూర్చిన లేఖన భాగములను ఈ క్రింద చూచెదము. మీరు వాటిని చదువునప్పుడు వాటి విలువలను గైకొనుమని చెప్పుచున్నాను. బైబిలులోని వాక్యములన్నీ భవిష్యత్తునుగూర్చిన సూచనలని, వాటికి మనము కొన్ని మర్మమైన అర్థములనీయవలెనని నేనెరుగుదును. అసలు విషయమది కాదు. ఇట్టి విషయములను వివరించవలసిన సందర్భమున వచ్చినప్పుడు ముందు, వాటి సరియైన భావములను చూడవలెను. ఉదాహరణకు గ్రుడ్డివారి కన్నులు తెరువబడును, అనగా వారి శారీరక కన్నులు, ఆత్మీయ కన్నులు కూడా తెరువబడునని భావము.

ఈ క్రింద వ్రాయబడిన వాక్యములన్నియు దేవుని రాజ్యమునకు సరిగా వర్తించునని నేను మీకు హామీ నిచ్చుచున్నాను.

## దేవుని రాజ్యములో వ్యక్తిగత జీవితము

దేవుని రాజ్యమును విశ్వసించు అధికులు ఆ రాజ్యమునకు విధేయులైన వారే. గనుక రాబోవు దేవుని రాజ్యములో స్త్రీ, పురుషుల స్థానమునుగూర్చి బైబిలు చెప్పుచున్న వాటిని మీకు చూపుచూ మన నివేదికను ప్రారంభించెదను.

## శాంతియుత సంఘము

శాంతి, రక్షణ, మరియు ఎట్టి అపాయకరస్థితినుండియైనను స్వాతంత్ర్యము పొందవలెనను కోరికలు ప్రస్తుత కోరికలన్నిటిలోను బహుగొప్పవి. దేవుని రాజ్యము సంపూర్ణ శాంతియుత జనమైయున్నది. అందు యుద్ధములును కనీసము యుద్ధసన్నద్ధములుకూడా జనులేగ కుందురు. వ్యక్తులమధ్య, జనాంగములమధయ దౌర్జన్యములు ఆ రాజ్యపు జనులు మరచిపోవుదురు. ఈలాంటి శాంతి జంతువులలో కూడా సంభవించును. జంతువుల వంటి రౌద్రనైజము ఆ రాజ్యమందుండు మానవులలో నశించును. ఆయన రాజ్యమునుగూర్చి దేవుని వాక్యములలోకొన్ని యీ విధంగా చెప్పచున్నవి.

"ఆయన మధ్యవర్తియై అన్యజనులకు న్యాయము తీర్చును. అనేక జనములకు తీర్పు తీర్చును. వారు తమ ఖడ్గములను నాగటి నక్కులుగాను, తమ ఈటెలను మచ్చుకత్తులుగాను సాగగొట్టుదురు. జనము మీదికి జనము ఖడ్గమెత్తక యుండును. యుద్ధము చేయ నేర్చుకొనుట యిక మానివేయును" (యెష. 2:4).

"ఆయనే భూదిగంతములవరకు యుద్ధములు మాన్పువాడు. విల్లువిరుచు వాడును, బల్లెమును తెగనరుకువాడును ఆయనే. యుద్ధ రథములను అగ్నిలో కాల్చివేయువాడు ఆయనే" (కీర్తన 46:9).

"దీనులు భూమిని స్వతంత్రించుకొందురు. బహుక్షేమము కలిగి సుఖించెదరు" (కీర్త 37:11).

"నా పరిశుద్ధ పర్వతమందంతటను ఏ మృగమును హాని చేయదు, నాశనము చేయదు" (యెష. 11:9) (మొదటి అధ్యాయములో చిన్నరాయి పెద్ద పర్వతముగా పెరిగినట్టు వ్రాయబడినది. ఈ వాక్యభావము కూడా ఇదియే).

"తోడేళ్ళును, గొఱ్ఱెపిల్లలును కలిసి మేయును.
సింహము ఎద్దువలె గడ్డి తినును" (యెష. 65:25)

"అతని దినములలో నీతిమంతులు వర్థిల్లుదురు, చంద్రుడు లేకపోవువరకు క్షేమాభివృద్ధి కలుగును" (కీర్తనలు 72:7).

## సారమైన భూమి మరియు ఆహారము

గొప్ప భయంకరమైన కరువు అనునది నేటి ప్రపంచ సమస్య. కొన్ని ప్రదేశాలలో వర్షపాతము క్షీణిస్తుండగా, సారవంతమైన భూములన్నియు ఎడారులుగా మారుతున్నవి. ప్రతి సంవత్సరము కొన్ని వందలకోట్ల ప్రజలు ఆకలి చావులకు గురియగుచున్నారు. సరియైన పోషక పదార్థలకు దూరమైనవారు కోట్లాదిమందివున్నారు. అయితే దేవుని రాజ్యములో ఈ భూమిమీదనున్న ఎడారులన్నియు సారవంతమైన మైదానములుగా మార్చబడి, మంచినీటి బుగ్గలతో అలరారును.

"అరణ్యములో నీళ్ళు ఉబుకును, అడవిలో కాలువలు పారును. ఎండమావులు మడుగులగును. ఎండిన భూమిలో నీటి బుగ్గలు పుట్టును" (యెషయా 35:6,7)

"అరణ్యమును, ఎండిన భూమియు సంతోషించును. అడవి ఉల్లసించి, కస్తూరి పుష్పమువలె పూయును" (యెష. 35:1).

కాని వ్యవసాయ ఫలమునందలి మార్పునకు వేరొక కారణముండియుండాలి. పురుగులు వ్యాధులు నేడు వ్యవసాయ పంటలను నాశనముచేయుచున్నవి. అయితే అట్లుకాక సస్యసమృద్ధి దేవుని రాజ్యమందు వుండును. "పర్వత శిఖరముల మీద సస్యసమృద్ధి కలుగును" (కీర్తన 72:16) దేవుని రాజ్యములో "గింజలు విత్తిన వెనువెంటనే పంటకోయబడును" (ఆమోసు 9:13) అని వ్రాయబడినది. అనగా వెనువెంటనే వ్యవసాయమునకు అదనువచ్చును. దీనినిబట్టి కరువు అనుమాటను దేవుని రాజ్యనివాసులు ఎరుగకుందురని భావము (యెహె. 36:30).

## న్యాయము

పేదలు, బలహీనవర్గాలవారు తరచుగా అన్యాయానికి గురికావడమనేది మానవ రాజ్యంలో సాధారణంగా జరిగే విషాద సంఘటన. స్వయంగా వాదించుకొనగల విధానము, శక్తికూడా వారికి లేక తరుచుగా కష్టాల పాలవుతున్నారు. ఈ ప్రపంచ మహానగరాలలో దౌర్జన్యములకు అంతులేదు, అవి ఒక పద్ధతి ప్రకారం నిర్వహించబడతాయి, పెద్ద గొడవలు రేపేవారు, బలాత్కారులు, మత్తు పానీయాలు సేవించేవారు అధికంగా వునానరు. వీరి

ఉచ్చులో పడినవారికి విడుదలవుండదు. దేవుని రాజ్యము స్థాపించబడినప్పుడు పేదలకు, బలహీనులకు అధిక ప్రాముఖ్యత వుండునని ఇదే దైవిక ప్రభుత్వమని గ్రహించవలసియున్నది.

"ప్రజలలో శ్రమ నొందు వారికి అతడు న్యాయము తీర్చును. బీదల పిల్లలను రక్షించి, బాధపెట్టువారిని నలగగొట్టును" (కీర్తన 72:4).

ఆ దినాలలో ఏ విషయాలలోనైనా సత్యము స్థాపించుటకై స్త్రీ పురుషులను సరియైన రీతిలో పరిశీలించి, అందరికి నాయయము జరుగునట్లు చేయును, మరియు న్యాయాధిపతి దేవుడేగనుక ఏ ఒక్కరికి దేవుని రాజ్యములో అన్యాయము జరుగదు.

"యెహోవా భయము అతనికి ఇంపైన సువాసనగా ఉండును. కంటిచూపును బట్టి అతడు తీర్పు తీర్చడు. తాను వినుదానిని బట్టి విమర్శచేయడు. నీతిని బట్టి బీదలకు తీర్పు తీర్చును. దేశనివాసులలో దీనులైన వారికి యధార్థముగా విమర్శ చేయును. తనవాగ్దండము చేత లోకమును కొట్టును. తన పెదవుల ఊపిరిచేత దుష్టులను చంపును" (యెషయా 11:3).

## గృహవసతి

నేటి ప్రపంచంలో నివాసగృహాల విధానంలో చాలా ముఖ్యమైన తేడాలున్నవి. ప్రభుత్వ విధానాలన్నిటిలోను గృహ నిర్మాణ సమస్య ప్రథమ స్థానంలో వుంటుంది, గాని అది ఎన్నటికీ తీరని సమస్య. ఆఫ్రికా, ఆసియా, దక్షిణ అమెరికా వంటి దేశాలలో కూడా పాకలు, గడ్డి యిళ్ళు వుండి, చాలామంది ప్రజలు దుర్భర జీవితాలు గడుపుతున్నారు. కోట్లాదిమంది ప్రజలు నిలువనీడ లేక అల్లాడుతున్నారు.

ప్రాశ్చత దేశలలో మురికి వాడలు దర్శనమిస్తూ మహానగరాలకు చెడ్డ పేరు తెస్తున్నాయి. భూస్వాములు తమ కవులుదారులయెడల ఏ మాత్రము కనికరం చూపటం లేదు.

అయితే భవిష్యతు దృశ్యాన్ని బైబిలు ఏలాగు చూపిస్తుంది? "జనులు తృప్తిగా తమ స్వంత గృహాలలో జీవిస్తూ వాటిని తమ స్వగృహాలుగా ప్రకటించెదరని" వ్రాయబడినది.

"జనులు ఇండ్లుకట్టుకొని వాటిలో కాపురముందురు. ద్రాక్షాతోటలు నాటించుకొని వాటి ఫలములననుభవింతురు. వారు కట్టుకొనిన యిండ్లలో వేరొకరు కాపురముండరు. వారు నాటుకొన్న వాటిని వేరొకరు అనుభవింపరు... ఎవరి భయములేకుండ ప్రతివాడును తన ద్రాక్షాచెట్టు క్రిందను, తన అంజూరపు చెట్టు క్రిందను కూర్చుండును. సైన్యములకధిపతియగు యెహోవా మాటయిచ్చియున్నాడు" (యెషయా 65:21,22; మలాకీ 4:4).

## ఆరోగ్యము మరియు దీరాఘయువు

దేవుని రాజ్య పౌరులందరికి ఆరోగ్యమునను గ్రహించి, ఈ దీవెనలన్నీ వారు పొందలేనియెడల యింతటి శృంగార దృశ్యాలన్నీ నాశనము కావలసినదే. గనుక రాబోవు యుగములోని జనులు శరీర ధారుఢ్యము కలిగి మంచి ఆరోగ్య వంతులుగా వుండగలరు.

"గ్రుడ్డివారి కన్నులు తెరువబడును చెవిటివారి చెవులు విప్పబడును. కుంటివాడు దుప్పివలే గంతులు వేయును, మూగవాని నాలుక పాడును" (యెషయా 35:5,6)

ఈ విధంగా ఆరోగ్యవంతులైన ప్రజలు నిత్యానందములో చిరకాలము జీవింతురు. నూరు సంవత్సరములు వాడు చనిపోయినప్పుడు వాడు చిన్న బాలునివలె లెక్కించబడును"

"అక్కడ ఇకను కొద్ది దినములే బ్రతుకు శిశువులుందురు. కాలము నిండనిముసలి నా జనుల ఆయుష్యము వృక్షాయుష్యమంతయగును" (యెషయా 65:20,22)

## అంతర్జాతీయ భాష

ఈ లోకములో వివిధ రకములైన భాషలుండుట వలన అంతర్జాతీయ ఐక్యతకు భంగము వాటిల్లుచున్నవి - ఇది యదార్థము. దేవుని రాజ్యము ఈ భూమిపై స్థాపించబడినప్పుడు ఈ సమస్యరాదు, ఈ భూగోళమందలి జనులందరు ఒకే భాషతో వుందురు.

అప్పుడు జనులందరు యెహోవా నామమును బట్టి యేక మనస్కులై ఆయనను సేవించునట్లు నేను వారికి పవిత్రమైన పెదవుల (పవిత్రమైన భాష) నిచ్చెదను (జెఫన్యా

3:9).

నాటికీయమైన ఈ మార్పు ఎందుకు?

దేవుని రాజ్యమునుగూర్చి బైబిలు చిత్రిస్తున్న దానితో సంబంధము కలిగించుటకు ఈ వ్యాసమునందు వివరముగా వ్రాయబడినది. దేవుని రాజ్య నివాసులందరికి శాంతి, సంతోషము, రక్షణ అనుగ్రహించబడును. నేడు అనేక అనర్థాలకు కారణమైన అత్యాశ, కోరికలు యిక కనిపించవు. ప్రతి వానికి ఆహారము, ఆరోగ్యము, దీర్ఘాయువు అనుగ్రహించబడి, దేవుని దీవెనలననుభవిస్తారు.

బైబిలునందు వ్రాయబడిన ఈ లౌకిక దీవెనలు వస్తు సంబంధమైన స్వయంతృప్తి కొరకేనని నీవు తలంచినను అది సరికాదు. దేవుడు చేసిన మంచి సృష్టి సంతతిని తృప్తిగాను, సంతోషముతోను విశ్వాసులు అనుభవించుటకొరకు బైబిలునందు వివరించబడినదని గ్రహించగలము. కేవలము ఈ భౌతిక దీవెనలతో స్త్రీ, పురుషులు మార్పు పొందుటకే గాక, నీతి, నిజాయితీతో ఆయనను సేవించుటకు ఆయనవైపునకు తిరిగినందున ఇవి సంభవించును:

యేసు జననకాలములో దేవదూతలు పాడిన పాటను నేడుచాలామంది జ్ఞాపకము చేసుకుంటారు.

"సర్వోన్నతమైన స్థలులలో దేవునికి మహిమయు, ఆయనకిష్టులైన మనుష్యులకు భూమిమీద సమాధానము కలుగును గాకని దేవునికి స్తోత్రము చేయుచుండిరి" (లూకా 2:14).

ఇది ఒక క్రమబద్ధముగా జరుగవలసియున్నది. దేవునికి మహిమ మొదట జరుగవలసియున్నది. అటు తరువాతనే భూమిమీద సమాధానముండును. అనగా దేవుని రాజ్యదీవెనలు పొందుటకు ముందు భూమివాసులందరు దేవుని గుర్తించవలసియున్నదని బైబిలు స్పష్టముగా చెబుతున్నది.

భూదిగంతముల నివాసులందరు జ్ఞాపకముచేసికొని యెహోవాతట్టు తిరిగెదరు. అన్యజనుల వంశస్థులందరు నీ సన్నిధిని నమస్కారము చేసెదరు. (కీర్త. 22:27).

ఈ లోక భవిష్యత్ మార్పునుగూర్చి ప్రస్తుతము లోక ప్రజలు ఎన్నో విధములైన అభిప్రాయములను కలిగియున్నారు. ఆయా మతాలుకలిగియున్న ఈ లోకములో వాటికి అంతము లేదు. వీటిలో కొన్ని క్రొత్త నమ్మకాలు వేటికి సంబంధము లేనివిగా వున్నవి. మరికొన్ని నాస్తిక పూరితములు అయినను దేవుని రాజ్యము ఈ భూమిమీద స్థాపించబడినప్పుడు వారు చూచి తప్పిదమందు వునానమనియు, తమ నమ్మికలో ఏ మాత్రము సత్యము లేదని ఒప్పుకొందురని యిర్మీయా ఈలాగు చెప్పుచున్నాడు.

"యెహోవా ... భూదిగంతములనుండి జనులు నీ యొద్దకు వచ్చి మా పితరులు వ్యర్థమును, మాయారూపమును, నిష్ప్రయోజనము నగువాటిని మాత్రము స్వతంత్రించుకొనిరని చెప్పుదురు" (యిర్మీయా 16:19).

నిజమైన ఆరాధన

నిజమైన దేవునిగూర్చి నూతనముగా కనుగొనబడిన యీ విధానము లోక వాసులందరికి అంగీకారమైన ఆరాధనకు పునాదిగానుండును. మరియు ఆరాధించువారు దేవుడు కోరిన విధముగా జీవించుటకు అంగీకరించెదరు.

"అంత్యదినములలో పర్వతముపైన యెహోవా మందిర పర్వత శిఖరమున స్థిరపరచబడి కొండలకంటె ఎత్తుగా ఎత్తబడును. ప్రవాహము వచ్చినట్లు సమస్త అన్యజనులు దాని లోనికి వచ్చెదరు. ఆ కాలమున సీయోనులోనుండి ధర్మశాస్త్రము యెరూషలేములో నుండి యెహోవా వాక్కు బయలువెళ్ళును. జనములు గుంపులు గుంపులుగా వచ్చి - యాకోబు దవుని మందిరమునకు యెహోవా పర్వతమునకు మనము వెళ్ళుదము రండి, ఆయన తన మార్గముల విషయమై మనకు బోధించును. మనము ఆయన త్రోవలలో నడుతము అని చెప్పుకొందురు. (యెషయా 2:2,3).

"సైన్యములకధిపతియగు యెహోవా సెలవిచ్చునదేమనగా - జనములును, అనేక పట్టణముల నివాసులును ఇంకను వత్తురు, ఒక పట్టణపు వారు మరియొక పట్టణపు వారియొద్దకు వచ్చి - ఆలస్యము చేయక యెహోవాను శాంతి పరచుటకును సైన్యములకు అధిపతియగు యెహోవాను వెదకుటకును మనము పోదము రండి అని చెప్పగా వారు -

మేమును వత్తుమందురు. అనేక జనములును బలముగల జనులును యెరూషలేములో సైన్యములకు అధిపతియగు యెహోవాను వెదకుటకును, యెహోవాను శాంతిపరచుటకును వత్తురు" (జెకర్యా 8:20-22)

ఈ లోకము దేవునినంగీకరించు విధానమునుబట్టి, ఆ జనులను దేవుడు దీవించును. తన్ను నిజముగా ఆరాధించు వారిని మాత్రమే దేవుడు అంగీకరించునని బైబిలు స్పష్టముగా చెప్పుచున్నది. యిది ఎన్నటికిని తారుమారు కానేరదు.

## పరలోక రాజ్యము

ఏదైన చిన్న సందేహము, సంశయము కలిగినప్పుడు ఒక్క నిముషము ఆగి యోచించినయెడల సమస్తము చక్కబడును. మత్తయి సువార్తలో దేవుని రాజ్యమునకు బదులుగా పరలోక రాజ్యమని వ్రాయబడినట్లు గ్రహించగలరు. ఈ మాటలకు భేదములేదు, కేవలము తర్జుమా భేదమైయుండవచ్చు. సువార్తలలో వ్రాయబడి ఈ మాటలను ఒక దానితో ఒకటి పోల్చుకొని చూచినప్పుడు ఈ సత్యము తెలియును, (ఉదా. మత్తయి 3:2 మార్కు 1:15; మత్తయి 5:3; లుకా 6:20) ఆంగ్ల భాషలో న్యూ బైబిల్ నిఘంటువు ఈ క్రింది విధంగా వ్యాఖ్యానిస్తుంది.

తనను తాను యూదులకు పరిచయము చేసికొనుచూ మత్తయి పరలోక రాజ్యమునుగూర్చి మాట్లాడగా, మార్కు లూకా అను వారు దేవుని రాజ్యమును గూర్చి మాట్లాడిరి. ఈ రెండింటి భావము ఒక్కటియే. ఏ విధమైన భేదమును లేదు.

మత్తయి వ్రాసినవి పరలోకమందలి సంగతులవలెనేయుండును. గనుక మత్తయి వ్రాసిన మాటలు చాలా న్యాయమైనవి. ఈ విషయమును ప్రభువు ప్రార్థన నిర్ధారించుచున్నది: "నీ రాజ్యము వచ్చునుగాక, నీ చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు భూమియందును నెరవేరును గాక".

## ఈ పునరుత్థారణ ఎట్లు జరుగును?

అంతర్జాతీయ యుద్ధములు, మతపరమైన విభేదములు పగ, ద్వేషములను బట్టి గత వేయి సంవత్సరముల కాలములోని మానవ చరిత్ర ఒక విషయమును స్పష్టపరస్తున్నది. అది స్వార్థము, నాస్తికత్వము, విగ్రహారాధన వంటి చెడుగులనుండి ఈ లోకపు మార్పు, పునరుత్థారణమనునవి నెమ్మదిగా నెరవేరవలసినవి కావు. గత అధ్యాయములో మనము మానవ భవిష్యత్ చరిత్రను సూచించిన ఒక లోహ ప్రతిమనుగూర్చి చదివితిమి. అందు హఠాత్తుగా లోహపు ప్రతిమ ఒక్కసారే తుత్తునియగునని నేర్చుకొంటిమి. ఇది ఏ విధముగా సంభవించునో మీరు నేర్చుకొనవలెనని ఆశించుచున్నాను. దేవుడు తానే ఒక న్యాయాధిపతిగా బయలు పరచుకొని, దుష్టులందరిని శిక్షించి, తన శక్తి, ఉనికి అనువాటికి సాక్ష్యాధారముల నిచ్చుటద్వారా యిది సంభవించును.

## రాజులకు రాజు, ప్రభువులకు ప్రభువు

ఈ లోకము దేవునిని గుర్తించులాగున చేయవలెనని, దేవుని రాజ్యములో రాజుగా వుండనైయున్న ఆయన ప్రతినిధియొక్క కార్యములపై ఆధారపడి యుండును. ఈ రాజు ప్రభువైన యేసు క్రీస్తు గాక వేరొకరు కాదు. నెబుకద్నెజరు రాజు కలలో కనుపించిన చిన్న రాయి వంటివాడైన యేసు క్రీస్తు నరుల రాజ్యములో దేవుని రాజ్యమును స్థాపించు ఉద్దేశ్యముతో ఈ లోకానికి రానైయున్నాడు.

క్రొత్తనిబంధనలో క్రీస్తుకు సరిపడునట్టి దావీదు కీర్తనయొకటున్నది. ఆయన రాకడలోని పరిస్థితి అచ్చట వర్ణించబడినది. ఎనలేని ఆయన అనంత శక్తి మూలముగా జనాంగములనియు ఈ నూతన రాజునకు విధేయులగునట్లు సూచనలియ్యబడినవి.

"నేను నా పరిశుద్ధ పర్వతమైన సీయోను మీద నా రాజును ఆసీనునిగా చేసియున్నాను. కట్టడను నేను వివరించెదను. యెహోవా నాకీలాగు సెలవిచ్చెను".

"నీవు నా కుమారుడవు, నేను నిన్ను కనియున్నాను. నన్ను అడుగుము జనములను నీకు స్వాస్థ్యముగాను, భూమిని దిగంతములవరకు సొత్తుగాను యిచ్చెదను. ఇనుప దండములతో నీవు వారిని నలుగ గొట్టెదవు. కుండను పగుల గొట్టినట్టు వారిని ముక్క చెక్కలుగా పగుల గొట్టెదవు".

"కాబట్టి రాజులారా! వివేకులైయుండుడి. భూపతులారా బోధనొందుడి.

భయభక్తులు కలిగి యెహోవాను సేవించుడి. గడగడ వణకుచు సంతోషించుడి. ఆయన కోపము త్వరగా రగులుకొనును. కుమారుని ముద్దు పెట్టుకొనుడి. లేని యెడల ఆయన కోపించును. అప్పుడు మీరు త్రోవ తప్పి నశించెదరు. ఆయనను ఆశ్రయించువారు ధన్యులు" (కీర్త. 2:16-12)

యిట్టి దైవిక అధికారము క్రీస్తునందున్నందున మానవ నియమములన్నియు ఆయనకు విధేయులుగా చేసినవి. నెబుకద్నెజరు ప్రతిమయొక్క భవిష్యత్తునుగూర్చి బైబిలు చివరి పుస్తకమగు ప్రకటన గ్రంథములో ప్రకటించబడినది. లేఖనములందలి దేవుని ఉద్దేశ్యమును చూచెదము.

"ఈ లోక రాజ్యము మన ప్రభురాజ్యమును, ఆయన క్రీస్తు రాజ్యమునాయెను: ఆయన యుగయుగముల వరకు ఏలుననెను" (ప్రకటన 11:15).

రాజు నీతినిబట్టి పరిపాలన చేయును

"నీవు రాజువా? అని బంధింపబడిన క్రీస్తును పిలాతు అడిగినప్పుడు యేసు నీవన్నట్టు నేను రాజునే" అన్నాడు (యోహాను 18:37).

అబద్ధ సాక్షుల యెదుట దోషిగా నిలిచి గేలి చేయబడిన ఇతడు నరులందరిలో నిరంతరము సంపూర్ణుడు. మంచిని చేయుటకె ఆయన తన జీవితమును అంకితము చేసికొనినాడు. మోసము, కపటము అను వాటిని బట్టి ఆయన అప్పుడప్పుడు కఠినముగా ప్రవర్తించినాడు. ఆయన కనికరమునకు హద్దులు లేవు: ఆయన రోగులను స్వస్థపరచినాడు. కుమారుని పోగొట్టుకొనిన విధవరాలి కన్నీటిని, తుడిచి, ఆమె కుమారుని బ్రతికించినాడు: దేవుని మార్గములను గొప్ప ఓరిమితో జనులకు బోధించినాడు, చివరిగా వర్ణనాతీతమైన బాధలు, శ్రమలు భరించి తన స్నేహితుల వంటివారమైన మన నిమిత్తము తన ప్రాణమును పెట్టినాడు.

భావికాలములో దేవుని రాజ్యమును పరిపాలించు వాడు కూడా ఈయనే. "యేసు నిన్న నేడు, నిరంతరం ఒకే రీతిగా వున్నవాడు" (హెబ్రీ 13:8). ఆయనకు అనుగ్రహము వచ్చినప్పుడు సువార్తలలో వివరించబడినట్టుగా ఆయన ప్రవర్తించును. దుష్టులు, మోసగాండ్రు దేవాలయమందు రూకలు మార్చు వానివలెనే దేవుని సముఖమునుండి వెళ్ళగొట్టబడెదరు. మిగిలిన వారియెడల ఆయన జ్ఞానముగల నీతిపరుడగు ప్రేమపూర్వక రాజువలెనుండును. దేవుని కుమారుడు రాజుగానుండుట ఈ భూమికి ఎంతో ధన్యత! ఆయన స్వచ్ఛమైన పరిపాలననుబట్టి ఈ భూమి పరిపాలించుట ద్వారా ఈ లోకములో ప్రవేశించు మేలులను ధ్యానించెదము:

"ఆలకించుడి, రాజు నీతినిబట్టి రాజ్య పాలన చేయును, అధికారులు న్యాయమును బట్టి యేలుదురు... నీతి సమాధానమును కలుగజేయును. నీతివలన నిత్యమును నిమ్మళము నిబ్బరము కలుగును, అప్పుడు నా జనులు విశ్రమ స్థలమునందును ఆశ్రయ స్థానములయందును, సుఖకరమైన నివాసములయందును నివసించెదరు" (యెషయా 32:1, 17)

"నీతిని బట్టి నీ ప్రజలకును న్యాయవిధులనుబట్టి శ్రమనొందిన నీ వారికిని అతడు న్యాయము తీర్చును... బీదల పిల్లలను రక్షించి, బాధపెట్టువారిని నలగ గొట్టును... అతని దినములలో నీతిమంతులు వర్ధిల్లుదురు, చంద్రుడు లేకపోవువరకు క్షేమాభివృద్ధి కలుగును... సముద్రమునుండి సముద్రమువరకు యూఫ్రటీసు నది మొదలుకొని భూదిగంతములవరకు అతడు రాజ్యము చేయును... రాజులందరు అతనికి నమస్కారము చేసెదరు, అన్యజనులందరు అతని సేవించెదరు... అతనినిబట్టి మనుష్యులు దీవింపబడుదురు. అన్యజనులందరును అతడు ధన్యుడని చెప్పుకొందురు" (కీర్తన 72: 2,4,7,8,11,17).

ఈ లోకమందలి జనులందరు ఎవరి పాలనలో ఆనందమయ జీవితమును కనుగొందురో అట్టి శ్రేష్ఠమైన వానిని ఈ ప్రకాశమానమైన వాక్యములు వర్ణించుచున్నవి.

మహారాజు పట్టణము

పరిపూర్ణమైన ఈ భావికాలపు ప్రభుత్వమునకు ముఖ్య కేంద్రము పురాతన కాలపు యూదుల ముఖ్య పట్టణమైన యెరూషలేము పునర్నిర్మింపబడి, ఈ లోకమంతయు పూజించదగిన గొప్ప మహిమాన్విత దేవాలయము కలిగియుండును. ఈ కేంద్రమునుండి

ప్రతి నగరమునకు న్యాయ విధులు అనుగ్రహించబడును, మరియు గౌరవప్రదమైన సంబంధ బాంధవ్యముతో ఈ లోకమంతయు సీయోను వైపు పయనించుదురు. లేఖనములన్నియు ఈ విధముగా చెప్పుచున్నవి. కొండమీద ప్రసంగములో యేసు ఈవిధముగా చెప్పుచున్నాడు:

"యెరూషలేము తోడనవద్దు - అది మహారాజు పట్టణము" (మత్తయి 5:35)

భావికాలములో యేసుయొక్క రాచకార్యమునుగూర్చి దేవుడీలాగు చెప్పుచున్నాడు.

"నేను నా పరిశుద్ధ పర్వతమైన సీయోను మీద నా రాజులను ఆసీనునిగా చేసియున్నాను" (కీర్తన 2:5)

ఇంతవరకు నెరవేర్చబడని, కేవలము యేసు ఈ లోకమునకు రాజుగా వచ్చినప్పుడు మాత్రమే నెరవేర్చబడు విషయములనుగూర్చి ప్రవక్తలు కూడా ఈ విధముగానే చెప్పియున్నారు.

"ఆ కాలమున యెహోవాయొక్క సింహాసనమని యెరూషలేమునకు పేరు పెట్టుదురు. జనములన్నియు తమ దుష్టమనస్సులో పుట్టు మూర్ఖత్వము చొప్పున నడుచుకొనక యెహోవా నామమును బట్టి యెరూషలేమునకు గుంపులుగా కూడి వచ్చెదరు" (యిర్మీయా 3:17).

"సీయోనులో నుండి ధర్మశాస్త్రమును, యెరూషలేములో నుండి యెహోవా వాక్కును బయలు వెళ్ళును... మునుపటిలాగున యెరూషలేము కుమార్తెమీద నీకు ప్రభుత్వము కలుగును" (మీకా 4:2,8).

"సైన్యములకధిపతియగు యెహోవా సీయోను కొండమీదను, యెరూషలేములోను రాజగును" (యెషయా 24:23).

## వెయ్యేండ్ల పరిపాలన

భావికాలపు రాజు ఒంటరిగా పాలన చేయడు, ఆయనకు అనేక మంది రాజులు సహకరించెదరు. ఈ సహాయకులనుగూర్చి తరువాత అధ్యాయములో చూచెదము, కాని ప్రకటన గ్రంథములో వారినిగూర్చి వ్రాయబడినప్పుడు క్రీస్తుయొక్క పరిపాలనాకాలము వివరించబడినది.

"... వీరు దేవునికిని క్రీస్తుకును యాజకులై క్రీస్తుతోకూడ వెయ్యి సంవత్సరములు రాజ్యము చేయుదురు" (ప్రకటన 20:6).

ఈ వెయ్యేండ్ల పరిపాలన కాలములో మానవులు పాపము చేయుట విసర్జించి, తత్ఫలితముగా ఈ భూమి చెడునుండి నెమ్మది నెమ్మదిగా శుద్ధీకరించబడును. అన్నిటికి అంతము సంభవించినప్పుడు మానవ జీవిత నైజము కొట్టివేయబడి మరణమనునది ఈ భూమి మీద నుండి పూర్తిగా తొలగించబడును. దీనిని గూర్చి 13వ అధ్యాయములో పూర్తిగా చదివెదము.

## వెయ్యేండ్ల పరిపాలన తరువాత

వెయ్యేండ్ల పరిపాలన చివరి కాలములో దేవుని రాజ్యము దాని చివరి శాశ్వత పరిస్థితికి చేరును. దేవుడు తన సృష్టితో పరిపూర్ణ సంబంధము సహవాసము కలిగి జీవించుటకు తగిన విధముగా యేసు క్రీస్తుయొక్క పరిపాలన ఈ భూమిని సిద్ధపరచును. గనుక వెయ్యేండ్ల పరిపాలన చివరిలో దేవుని సంబంధముగా, దేవుని రాజ్యమంతటిలో యేసు క్రీస్తు అధికుడుగా వుండును (1కొరింథీ. 15:24-28). బైబిలుయొక్క అంతిమ చిత్రీకరణ సమగ్ర పరిపూర్ణత ఇదే.

అప్పుడు - ఇదిగో దేవుని నివాసము మనుష్యులతో కూడ వున్నది. ఆయన వారితో కాపురముండును. వారాయన ప్రజలైయుందురు. దేవుడు తానే వారి దేవుడైయుండి వారికి తోడైయుండును. ఆయన వారికన్నుల ప్రతి భాష్పబిందువును తుడిచి వేయును మరణము యిక వుండదు. దుఃఖమయినను, ఏడ్పయినను వేదనయైనను ఇక వుండదు, మొదటి సంగతులు యిక గతించిపోయెనని సింహాసనమునుండి వచ్చిన గొప్ప స్వరము చెప్పుట వింటిని. (ప్రకటన 21:3,4).

## సారాంశము

దేవుడు ఈ లోకమునకు నిర్ణయించిన భవిష్యత్తునుగూర్చి అనగా మానవ రాజ్యమును దేవుని రాజ్యముతో పునఃప్రతిష్టించబడి, దాని రాజు చేత పాలింపబడి ఆయన నియమములు అమలు చేయడినప్పుడు సంభవించిన భవిష్యత్తునుగూర్చి ఈ అధ్యాయములో బైబిలు తన దైవ శైలిలో వర్ణించినది.

సమస్త మానవాళి కోరికను ఈ దేవుని రాజ్యము తీర్చగలదని చూచియున్నాము, ఆయన పెద్దరికమును అంగీకరించుటకు సిద్ధపడినవారి భవిష్యత్తును చూచి యున్నాము. కాని సరియైన సంకల్పము, శ్రమ, బలియాగము లేకుండి యిట్టి మహిమాన్విత గమ్యమును సాధించలేము. యింతటి సంతృప్తికరమైన ఉచ్చస్థితిని పొందుటకు మనము గైకొనవలసిన పద్ధతులను 5వ అధ్యాయములో చూచెదము. మనము యింతటి గొప్ప పాఠ్యములు చదువకమునుపు, దేవునిగూర్చియు, తన సంకల్పమును మానవాళికి తెలియజేసిన విధానమునుగూర్చియు యోచించుట ఎంతో జ్ఞానయుతమైనది.

## 3వ అధ్యాయము

## ఈ ప్రపంచమునకు రాజు

దేవునియొక్క ఉనికిని సంపూర్తిగా ఋజువు చేయుట అసాధ్యము. అట్టి ఋజువులు లభించినయెడల నాస్తికత్వమే యుండదు ఏలననగా దేవుడు ప్రత్యక్షముగా కనబడువాడైయుండును. ఇందుకు ఉదాహరణగా ప్రాణవాయువు, బొగ్గులును గాలి సమ్మేళనమును బట్టి నీరు ఏర్పరచబడునని విజ్ఞాన శాస్త్రములో ఋజువు చేయగలము, ఆలాగే భూమి సూర్యుని చుట్టు పరిభ్రమించునని ఋజువు చేయగలము. కాని సంపూర్ణ ఋజువులు లేకపోయినను దేవుని ఉనికియొక్క సాక్ష్యములున్నవి. సాక్ష్యము వేరు, ఋజువు వేరు. ఒకనికి చెప్పబడిన సమాచారమునుబట్టి ఒక వ్యక్తి తన అభిప్రాయమును ఏర్పరచుకొనును. దీనినిగూర్చి నేను చిన్న ఉదాహరణను చెప్పెదను.

తోట తలుపు తీసి తోటలోనికి వెళ్ళు. అక్కడ ఒక జామి చెట్టు క్రింద ఒక జామి పండు పడియున్నది. జామిపండు చెట్టునుండి పడటం నీవు చూడనిదే, అది ఆ చెట్టు నుండి క్రింద పడినట్లు ఎట్లు చెప్పగలవు? అయితే కొంత పరిశోధన చేసిన పిదప అది ఆ చెట్టు కొమ్మనుండియే రాలినదని నిర్ధారించగలము. అక్కడ యింకా చాల చెట్లుండవచ్చు, గాని అచ్చట జామి చెట్టు వేరొకటి లేనందున అది జామి చెట్టు నుండి మాత్రమే రాలినదని చెప్పగలము. రాలిపోయిన పండు చెట్టునవున్న కాయలను పోలియుండవచ్చు, గనుక అది ఆ చెట్టు జామి పండే. క్రిందపడిన కాయకు దెబ్బ కూడా తగిలియుండవచ్చు. అదియు గాక తోట తలుపు వేసియున్నందున ఆ పండును ఎవ్వరూ తీసికొనలేదు. పండు పడి చాల దినములైనప్పటికి, దానిని మొట్టమొదట చూచినది నీవే.

నేను ఎన్ని మారులు చెప్పినను, ఒక వేళ అది ఆ చెట్టు పండా? కాదా? అని నీకు అనుమానము రావచ్చు. నీ అనుమానమునకు సాక్ష్యాధారులు లేవు. జామిపండు చెట్టు మీద నుండి క్రిందపడినది. వేరే ఎక్కడనుండి అది రాలేదనుట మాత్రము సత్యము.

ఇదే సిద్ధాంతమును మనము దేవునికి కూడా అన్వయించవచ్చును. ఆయన నిజత్వమునకు ఋజువులు లేవు, గాని సాక్ష్యాధారములు చాలా వున్నవి. కొన్ని స్వాభావిక వస్తువుల ఆకార పరిమాణములు, భూలోకమందంతట వాటి వ్యాప్తి వాటి వర్చస్సులు,

వాటి యధార్థతలు, లోకములో భౌతిక కన్నులకు కనుపించనంత సున్నిత పరిమాణములోని వస్తువులు, జీవముగల వాటిని సృజించుట కవసరమైన విషయములు మొదలగునవన్నీ దేవుడున్నాడనుటకు సాక్ష్యాధారములే. వీటన్నిటిని బట్టి ఈ సృష్టికి ఒక మహాజ్ఞానియైన వాడు ఉన్నాడనియు, ఇవన్ని ప్రమాదవశాత్తు కలిగినవి కావని తెలియుచున్నది. వీటన్నిటికన్న అతి బలమైన సాక్ష్యము బైబిలులో వున్నది. నా విశ్వాసమునకు యిట్టి సాక్ష్యముతోడైనప్పుడు వ్యక్తిగత ఒప్పందమునుబట్టి దేవుడున్నాడని చెప్పగలను.

ప్రకృతినుండి లభించు సాక్ష్యములు ఎంత బలముగా వున్నప్పటికిని, అవి బైబిలులో వ్రాయబడిన సాక్ష్యములకన్న స్వల్పమైనవే. నేను ఒక ఉదాహరణను చెప్పెదను. నీవు ఈ పుస్తకమును చదువుచుండగా బైబిలు సాక్ష్యములకు నీవే అంగీకరించెదవు. మానవ విమోచనా సంకల్పముయొక్క వివరములు మరియు చివరి అధ్యాయములో వ్రాయబడిన మానవ సౌఖ్యములు మొదలగునవన్నియు సుమారు 1500 సం॥ల కాల వ్యవధిలో, 40 మంది గ్రంథకర్తలచే వ్రాయబడినది. ఈ పరిస్థితులలో బైబిలు భద్రపరచబడి ఒక అంశమును వృద్ధిచేసినట్టు తెలియుచున్నది. యిదే చాలా బలమైన సాక్ష్యము. పూర్వకాలపు పెద్దలందరు వారికన్న అధిక శక్తిగలవానిద్వారా అదుపు చేయబడెననుటకు బలమైన సాక్ష్యమున్నది. ప్రవచనములద్వారా వారు దేవుని భవిష్యత్ జ్ఞానమును తెలియజేసిరి. ఇది అందరికీ లభించు బహుమానము కాదు. యిట్టి ఉదాహరణములు బైబిలులో చాలావున్నవి. బైబిలు దేవుని చేత ప్రేరేపించబడి వ్రాయబడినదని యోచించినప్పుడే దీనిద్వారా దేవుని ఉనికిని ఋజువు చేసుకొనగలము.

## దేవుడేవిధముగా వున్నాడు?

దేవుడు ఏలాగున్నాడో అను విషయమునుగూర్చి మనము ఎరుగునట్లు బైబిలు నందు ఆయన ఏమి చెప్పకొనినాడో కొంత పరిశీలించుదాము. మనకు తెలిసినంత వరకు మాత్రమే ఆలోచించెదము గాని అంతకన్నా లోతుగా ఆలోచించము. క్రైస్తవ సంఘములో కూడా దేవునిగూర్చి రకరకాల ఉద్దేశ్యములున్నవి. ఆయన ఏ విధముగా వుండవలెనో దాని ప్రకారము తమ స్వంత ఊహకు అనుగుణముగా దేవునిని చాలామంది ఊహించుకొనెదరు. మరియు దేవుడు వారు తలంచినదానికి అనుగుణముగా లేనప్పుడు వారాయన యందు విశ్వాసమును సడలించుకొని, ఆయన నిజముగా వుండు విధానమును కూడా అంగీకరించక వ్యతిరేకించెదరు. ఉదాహరణకు మానవ కష్టములు, ఆకస్మిక ప్రకృతి విపత్తులు కలిగినప్పుడు ప్రేమగల దేవునిగా ఆయనను పొగడి, అనేక విషమ సమస్యలేర్పడినప్పుడు, తత్ఫలితముగా దేవునియెడల తమ విశ్వాసమును సడలించుకొనెదరు. అయితే మానవ ఆలోచనలకు అతీతముగా దేవుడు తనను గూర్చి బైబిలులో ప్రత్యేకముగా చెప్పకొనినాడు, మరియు ఈ లోకమునకు ఆయన చేయనైయున్న సంకల్పమును కూడా చెప్పియున్నాడు.

## అట్లయిన దేవునిగూర్చి బైబిలు మనకేమి చెప్పచున్నది?

అన్ని విషయములకు కాకపోయినను మన అవసరతలకు, పరిమితమైన మన ఆలోచనలు సరిపడు కొంత సమాచారమును బైబిలు మనకందించుచున్నది. దేవుని శరీరాకారము మనకు ముఖ్యము కాదు. ఆయన గుణగణములు మనకవసరము. ఆయన ఆకారమును సరిగా పోల్చుకొనవలెననిన ఆయనలోగల వివిధ రకముల గుణగణములన్నిటిని ఒకచోట చేర్చి, వాటికి ఒక రూపు నీయాలి. యిట్లు తన గుణములన్నిటిని కలబోసిన దేవుని మనము చూచినప్పుడు మానవాళి విశ్వసించు ప్రేమగల దేవుని మనము చూడగలము.

## సర్వ శక్తిమంతుడైన దేవుడు

మొట్టమొదటిగా దేవుని సర్వశక్తినిగూర్చి బైబిలు మనకు బోధిస్తుంది. పైన ఆకాశమందుగాని, క్రింది భూమి మీదగాని, భూమి క్రింద నీళ్ళలో గాని ఆయనతో సమానమైనవాడవున్నాడని ఎవనిని ఆయన అంగీకరించడు.

"...నేను తప్ప ఏ దేవుడును లేడు" (యెషయా 45:5).

"... నేను తప్ప వేరొక దేవుడున్నాడా? నేను తప్ప ఆశ్రయమార్గమేదియు లేదు. ఉన్నట్టు నేనెరుగను" (యెషయా 44:8).

"కాబట్టి పైనున్న ఆకాశమందును, క్రిందనున్న భూమియందును, యెహోవాయే దేవుడనియు, మరియొక దేవుడు లేడనియు నేడు నీవు ఎరిగి జ్ఞాపకమునకు తెచ్చుకొనుము" (ద్వితి. 4:39).

సర్వశక్తివంతుడగు దేవునిగూర్చిన ఈ ఉద్దేశ్యము యేసు క్రీస్తుద్వారా బయలుపరచబడినది. ఒక సందర్భములో తన తండ్రికి యేసు ఈ విధంగా ప్రార్థించినాడు.

"తండ్రీ! ఆకాశమునకును, భూమికిని ప్రభువా!" (మత్తయి 11:25). కొన్ని యితర సందర్భములలో ఆయన శ్రోతలకీలాగు చెప్పినాడు.

"తండ్రి నాకంటె గొప్పవాడు" (యోహాను 14:28).

నా తండ్రి అందరికంటే గొప్పవాడు (యోహాను 10:29).

లేఖనములన్నిటి యందలి ఏకగ్రీవ సాక్ష్యమిదే. దేవుడు ఈ సృష్టిలోని అంతిమ శక్తి అధికారి దేవుడే అని ఆ లేఖనములలో బయలుపరచబడినది. ప్రతి విషయములలోను ఆయన ఈ సృష్టికి తానైయున్నాడు. ఈ విషయములో ఏ విధమైన మినహాయింపునకు తావులేదు. దేవుడు సృష్టించి, కాపాడుచున్న సమస్తములో ఆయన కుమారుడు కూడా ఏదియు చేయనేరడు అని (యోహాను 5:19) యేసు ఒకసారి ప్రకటించినాడు.

దేవుని సృష్టిలో అతి ప్రాముఖ్యుడైన మానవునికి ఎట్టి స్వాతంత్ర్యము లేదు. "ఓ మనుష్యుడా! దేవునికి ఎదురు చెప్పుటకు నీవెవడవు. నన్నెందుకీలాగు చేసితివని రూపింపబడినది. రూపించి వానితో చెప్పునా? ఒక ముద్దలో నుండియే యొక ఘటము ఘనతకును, ఒకటి ఘనహీనతకును చేయుటకు మట్టి మీద కుమ్మరి వానికి అధికారము లేదా?" (రోమా 9:20,21).

దేవుడు సర్వశక్తివంతుడు మాత్రమే కాదు. ఆయనలోని నైతిక పరిపూర్ణత కారణముగా ఆయన ఏ తప్పిదమును చేయక, ఉత్కృష్టునిగా చెప్పబడినాడు. ఈ రాబోవు పాఠాలలో చూచెదము.

## నిత్యుడైన దేవుడు

అనంతమైన కాలగతినిగూర్చి అత్యల్ప జీవులమైన మనము యోచించడము అసాధ్యము. ఒక జీవి ప్రస్తుత కాలమందును, భవిష్యత్ కాలమందును ఎల్లప్పుడు జీవించునా? లేక నశించుపోవునా? అని యోచించుట అల్పజ్ఞానముగల మనకు అందనిది. ఇట్టి సంకుచిత మేధస్సుతో యీ సృష్టి జీవ రహస్యాన్ని మనుష్యుడు కనుగొని ఆస్వాదించలేడు.

నూతిలోని కప్ప పిల్ల ఆ నూతి ఓలని నీళ్ళు, నీళ్ళ అడుగు భాగాన గల రాళ్ళు, నాచు మొదలైనవి మాత్రమే ఈ సృష్టి అని అనుకొనును. గాలి అనే విషయాన్ని ఆ కప్పపిల్లఎరుగనే ఎరుగదు. మొక్కలు, జంతువులు గాలిని ఎరుగును గాని కొంతకాలానికి ఈ జీవరాసులకు గాలి, నీరు కూడా జీవితావసరముగా మారును.

ఈ ప్రపంచమునకు అవతలువన్న వాటినిగూర్చి కూడా మనకు అనుభవము లేదు. మన జ్ఞానమునకు మించిన వాటిని గూర్చి యోచించుట అజ్ఞాన మనిపించుకొనును. ఆయన లేని సమయము లేదని, తాను ఉండకుండ ఎన్నడు లేనని దేవుడే చెప్పినాడు.

"పర్వతములు పుట్టకమునుపు, భూమిని, లోకమును నీవు పుట్టింపక మునుపు యుగయుగములు నీవే దేవుడవు" (కీర్తన 90:2).

## శక్తిమంతుడు మరియు జ్ఞానవంతుడైన దేవుడు

దేవునియొక్క వేరొక గుణము ఏదనగా ప్రకృతిలోని మరికొన్ని గజిబిడి ఆకారములుగా కనిపించును గాని, దాని సరితూకమునుండి ఆయన గుణములు గ్రహించగలము, మరియు బైబిలులో ఈ విషయము స్పష్టముగా బోధించబడినది. సమస్తమైన తెలివి, జ్ఞానములకు మూలము దేవుడే. సమస్తము ఆయన ఎరుగును, మరియు సమస్తమును అర్థము చేసికొనగలడు. సమస్తమునకు ఆకారము చేసినవాడాయనే. ఆకారమును ఏర్పరచుటలోని ఆయన అనంత నైపుణ్యమును ఆధునిక విజ్ఞానము మనకు చూపించును.

ఈ ప్రపంచమందలి అనంత వస్తువులలోని అనంత రకములనుగూర్చి నీ వెన్నడైనా తలంచితివా? వివిధ రకములైన రాళ్ళను, ఖనిజాలను, వివిధ రకముల లోహములను, అనేక విధములైన ద్రవములను, వివిధ జంతువులను, దినదినము పెరుగుతున్న అనేక

జాతుల మొక్కలను, యివిగాక మనమింకను చూడలేని అనేక విషయములను ప్రతిదినము ఎరుగుదుము. అనగా శూన్యములోను, గాలిలోను వున్న వివిధ రకముల వాయువులను మనము చూడలేదు. యినుప ముక్కగాని వినీలాకాశంలో ఎగిరే పక్షిరాజు గాని, మంచి ఆకలిని పుట్టించగల గ్రుడ్ల సువాసనలు మరియు జంతుమాంసములు గాని, శనిగ్రహము గాని మొదలైన శనిగ్రహ సంబంధ విషయాలు కొన్నింటి కలయికలో సాధారణంగానే కనిపించును.

పైన చెప్పబడిన ఈ విభాగాలన్నీ చూస్తే కేవలము మూడు రకములైన చిన్న అణువుల కలయికతో యింత పెద్ద ప్రపంచము ఏర్పడి వివిధ ఏర్పాట్లను కలిగియున్నదని కొందరు ఊహించుచున్నట్లుగా నమ్మగలరు. సృష్టిలోని అణువుల నైజమును పరిశీలించు ప్రతి వైజ్ఞానిక శాస్త్రవేత్త పై విషయమును తప్పక అంగీకరించవలసినదే.

అన్ని పధార్థములలో అతి చిన్నది ఏది? లేక అనేక పెద్ద విషయాలకు మూలము ఏది? అని నిన్నెవరైనా అడిగినప్పుడు పరమాణువు అని నీవు చెప్పగలవా? నీవు చెప్పేది కూడ కొంతవరకు నిజమే కావచ్చు. సామాన్యంగా 92 రకములైన పరమాణువులున్నవి. వాటికి మన చుట్టు చూస్తున్న భూతముల జన్మయే మూలకారణములుగానున్నవి. ఇనుపకమ్మిలో ఇనుప పరమాణువులు ఏకమగును. అలాగే బొగ్గు పరమాణువులన్ని కలసి ఒక వజ్రముగా తయారగును. అలాగే ప్రాణవాయువులోని అణువులు, బొగ్గుపులుసు గాలి (జలవాయువు) అణువులు కలసి పంచదారగా మారును.

కాని వేరు వేరు అణువులు ఏకమై నేను చెప్పిన అతిచిన్న అణువులుగా అన్న ప్రోటానులు, న్యూట్రానులు, ఎలక్ట్రానులుగా ఏర్పడును. ఈ విధంగా బొగ్గుపులుసు గాలిలో ప్రోటాను, ఎలక్ట్రాను వుండును. ఇదే విధంగా ప్రాణవాయువులో 8 ప్రోటానులు, 8 ఎలక్ట్రానులు, 8 న్యూట్రానులు కలసి వుండును. పై రెండు విషయాలకు భిన్నమైనది ఇనుము, అయినను యిది ఈ పై మూడు విషయముల కలయికతోనే ఏర్పడును గాని ఒక్కొక్కటి 26 పాళ్ళు కలిసి ఇనుముగా తయారగును. గనుక 92 రకములైన అణువులలోను ఈ మూడు ప్రాథమిక మూల పధార్థములు కలిసియుండును.

ఈ మూడు అణువులు ఒక ప్రత్యేకమైన క్రమ పద్ధతిలో కలిసి మన చుట్టు వున్న అనంత సృష్టిని పుట్టిస్తున్నవి. ఇన్ని రకముల జీవరాసులు మరియు జడ పదార్థములు కేవలము మూడు మూల పదార్థముల కలయికతో ఏర్పడునని ఎవరు తెలుస్తారు? పరలోక దేవుని జ్ఞానానికి, ఆయన నైపుణ్యానికి ఇది కేవలము ఒక ఉదాహరణ మాత్రమే. యిట్టి ఆశ్చర్యకరమైన విషయాలను మానవుడు విజ్ఞాన శాస్త్రముద్వారా అవగాహన చేసికొనుటకు మొదలు పెట్టినాడు, గాని వీటన్నిటినిగూర్చి ఆలోచించి, సిద్ధపరచి, సృజించిన వాడు ఇంకెంత అనంతమైన గొప్పవాడో!!!

దైవిక జ్ఞానమునుగూర్చిన యిట్టి ఆలోచన, ఆయన కార్యముయొక్క ముఖ్యోద్దేశము కూడా యింత మంచిదేనను నమ్మకము కలిగించును. ఈ పరమాణువును సృజించిన దేవుని మహాజ్ఞానము చాలా తెలివైనది, న్యాయానుసారమైనది, సంతృప్తికరమైనది.

కాని కేవలము జ్ఞానమువుండిన సరిపడదు. మన మనస్సుయొక్క ఉద్దేశ్యమును ప్రయోగించగల శక్తి కూడా వుండాలి. దేవుడు ఒక్కడే సర్వోత్తముడని, సర్వశక్తి మంతుడని తెలియుచున్నది. గనుక దేవుని నైజములనుగూర్చి చెప్పదలచినప్పుడు ఆయన జ్ఞానమును, సర్వోన్నతమైన ఆయన శక్తిని కూడా మనము వివరించాలి.

"జ్ఞాన శౌర్యములు ఆయనయొద్ద వున్నవి" (యోబు 12:13).

దేవుడు జ్ఞాన, బలములు గలవాడు (దాని. 2:20).

యెహోవా, నీ కార్యములు ఎన్నెన్ని విధములుగా నున్నవి. జ్ఞానముచేత నీవు వాటన్నిటిని నిర్మించితివి. నీవు కలుగజేసిన వాటితో భూమి నిండియున్నది (కీర్తన 104:24).

## దేవుని ఆత్మ (ఊపిరి)

దేవుడు తన చిత్తమును నెరవేర్చుకొనుటకు ప్రాతినిధ్యము వహించు మార్గమును () బైబిలులో దేవుని ఆత్మ అని చెప్పబడింది. దేవుని శక్తిని యిది కేవలము పర్యాయపదము, మరియు ఆదికాండము మొదటి వచనములోనే యిది మనకు తెలియబడింది. ఆదియందు భూమిని క్రమ్మిన జలములను గూర్చి చెప్పుచు: దేవుని చుట్టతజ్మ జలములపై అల్లాడుచుండెను ( ఆది.కా. 1:2) అని వ్రాయబడింది. మరియు ఆత్మ ద్వారా లేక దేవుని శక్తిద్వారా సమస్తము సృజించబడి, నడిపించబడుచున్నదని బైబిలు సందలి యితర వచనాలు

మనకు నేర్పుచున్నవి.

ఆయన ఊపిరి విడువగా ఆకాశ విశాలములకు అందముపచ్చును (యోబు 26:13).

నీవు నీ ఊపిరి విడువగా అవి సృజింపబడును, అట్లు నీవు భూతలములను నూతనపరచుచున్నావు (కీర్తన 104:30).

దేవుని ఆత్మ నన్ను సృజించెను. సర్వశక్తుని యొక్క శ్వాసమునాకు జీవము నిచ్చెను (యోబు 33:4).

సర్వాంతర్యామియగు దేవుడు తన ఆత్మ (ఊపిరి) ద్వారా సమస్తమును గ్రహించి ఈ సృష్టియందలి ప్రతి విషయమును క్రమబద్ధము చేయుచున్నాడని దీని ద్వారా తెలియుచున్నది. దావీదు భక్తుడు ఒక కీర్తనలో ఈ విషయమును చక్కగా వివరించినాడు.

నీ ఆత్మ యొద్ద నుండి నేనెక్కడికి పోవుదును? నీ సన్నిధి నుండి నేనెక్కడికి పారిపోవుదును? నేను ఆకాశమున కెక్కినను నీవు అక్కడను ఉన్నావు. నేను పాతాళమందు పండుకొనినను నీవు అక్కడనున్నావు. నేను వేకువ రెక్కలు కట్టుకొని సముద్ర దిగంతములలో నివసించినను అక్కడను నీ చేయినన్ను పట్టుకొని నడిపించును. నీ కుడిచేయి నన్ను పట్టుకొనును. (కీర్తన 139:7-10).

మరియు ఇదే విషయమును దేవుడే స్వయముగా యిర్మీయాకు జ్ఞాపకముచేసినాడు.

యెహోవా సెలవిచ్చిన మాట యేదనగా నాకు కనబడకుండ రహస్యా స్థలములలో దాగగలవాడెవడైనా కలడా! నేను భూమ్యాకాశముల యందంతట నున్నవాడను కానా (యిర్మీయా 23:24).

## పరిశుద్ధాత్మ

మండుటెండలో సూర్యుని కెదురుగా భూత అద్దాన్ని పెట్టి ఒక కాగితానికి చిన్న చిల్లు పెట్టి చూచావా? దేవుని ఆత్మకు, పరిశుద్ధాత్మకు గల సంబంధము గూర్చి దీనిని ఒక ఉదాహరణగా తీసికొనగలవు. ఇచ్చట సూర్యకిరణాలు మండుటెండలో కూడా ఒక కాగితాన్ని కాల్చగల శక్తి వుండదు గాని వాటిని ఒకేచోట భూతఅద్దము ద్వారా కేంద్రీకరించినప్పుడు ఆ కిరణాలతో అనంతమైన వేడి పుడుతుంది. కాగితాన్నే కాదు, దేనినైనా కాల్చివేస్తుంది. అనగా దేవునియొక్క పరిశుద్ధాత్మ కూడా యిట్టిదే. కేంద్రీకరింపబడిన దేవుని ఆత్మయే పరిశుద్ధాత్మ అని చెప్పబచ్చును. బైబిలులో వ్రాయబడిన కొన్ని అసాధారణ అద్భుతములు చేయబడుటకై దేవుని యొక్క పరిశుద్ధాత్మ, దేవుని చేత వాడబడినది.

భౌతికపరమైన తండ్రి ప్రమేయము లేకుండ యేసు తన తల్లియైన మరియ గర్భములో ప్రవేశించుటయే, ఈ లోకములో అన్నిటికన్న గొప్ప అద్భుతము. దేవదూత మరియకు వివరించుచు యిది పరిశుద్ధాత్మయని చెప్పినది.

పరిశుద్ధాత్మ నీ మీదికి వచ్చును. సర్వోన్నతుని శక్తి నిన్ను కమ్ముకొనును. కనుక పుట్టబోవు శిశువు పరిశుద్ధుడై దేవుని కుమారుడనబడును (లూకా 1:35).

పరిశుద్ధ గ్రంథ రచయితలను నడిపించుట ఈ పరిశుద్ధాత్మ యొక్క మరియొక ముఖ్య కార్యము. దీనినిగూర్చి మరియొక అధ్యాయములో చూచెదము.

పరిశుద్ధత అను పదములో ఏ విధమైన మర్మము లేదు. బైబిలు గ్రంథము వ్రాయబడిన ఆదిమ గ్రీకు భాషలో పరిశుద్ధత అనగా వేరుపడుట వేరుగా నుండుట అని భావము. పరిశుద్ధాత్మ అనగా దేవుని యొక్క ప్రత్యేక ఉద్దేశ్యము నిమిత్తము వేరుపరచబడిన దేవుని ఆత్మయని భావము.

## ఈ భూమి మరియు జీవితము యొక సృష్టికర్తయైన దేవుడు

దేవుని యొక్క జ్ఞానమును ఆయన శక్తి పనిచేసిన విధానును చూచుటకు సరియైన ఉదాహరణను మనము చూడవలెననిన, ఈ భూమిని, అందు నివసించుచున్న అనంతకోటి జీవరాసులను మనము పరిశీలించవలసియున్నది.

ఆకాశమును, భూమిని, సముద్రమును వాటిలో వుండు సమస్తమును సృజించిన జీవము గల దేవునివైపు తిరుగవలెనని మీకు సువార్త ప్రకటించుచున్నాను (అపొ.కా. 14:15).

పరిణామ సిద్ధాంతములను వల్లించు శాస్త్రవేత్తలతో వాదించు సమయము,

యిదికాదు. కాని యిట్టి శాస్త్ర వేత్తలతో వాదించి, రచించిన పుస్తకములను నేను మీకు చెప్పుదును. వారి సిద్ధాంతములకు అనిశ్చితమైన ఋజువులను మాత్రమే వారు చూపగల్గిరి. (ఉదా. ) కాని క్రైస్తవులు, మరియు యితర ముఖ్య శాస్త్రజ్ఞులు అను రెండు విషయములను గూర్చి చెప్పనుద్దేశించుచున్నాను.

క్రైస్తవులు మరియు పరిణామము

మన నాయకుడైన యేసు, తనను వెంబడించుమని కోరినవాడు, పాత నిబంధనలో ఈయన ప్రత్యేక సృష్టిగా నమ్మదగినవాడని క్రైస్తవులకు నేను చెప్పగలను. పరిసయ్యుల ప్రశ్నకు యేసు సమాధానమిచ్చుచు మొట్టమొదటి మానవ దంపతులను గూర్చి ఈలాగు చెప్పినాడు.

సృజించినవాడు ఆదినుండి వారిని పురుషుని గాను, స్త్రీనిగాను సృజించెను... మీరు చదువలేదా (మత్త. 19:4).

క్రొత్త నిబంధన రచయితలు క్రైస్తవ విమోచనా సిద్ధాంతములను వివరించుచు ఆదికాండము ప్రారంభ అధ్యాయములందలి సంఘటనలు యధార్థముగా జరిగినట్లే భావించిరి. ఆదాము పతనమును గూర్చి మనము ఈ విధముగా చదివెదము.

ఒక మనుష్యుని ద్వారా పాపమును, పాపముద్వారా మరణమును ఏలాగు సంభవించెనో (రోమా 5;15)

కాని ఈ మరణము యేసు కార్యముద్వారా తొలగించబడగలదు. అది ఏలాగు సాధ్యము?

ఒక మనుష్యుని అవిధేయత వలన అనేకులు పాపులుగా ఏలాగు చేయబడిరో, ఆలాగే, ఒకని విధేయత వలన ఆనేకులు నీతిమంతులుగా చేయబడుదురు (రోమా 5:19).

ఆదామునందు అందరు ఏలాగు మృతిపొందుచున్నారో, ఆలాగుననే క్రీస్తునందు అందరు బ్రదికింపబడుదురు (కొరింథీ 15:22)

ఈ విధముగా ఒకానొక నిర్ధిష్ట సమయములో ఒకడు చేసిన బాహాటమైన తప్పిదమును బట్టి పాపము ఈ లోకములోనికి ప్రవేశించినట్టు పరిశుద్ధ గ్రంథము యొక్క స్పష్టమైన బోధయైయున్నది. ఒక క్రైస్తవ పరిణామవాది క్రీస్తు నుండి గాని, అపొ.పౌలునుండి గాని ఒక ప్రత్యేకమైన వేదాంతమును పొందవలెను.

జీవితము యొక్క మూలము

శాస్త్రవేత్తలకు, గ్రుడ్డిగా వారిని అనుసరించు వారికి నేను చెప్పునదేమనగా – జీవిత పరిణామ సిద్ధాంతము అసాధ్యమని యిటీవలె వైజ్ఞానిక సంబంధమైన యీ రెండు సిద్ధాంతములు కనుగొనబడినవి. కార్డిఫ్ విశ్వవిద్యాలయ మందలి ఎప్లయిడ్ మేథమేటిక్స్ మరియు ఎస్ట్రానమీ ప్రొఫెసర్ చంద్రా విక్రమ్‌సింగ్ అనునతడు తన విజ్ఞానాభివృద్ధిని ఈ విధముగా వర్ణించినాడు.

విజ్ఞాన శాస్త్రము ఏ విధమైన సృష్టి పదార్థముతోను స్థిరముగా వుండదని విశ్వసించుటకు నా వైజ్ఞానిక శిక్షణా ప్రారంభములో అత్యధికముగా బోధింపబడితిని.

గాని అతడు మరియు వేరొక జ్యోతి శాస్త్రజ్ఞుడు ప్రొఫెసర్ సర్ ఫ్రెడ్ హోయిలీ గారు జీవిత ప్రారంభమును తమకు తాముగా లెక్కించినప్పుడు ఈ పైవుద్దేశ్యము పటాపంచలయినది. ఈ యిద్దరు $10^{40000}$ విలువ కనుగొనిరి. క్లుప్తముగా చెప్పవలెననిన $10^{3}$ అనగా 10్10్10 అనగా 1000 అని అర్థము. అదే విధముగా $10^{6}$ అనగా 1,000,000 మరియు 150 అనగా 1 అంకె ప్రక్కన 50 సున్నలు పెట్టవలెనని భావము. 100,000,000,000,000,000,000,000,000,000,000,000,000,000,000,000,000, యిపుడు $10^{40000}$ అనుదానికి విలువ వ్రాయవలెననిన ఈ పుస్తకములో సుమారు 20 పుటలు పట్టవచ్చు. ఒకానొక సందర్భములో 1000 నుండి 1కి మధ్యగల బేసి సంఖ్యలను ($1-10^{3}$) వ్రాయవలెననిన అవి చాల అరుదైన అవకాశముగా భావించెదవు. సాధారణంగా ఒక మిలియనుకు ఒక అవకాశము వచ్చినప్పుడు నిజముగా వ్రాయుటకు ఎంతమాత్రము యిష్టముండదు. ఒకవేళ $10^{50}$ సంఖ్యలోని బేసి సంఖ్యలను వ్రాయవలసివస్తే అది జరుగని పని అని, అసాధ్యమని గణాంక నిపుణులు చెప్పెదరు. అపను దానికి విలువ వ్రావలెనని ఈ పుస్తకములో సుమారు 20 పుటలు పట్టవచ్చు. ఒకానొక సందర్భములో 1000 నుండి 1కి మధ్యగల బేసి సంఖ్యలను

అయితే $10^{4000}$ సంఖ్యలోని బేసి సంఖ్యల పరిస్థితి ఏమిటి. అని ప్రొ॥విక్రమ్ సింగ్ ఈ క్రింది విధంగా వ్యాఖ్యానించినట్టు 1981 ఆగష్టు 14న డెయిలీ ఎక్స్‌ప్రెస్‌లో ప్రకటించబడినది.

జీవితమనునది ఈ భూమిపై రసాయినిక మార్పువలన ఆకస్మాత్తుగా సంభవించినదనుట ఒక యిసుక రేణువు అన్ని గ్రహాలలోను గల సముద్రపు యిసుక పొరలలోను ఒకే విధముగా వుండాలని ఆశించుట వంటిది.

మామూలుగా చెప్పాలంటే

ఈ భూమిపై అనాలోచితమైన జీవిత ప్రారంభమనునది చెప్పుచున్న యెడల అది అబద్ధమును, అసంగతమును, అసంగతమునైయున్నది.

మరియు దేవుడు లేడని చెప్ప ఒక బౌద్ధుడీవిధంగా చెప్పాడు.

మానవుడే - దేవునికి మారునను భావమును తుడిచి పెట్టుటకు ప్రస్తుతము నా యొద్ద మతపరమైన వాదన ఏదీ లేదు. మనందరిది బాహాటమైన ఆలోచన. దీనికి న్యాయపరమైన ఆలోచన ఒక్కటే. జీవితమునకు సరియైన జవాబు సృష్టి.

సుమారు 3000 సం॥ల నుండి బైబిలు ఈ విధంగా చెబుతుంది.

నీ యొద్ద జీవపు ఊట గలదు (కీర్త 36:9).

## న్యాయమైన దేవుడు

దేవుని జ్ఞానము ఆయన శక్తిని గూర్చి గ్రహించిన మనము ఆయన నైతిక గుణములను చూచెదము. వీటన్నిటిలో ముందుగా యోచించవలసినది ఆయన న్యాయము మరియు నిష్పక్షపాతము. దేవుడు జ్ఞానములోను, శక్తిలోను సర్వోన్నతుడు గనుక నైతిక విషయములన్నిటిలో ఆయన ఏతప్పిదమును చేయడు, చేయలేడు. సత్యము, ధర్మము, న్యాయము అనునవి లేఖనముల యందంతట ఆయనకే అపాదించబడినవి.

యన చర్యలన్నియు న్యాయములు. ఆయన నిర్దోషియై నమ్ముకొనదగిన దేవుడు, ఆయన నీతిపరుడు. యథార్థవంతుడు (ద్వితి. 32:4)

ప్రభువా, దేవా, సర్వాధికారీ, నీ క్రియలు ఘనమైనవి, ఆశ్చర్యమైనవి, యుగములకు రాజా, నీ మార్గములు న్యాయములును, సత్యములునైయున్నవి. ప్రభువా నీవు మాత్రము పవిత్రుడవు (ప్రకటన 15:3,4).

భూమి మీద కృప చూపుచు నీతి న్యాయములు జరిగించుచునున్న యెహోవాను నేనేయని గ్రహించి, నన్ను పరిశీలనగా తెలిసికొనుటను బట్టియే అతిశయింపవలెను. అట్టి వాటిలో నేనానందించువాడను అని యెహోవా సెలవిచ్చుచున్నాడు. (యిర్మీయా 9:24).

ఈ విషయాలను గూర్చి లోతుగా చర్చించవలసియున్నది. ఈ ప్రపంచము ఒక చపల చిత్తుడైన దేవుని ఆధీనములో లేదు. బైబిలు రచయితల కాలములో యితర దేశముల యందు పూజింపబడెడి కల్పిత దేవతలకును, బైబిలునందలి ఈ దేవునికి గొప్ప వ్యత్యాసమున్నది. ఆనాటి దేవతలనబడువారు ద్వేషబుద్ధి, అపకార బుద్ధి గలిగినవారు, తోటి దేవుళ్ళపైన వారికోపము రగిలి, తిట్టుకొని, చివరికి యుద్ధాలుచేసి, వారి అనుచరులద్వారా మానవులపై కోపములో బాధలు, రోగములు కలుగజేసేడివారు. యిందుకు ఆధారముగా మధ్య ప్రాశ్చ్యదేశాలలో పూర్వకాలపు వ్రాతలీవిధముగానున్నవి.

మానవ జీవితము స్వంతనైతిక నియమములలో బంధింపబడిన నీతియుక్తమైన దేవుళ్ళతో నిర్ణయింపబడలేదు గాని సకలదేవతల నారాధించు నాయకుల అనిశ్చిత అకారణ భావోద్రేకములపై ఆధారపడియున్నది. ()

మనకు తెలిసిన ఈ సత్యమునుబట్టి చూచిన పూర్వకాలము నుండి క్రూరముగా పరిపాలన చేసిన పాలకులు దేవతలవలె పాలించి ఈ భూమిమీద దుఃఖమును క్రూరమును ద్వేషమును అభివృద్ధి చేసిరి. అయితే ఈ సృష్టికి రాజు న్యాయవంతుడైన దేవుడని, నీతిగా చరించుటలో పొరబడడని తెలిసికొనుట ఎంత ఆనందము, ఎంత తృప్తికరము, దేవుని గూర్చిన ఈ గంభీరమైన బోధ, ఆయన ప్రకటన సత్యమునకు గల సాక్ష్యములలో ఒకటిగా వున్నది. బైబిలు రచయితలు స్వంతముగా వ్రాసియుండినయెడల వారికాలములో అనగా 3000-4000 సం॥ల నాటి సమకాలిక లౌకిక రచయితలు వాడిన మాటలతోనే, దేవుని వర్ణించియుండెడివారు.

మన నిమిత్తమైన ఈ లోకమునర్థముచేసికొనుటకు మనము చేయు ప్రయత్నముల యందు దేవునినీతిని, నైతిక విలువను మనము ఎల్లప్పుడు

జ్ఞాపకముచేసికొనాలి. అనేకమైన సమస్యలకు కారణములు కనుగొనుటలో అప్పుడప్పుడు కొంత కష్టమగును. గాని దేవుని అనంత జ్ఞానము, ఆయన మంచితనములకు మన సంకుచిత జ్ఞానమును అడ్డుపడనీయరాదు. పౌలు ఈ విధంగా చెప్పుచున్నాడు.

దేవుని యందు అన్యాయము కలదా, అట్లనరాదు (రోమా 9:14).

ప్రేమపూర్ణుడు, దయాపూర్ణుడైన దేవుడు

దేవునిగూర్చిన మానవ ఆలోచనల కన్న అధికముగా బైబిలు చెప్పుచున్నది. పూర్వకాలపు లౌకిక రాజ్యములందలి దేవతలు, దేవుళ్ళు చాల కఠినాత్ములు, క్రూరులై అనగా అధికారమునొందిన మనుష్యులే దేవుళ్ళనిపించుకొనుచు వారి భక్తుల నుండి కఠినమైన కోరికలు అర్జించెడివారు. కొన్ని సమయాలలో తమను ఆరాధించు భక్తులు యెదుట అతి భయంకర రూపమును ప్రదర్శించెడివారు. భక్తులకు, దేవుళ్ళకు మధ్య ఎట్టి ప్రేమయైనను కనుపించెడిది కాదు.

పైవాటికి బైబిలు ఎంతో విరుద్ధముగానున్నది. మానవాళిని సంరక్షించువానిగా బైబిలు ద్వారా దేవుడు మనకు బయలుపరచబడినాడు. ఆయనను ఎరుగని వానిని కూడా ఆయన రక్షించనున్నాడు.

ఆయన చెడ్డవారి మీదను, మంచివారి మీదను తన సూర్యుని ఉదయింపజేసి, నీతిమంతుల మీదను ఆ నీతిమంతుల మీదను వర్షము కురిపించుచున్నాడు. కాని ఈ సంబంధము మరింతగా పెరిగి తండ్రి, బిడ్డల సంబంధముగా మారినది.

తండ్రి తన కుమారులయెడల జాలిపడునట్లు యెహోవా తనయందు భయభక్తులు గలవారి యెడల జాలిపడును (కీర్త. 103:13) ఈ జాలిని దేవుడు కరుణగా పెంపొందించినాడు.

నీ దేవుడైన యెహోవాను నేనే... నన్ను ప్రేమించి, నా ఆజ్ఞలు గైకొనువారిని వెయ్యి తరములవరకు కరుణించువాడనై యున్నాను (నిర్గ. 20:2,6).

యెహోవా దీర్ఘశాంతుడును, కృపాతిశయుడును... (సంఖ్య 14:18)

అన్నిటికన్న అధికముగా మానవుని రక్షణ సంకల్పములోను, భావికాలములో మానవుని తనతో కలుపుకొనుటలోను దేవుని ప్రేమ ప్రదర్శించబడినది.

దేవుడు లోకమునెంతో ప్రేమించెను. కాగా తన అద్వితీయ కుమారునిగా పుట్టినవానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశించక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను (యోహాను 3:16).

న్యాయమైన దేవుడు మరియు రక్షకుడు

దేవుని గుణగణములను గూర్చిన చర్చను ముగించుచు, ఒక ముఖ్య విషయమును గూర్చి చూచెదము. ఆయనలోని నీతిన్యాయములు, మరియు ప్రేమనుగూర్చి చర్చించెదము. మానవరీత్యా యివి రెండును ఒకదానికొకటి సరిపడవు. దేవునిలో ఎల్లప్పుడు వుండు నిత్యనీతిమూలముగా, మానవుని దుష్టమార్గములన్నియు శిక్షార్హములే. మానవ పాపమును మరచిపోవుట యనగా ఆయన తన నైతిక సూత్రములను ప్రక్కకు నెట్టుటయే గాక ఆయన శ్రేష్ఠత్వమును కూడా ప్రక్కకు నెట్టి, చెడును విసర్జించక ప్రేమించినట్లవుతుంది. ఆయన ప్రేమ పాపమును ప్రేమించునది కాదు పాపమును క్షమించునది. అదియునుగాక ఆయన ప్రేమ మానవాళిని క్షమించుటకై కోరుకుంటుంది. మరియు అట్టివానిని ఆయన యొద్దకు, ఆయన సహవాసమునకు ఆహ్వానించును. మానవరీత్యా చెప్పవలెననిన దేవుని యొక్క ఈ రెండు గుణములు ఒకదానికొకటి విరుద్ధము. ఆయన ప్రేమ, ఆయన న్యాయము ఒక దానికొకటి సమాధానపడవు, కాని మన పరలోకపు తండ్రి తన కుమారుని ఒకే ఒక క్రియద్వారా దీనిని సాధించినాడు. మనము ఈ సంగతిని 9వ అధ్యాయములో చదువబోతున్నాము. యేసు క్రీస్తు ద్వారా దేవుడు ఈలాగు మాట్లాడుచున్నాడు.

నేను నీతిపరుడనగు దేవుడను, రక్షించువాడను నేనే... (యెషయా 45:21).

4వ అధ్యాయము

## రాజ్యము యొక్క ప్రామాణిక గ్రంథము

ఈ పుస్తకములో ఒక ప్రామాణిక సమాచార మూలగ్రంథముగా బైబిలును నేను ఉపయోగించితిని. యిప్పుడు దానిని ఈ విధముగా చూచుట ఎంతవరకు న్యాయమో నిశితముగా పరిశీలించెదము.

ఈ భూమిపై అతిజ్ఞానవంతమైన జీవులను సృజించగల, శక్తివంతుడైన జ్ఞానవంతుడైన దేవుడు వుండి యున్నయెడల, ఆయనకు, వారికి మధ్య అనుసంధాన మార్గము ఒకటి వుండియుండునని తలంచుట న్యాయ సమ్మతమే. ఇంకా కొంచెము దూరమాలోచించెదము. మానవుని సృజించు వుద్దేశ్యమే ఆయనకుండిన యెడల, తనను గూర్చి మానవునికి సమాచారమునందించు మార్గము ఒకటి ఆయనకు వుండియుండాలి. మరియు ఆ ఉద్దేశ్యము నిమిత్తము మానవుని సంబంధము దేవునిపై అతడు స్పందించు దానిపై ఆధారపడియుంటే, అట్టి అనుసంధాన మార్గము న్యాయమును, కోరదగినది మాత్రమే గాక చాల అవసరమైనట్టిదీ కూడా.

నడవగలిగే శక్తి, తప్పులు లేకుండ శుద్ధమైన భాష మాట్లాడుట అలవరచుకొన్న మనుష్యునివలె, పిచ్చుక అల్లుట వంటి గూళ్ళు మొదలైనవన్నియు ముందు చూపునకు మాదిరులు. యిట్టి భౌతిక మానసిక శక్తి సామర్థ్యములవలెనే, దేవుని గూర్చిన సమాచారము కూడా మన మెదడులో ఆలోచించుటద్వారా ముందుగానే కార్యక్రమము నిర్దేశించబడి యుండాలి. కాని యిట్టి మధ్యస్తుమార్గములద్వారా మానవుడు స్పందించుటకు దేవుడంగీకరించలేదు. యాంత్రికమైన తాత్కలిక జ్ఞానములు, ప్రతిస్పందనలు ఆయన కోరడం లేదు. ఒక మర మనిషి (రోబోట్) దానిని తయారు చేసిన వ్యక్తికి ఆత్మీయ తృప్తిని ఈయలేవు.

ప్రజలలో ఒకరినొకరు అర్థముచేసికొను సర్వసాధారణ విధానము భాష ప్రయోగము లేక భాషను వ్రాయుట, లేక మాట్లాడు విధముగానే. దేవుడు మానవునితో మాట్లాడుటకు, తన సంకల్పమును అతనికి తెలియజేయుటకు దేవుడు ఈ భాషనే అనుసంధానముగా వాడినాడు. సృష్టికర్తకు, మానవునికి మధ్య అనుసంధాన మార్గము పరిశుద్ధ గ్రంథమని చెప్పబడుచున్నది. ఈ విషయమునకు కొన్ని సాక్షాధారములనుగూర్చి ఈ అధ్యాయములో క్లుప్తముగా చూచెదము.

### బైబిలును గూర్చిన కొన్ని సత్యాలు

ఒకటి లేక రెండు తరముల వెనుకటివారు, బైబిలు యొక్క ప్రాథమిక సత్యాలను మరచిపోలేదు గాని నేటికాలములో పరిశుద్ధ గ్రంథాన్ని ఎందరో నిర్లక్ష్యము చేయుట పరిపాటియైనది. యిందు యూదులను గూర్చి తెలియజేయు పాతనిబంధన గ్రంథము, యేసు క్రీస్తు జీవితమునుగూర్చి తెలియజేయు నూతన నిబంధన అను రెండు భాగములున్నట్టు కొందరు ఎరుగకున్నారు. ఈ రెండు భాగములలోను పరిశుద్ధ గ్రంథాన్ని అలక్ష్యముచేయుట పరిపాటియైనది.

ప్రపంచ గ్రంథాలన్నిటిలోను పురాతన గ్రంథము బైబిలు. యిది సుమారు క్రీ.పూ. 1500 సం॥ – క్రీ.శ. 100 సం॥ల మధ్యకాలములో వ్రాయబడినది. నిజముగా యిది ఒక ఐక్యగ్రంథము కాదు. వివిధ పరిమాణములతో యిందు 66 గ్రంథములు ఇమిడియున్నవి. పాతనిబంధనలో 39 గ్రంథములు, క్రొత్త నిబంధనలో 27 గ్రంథములు కలిసి ఒకే సంపుటిగా కూర్చబడినది. క్రీ.పూ. 3వ శతాబ్ద కాలమునకు పాత నిబంధన గ్రంథము వ్రాయుట ముగిసినది, క్రీ.శ. ఇంత అధికకాలములో ఈ గ్రంథాన్ని సుమారు 40 మంది రచయితలు పూర్తి చేసారు. వీరందరు వివిధ వృత్తులవారు, వివిధ ఆర్థికస్తోమత, సంఘముతో స్థానములు కలిగియున్నారు. రాజులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, యాజకులు, వైద్యుడు, సుంకపుగుత్తదారుడు, గొల్లలు, పొలములలో కూలివాళ్ళు, పల్లెవారు, మరియు సైన్యాధికారులు ఈ రచయితలలో వున్నారు. కొన్ని వందల మైళ్ళ దూరములోనున్నవారు, కొన్ని వందల సంవత్సరాల మధ్య వ్యత్యాసములలోను ఈ 66 గ్రంథములు వ్రాయబడినను సారస్వత విషయముల మధ్య భేదము, వాటి విధానము ఒకదానికొకటి చాలాదూరము. ఈ గ్రంథాలలో కొన్ని చారిత్రాత్మకమైనవి, కొన్ని దేశల నిర్మాణానికి కారణమైన న్యాయవిధులు, వ్యక్తిగత పత్రికలు ఈ బైబిలులోవున్నవి. అనుదినము మనలను నడిపించగల పద్యములు కీర్తనలు యిందు చూడగలము. కొన్ని గ్రంథాలు ఉపమాన రీతిలోను, కొన్ని రూపకాలంకారములు గాను చెప్పబడినవి.

## రెండు నిబంధనలు – ఒకే గ్రంథము

పాత నిబంధనయొక్క ప్రాముఖ్యత ఎల్లప్పుడు గుర్తించువారు బహు తక్కువ, అది క్రొత్త నిబంధన గ్రంథము పాత నిబంధనపై ఆధారపడియున్నదని కూడా ప్రజలు గుర్తించరు. యేసు క్రీస్తుకు లభించిన బైబిలు కేవలము పాత నిబంధన గ్రంథము మాత్రమే. యేసునకు మాత్రమే గాక ఆదికాలపు ఆయన అనుచరులకు కూడా పాతనిబంధన గ్రంథము మాత్రమేయున్నది. మరియు అసలైన క్రైస్తవబోధ ఈ పాతనిబంధన పై ఆధారపడియున్నది. క్రొత్త నిబంధన వ్రాయబడినప్పుడు ఆది కాలపు క్రైస్తవ విశ్వాసములు, వాటి అనుసరణ వ్రాయబడినది. వందలాది పాత నిబంధన వచనములు క్రొత్త నిబంధనలో ఉదహరించబడి, క్రొత్త నిబంధనలో వివరించబడు సంఘటనలకు ఉదాహరణలు, వాటికి పాతనిబంధన సాదృశ్యములు యిందు వ్రాయబడినవి. ఇందుకు సంబంధించిన గణాంక వివరములు ప్రాముఖ్యము. క్రొత్త నిబంధనలో 276 పాతనిబంధన వచనములు బాహుటముగాను, 100 వచనములు వేరు మార్గములుగాను వ్రాయబడినవి, మరియు కనీసము క్రొత్త నిబంధనకు 119 పాతనిబంధన ఉదాహరణలీయ్యబడినవి.

## ప్రేరణ లేక ఆవేశము

బైబిలు అన్నిటికన్న ప్రాముఖ్యమైనదిగా చెప్పకొనునది. ఈ గ్రంథము దేవుని ప్రేరణ మూలముగా వ్రాయబడినది. ప్రేరణ అనుదానికి హెబ్రీ భాషలో దేవుని ఊపిరి అని అంటారు. దేవుడు తన ఊపిరిని ఏ విధముగా ప్రయోగించెనో ఆ విధానాన్ని తెలుపుతుంది. ఈ ప్రేరణ లేక, ఆవేశముద్వారా దేవుడు తన ఉపదేశమును ఈ 40 మంది రచయితలకు ఏ విధముగా తెలియపరచినాడో ఆ విధానమును బట్టి వారు దానిని ఏవిధముగా వ్రాయగలిగినారో ఈ దైవావేశములో వివరించబడినది. ఇవి ఆయా రచయితల స్వంతమాటలు కావు. ఆవేశము పొందినవాడు వెంటనే ఆ సత్యమును దాచి యుంచును లేక వ్రాసియుంచును. బైబిలునందలి ప్రవచన భాగములను చూచినప్పుడు ఆయా వాక్యముల మూలములను తెలియజేయు అనంతమైన మాటలున్నవి.

"యెహోవా మాట ఆలకించుడి" (యెషయా 1:10).

"యెహోవా ఆత్మ నాద్వారా పలుకుచున్నాడు, ఆయన వాక్కు నా నోట వున్నది" (2సమూ23:2)

"యెహోవా బహువు బలముగా నాతో చెప్పియున్నాడు" (యెషయా 8:11).

"యెహోవా ... సెలవిచ్చిన వాక్యమిదే" (యెషయా 16:13).

"యెహోవా యొద్ద నుండి యిర్మీయాకు వాక్కు ప్రత్యక్షమై" (యిర్మీయా 35:1).

"యెహోవా సెలవిచ్చునదేమనగా" (యిర్మీయా 21:8).

యిట్టి దైవ సందేశములను ప్రవక్తలద్వారా ప్రజలు వినిన అనేక సందర్భములలో యితడు దేవుని ఆలోచనలకు ఒక వాహనమైయున్నాడు. ఆలాగే జనులు తమ కోరికలను దేవునికి విన్నవించుమని ఈ ప్రవక్తలను కోరిరి. ఒక సందర్భములో రాజు యిర్మీయాను ఈ విధముగా కోరినాడు.

" యెహోవా... మనకు తోడైయుండునో లేదో దయచేసి మా నిమిత్తము యెహోవా చేత నీవు విచారించుము..." (యిర్మీయా 21:2).

ఆవేశముద్వారా పాతనిబంధన కలిగినదను నిజ నిర్ధారణకు క్రొత్త నిబంధనలో అనేక వాక్యాధారములున్నవి. అపొస్తలుడైన పౌలు యవ్వనుడైన తిమోతికి ఈ విధముగా వ్రాయుచున్నాడు.

"పరిశుద్ధ లేఖనములను బాల్యమునుండి నీవెరుగుదువు గనుక... దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ..." (1తిమోతి 3:15,16)

ఆవేశమనునది దేవుడు ఏర్పరచుకొనిన ఒక వ్యక్తి మీద పరిశుద్ధాత్మ ప్రాబల్యమును బట్టి ప్రభావము చూపుము. ఈ విధానములో నిరాటంకమగు నైజమును అపొస్తలుడైన పేతురు వివరించుచున్నాడు.

"ఒకడు తన ఊహనుబట్టి చెప్పట వలన లేఖనములో ఏ ప్రవచనమును పుట్టదని మొదట గ్రహించుకొనవలెను. ఏలయనగా ప్రవచనము ఎప్పుడును మనుష్యుని యిచ్చనుబట్టి కలుగలేదు గాని మనుష్యులు పరిశుద్ధాత్మవలన ప్రేరేపింపబడినవారై దేవుని మూలముగ పలికిరి" (2పేతురు 1:20,21).

ఇదే విధముగా తండ్రి భుజములపైవున్న పసివాడు తానెక్కడికి పోవుచున్నాడో చెప్పలేడు. అది అతనిని మోయుచున్న తండ్రికి మాత్రమే తెలియును. అదే విధముగా ఆవేశములోవున్న ప్రవక్త దైవావేశమువలన వ్రాయును గాని అతడు కేవలము ఆత్మ ఆధీనములో నేయుండును.

ఇంతవరకు చెప్పబడినవి పాత నిబంధన వచనములు. క్రొత్త నిబంధన రచయితలు కూడా ఆత్మావేశమున దేవునిచేత నడిపించబడిరి.

మేము ప్రభువు మాటనుబట్టి మీతో చెప్పునదేమనగా (1థెస్స 4:15).

నేను మీకు వ్రాయుచున్నది ప్రభువుయొక్క ఆజ్ఞలని అతడు దృఢముగా తెలిసికొనవలెను (1కొరింథీ 14:37).

దైవావేశము కార్యరూపమునకు ఒక ఉదాహరణ

దేవుని సందేశమును చెప్పక దాటవేసి చివరికి దానిని జనులకు చెప్పుటకై తీర్మానించుకొనిన సందర్భమునకు లేఖనములలో ఒకే ఒక ఉదాహరణ యున్నది. జనులకు దేవుడు వేసిన శిక్షను యిర్మీయా తననోటిద్వారా దైవావేశముతో ప్రకటింపగా అది అతనిని శ్రమలపాలు చేసినది. గనుక అతడు:

"ఆయన పేరు నేనెత్తను, ఆయన నామమును బట్టి ప్రకటింపను," అని తలంచినాడు. అయితే, అతనిని ప్రేరేపించుచున్న ఆత్మశక్తికి అతడు తట్టుకొనలేకపోయినాడు. వెంటనే తన పొరపాటును అంగీకరించి ఈ విధముగా ప్రకటించినాడు.

"అది నా హృదయములో అగ్నివలె మండుచు నా యెముకలలోనే మూయబడియున్నట్లున్నది, నేను ఓర్చి యోర్చి విసికియున్నాను, చెప్పక మానలేదు (యిర్మీయా 20:9).

ఆవేశముయొక్క కార్య రూపమునకు సరియైన ఉదాహరణ యిది. యిర్మీయా దేవుని సందేశమును చెప్పక యుండలేకపోయినాడు.

ఒక విశేషమైన కోరిక

తాము దేవుని ప్రేరణద్వారా, ఆత్మావేశము మూలముగా వ్రాసితిరను మాట అంతతేలికగా కొట్టివేయునది కాదు. వారు మాట్లాడుటకు కొన్ని సమయాలలో అంతరంగమున నిర్బంధించబడియుండవచ్చు, లేక వాటిని వ్రాయుటకై కొన్ని సంఘటనలను ఎంపిక చేసుకొని యుండవచ్చు. అట్లుకానియెడల యివి ఎన్నడును వ్రాయబడి యుండకపోవును లేక ఇవన్నియు అసత్యములై యుండును. అట్లయి ఈ బైబిలు గ్రంథరచయితలు వారికి వారే గాక కొన్ని యుగములందలి ప్రజలకు అబద్ధ సమాచారమందించి యుందురు. అప్పుడు ఈ అసత్య పునాదుల పైననే యూదుల విశ్వాసమును, మరియు క్రైస్తవమతము నిర్మించబడియుండెడిది. ఒకవేళ మనము మోసపోయి యుంటే వెంటనే సరిదిద్దుకొనవలసినదేగాని, వారి వాదనలు, కోరికలు అన్నియు యదార్థమైనందున మనందరము వారి మాటలు వినవలసినదే.

నీ పక్షమున వారి వ్రాతలు అసత్యము ఈ గ్రంథము సంపూర్ణమై 2000 సం॥ల తరువాత యిప్పుడు నీవు గాని, నేను గాని సరియైన నిర్ణయమునెట్లు తీసికొనగలము? దేవుని ఉనికి సత్యము గనుక బైబిలు గ్రంథము ఆయనద్వారా ఆత్మావేశము వలన వ్రాయబడినదనుటకు అనేక ఋజువులున్నవి.

ఈ గ్రంథమును – మానవుడు వ్రాయలేకపోయియుండును

జనులు మాట్లాడినప్పుడు, రచనలు చేసినప్పుడు వారు నివసించుచున్న సమయములను, అప్పటి పరిస్థితులకు అనువైన వారి ఉద్దేశ్యములు, జ్ఞానము వారి రచనలలో ప్రతిబింబించును. ఉదాహరణకు: రేడియో భవిష్యత్తునుగూర్చి గెలీలియో ఆలోచించియుండడు, అదేవిధంగా భౌతిక శాస్త్ర పరిమాణువునుగూర్చి న్యూటన్ శాస్త్రజ్ఞుడు ఊహించియుండడు. కాలము గడిచిన కొలది అనేక నూతన విషయాలు కనుగొనబడిన ఈ విషయాలనుగూర్చి వీరు వ్రాసియుండకపోవుదురు.

బైబిలు అర్హతలలో బలమైన ఒక విషయమున్నది. దాని రచయితలకు కూడా అవగాహణగాని అనేక విషయములు యిందు యిమిడియున్నవి. ఏదైనా ఒక విషయము కనుగొనబడినప్పుడు సమాన్యమానవుని కన్నా అధికశక్తి అందుపని చేసినదని భావించుట

యుక్తము. ఈ విషయములన్నియు దాని గ్రంథకర్తల మిడిమిడి జ్ఞానమునకు సంబంధించినవి కాదు. వీటికి ఉదాహరణగా బెబిలులోని సృష్టిక్రమమునుగూర్చియు, మరణమునుగూర్చి బెబిలు బోధించుచు ఈ రెండు సత్యములను మీకు ఈ క్రిందనియు ఉద్దేశించుచున్నాను.

సృష్టి వివరము

మానవ ఉత్పత్తి మరియు మరణము అనువాటిని వర్ణించుటకు కొన్ని (ప్రేరణ లేని) పురాణగాథలు ఉదాహరణలు యిచ్చుట వ్రాయుచున్నాము.

సృష్టిలో సూర్యమండలములను గూర్చిన పురాణములలో ప్రారంభకాలమందలి మొట్టమొదటి మట్టి దిబ్బలనుగూర్చి వ్రాయబడినది... ఆదికాలములో ఈ మట్టి దిబ్బలకు పరలోకసంబంధమైన గొప్ప శబ్దము చేయు పెద్ద బాతు ఒకటి వచ్చి అప్పటివరకు నెలకొనియున్న నిశ్శబ్దాన్ని ఛేదించిందట. అది ఒక గ్రుడ్డు పెట్టగా ఆ గ్రుడ్డు నుండి "రా" అనబడు సూర్య దేవుడు ఉద్భవించినాడు. ఆయనే ఈ లోకమును సృజించినాడు. (శ్రీ. ఆర్. పాట్రిక్ వ్రాసిన ఐగుప్తీయుల పురాణము).

మరొక పురాతన ఇతిహాసమునుబట్టి మానవాళి నాల్గు జాతులుగా విడిపోయినట్టు తెలియుచున్నది. మానవులనబడు ఐగుప్తీయులు సూర్యదేవుడగు "రా" కంటి నుండి రాలిన కన్నీటి బొట్టులనుండి రూపింపబడిరి. ఈ చుక్కలు అతని శరీరమునుండి క్రిందకు రాలి స్త్రీలు, పురుషులుగా మారిరి. ఈ సూర్య దేవుని కంటికి సంబంధించిన ఒక కార్యమును బట్టి "లిబియనులు" ఉద్భవించిరి. "ఆము" మరియు "నెహాసు" అను రెండు జాతులవారు "రా" అనబడు సూర్యదేవుని నుండి అక్రమ సంబంధముగా జన్మించిరి. ఫిలై దేశమందలి గొఱ్ఱె పొట్టేలు శిరస్సు ధరించిన "నేనము" అను దేవుని కుమ్మరి సారె చక్రము మీది మట్టి ముద్ద నుండి మానవుడు సృజించబడినాడని మరియొక పురాణము చెబుతుంది. (బ్రిటీష్ మ్యూజియం నందలి ఈజిప్ట్ లేఖనముల సేకరణలో ఒక ప్రామాణికము. 136వ పేజీ)

సృష్టి పురాణములన్నిటిలో అందరికీ బాగుగా తెలిసిన కథ ఒకటి కలదు. అది బబులోనీయులలోని "సుమెరియన్ల" జగత్ సృష్టికథ. "తెమైట్" మరియు "అప్సు" అను ఆదిదంపతులుండేవారు. కొన్ని యితర దేవుళ్ళు పుట్టిన పిదప "అప్సు" అనునతడు వాళ్ళకు దూరముగా వెళ్ళవలెనని యోచించినాడు. ఇందుకు కారణం ఈ దేవుడళ్ళ మధ్య రేగిన శబ్దమే. ఈ దేవుళ్ళలో ఒకరైన ఇయా (సుమెరియన దేవుడు) అప్సును వధించినాడు. అప్పుడు తెమైట్ పగదీర్చుకొనుటకై సిద్ధపడినను, ఇయా కుమారుడగు మార్దుక్ చేతచంపబడినది. ఈ మార్దుక్ అనునతడు బబులోను వారి దేవుడు. ఇతని గౌరవార్థము ఒక పద్యముకూడా వ్రాయబడినది. యీ "మార్దుక్" అనునతడు తెమైట్ శరీరమును రెండు భాగములుగా చేసి వాటితో భూలోకమును, పరలోకమును సృజించినాడు. అప్పుడతను ఆకాశ నక్షత్రాలను పూర్వచంద్రాదులను క్రమబద్ధీకరించి, చివరిగా దేవుళ్ళనందరిని స్వేచ్ఛగా వదిలివేయుటకై ఇయా సహాయముతో మానవాళిని సృజించినాడు. ఈ మానవాళి "కింగూ" అనుదేవత రక్తముతో కలిపిన మట్టి ముద్ద మూలముగా సృజించబడినది. ఈ కింగూ అనునతడు తెమైట్ సైన్యములను నడిపించి తిరుగుబాటు చేసిన దైవము (న్యూ బైబిల్ డిక్షనరీ - ఆర్ట్స్ - క్రియేషన్)

క్రీ.పూ. 1000-2000 సం॥ల మధ్య కాలములో బెబిలు వ్రాయబడి యుండగా, సృష్టినిగూర్చి అనేక పురాణ కథలు అప్పటికే అల్లుకున్నాయి. వాటిలో మూడు ఉదాహరణలను మాత్రమే వ్రాసినాము. ఐగుప్తీయులు, బబులోనీయులు భూమి, మానవాళి సృష్టినిగూర్చి వర్ణించుటలో ఈ ఉదాహరణలను విశ్వసించెదరు. అనేకులైన యితర ప్రాచీన వంశావళులలో యిట్టి అసంగత పురాణములెన్నో తారసపడును. ఆ దినములలో యిట్టి వివరణలను అందరూ అంగీకరించెడివారు.

ఒక్క జనాంగము తప్ప: ఈ జనాంగమే బెబిలును అందించినది. ఆ కాలమందలి ఉద్దేశ్యములన్నిటిని జ్ఞాపకముంచుకొని, బెబిలునందలి మొదటి అధ్యాయమునుబట్టి బెబిలునందలి సృష్టి క్రమమును చూడుము. ఇచట ప్రపంచము, మానవులు అనువారి ప్రారంభము దేవుళ్ళ మధ్య జగడముల ఫలితముగా జరుగలేదని, లేక అన్నిటికన్నా వెనుక తట్టిన ఆలోచనయని గాని వివరించబడలేడు. ఏకైక సర్వోన్నతుడైన దేవుని ఉద్దేశ పూర్వక క్రియద్వారా బాహాటముగా ఆయన అన్నిటిని సృజించి, చివరిగా పురుషుని, స్త్రీని సృ

జించినాడు.

మొదట భూమ్యాకాశములు సృజింపబడినవి. అంతకు ముందు వరకు నీళ్ళతో కప్పబడియున్న భూమి, యిపుడు నీళ్ళు తొలగింపబడిన పిదప ఆరిన నేల యేర్పడిన వెంటనే వెలుగు సృజించబడినది. ఈ విధముగా భూమి సిద్ధపరచబడిన పిదప ఈ భూమి మీద సర్వము సృజించబడినవి. ఆకాశములో సూర్య చంద్రులు, నక్షత్రములు కనుపించినవి. భూమి యిపుడు మనకవసరమైన కూరగాయలను పండించి యిస్తుంది. సముద్రములు చేపలతో నిండినవి. జంతు జాలములన్నీ ఈ భూమిపై వ్యాపించినవి. చిట్టచివరిగా మానవుడు సృజించబడి, ఈ సృష్టియంతటిలో అతనికి గొప్ప ఆధిక్యత ఈయబడినది.

"దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను; దేవుని స్వరూపమందు వాని సృజించెను, స్త్రీనిగాను, పురుషుని గాను వారిని సృజించెను. దేవుడు వారిని ఆశీర్వదించెను. ఎట్లనగా - మీరు ఫలించి అభివృద్ధి పొంది విస్తరించి భూమిని నిండించి, దానిని లోపరచుకొనుడి, సముద్రపు చేపలను, ఆకాశపక్షులను, భూమి మీద ప్రాకు ప్రతి జీవిని ఏలుడని" దేవుడు వారితో చెప్పెను. ( ఆది.కా. 1:27,28).

ఈ సంగతులు క్రీ.పూ. 1500 సం॥ల కాలములో మోషే చేత వ్రాయబడినవి. యింతవరకు నేను వ్రాసిన యితరదేశాల సృష్టి కథలవలెనే ఈ కథకూడా అదే సమయములో వ్రాయబడినది. యితర కథలన్నీ విలువలేనివి, బుద్ధిహీనమైనట్టివి గాని బైబిలు నందలి ఆదికాండములోని సృష్టి క్రమము న్యాయశాస్త్రములకు, భౌతిక, రసాయన శాస్త్రములు వివేక బద్ధమైనట్టిది, అయితే బైబిలు క్రమము పురాణ గాథలకు యింత తేడాగా ఎందుకువున్నది? ఈ సందర్భములో ప్రొఫెసర్ హెన్రీ డి వాక్స్ గారి మాటలను చూచెదము.

సర్వకాలములందరి జనులు అర్థము చేసికొనగల్గునంత సులువైన వర్ణన ఈ బైబిలులో వ్రాయబడినది. ఈ వర్ణనను వివిధ అంచెలుగా వ్రాయబడిన విషయములు వైజ్ఞానిక, భౌతిక శాస్త్ర పరిజ్ఞానములో యోచించినను, ఈ భాష ఎంతగానో సరిపడినది. ఇందలి భావనలన్నియు వైజ్ఞానిక సిద్ధాంతములకనుగుణముగానే యున్నవి. యిట్టి సంగతులకు మూలమైన దేవుని మూలముగా మాత్రమే లభించును.

ఈ గ్రంథము కేవలము దేవుని ఆధీనమందుండి వ్రాతలు వ్రాసెడి మానవుల నుండి జన్మించినదని బైబిలులోని మొదటి పుటలోనే బలమైన సాక్ష్యాధారమున్నది.

మరణానంతరము జీవితము

ఈజిప్టునందలి గీజెలోని పిరమిడ్లనుగూర్చి అందరూ వినియుందురు. వీటిలో ఒకటి గొప్ప పిరమిడ్ చాలా పెద్ద ఆకృతి. ఇది 140 మీటర్ల ఎత్తు గలిగి వైశాల్యము 53,000 చ॥మీటర్లు కలిగియున్నది. సుమారు మూడు టన్నుల బరువుగల విడివిడి రాతి పలకలతో ఐగుప్తు బానిసలు వేలాది మంది వీనిని సుమారు 20 సం॥లు నిర్మించిరి. యింత పెద్ద నిర్మాణము రాజైన చియోప్స్ సమాధిపై నిర్మించబడినది. యితను సుమారు 4500 క్రితము మరణించినాడు. 2,500,000 ఘనపు మీటర్ల స్థలము అతని శవమునకు విశ్రాంతికొరకు సరిపడునని వారి భావన. మరణము మానవునిలో ఒక శాశ్వత భాగము అనియు, ఆత్మ అతని భౌతిక శరీరమునువదలి పరలోకమందలి దేవుని యొద్దకు పోవునని, లేక వేరొక శాంతి నిలయమునకు పోవునని ఐగుప్తీయుల విశ్వాసము. ఆ విశ్వాసమును ఈ పిరమిడ్లు సూచనగా నిలిచియున్నవి. మానవ శవములను సువాసనలుగల, రసాయనములతో కలిపి అధిక కాలము నిలువయుండునట్లు చేయుదురు. ఏలననగా ఈ భూమిపై శరీరము కుళ్ళకుండ వున్నంతవరకు పరలోకములో అతని ఆత్మ జీవించియే యుండునని ఐగుప్తీయుల విశ్వాసము. శవములను శుద్ధీకరించుటయేగాక ఈ పిరమిడ్‌లో ఒక రహస్యగది ఏర్పరచబడి, శవము భద్రపరచబడినచోటుకు రహస్యముగా వెళ్ళి, దానినెవరు దొంగిలకుండ, లేక పురుగులు కొట్టి వేయకుండ అప్పుడప్పుడు చూచుకొంటారు.

ఆత్మ మరణించునను ఆలోచన, మరణమునుగూర్చిన ఆలోచన అనాదికాలముగా ప్రపంచమందు యితర సంస్కృతులన్నిటిలో యున్నది.

దీనికి మరియొక మినహాయింపు వున్నది. బైబిలును రచించిన జనులు దీనిని వ్రాసిన అందరు మానవులు మాత్రమే. పిరమిడ్లను ఆరాధించే ఐగుప్తుదేశీయులలో ఇశ్రాయేలు జనాంగము ఒక ప్రత్యేక జనాంగముగా జీవితము ప్రారంభించినది. ఫరో రాజుల విజయపరంపరల కారణముగా ఇశ్రాయేలీయులు ఐగుప్తు దేశానికి బానిసలుగా తేబడిరి. వీరు బానిసలుగా ఉండిరి గనుక వారి జీవితములు దుర్భరమై, అతికష్టమైన భవన నిర్మాణపు

పనులలో ఐగుప్తీయులు ఇశ్రాయేలీయులను శ్రమలపాలుచేసిరి. ఐగుప్తీయులు దేవునికి బదులుగా రాజులనే హెచ్చుగా ఆరాధించిరి. యిటుకల తయారీలలోను, మట్టి గోతుల తవ్వకంలోను ఉదయమున లేచినది మొదలు, రాత్రి భాగమున యింటికి చేరువరకు వారు విరామమెరుగరు. పనిచేయు సమయమున ఎవరైన పనిలో వెనుకబడినట్టు కనుగొనబడినయెడల అట్టివారిని యజమానులు చావబాదెడివారు. ఐగుప్తులో బానిసలుగానున్న ఇశ్రాయేలీయులు కేవలము మరణానంతరము నిత్యజీవితము గలదను ఆశాభావముగలిగి జీవించిరి. వారికి అవసరమైన దైవజ్ఞానము, దేవునియెడల తిరిగి విశ్వాసము వారిలో కొందరికి వున్నది.

యూదుల ఏకైక విశ్వాసము బైబిలులో వ్రాయబడినది. ఏదనగా మరణించినప్పుడు నరుల జ్ఞాపకశక్తి నశించుట. ఆత్మ శాశ్వతమైనదనుటకు బైబిలులో ఏ విధమైన ఆధారములు లేవు. అట్టి వాటినిగూర్చి వెదకుట వృధా ప్రయాస. ఈ క్రింది వాక్యములను చూచెదము.

"యెహోవా, నా ప్రార్థన ఆలకింపుము. నా మొఱ్ఱకు చెవియొగ్గుము. నా కన్నీళ్ళు చూచి మౌనముగా నుండకుము. నీ దృష్టికి నేను అతిథివంటివాడను. నా పితరులందరివలన నేను పరవాసినైయున్నాను. నేను వెళ్ళిపోయి లేకపోక మునుపు నేను తెప్పరిల్లునట్లు నన్ను కోపముతో చూడకుము" (కీర్తనలు 39:12,13).

"బ్రదికియుండు వారు తాము చత్తురని ఎరుగుదురు. అయితే చచ్చినవారు ఏమియు ఎరుగరు. వారి పేరు మరువబడియున్నది. వారికి ఏ లాభమును కలుగదు" (ప్రసంగి 9:6).

ఈ యూదుల విశ్వాసము ఏల అద్వితీయమైనట్టిది? మరణము విషయములో తను పరిసర జనాంగముల భావమునకు విరుద్ధమైన భావమును ఏల కలిగియుండిరి? మరి ముఖ్యముగా వారి జాతీయ మూలమైన దేశవాసుల ఉద్దేశ్యములకు వీరు ఏల వ్యతిరేకముగా యోచించిరి? ఏలననగా దేవుని పరిశుద్ధమైన ప్రజలు వారికి నిర్దిష్టమైన, అధికారికమైన విషయములను బోధించి, వాటికి తగిన సాక్ష్యములనందించిరి. గనుక యూదులకిట్టి స్వాతంత్ర్యము లభించినది. ఈ దైవజనులను దేవుని శక్తి నడిపించెడిది.

## సరియైన చారిత్రక గ్రంథము

బైబిలు గ్రంథము అంత ఖచ్చితమైనదిగాను, సరియైనదిగాను ఎట్లుండును? అనేక మంది యూదులు వివిధ కాలములలో ప్రేరణతో రచించిన పుస్తక సముదాయమిది. అనేక తరములనుండి ఈ కథలు తండ్రులనుండి పిల్లలకు, వారి నుండి వారి పిల్లలకు అందించబడుతూ వస్తున్నవి. ఈ మధ్యకాలములలో ఈ కథలు అతిశయోక్తిగా మారియున్నవనుటలో సందేహములేదు. కాలక్రమమున ఈ కథలు ఒకచోట వ్రాసి దాచియుంచబడినవి. యిట్లు జరిగినందున రాను రాను అసలు కథకు, ఈ వ్రాసిన కథలకు పొంతన లేకుండపోయినది.

బైబిలునందలి చారిత్రాత్మక గ్రంథములనుగూర్చి కొందరి అభిప్రాయము లీవిధముగానున్నవి: అయినను నిష్ణాతులైనవారు యిందుకు విరుద్ధముగా యోచిస్తున్నారు. ఇశ్రాయేలు దక్షిణభాగమున ఒక పర్వత శిఖరముపై కొందరు కూర్చొనియుండగా తీసిన ఫోటో అనిన నాకు చాలా యిష్టము. ఆ ఫోటోలోని కూర్చున్నవారి మధ్య ఒకడు ఒక పుస్తకమును చదువుతుండగా మిగిలిన వారు వినుచున్నారు. ఆ జనులందరు పురాతనవస్తు శాస్త్రజ్ఞులు. వారు తమ పొరుగు దేశమందలి ఒక పురాతన స్థలాన్ని దర్శించడానికి సిద్ధంగా వున్నారు. ఇచ్చట పుస్తకం చదువుతున్నవాడు పురాతన వస్తుశాస్త్రవేత్తయైన "నెల్సన్‌గ్లెక్". ఇతను అమెరికా ప్రొఫెసర్. మధ్య ఆసియాలో అనేకచోట్ల, అనేక మారులు త్రవ్వకాలు సాగించినాడు. అతను చదివే పుస్తకమేమైయుండునో, చెప్పగలరా అదే బైబిలు గ్రంథము. వృత్తిపరమైన చరిత్రకారులెందరో బైబిలు సత్యములనుగూర్చి సంపూర్ణవిశ్వాసము, నమ్మకము గలిగియుంటారు సుమా!

## బైబిలు అన్నిటికన్న నిజమైనట్టిది

అన్ని ఉద్దేశ్యములకు భిన్నముగా, యిప్పుడు బైబిలు, అందు వ్రాసిన సంఘటనలకు సన్నిహిత జ్ఞానము గలవారిచేతనే వ్రాయబడినదని చాలామంది అంగీకరించుచున్నారు. లండన్ విశ్వ విద్యాలయములో అస్సీరియోలజీ శాఖ ప్రొఫెసర్‌గావున్న డి.జి. వైజ్‌మెన్ ఈ విధముగా వ్రాయుచున్నారు.

బైబిలునందలి చారిత్రక సత్యములు, సరిగా అర్థము చేసికొనవచ్చును, అవి పురాతన వస్తు శాస్త్రము తెలిజేసిన విషయములకు పొందిక కలిగియుండును, మరియు సరిగా అర్థమగునట్టివి. (1971లో వెస్ట్ మినిస్టరీ జర్నరల్ ప్రచురితమైనది.)

బైబిలునకు, పురాతన వస్తుశాస్త్రమునకు పొందిక కుదురునట్లు తన జీవితములో సంవత్సరముల తరబడి క్రమించి, కొన్ని ఉదాహరణలను ప్రోగుచేసిన జర్నలిస్ట్ కెల్లర్ గారి మాటలను చూచెదము:

"ఇదివరలో అనుకున్నట్లుగా అనేక సంఘటనలలు పవిత్ర కథలుగానే ఎంచబడినవి. అది యిప్పుడు చారిత్రక సంఘటనలుగా నిర్ధారించవలసి యున్నది. చాలాసార్లు పరిశోధనల ఫలితములు బైబిలు కథలకు సంపూర్ణముగా సరిపడుచున్నవి. ఇవన్నియు బైబిలు సంఘటనలను నిర్ధారించుట మాత్రమే గాక పాత నిబంధన, మరియు సువార్త గ్రంథములు మొలకెత్తిన చారిత్రిక సంఘటనలను వెలుగులోనికి తెచ్చుచున్నవి. ఈ సంఘటనలే చారిత్రిక సత్యములు, మరియు అవి సరియైన రీతిలో లభించబడి భద్రపరచబడినవి. ఇందు ఆశ్చర్యపడవలసినపని లేదు" (కెల్లర్ - ది బైబిల్ యాజ్ హిస్టరీ)

బైబిలునుగూర్చిన సరియైన వాదనలోని శక్తినిగూర్చి చెప్పుచు అతను ఈ విధంగా ముగించినాడు:

"యిప్పుడు దొరికిన అధికారయుక్తమైన, సర్వజనుల అంగీకారమైన సాక్ష్యముల నాధారముగా నా మనస్సులో ఒకే విషయము మెదులుచున్నది. అన్నిటికన్నా బైబిలు నిజమైనట్టిది".

బైబిలునందలి చారిత్రక భాగములను పురాతనవస్తు శాఖవారు ఏ విధముగా సరియైనవని నిర్ధారించినారో యిటీవల కాలములో చాలాపుస్తకములందు ప్రచురించబడినవి. స్థలాభావమును బట్టి వాటినన్నిటిని యిచట వ్రాయలేము. కాని ప్రముఖ పుస్తక విక్రయ కేంద్రములవారు, పెద్ద గ్రంథాలయములవారు, వాటిని మీకందించగలరు.

## ఏ చరిత్ర?

బైబిలు చరిత్రయొక్క నిజనిర్ధారణనుగూర్చి మీకు నా చివరి వ్యాఖ్యానమును అందించనుద్దేశించుచున్నాను. సంఘటనలు సరిగా వ్రాయబడినవనుట దైవ ప్రేరణకైన సాక్ష్యము కాదు అనునది యదార్థము. బైబిలునందున్న చరిత్ర పుస్తకములు చాలా సత్యమైనవిగాను సరిగాను వ్రాయబడినవి. సాధారణముగా మనుష్యులు వ్రాయు చరిత్రయైతే ఏ సంఘటన వ్రాయాలి, ఏది వదలి పెట్టాలి? ఈ సంఘటనలు ఏ క్రమములో వ్రాయాలి అని ఆలోచించినప్పుడు ఆలోచించుటకు వేరొకరి సహాయమవసరము. కాని బైబిలునందు మాత్రమే చారిత్రక సంఘటనలు తరువాత తరమువారికి బోధించుటకు అవసరమగునట్లు ఉపయోగింపబడినట్టు బైబిలును శ్రద్ధగా చదివినప్పుడు తెలియును. మరియు కొన్ని ముఖ్య సంఘటనలు మానవ భవిష్యత్తుతో మిళితమై సంభవించినప్పుడు అవి ముంగుర్తుగా జరిగినట్లు అర్థమగును.

ఉదాహరణకు దేవుని జనాంగముగా జీవించుటకై ఇశ్రాయేలీయులు ఐగుప్తుదాస్యమునుండి బయటికి రప్పించబడిరి. ఈ చరిత్ర బైబిలునందలి రెండవ పుస్తకములో వ్రాయబడినది. గాని తరువాత మరిముఖ్యముగా మానవాళి అంతయు మరింత భయంకరమైన పాపపు సంకెళ్ళనుండి విడుదలనొంది, దేవుని బిడ్డలగుటకై జరిగిన సంఘటనలన్నియు మనము గ్రహించగలుగుటకు క్రొత్త నిబంధనలో వ్రాయబడినవి. ఈ కారణముచేతనే బైబిలునందలి చారిత్రక విభాగములు, యితర భాగములకన్నా అధికమైన దైవప్రేరణద్వారా పొందుపరచబడినవి. సరియైన విషయములను ఎంచుకొని, యదార్థముగా వాటిని పొందుపరచినప్పుడు భావితరములవారికి యిది ఉపయోగపడును.

## చరిత్ర ముందుగానే వ్రాయబడినది

బైబిలునుగూర్చిన ప్రవచనములనెరవేర్పు ఈ బైబిలు ప్రేరణకు మరిన్ని సాక్షాధారములైయున్నవి. సత్యము చెప్పవలెననిన, యిందు కూడ వేలకొలది ఉదాహరణలున్నవి గాని, స్థలా భావమువలన కేవలము రెండు ఉదాహరణలను మాత్రమే చర్చించుచున్నాము.

1వ అధ్యాయమందలి బైబిలు ప్రవచనమునుగూర్చి మనము యిదివరలోనే చర్చించితిమి. రాజైన నెబుకద్నెజరునకు వచ్చిన స్వప్నములోని నాల్గు లోహములతో

చేయబడిన ప్రతిమ నాల్గు బలమైన రాజ్యములను సూచించుచున్నది. ప్రవచనములో చెప్పబడినట్టు బబులోను, పారశీకులు, గ్రీసు, రోము రాజ్యములు వచ్చి గతించినవి. ప్రస్తుత లోకములో ఐక్యత కరువై ఈ లోకములో బలమైన, బలహీన రాజ్యములు కలగలుపుగ వున్నవి. ఆ మొదటి అధ్యాయములో రాబోవు దేవుని రాజ్యలక్షణములు, దాని సమయము ప్రవచించబడినది. కాని ఆ సందేశముయొక్క దైవిక మూలమునకు యిది ఒక గురుతు అని నేను చెప్పుచున్నాను. దానియేలుద్వారా రాజునకు చెప్పబడిన సందేశముయొక్క యథార్థత సంపూర్తిగా నెరవేరినది. ప్రవచింపబడిన వరుస క్రమములో రాజులు, రాజ్యములు అవతరించి, నశించినవి.

దానియేలు అంత ఖచ్చితంగా ఎట్లు చెప్పగలిగినాడు? ఆ కాలములో ఐదవ రాజు లేకుండ, ఆ నలుగురు రాజులు మన గలుగుటకు ఆనాటి సంఘటనలు ఖచ్చితముగానే ఊహించబడినవి. ఇది యాదృచ్ఛికముగా ఊహించినది కాదని మనమూహించవచ్చు. 2500 సం॥ల తరువాత కూడా, ఈ పరిస్థితినిగూర్చి దానియేలు చెప్పినదానికన్న మరింత అధికముగా చెప్పగలమా?

అయితే మర్మములను బయలుపరచగల దేవుడొకడు పరలోమందున్నాడు (దాని. 2:28).

యేసుయొక్క సరియైన మరణ సమయము

ప్రవచనముయొక్క పరిపూర్ణతయందలి దైవిక ఆధిపత్యము ఎంత ఖచ్చితమైనదో, వేలాది సంవత్సరములు గతించిన పిదప కూడా మనమూహించగలము. ఇది న్యాయపరమైన ఏకైక వివరణయైయున్నది.

దానియేలు ఒక యవ్వన యూదారాజు. నెబుకద్నెజరు యితనిని బంధించి, వేలాది మంది అతని స్వజనులతో కలిపి బబులోనుకు తరలించబడినాడు. కొన్ని సంవత్సరములు గడచిన పిదప యెరూషలేము నాశనము చేయబడి ఇశ్రాయేలు జనాంగము తన స్వాతంత్ర్యమును కోల్పోయినది. దానియేలు బంధింపబడిన డెబ్బది సంవత్సరముల పిదప, నాశనము చేయబడిన పట్టణమునకు పూర్వవైభవమనుగ్రహించుమని దేవుని ప్రార్థించినాడు.

దీనికి జవాబుగా యెరూషలేము పునర్నిర్మింపబడునని దేవుడు అతనికి చెప్పినాడు; మరియు యూదులు కనిపెట్టుచున్న అభిషిక్తుడని అర్థమిచ్చు మెస్సీయనుగూర్చి కనిపెట్టుమని కూడా సూచించినాడు. ఈ మెస్సయ్య ప్రచారము ఈ లోకమునకు, యెరూషలేమునకు రక్షకునిగా మారవలసియున్నదని సూచించినాడు.

దానియేలు 9వ అధ్యాయము 24-27 వచనములలో సంపూర్ణ ప్రవచనము యిమిడియున్నది. 70వారముల అనంతరము మెస్సీయ రానైయున్నాడని దేవుడు దానియేలుకు చెప్పినట్లుగా మనము చదివెదము. ఈ డెబ్భైవారములు మూడు కాలములుగా విభజించబడినవి. మొదట ఏడువారములు, తరువాత 62 వారములు, రెండు అర్థ అర్థవారములు అనగా: 7+62+0.5-0.5=70 వారములు

ఈ పై దినములు గడిచిన పిదప అనేక సంఘటనలు జరుగవలసియున్నవి. రెండవ భాగము చివరిలో అనగా 69 వారముల తరువాత మెస్సీయ కనుపించునని దేవుడు చెప్పినాడు. కొన్ని దినముల తరువాత మెస్సియ కనుపించెనని దేవుడు చెప్పినాడు. కొన్ని దినముల తరువాత మెస్సియ కనుపించదు. ఇది ఆయన మరణమునకు సంబంధించినది. చివరి వారములో దేవుడు తన జనులతో నిబంధన చేసికొనును. కాని ఆ వారము మధ్యలో దేవాలయమందలి దహనబలులన్నియు నిలిపివేయబడుటకు ఏదో ఒక సంఘటన జరుగనైయున్నది.

ఇది అతి వివరణగల ఖచ్చితమైన ప్రవచనమని మనము చూడగలము.

ఆ ప్రవచనము నెరవేరినదా?

ఈ కాలమునకు ప్రారంభము యెరూషలేము పునర్నిర్మాణమని దేవుని చెప్పినాడు; మరియు ఈ సంఘటన జరుగు తేదీని నిర్ణయించుట కూడా తేలిక. సుమారు ఒక సంవత్సరము లోపుననే అది జరుగును. పాడైన ఈ పట్టణమునుగూర్చి దానియేలు ప్రార్థించిన దానికి జవాబుగా, బబులోను పారశీకులను జయించి, ప్రపంచములోనే శక్తివంతమైనదిగా నిలచినది.

క్రీ.పూ. 455వ సం॥లో పారశీక రాజైన అర్తహషస్త ఒక అమిత వ్యయభరితమైన శాసనమును చేసి యూదుల యాజకుడైన ఎజ్రాకు అందించినాడు. ఆ శాసనమునుబట్టి

యెరూషలేము పట్టణమును దేవాలయమును పునర్నిర్మించబడెను. ఈ విషయము ఎజ్రా7వ అధ్యాయములో వివరించబడినది. ప్రవచనము ప్రకారము 70 వారములనగా ఒక సంవత్సరము నాల్గువారములని భావము. గనుక ఈ వారములు వీడేసి దినములుగాక, వేరే భావమున్నది.

బైబిలు ప్రకారము ఒక దినమనగా ఒక సంవత్సరముగా తరుచు భావించబడినది (సంఖ్యా. 14:34, ఎజ్రా 4:6). దీనినిబట్టి 70 వారములనగా 490 దినములు, యివి 490 సం॥లకు సమానము.

49+434+3.5+3.5=490సం॥లు.

మొదటి రెండు కాలములను కలుపగా 483 సం॥లు అగును. అనగా క్రీ.పూ. అని ప్రారంభించిన 455వ సం॥నకు క్రీ.శకము 28 సం॥లు కలుపవచ్చును. అనగా క్రీస్తు తన 28వ సం॥ ప్రాంతములోనే తను ప్రజలలో బాగుగా కనుపించసాగినాడు అని చరిత్రకారుల విశ్వాసము.

ఆయన పరిచర్యకాలము, అనేకులతో తన నిబంధనను నిర్ధారించుకొనుట యనునది 31/2 సం॥లు (3.5 సం॥లు) సాగినది. ప్రవచనము చెప్పబడినట్టుగానే 3.5 సం॥ల పిదప యేసు (తీసివేయబడినాడు) కనుమరుగైనాడు. నిజము ఆయన వ్యక్తిగత సిలువ బలియాగము ముందుగా ప్రవచించినట్టుగానే, దేవాలయమందలి బలియాగములన్నిటిని ఆపుచేసినది. యేసు మరణానంతరము పాపపరిహారార్థబలి, జంతుబలి అవసరము లేనిదైనది.

మరల పరిస్థితుల ప్రభావము నెదుర్కొనవలసివచ్చినది. యేసు కనిపించు సమయము, ఆయన పరిచర్య కాలమునకు సుమారు 500 సం॥లకు ముందుగానే ప్రవచించబడినది. ఆదినుండి అంతమువరకు ఎరిగినవాడని లేఖనములలో వ్రాయబడినవాని సహాయము లేకుండ దానియేలు ఈ ప్రవచనమును యింత ఖండితముగా ఎట్లు వ్రాయగలిగినాడు?

సరిపడు స్థలముండినయెడల బైబిలు ప్రవచనముల సంపూర్ణతలనుగూర్చి మరింత విపులముగా చర్చించియుందుము. మరిన్ని ఉదాహరణల నిచ్చియుందును. మరియొక సారి యెరూషలేము పతనమునుగూర్చిన ప్రవచనముల నెరవేర్పునుగూర్చిన కొన్ని యితర దృష్టాంతములను (ఈసారి రోమీయుల మూలమున), ప్రపంచ నలుమూలలకు యూదులు చెదరిపోవుట, తిరిగి జన్మ దేశానికి తిరిగి వచ్చుట మొదలగు వాటినిగూర్చిన ప్రవచనములను యిప్పుడు కాదు గాని 11వ అధ్యాయములో వివరముగా చర్చించెదము.

బైబిలును గూర్చి యేసు ఆలోచన యేమి?

క్రైస్తవులుగా ఉండదలంచు వారందరికీ, విశ్వాసమునుగూర్చిన సకల విషయములందును అంతిమ అధికారము యేసు క్రీస్తే. పాత నిబంధననుగూర్చి యేసు ఏమి చెప్పినాడు? మరియు దేవుని ప్రేరణను బట్టి దాని రచయితలు వ్రాసినారను దానికి ఆయన ఏ విధముగా స్పందించినాడు?

దీనికి జవాబు స్పష్టముగావున్నది. పాతనిబంధన తన బోధకు ఆధారమని దానిని గౌరవించినాడు, మరియు దానిని తన పూర్ణాంగీకారముతో ప్రకటించినాడు.

ఆయన తన విరోధుల మధ్య తన ప్రసంగములలో "మీరెన్నడును చదువలేదా" (మార్కు 2:25) అని తరుచుగా పాతనిబంధనను చెప్పెడివాడు, అప్పుడు తన బోధను యూదుల లేఖనములనాధారముగా సాగించెడివాడు. మోషే వ్రాసిన ధర్మశాస్త్రమును (మొదటి అయిదు ఖండములు) మరియు ప్రవక్తల గ్రంథములను కొన్ని ప్రత్యేక సమయాలలో పేర్కొన్నాడు.

"అతడు నన్నుగూర్చి వ్రాసెను గనుక మీరు మోషేను నమ్మినట్టయిన నన్నును నమ్ముదురు. మీరతని లేఖనములను నమ్మనియెడల నా మాటలు ఏలాగున నమ్ముదురనెను. (యోహాను 5:46,47).

"... మోషేయు ప్రవక్తలును (చెప్పిన మాటలు) వారు విననియెడల మృతులలోనుండి ఒకడు లేచినను, వారు నమ్మరని అతనితో చెప్పెననెను" (లూకా 16:31).

క్రొత్త నిబంధనకు సంబంధించినంతవరకు మీరు పాత నిబంధన రచయితల వలెనే ప్రేరణకు లోనయ్యెదరని యేసు తన శిష్యులకు చెప్పినట్టు చూచెదము.

"ఆదరణకర్త, అనగా తండ్రి నా నామమున పంపబోవు పరిశుద్ధాత్మ సమస్తమును మీకు బోధించి, నేను మీతో చెప్పిన సంగతులన్నింటిని మీకు జ్ఞాపకముచేయును" (యోహాను 14:26).

మరియు ఈ పరిశుద్ధాత్మ వరము వారికి తండ్రి యొక్కయు, యేసుయొక్కయు అధికారముద్వారా అనుగ్రహించెను.

"మీ మాట వినువాడు నా మాట వినును. మిమ్మును నిరాకరించువాడు నన్ను నిరాకించును, నన్ను నిరాకరించువాడు నన్ను పంపినవానిని నిరాకరించుననెను" (లూకా 10:16).

గనుక పాత నిబంధన, క్రొత్త నిబంధనలకు సంబంధించిన బోధల యందు క్రీస్తును గూర్చి ఎట్టి అనుమానమును లేదు.

బైబిలునకు సంబంధించిన క్రైస్తవులుండవలసిన విధానము అతి స్పష్టముగా వ్రాయబడినది. పాత నిబంధన అంతయు దేవుని ప్రేరణ మూలముగా వ్రాయబడినట్టు తలంచాలి, మరియు యేసును వెంబడించు వారందరు దీనిని విధిగా నిర్ధారించుకొని పాటించవలెనని భావము. పాతనిబంధనకు అల్ప విలువయున్నదని విశ్వసించు ఎట్టి విధానమునైనను వ్యతిరేకించాలి, మరియు పాత నిబంధన స్థాపకుడు యేసు అని వారు విశ్వసించాలి. ఇదే విధముగా క్రొత్త నిబంధన అంతయు పరిశుద్ధాత్మ క్రియయని విశ్వసించాలి.

## భిన్నత్వము మధ్య ఏకత్వము

ఎన్నో సంవత్సరముల మధ్య కాలములో, వివిధ రచయితలు బైబిలు వ్రాసినప్పటికిని దాని సందేశము మాత్రము ఒక్కటిగానేయున్నది. ఇదే భిన్నత్వము మధ్య ఏకత్వమని భావము. ఈ ఒక సాక్ష్యాధారము బైబిలు ప్రేరణకు బలమైన ఆధారము. మరియు ఈ ఏకత్వముకూడా వివిధ సంస్కృతుల మధ్య, అనేక శతాబ్దముల వ్యత్యాసములో నిలకడగా వుండి జనులకు ఉపదేశించినది. మరియొక ముఖ్య సంగతి ఏదనగా ఈ బైబిలుయొక్క ఉద్దేశ్యము రానురాను వృద్ధి చెందుచున్నది. ఎందరో వ్రాసినను ప్రేరణద్వారా ఒకే సత్యమును ఒకరికి తెలియకుండ మరొకరు బయలుపరిచారు. ఎంత ఆశ్చర్యము!!

## ఊహాజనిత గ్రంథము

బైబిలు గ్రంథము వ్రాయబడిన విధముగా దానిని పోలి అంతే కాలములో అంతేమంది రచయితలు వ్రాసినట్లు ఒక ఊహాజనిత గ్రంథమొకటి ఇంగ్లాండ్‌నందు వున్నది.

ఈ గ్రంథ రచన సుమారు క్రీ.శ. 5వ శతాబ్దపు మధ్యకాలములో ప్రారంభించబడినది. అంధకార యుగమునకు ప్రారంభకాలమిది. రోమీయుల సంస్కృతి నేర్చుకొనుటకు ప్రారంభించగా, అదే సమయమున ప్రపంచపు యితర భాగములలో ఆక్రమణ చేసుకొనియున్న రోమా సైన్యమంతయు వెనుకకు పిలువబడి, రోమా సంస్కృతి మరుగునపడిన రోజులివి. బ్రిటిషు వారి జగడముల కారణముగా ఒక దీవిని వారికి వదలివేసినారు. ఈ కాలములో మతము, నీతి, భావిజీవితమును గూర్చిన నిరీక్షణ అనువాటి విషయములో తన ఆలోచనలను ఒకడు పుస్తకము వ్రాయుట ప్రారంభించినాడు.

ఆ మనుష్యుడు రోమీయుల ఆచారముల ప్రకారము చదివినవాడు, గాని స్థానిక గోత్రములలో ఒక గోత్రమునకు నాయకత్వము వహించుటకై, అతడు రోమా సంస్కృతిని ప్రక్కకు నెట్టినాడు. అతడు ఆ గ్రంథములోని మొదటి అయిదు అధ్యాయములను రచించినాడు. అతడు తన మరణశయ్యపై వుండి తన సైన్యపు నాయకునితో ఈ రచనను కొనసాగించుమని చెప్పి తాను ఆ తరువాత అధ్యాయమును వ్రాసిన తదుపరి మరణించాడు.

ఒకటి లేక రెండు శతాబ్దముల విరామము తరువాత, బ్రిటను దేశము విగ్రహారాధన నుండి క్రైస్తవ విశ్వాసమునకు మరలగా, ఆ కాలములో పేరెన్నిక గన్న ఒక ముఖ్య నాయకుడు మరి రెండు అధ్యాయములను పొడిగించి వ్రాసినాడు.

ఈ కాలములో ఈ గ్రంథముయొక్క స్థితిని నీవూహించగలవా? అటు తరువాత వ్రాసిన రచయితలు ఈ గ్రంథముయొక్క అంశమును ఎరుగరు, మరియు అసలు రచయితల రచనలకు యిది అంతము కూడా కాదు. ఈ విధంగా గ్రంథ రచన కొనసాగినది. తదుపరి 9వ శతాబ్దములో ఆ ప్రాంతపు రాజు కొంత రచనను కొనసాగించినాడు. ఇందుకు భిన్నముగా ఒక వ్యవసాయరైతు, విద్య లేకపోయినను కొంత భాగమును వ్రాసి దీనికి జత చేసినాడు. అప్పుడు నార్మన్‌రాజు విజయోత్సాహములో ఒకరికొకరు సంబంధము లేకుండా

వ్రాసిన ముగ్గురు రచయితల రచనలను [మూడు] అధ్యాయములు. ఈ గ్రంథమునకు చేర్చినాడు. ఈ ముగ్గురిలో ఒకరు ఇంగ్లాండు దేశమందలి ఒక బోధకుడు, మిగిలిన యిద్దరు బహు దూరదేశములకు చెందినవారు. ఈ యిద్దరిలో ఒకరు యుద్ధములో బంధించబడిన రాజుకుటుంబికుడు, రెండవవాడు దేశభ్రష్టుడైన బోధకుడు.

ఈ విధమైన ప్రాంతీయుల రచనలు, వారి సందేశములు ఒకదానికొకటి పొందికయుండదని, వాటి వాటి భావములు అల్లకల్లోలముగాయుండునని నీవు గ్రహించియుందువని తలుస్తున్నాను.

అయినప్పటికిని ఈ గ్రంథరచన కొనసాగినది. దీనినిబట్టి నీవూహించుము. యింకను కొన్ని అధ్యాయములు వ్రాయబడిన తరువాత సుమారు 450 సం॥ల వరకు గ్రంథరచన ఆగిపోయినది. ఈ విరామ కాలము సుమారు 14-19 శతాబ్దముల మధ్యలో సంభవించియుండవచ్చును. అయితే ఈ కాలములో ఐరోపా ఖండమున అనూహ్యమైన మార్పులు చోటు చేసుకున్నవి. జనులలో విద్య, జ్ఞానము అధికమైనది. పారిశ్రామిక విప్లవమునకు దారితీసి, తత్ఫలితముగా ఆధునిక విజ్ఞానమునకు, సాంకేతిక పరిజ్ఞానమునకు పునాది వేయబడినది. మతోద్ధారణ చేపట్టబడి, మతమునుగూర్చిన ఆలోచనలలో సంపూర్ణ మార్పు సంభవించినది. సమస్త కళలు వృద్ధిజెందినవి. గ్రీకులయొక్కయు, రోమనుల యొక్కయు ప్రాచీన సంస్కృతిని పునర్నిర్మించుటకై పట్టుబట్టిరి. ప్రయాణములు సుఖముగాను, సులువుగాను జరుగుచున్న కారణముగా ఒకరి ఉద్దేశ్యములు, అలవాట్లు ... ఎంత దూరమున నున్న వారికైనను అందుబాటులోనికి వచ్చినవి.

యిప్పుడు 20వ శతాబ్దపు ఆరంభములో 14వ శతాబ్దము వారు గుర్తించని నూతన భూభాగములోని జనుల తమ అశేష ప్రజ్ఞాపాటవములచే నేటికి 1500 సం॥లకు ముందు ఎన్నడో ఆపు చేయబడిన యీ గ్రంథ రచనను మరల కొనసాగించిరి. నేడు మనము తొందరపాటుతో చేసిన పనిని, గత శతాబ్దములోని జనులు నిదానముగా చేసిరి. యిప్పుడు కూడా పలురకములైన రచయితలు ఈ రచనను కొనసాగించిరి. అతి తక్కువ విద్యావంతులైన యిద్దరు జాలరులు, ఒక వైద్యుడు, ఒక స్థానిక సుంకపు గుత్తదారుడు, మరియు ఒక గొప్ప విశ్వవిద్యాలయములో నిష్ణాతుడైనయొక పండితుడు ఈ కాలములో గ్రంథరచనను సాగించిరి.

చివరికి ఈ గ్రంథము వ్రాసి ముగించబడింది. ఒకదానికొకటి పరస్పర విరుద్ధముగా నున్న ఇట్టి ఊహాజనిత గ్రంథమును ప్రపంచము చరిత్రకు బిన్నాభిప్రాయములు కలిగిస్తున్న యీ గ్రంథము ప్రస్తుతము అందలి విషయాలు నిజమని నమ్మి అత్యధికముగా అమ్ముడు పోతున్న యీ గ్రంథము ఎట్లుండునో మనము ఆలోచించిన సులువుగా గ్రహించగలము. ఈ గ్రంథము సత్యమని వాదించుచు అనేకులు తమ ప్రాణాలనుకూడ కోల్పోవుచున్నారు. ఈలాంటి ఊహాజనిత గ్రంథము సత్యమని నీవు ఊహించగలవా?

## బైబిలు గ్రంథ రచన

యిట్టి ఊహాజనిత గ్రంథమును వర్ణించుటలో ముఖ్యోద్దేశము ఏమంటే బైబిలు గ్రంథము కూడా ఇదే విధముగా విభిన్న రీతులలో వ్రాయబడినదని చెప్పటకే. కల్పనా కథలు వ్రాసిన ప్రతివారు బైబిలు రచయితలను ఆధారముగా తీసుకొంటున్నారు. 1500 సం॥ల మధ్య కాలములో బైబిలు వ్రాయబడినది. ఈ కాలములో జరిగిన సాంఘిక, మత, రాజకీయ మార్పులు అనగా ఈ కాలములో సంభవించిన మార్పులు బైబిలు కాలములతో సరిపోల్చబడుచున్నవి.

| | |
|---|---|
| మొదటి అయిదు గ్రంథములను రచించిన వారు | మోషే |
| తదుపరి సైనికాధారి | యెహోషువ |
| మతనాయకుడు | సమూయేలు |
| రాజు | దావీదు |
| రాజకుమారుడు | సొలొమోను |
| వ్యవసాయకుడు | ఆమోసు |
| ఒకరికొకరు సంబంధము లేని ముగ్గురు | |
| యెరూషలేము నందున్న ఇంగ్లీష్ యాజకుడు | యిర్మీయా [యెరూషలేములో] |
| కల్దీయులమధ్యకు కొనిపోబడిన యాజకుడు | యెహెజ్కేలు [కల్దీయలో] |

బంధించబడిన రాజు దానియేలు (బబులోనులో)

14-19 శతాబ్దముల మధ్యకాలము పాత నిబంధన, క్రొత్త నిబంధన మధ్యకాలమునకు సమానము. ఐరోపా ఖండములో "రినైసైజాన్స్" ఉద్యమము వంటిదే, మధ్యధరా ప్రాంతములో కూడా సంభవించినది. క్రీ.పూ. 4వ శతాబ్దములో విషయ పరిజ్ఞానము నిమిత్తము పెద్ద ఉద్యమము లేచినది. యిది ప్రత్యేకముగా అప్పటి ప్రపంచ ప్రజల ఉద్దేశ్యములను పూర్తిగా మార్చివేసి గ్రీకు వేదాంతులతో సంభవించినది. గనుక మరికొంత విరామానంతరము, పరిస్థితులన్నియు పూర్తిగా మారిన పిదప పరిశుద్ధ గ్రంథరచన మరల చేపట్టబడినది. యిది పైచెప్పిన ఊహాజనిత గ్రంథరచనకు సరిపడినది.

| | |
|---|---|
| యిద్దరు జాలరులు | గలిలయ ప్రాంతపు పేతురు, యోహానులు |
| ఒక వైద్యుడు | లూకా, ప్రేమించిన వైద్యుడు |
| సుంకపు గుత్తదారుడు | మత్తయి |
| వేదపండితుడు | పౌలు (బహుశా ఆ కాలములో విద్యాధికుడు కావచ్చు) |

అయితే బైబిలులో వున్న భేదమేమి? దాని సంకల్పములో గలిబిలిగా వుండుటకు బదులుగా, దానిరచనలు అస్పష్టమైనవిగా వుండుటకు బదులుగా, ఆయా కాలపరిస్థితులకు అనువుగా దానివుద్దేశ్యములు మారుటకుబదులుగా, విభిన్నమైన కథల ప్రతిబింబించుటకు బదులుగా, రచయితలకు సంబంధించిన విద్యా, వైజ్ఞానిక సాంఘిక పరిస్థితులు ప్రతిబింబించుటకు బదులుగా, ఈ లేఖనము అనగా బైబిలు గ్రంథము దాని ఆలోచన, బోధ, ఉద్దేశ్యములలో సంపూర్ణ ఐక్యతను ప్రదర్శిస్తుంది. వివిధ రచయితలైనప్పటికిని, విభిన్న సమయాలలో వ్రాయబడినప్పటికిని దాని ఉద్దేశ్యము నిన్న, నేడు, రేపు ఒకే రీతిగా వున్నది, స్థిరమైనది. దాని ప్రారంభ పుటలలో నెమ్మదిగా ప్రారంభించబడి, అంచెలంచెలుగా వృద్ధియై చివరిదశలో తేజోవంతముగా ప్రకాశించుచున్నది.

కొన్ని పరిస్థితులలో ఈ బైబిలు మనమూహించిన దానికన్న విభిన్న రీతిలో ఎందుకు వుంటుంది? యిందుకు ఒకే ఒక జవాబున్నది. ఆ 15 శతాబ్దముల మధ్యకాలములో జనులందరి మనస్సులను ఆధీనమందుంచగలగునట్టిది, మరియు ఆ 40 మంది రచయితల కలములను నిర్దేశించి నడిపించగలనట్టియు ఒక మానవాతీతుడున్నాడు. ఆయనే దేవుడు గనుకనే మన బైబిలు భిన్నత్వములో ఏకత్వమును చాటుచున్నది.

నీ అభిప్రాయమేమి?
ఇందుకు నీవంగీకరించెదవా?
లేనిచో ఈ విషయమునుగూర్చి నీ వివరణ ఏమి?

నీవు అసలైన బైబిలును కలిగియున్నావా?

బైబిలుయొక్క వయస్సునుగూర్చియు, అది మనభాషలో గాక వేరొక భాషలో వ్రాయబడినదనియు, వీటిని నిజముగా తెలిసికొనుటకు కొందరు ఆశపడతారు. రచయితలు వ్రాసిన అసలు వ్రాతప్రతులేవియు యిప్పుడు లేవు... లేవు... లేవు. నేటి బైబిలునకు ప్రాథమిక ఆధారములుగా ఉపయోగించబడునవన్నియు నకలులేగాని అసలు ప్రతులుకావు. అట్లయిన బైబిలులో పొరపాట్లు దొర్లలేదని రూఢిగా ఎట్లు చెప్పగలము? పూర్వకాలములో లండను నగరమందలి బ్రిటీషు మ్యూజియం డైరెక్టర్ కీ.శ. సర్‌ఫ్రెడరిక్ కెన్యన్‌గారు తన గృహంలో చాలారకములైన పురాతన చేవ్రాతలు దాచియుంచి, బైబిలు రచన విషయంలో ప్రవీణుడయ్యాడు. ఆయన వ్రాసిన ది స్టోరీ ఆఫ్ బైబిల్ గ్రంథములో అనాదికాలపు ఆంగ్ల బైబిలు మానవ రచన ప్రతులనుండి నేటి ఆధునిక బైబిలు వరకు జరిగిన విషయములను కూలంకషంగా చర్చించినాడు. అతిపురాతన గ్రంథపు చుట్టలు లగాయితు, తాళపత్ర, జమ్ముపత్ర గ్రంథాల సేకరణలోని కష్టమన్నిటిని అతడు వ్రాసినాడు. వాటిని జాగ్రత్తపరచి, వాటిని తిరగవ్రాయుటలోని కష్టములను, మన (ఆంగ్ల) భాషలో తర్జుమాచేయుటలోని నైపుణ్యమునుగూర్చి అతడు వ్రాసినాడు. మనకు సంపూర్ణ అవగాహననిచ్చు కొన్ని మాటలతో అతను ఈలాగుచెప్పి ముగించినాడు:

చివరిగా నేను మీకిచ్చు హామీ ఏదనగా, పురాతన గ్రంథపు చుట్టలను కనుగొని, వాటిని చదువుటవలన - లేఖనములయొక్క ప్రామాణికత్వమును ఋజువుచేయుటలో మనకు బలము చేకూరును, మరియు దేవుని యొక్క సత్యవాక్యము మన చేతులలో వున్నదను నిజనిర్ధారణ మనకు లభించును.

సారాంశము

దేవుని రాజ్యమునుగూర్చి ఈ అధ్యాయము మనకు యింకనూ పూర్తిగా వివరించలేదు. అయితే యిప్పుడు మనము యోచించవలసిన వాటన్నిటికి యిది ముఖ్యమైన పునాదివంటిది. బైబిలుయొక్క అధికారమునుగూర్చిన ఋజువులు ఏ ఒక్కరూ కాదనలేనివని బోధించగల బైబిలు బోధలను యిప్పుడు మనము పరిశీలించగలమని ఆశించుచున్నాను.

బైబిలు దైవప్రేరణద్వారా దేవునినుండి వచ్చినదను విషయమునుండి మనము ప్రారంభించెదము. బైబిలు మానవాతీత శక్తులనుండి వచ్చినదని చెప్పుచున్న ఋజువులను మనము యోచించెదము. ఇది ఆశ్చర్యకరమును న్యాయసమ్మతమైనదిగా వున్నట్టు చూచితిమి. నేటి ఆధునిక సృష్టిచరిత్ర, మరణస్థితి అనునవి అసాధారణములు; అద్వితీయములు, మరియు ఆ కాలములో తలంచని విధముగా కలిగినట్టివి.

అప్పుడు వీటి చారిత్రాత్మక ఋజువులను పరిశీలించితిమి. వీటినిబట్టి జరిగిన సంగతులన్నీ పుక్కిటిపురాణములు కావని, యదార్థములని, తెలియజేయుటకు విజ్ఞాన విషయములు, పురాతనవస్తు శాస్త్రములు ప్రస్ఫుటముగా చూపించుచున్నవి.

సంపూర్ణము చేయబడిన ప్రవచనము ఇందుకు మరియొక ఋజువైయున్నది. ఒక్కసారి తుడిచిపెట్టుకుపోయిన చరిత్రను మనము పరిశీలించితిమి. మరియొక చోట ప్రవచనము అతివివరముగా చెప్పబడినది. ఈ రెండు సంఘటనలలోను ప్రవచించబడినదే సంభవించినది.

క్రైస్తవులుగా వుండదలచినవారు బైబిలునుగూర్చిన క్రీస్తు బోధను అంగీకరించవలసియున్నది. బైబిలు వ్రాయబడుటలోని అద్వితీయభావము, దాని బోధలోని నిశ్చలమైన నైజములను వక్కాణించుటకై 1500 సం॥లు వివిధ రచయితలచే వ్రాయబడిన ఊహాజనితమైన యీ గ్రంథమును మనము యిప్పుడు ముగించుచున్నాము.

బైబిలునుగూర్చి చెప్పిన హెన్రీరోజర్ గారితో నీవిపుడు అంగీకరించగలవా? వ్రాయగలగినప్పటికిని యిది మానవుడు తన యోచనతో వ్రాసినట్టి గ్రంథము కాదు – వ్రాయగలిగితే, మానవుడు వ్రాసియుండెడివాడే. ఇందలి బలమైన ఈ సాక్ష్యధారమును బట్టి, యిప్పుడు బైబిలుయొక్క అంశమునుగూర్చి పరిశీలించెదము. ఈ అంశము ఈ భూమిపై దేవుని రాజ్యస్థాపన అను విషయముకన్నా అల్పమైన విషయము కాదు.

"నేను నీతిపరుడనగు దేవుడను, రక్షించువాడను నేనే అని చెప్పబడినాడు" (యెషయా 45:21).

5వ అధ్యాయము

## రాజ్యమును సిద్ధపరచుట

బైబిలు అంశమునుగూర్చి వివరముగా తెలిసికొనుటకు యిప్పుడు ప్రారంభించెదము. రాబోవు కాలములోని దేవుని రాజ్యమునుగూర్చి బోధించుటయనగా ఆదినుండి అంతము వరకు ఒక బంగారుతాడు మీద పరుగిడినట్టే. ఇది చారిత్రాత్మక గ్రంథాలను యిటు, అటు కదలిస్తుంది. మరియు ప్రవక్తల గ్రంథాలనుకూడా గొప్పగా కదలిస్తుంది. ఇది కీర్తనల గ్రంథములో స్పష్టముగా కనుపిస్తుంది; మరియు అసలైన క్రైస్తవుని బోధ యొక్క ముఖ్య లక్షణముగా యిది మళ్ళీ క్రొత్త నిబంధనలో కనుపిస్తుంది. బైబిలు సత్యమునుగూర్చి మనము విశ్వసించవచ్చునని వెనుకటి అధ్యాయములో చూచితిమి. మరియు రెండవ అధ్యాయములో దేవుని రాజ్యస్థాపనయందలి భవిష్యత్తునుగూర్చి చూచితిమి. యిప్పుడు మన బైబిలును తెరచి, దేవుని రాజ్యమును గూర్చి ప్రారంభమునుండి నుండి దైవప్రేరణతో వ్రాయబడిన లేఖనములన్నిటిని పరిశీలించెదము.

దేవుని రాజ్యమునుగూర్చిన మొదటి ఋజువుగా బైబిలు ఆరంభమును చూచినప్పుడు మనము ధృఢముగానే యుందుము. ఈ క్రింది వాక్యములతో యేసు తన రాజ్యములోనికి నీతిమంతులను ఆహ్వానించెదనని చెప్పినాడు.

నా తండ్రి చేత ఆశీర్వదించబడిన వారలారా! రండి; లోకము పుట్టినది మొదలుకొని మీ కొరకు సిద్ధపరచబడిన రాజ్యమును స్వతంత్రించుకొనుడి (మత్తయి 25:34).

అనగా ఈ భూమిని గూర్చిన ఆయన సంకల్పము వృద్ధియగుచునేయున్నది. ఈ ప్రారంభకాలమునుగూర్చి మొదటిగా ఆదికాండములో చదివెదము. దేవుని రాజ్యమును గూర్చి ఆదికాండములో ఎచట చదివెదము? ఈ ప్రశ్నకు యేసు జవాబిచ్చుచున్నాడు. దేవుని రాజ్యమునుగూర్చి ఆయన బోధించినప్పుడల్లా ఆయన అబ్రాహామును ఖచ్చితముగా ఉదహరించెడివాడు. ఆయనను ఒకడు రక్షణను గూర్చి ప్రశ్నించినప్పుడు యేసు యీ విధముగా చెప్పినాడు.

అబ్రాహాము, ఇస్సాకు, యాకోబులును, సకల ప్రవక్తలును దేవుని రాజ్యములో ఉండుటయు... (లూకా 13:28).

దేవుని రాజ్యమునకు సంబంధించినంతవరకు అబ్రాహామును, ఆయనకుమారుని మరియు అతని మనుమడిని ఏల ప్రత్యేకముగా యేసు ఉదహరించినాడు? ఏలననగా ఈ లోకమునిమిత్తమైన ఆశ్చర్యకర భవిష్యత్తునుగూర్చి మొట్టమొదట చెప్పబడిన వ్యక్తి యీ అబ్రాహామే.

### కల్దీయుల ఊరును ప్రదేశము

యూఫ్రటీసు అనునది ప్రపంచ పెద్దనదులలో ఒకటి. టర్కీలోని ఈశాన్యప్రాంతపు కొండలలో యిది పుట్టి, నేడు ఆధునిక ఇరాక్ అని పిలువబడే మెసపుటోమియ మైదానము గుండా ప్రవహిస్తుంది. ఈ నది సుమారు 1700 మైళ్ళు ప్రవహించిన పిదప టైగ్రిస్ అను నదిలో మిళితమై, ఈ రెండునదు పారశీకుల సముద్ర అగాధములోనికి కలియును. ఈ నది ఒడ్డు వరకు ఇప్పుడు ఎడారిగా యున్నది గాని బైబిలు కాలములో ఈ మైదానమంతయు మిక్కిలి సారవంతమైనదై, నీటిపారుదల గల కాలువలు, వంటకాలువలతో నిండి, ఈ భూమియందంతటిలో అతి ఏరుగాంచిన ్రంతముగా నిలచినది.

నేడు ఆధునిక ప్రయాణికులు వెళ్ళిన యెడల యూఫ్రటీసు పల్లపు ప్రాంతములో మట్టిదిబ్బలు తేలియుండును. యివి స్వాభావిక దిబ్బలు కాదు – ప్రాచీన పట్టణముల ఉనికియది. ప్రోగుపడిన చెత్త. చెదారాము ఉపరితలముపైకి ఏచియున్నవి. యూప్రటీసునది ముఖ ద్వారమునకు అతి సమీపములో కల్దీయుల ప్రాంతమున్నది. దీనిని నల్లని కీలు దిబ్బ అని అరబ్బులు పిలచెదరు. ఇది కల్దీయుల ఊరను పట్టణమని 1854లో కనుగొనబడినది. ఇది అబ్రాహాము జన్మ స్థలమని బైబిలులో వ్రాయబడినది.

### అబ్రాహాము నివాసము:

లియోనార్డ్ వూలీగారి నిర్దేశికములో 1922 – 34 సం॥ల మధ్యకాలములో బ్రిటిష్ మ్యూజియంవారు త్రవ్వకాలలో ఈ ప్రాచీన ఊరు అను పట్టణము బయటపడినది. ఆ కాలపు ముఖ్య నగరాలలో ఇది యొకటి. దేవాలయ శిఖరమునకు యిది మంచి పేరు గలదు. పెద్ద పునాదులు గలిగిన మట్టి దిబ్బలున్నవి. అవి ఒకదాని కన్నయిందొకటి. సుమారు

25 మీటర్ల ఎత్తుగల పిరమిడ్లు యివి. అన్నిటి కన్న ఎత్తయిన ప్రదేశములో చంద్రునికి దేవాలయమున్నది. ఏటవాలు మెట్లుగలిగి శిఖరము వరకు ఎక్కగలుగునట్లు మెట్లు నిర్మించబడినవి. ఈ మట్టి దిబ్బకు చుట్టు ప్రక్కల చంద్రుని ఆరాధించుటకు అనేక దేవాలయములున్నవి. ఇవిగాక పట్టణ ప్రజల గృహములన్నియు యిచటనే యున్నవి.

క్రీ.పూ. 2000 సం॥ల కాలములో ఊరను పట్టణము మిక్కిలి అభివృద్ధి జెందినది. నది ఒడ్డున పడవలను కట్టి తమ సరుకులు దింపుకొని, గిడ్డంగులలో దాచిపెట్టుకొనెడివారు. రెండు అంతస్థులు గల పెద్ద భవంతులలో ధనికులైన వర్తకులు నివాసముండేవారు. తమ బిడ్డలను మంచి గణిత శాస్త్రమును బోధించు పాఠశాలలకు పంపెడివారు. చంద్రదేవుని ఆలయము వద్ద గల పెద్ద భవంతిలో దేవుళ్ళకు రాజైనవాడు నివసించుచు, పట్టణస్థుల మతసంబంధమైన ఆజ్ఞలను జారీచేసెడివాడు.

ఇంతటి క్రమ శిక్షణ గల్గిన, అత్యాధునిక సంఘములో అబ్రాము జీవించినాడు. కొంతకాలమునకు యితని పేరు అబ్రాహాముగా మార్చబడినది. ఇతను విద్యావంతుడు, సంస్కారవంతుడని లెక్కించవచ్చును, మరియు ఊరను పట్టణపు ప్రముఖుల వంశీయుడై యుండును. ఆ కాలపు విగ్రహారాధనలో యితని కుటుంబ పాలుపంచుకొన్నదని బైబిలు చెప్పుచున్నది.

అబ్రాహామును దేవుని వాగ్దానము

నిజమైన దేవుఁడీశ్వతనకు తానుగా ప్రత్యక్షపరచుకొనినాడని బైబిలు మనకు చెబుతున్నది. ఈ విగ్రహారాధన పట్టణమును వదలిపెట్టుమని దేవుడతనికి ఆజ్ఞాపించినాడు. అబ్రాహాము యిచటనే పెరిగినాడు. అతడెరుగని గమ్యానికి దేవుడు అతనిని వెళ్ళమనెను.

... నీవు లేచి నీ దేశమునుండియు, నీ బంధువుల యొద్ద నుండియు, నీ తండ్రి యింటినుండియు బయలుదేరి నేను నీకు చూపించు దేసమునకు వెళ్ళుము ( ఆది.కా. 12:1).

దేవుని యెడల అబ్రాహాము విశ్వాసము చాల గొప్పది. ఎదురుచెప్పకుండ అతడు దేవుని ఆజ్ఞకు విధేయుడైనాడు. అబ్రాహాము పిలువబడినప్పుడు విశ్వాసమునుబట్టి ఆ పిలుపునకు లోబడి తాను స్వాస్థ్యముగా పొందనైయున్న ప్రదేశమునకు బయలువెళ్ళెను (హెబ్రీ. 11:8). దేశమును, బంధువులను వదలి వెళ్ళుమని చెప్పుచు దేవుడు అబ్రాహామునకు ఒక వాగ్దానము నిచ్చినాడు.

నిన్ను గొప్ప జనముగా చేసి నిన్ను ఆశీర్వదించి నీ నామమును గొప్ప చేయుదును. నీవు ఆశీర్వాదముగా నుందువు. నిన్ను ఆశీర్వదించువారిని ఆశీర్వదించెదను. నిన్ను దూషించువాని శపించెదను. భూమి యొక్క సమస్త వంశములు నీయందు ఆశీర్వదించబడునని అబ్రాహాముతో అనగా ( ఆది.కా. 12:2,3).

ఈ వాగ్దానమును సంపూర్ణము చేయుటకై అబ్రాహాము గొప్ప జనాంగమునకు తండ్రి కావలసియున్నది. గనుకనే యూదాజనాంగమంతయు అబ్రాహామునుండి వృద్ధియాయెను. అయినను ఈ వాగ్దానమునకు యింకనూ గొప్ప విలువయున్నది.

భూమియొక్క సమస్త వంశములు నీయందు ఆశీర్వదించబడును అని ఈ వాగ్దానము యొక్క ముగింపు. ఇది మామూలు వాగ్దానము కాదని తెలియుచున్నది. భూమి యొక్క సమస్త వంశములు – అని దేవుడు చెప్పుచున్నాడు. ఈ ఒక్క మనుష్యుని ద్వారా భూమిమీద జనాంగములన్నియు ఆశీర్వదించబడనున్నవి. ఈ భూమిని గూర్చియు, మానవుని గూర్చియు దేవుని సంకల్పము విషయములో అబ్రాహామునకు చేయబడిన వాగ్దానము తప్పక నెరవేరవలసినదే. బైబిలు యొక్క మొట్టమొదటి గ్రంథములోనే దేవుని రాజ్యము యొక్క బంగారు బాట ప్రస్ఫుటమగుచున్నది.

అబ్రాహామునకు దేవుని వాగ్దానముయొక్క అవసరత అనేకమైన క్రొత్త నిబంధన వాక్యములలో నిర్ధారించబడినది. క్రొత్త నిబంధన మొదటి అధ్యాయములోనే యేసు దేవుని రాజ్యముగూర్చిన శుభవార్త బోధిమచునట్లున్నది. పౌలు గలతీయ క్రైస్తవులకు వ్రాయుచు 2000 సం॥ల క్రితము అబ్రాహామునకు బోధించబడిన సువార్తయే తాను కూడా బోధించుచున్నానని చెప్పుచున్నాడు.

అన్యజనులు విశ్వాసముద్వారా నీతిమంతులని తీర్పు తీర్చబడుదురని అబ్రాహామునకు ముందుగా సువార్త ప్రకటించబడినది. నీయందు అన్యజనులందరు ఆశీర్వదింపబడుదురను మాటలోని భావమిదియే. (గలతీ. 3:80.

## అపొస్తలుడైన పౌలు నిరీక్షణ

అబ్రాహామున కీయబడిన వాగ్దానము యేసు చెప్పిన బోధనలలో యివ్వబడినదని ఆదికాలపు క్రైస్తవులు తెలిసికొని, వారి బోధలలో కూడా ఈ వాగ్దానమును ఉపయోగించిరి. ఈ విషయమునుగూర్చి పౌలు తీర్పులో నిలబడి బాహాటముగా అంగీకరించినాడు.

దేవుడు మన పితరులకు చేసిన వాగ్దానము విషయమైన నిరీక్షణను గూర్చి నేను విమర్శింపబడుటకు నిలిచియున్నాను (అపొ.కా. 26:6).

పౌలు శ్రోతలకు వాగ్దానమును గూర్చిన నిరీక్షణ యనగా దేవుడు అబ్రాహామునకు చేసిన వాగ్దానమని యర్థము. పౌలు బంధీయైనప్పుడు ఇశ్రాయేలు నిరీక్షణ అని చెప్పినాడు.

ఇశ్రాయేలు యొక్క నిరీక్షణ కోసరము ఈ గొలుసుతో కట్టబడియున్నాను (అపొ.కా. 28:20).

వీటన్నిటిని బట్టి క్రైస్తవ సువార్త అబ్రాహాము జీవించిన కాలమునుండి నడచుచున్నదని అర్థము.

## యేసు జన్మించినప్పుడేమి చెప్పబడినది?

దేవుడు అబ్రాహామునకు చేసిన వాగ్దానము అంత ప్రాముఖ్యమైనదయినప్పుడు, క్రొత్త నిబంధనలోని యితర రచయితలు యేసు పరిచర్యను గూర్చి వ్రాసినప్పుడు అబ్రాహామునకు చేయబడిన వాగ్దానములను గూర్చిన వాక్యములను తప్పక చెప్పవలెను కాదా? అవును ఆలాగే చెప్పబడింది. ఇది యథార్థమే. క్రీస్తు జనన కాలములో చెప్పిన రెండు ఆవేశ పూరిత లేఖనములను లూకా వ్రాసినాడు. ఒకటి బాప్తిస్మమిచ్చు యోహాను తండ్రి ద్వారా, రెండవది యేసు తల్లియైన మరియద్వారా చెప్పబడినవి.

అబ్రాహామునకును, అతని సంతానమునకును, యుగాంతము వరకు తన కనికరము చూప జ్ఞాకముచేసికొందునని మన పితరులతో సెలవిచ్చినట్టు, ఆయన తన సేవకుడైన ఇశ్రాయేలునకు సహాయముచేసెను. (లూకా 1:55,56).

ప్రభువైన ఇశ్రాయేలు దేవుడు స్తుతింపబడుగాక. ఆయన తన ప్రజలకు దర్శనమిచ్చి, వారికి విమోచన కలుగజేసెను... ఆయన మన పితరులను కరుణించుటకును, తన పరిశుద్ధ నిబంధనను అనగా మన తండ్రియైన అబ్రాహాముతో తాను చేసిన ప్రమాణమును జ్ఞాపకముచేసికొనుటకును... (లూకా 1:68-75).

రోమాలోని విశ్వాసులకు పౌలు వ్రాయుచు పితరులకు చేయబడిన వాగ్దానమును నెరవేర్చుటయే ప్రభువైన యేసు అభిమతమని వివరించినాడు (రోమా 15:8). దేవుని రాజ్య సువార్త బోధించుటయే క్రీస్తు పనియని గ్రహించితిమి. యిప్పుడు ఇదే కార్యము యూదుల పితరులకు చేయబడిన వాగ్దానముల నెరవేర్పు అని మనము చదివియున్నాము. అనగా దేవుని వాగ్దానము, సువార్త ఒక్కటేనని భావము.

క్రొత్త నిబంధన అంతయు పాతనిబంధన పైననే ఆధారపడియున్నది. రెండవ అధ్యాయములో వ్రాయబడిన దానికి అబ్రాహాము వాగ్దానము గొప్ప ఉదాహరణ, అనగా పాత నిబంధన, క్రైస్తవ విశ్వాసము, ఈ రెండును విడదీయబడనివి.

క్రొత్త నిబంధన వాక్యములను బట్టి అబ్రాహామునకు చేయబడిన వాగ్దానమే క్రైస్తవ సువార్తయని తెలియుచున్నది, ఇవన్నియు క్రీస్తు కార్యముతో సంబంధము కలిగియున్నది, మరియు ఇది అదే కాలపు క్రైస్తవుల విశ్వాసమైయున్నది. ఈ వాగ్దానమును గూర్చి మరింతగా తెలిసికొనుటకు ఆదికాండమును మరల చదవవలెను.

## అబ్రాహామునకు దేవుడిచ్చిన వాగ్దానపు వివరములు

అబ్రాహాము కానాను చేరగానే దేవుడు అతనికి తన వాగ్దానమునుగూర్చి జ్ఞాపకముచేసినాడు. చాల సంవత్సరముల తరువాత దేవుడు అబ్రాహాము విశ్వాసమును పరీక్షించుట కొరకు తన వాగ్దానమును మరల జ్ఞాపకంచేసాడు. ప్రతిసారి ఆ వాగ్దానమునకు కొన్ని విషయములు జోడించబడినవి. ఈ క్రింద వ్రాయబడినవి ఆ వాగ్దానము యొక్క సంక్షిప్త వివరములు:

లోతు అబ్రాహామును విడిచిపోయిన తరువాత యోహాను - ఇదిగో నీ కన్నులెత్తి నీవు ఉన్నచోట నుండి ఉత్తరపు తట్టు, దక్షిణపు తట్టు, తూర్పు తట్టు, పడమర తట్టును

చూడుము. ఎందుకనగా నీవు చూచుచున్న ఈ దేశమంతటిని నీకును, నీ సంతానమునకును సదాకాలము ఇచ్చెదను. మరియు నీ సంతానమును భూమిమీద నుండు రేణువులవలె విస్తరింపచేసెదను. ఎట్లనగా ఒకడు భూమిమీద నుండు రేణువులను లెక్కింపగలిగిన యెడల నీ సంతానమును కూడ లెక్కింపవచ్చును. నీవు లేచి ఈ దేశము యొక్క పొడుగును, వెడెల్పున దానిలో సంచరించుము; అది నీ కిచ్చెదనని అబ్రాహాముతో చెప్పెను. (ఆది.కా. 13:14-17).

అబ్రాహామును పిలిచి యిట్లనెను - నీవు నీకు ఒక్కడే అయ్యున్న నీకు మారుని ఇయ్యవెనుక తీయక, ఈ కార్యము చేసినందున నేను నిన్ను ఆశీర్వదించి, ఆకాశ నక్షత్రములవలెను, సముద్రతీరమందలి యిసుకవలెను, నీ సంతానమును నిశ్చయముగా విస్తరింపజేసెదను. నీ సంతతివారు తమ శత్రువుల గవిని స్వాధీనపరచుకొందురు. మరియు నీవు నా మాట వినినందున భూలోకములోని జనములన్నియు, నీ సంతానమువలన ఆశీర్వదించబడును. నాతోడని ప్రమాణము చేసియున్నానని యెహోవా సెలవిచ్చెననెను. (ఆది.కా. 22:16-18).

పై వాక్యములను బట్టి వాగ్దానములో చాల దశలున్నట్టు తెలియుచున్నది. మొదట కలవరపడినను, వాటిని కనుగొనగలము. వాగ్దానమును గూర్చి యోచించక ముందుగా ఈ పై లేఖనములను మరియొకసారి చదువుట ముఖ్యము. ఈ సందర్భములో మూడు వ్యాఖ్యానములను మీకు చెప్పనుద్దేశించుచున్నాను.

మొదటిదిగా దేవుడు తన వాగ్దానము తప్పక నెరవేరునని హామి యిచ్చుచున్నాడు. నాతోడని ప్రమాణము చేయుచున్ననని దేవుడు చెప్పుటలోని ఉద్దేశ్యమిదియే. ఈ సంగతి హెబ్రీ పత్రికలో మరింత విపులముగా వ్రాయబడినది.

దేవుడు అబ్రాహామునకు వాగ్దానము చేసినప్పుడు తనకంటె ఏ గొప్ప వానితోడు అని ప్రమాణముచేయలేకపోయెను. గనుక తనతోడు అని ప్రమాణముచేసి నిశ్చయముగా నేను నిన్ను ఆశీర్వదింతును, నిశ్చయముగా నిన్ను విస్తరింపజేతును అని చెప్పెను. (హెబ్రీ. 6:13,14).

రెండవదిగా సంతానము అని వ్రాయబడినది. అనగా బిడ్డలు, వారసులు, సంతతి అని తెలియుచున్నది. సంతానమనగా అది ఏకవచనము కావచ్చు లేక బహువచనము కావచ్చు. అబ్రాహాము సంతానమనగా ఒకడా లేక అనేకులా! కొంత పరిశీలించెదము.

మూడవదిగా దేవుడు సున్నతి అను కార్యక్రమము నేర్పరచి తన వాగ్దానమునకు గురుతు దీనిని అబ్రాహాము సంతానము ఒక ఆధారముగా పాటించవలెనని ఆజ్ఞాపించినాడు. ఈ విధముగా సున్నతి యనునది యూదులకు ప్రతేక పదముగా వాడబడి యూదులు కాని వారికి, అన్యులకు ఈ సున్నతిని దూరము చేసిరి.

వాగ్దానము క్రోడీకరించబడినది

వాగ్దానము ఈయబడిన వివరములను ఏకము చేసినప్పుడు (వీటినే నిబంధన అని కూడా అంటాము) ఈ క్రింద వ్రాయబడినవే అబ్రాహాము వాగ్దానములు.

1. అబ్రాహాము సంతానము గొప్ప జనాంగమగును.
2. అబ్రాహాము తన సంతానముతో కలిసి తానుయిప్పుడు నివసించుచున్న కానాను లేక పాలస్తీనాను సాస్థ్యముగా స్వతంత్రించుకొనును.
3. అబ్రాహాము సంతానము శత్రువుల గవినులను స్వతంత్రించుకొందురు.
4. అబ్రాహామును బట్టి, అతని సంతానమునుబట్టి ఈ భూమియంతయు దీవించబడినది.

ఈ వాగ్దానము సాధారణమైనది కాదని క్రొత్త నిబంధన బోధ ద్వారా తెలియుచున్నది. ఎల్లప్పుడు భూమి అంతయు ఆశీర్వదించబడును మొదలగు మాటలు చూచినప్పుడు ఈ మాటలకన్న ముందుగా ఏదో చెప్పబడినట్టు భావించగలము. యిపుడు ఈ వాగ్దానమును గూర్చి కులంకషముగా చర్చించెదము.

1. అబ్రాహాము సంతానము గొప్ప జనాంగమగుట

సంతానము అనుమాట ఇచట బహువచనముగా ఉపయోగించవలసియున్నది. అబ్రాహాము సంతానము అసంఖ్యాముగా వృద్ధి జెందునని వాగ్దానమున్నది. యిది ఏ ప్రజలకు సంబంధించినది?

మొదటిగా యిది ఇశ్రాయేలు జనాంగమునకు చెందినదని స్పష్టమగుచున్నది.

యూదుడైన ప్రతివాడు తన వంశవృక్షమును వెనుకటి అబ్రాహాము వరకు యోచించును. అబ్రాహాము కుమారుడు ఇస్సాకు. ఇస్సాకు కుమారుడు యాకోబు, ఈ యాకోబు ఇశ్రాయేలుగా పిలువబడినాడు. ఇశ్రాయేలునకు 12 మంది కుమారులు, ఈ పన్నెండు మంది ద్వారా ఇశ్రాయేలు 12 గోత్రముల వారు వృద్ధి జెందారు. యాకోబు తన జీవిత చివరి దశలో కుటుంబముతో బాటు ఐగుప్తునకు వలస వెళ్ళాడు. అప్పుడతని కుటుంబ సభ్యుల సంఖ్య 70 మంది. సుమారు 400 సం॥ల తరువాత ఇశ్రాయేలు గోత్రములవారు ఐగుప్తులో 20 కోట్లమందిగా (రెండు లేక మూడు మిలియన్లు) వృద్ధి జెందారు. ఈ జనాంగము వారు ఐగుప్తు నుండి నిష్క్రమించిరి. రానురాను నెమ్మదిగా దేవుని వాగ్దానానుసారము కానానుదేశము చేరిరి. అచటి నుండి ఒక గొప్ప రాజ్యముగా విస్తరించిరి. అబ్రాహాము సంతానము యిపుడు మరల వాగ్దాన దేశములో నివసించుచు, రాజ్యస్థాపనచేసుకొనిరి.

గతములో గాని, ప్రస్తుతముగాని ఇశ్రాయేలీయులు స్వతంత్రించుకొనిన దేశమును బట్టి అబ్రాహాము వాగ్దానము నెరవేరినట్టు కాదు. వారు చరిత్రను బట్టి ఎంత క్షీణదశలో ఉన్నప్పటికిని, దేవుని నిబంధన నెవేరవలసి యున్నదని ప్రవక్తలు కనిపెట్టుచునే యున్నారు. మీకా ప్రవచనమును చూచెదము.

పూర్వకాలమున నీవు మా పితరులైన అబ్రాహాము యాకోబులకు ప్రమాణముచేసిన సత్యమున కనికరమును నీవు అనుగ్రహింతువు (మీకా 7:20).

యూదాజనాంగము యిప్పుడు ఈ వాగ్దానములో కొంత మట్టుకు మాత్రమే పాలిభాగస్తులైయున్నారు. వాగ్దానము ఏ విధముగాను నెరవేరలేదు. అయితే దేవుని దృష్టిలో ఈ అబ్రాహాము సంతానమెవరు?

క్రీస్తుకాలములో యూదులు తాము అబ్రాహాము సంతానమని భావించిరి. ఈ విషయములో వారు గర్వించెడివారు. దేవుని వాగ్దానము తమ యెడల నెరవేరెనని, శారీరక బాంధవ్యమును బట్టి వారు అతిశయించిరి. తాము అబ్రాహాము సంతానమని ఒక సందర్భములో యేసు ఎదుట ప్రకటించిరి (యోహాను 8:33). అబ్రాహాముతో వారికున్న బాంధవ్యమునుబట్టి వారి ముఖాలలో సంతృప్తి యుండెడిది. వారి ప్రశ్నలకు క్రీస్తు యిచ్చిన జవాబేమిటి?

మీరు అబ్రాహాము పిల్లలయితే అబ్రాహాము చేసిన క్రియలు చేతురు (యోహాను 8:39) అనెను.

మరియొకసారి యేసు వారితో యిట్లనెను.

అబ్రాహాము మాకు తండ్రియని మీలో మీరు చెప్పుకొనతలంచవద్దు. దేవుడం .ఈ రాళ్ళ వలన అబ్రాహామునకు పిల్లలను పుట్టింపగలడని మీతో చెప్పుచున్నాను (మత్తయి 3:8,9).

అబ్రాహాము యొక్క అసలైన సంతానము

అబ్రాహాము యొక్క అసలైన సంతానమును ఏ పద్ధతిని బట్టి నిర్ధారించగలము? అబ్రాహాము పిల్లలు అబ్రాహాము క్రియలే చేతురని యేసు కొంత ఆధారమునిచ్చినాడు. ఈ విషయము క్రొత్త నిబంధనలో వివరించబడినది. అబ్రాహాము సంతానమనగా అతని బంధువర్గము వారు కాదు. ఆయన గుణములు గలవారే ఆయన సంతానము. దేవుని యెడల విశ్వాసనమ్మకములే అబ్రాహాము యొక్క నైజములు. తెలియబడని దేశమునకు బయలు దేరు మనగానే అతడు బయలుదేరినాడు. అతనికి 99 సం॥లు వచ్చినను, తన భార్యకు 90 సం॥లు వచ్చినను దేవుడు తనను అనేక జనములకు తండ్రిగా చేసెదననినప్పడు అసాధ్యమైన ఈ కార్యమునందు అతడు విశ్వసించినాడు. అనేక సంవత్సరములనుండి ప్రార్థించి పొందిన తన ఏకైక కుమారుని దేవుని బలియమ్మని కోరగా, అతడు తన కుమారుని బలియిచ్చుటకు సిద్ధపడినాడు. దేవునియెడల అతని విశ్వాస, దృఢసంకల్పములు అట్టివి.

గనుక శారీరక సంబంధమునుబట్టి గాక విశ్వాసమును ప్రదర్శించుట ద్వారా మనము అబ్రాహాము సంతానము కాగలము. ఈ విషయమును పౌలు రోమీయులకు వివరించి చెప్పినాడు. (సున్నతి ద్వారా అబ్రాహాము సంతానము కాగలమని యూదులు విశ్వసించిరి).

మరియు సున్నతి లేనివారైనను, నమ్మినవారికందరికి అతడు తండ్రి యగుట వలన వారికి నీతి ఆరోపించుటకై...

మరియు సున్నతిగల వారికిని తండ్రియగుటకు అనగా సున్నతి మాత్రము పొందినవారు గాక మన తండ్రియైన అబ్రాహాము సున్నతి పొందకమునుపు అతనికి కలిగిన విశ్వాసము యొక్క అడుగు జాడలను బట్టి నడుచుకొన వారికి తండ్రియగుటకు అతడు ఆ గురుతు పొందెను. ఈ హేతువు చేతను ఆ వాగ్దానము యావత్సంతతికి అనగా ధర్మశాస్త్రము గలవారికి మాత్రము కాక, అబ్రాహామునకున్నట్టి విశ్వాసముగలవారికి కూడా దృఢము కావలెనని కృపననుసరించినదై యుండునట్లు అది విశ్వాసమూలమైనదాయెను. (రోమా 4:11,12,16)

యిచట సరియైన, స్పష్టమైన బోధయేదనగా వాగ్దానమునకు సంబంధించినంత వరకు యూదుడైనను, అన్యుడైనను భేదములేదని తెలియుచున్నది. అబ్రాహాముకు కలిగిన విశ్వాసమును తప్పక కలిగియుండాలి. వేరొక పత్రికలో పౌలు దీనిని నిర్ధారించినాడు.

యేసు క్రీస్తునందు మీరందరు విశ్వాసము వలన దేవుని కుమారులై యున్నారు. క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొనియున్నారు. ఇందులో యూదుడని గ్రీసు దేశస్తుడని లేదు. దాసుడని, స్వతంత్రుడని లేదు. పురుషుడని, స్త్రీ అని లేదు. యేసు క్రీస్తునందు మీరందరును ఏకముగానున్నరు. మీరు క్రీస్తు సంబంధులైతే ఆ పక్షమందు అబ్రాహాము యొక్క సంతానమై యుండి, వాగ్దాన ప్రకారము వారసులైయున్నారు (గలతీ. 3:26-29).

యిప్పుడు మనము అబ్రాహాము సంతానమును ఖచ్చితముగా గుర్తించగలము. యూదులు అబ్రాహాము సంతానమైనంత మాత్రమున వారు అబ్రాహాము వాగ్దానమునకు వారసులు కానేరరు. యేసునందు విశ్వాసముంచి, వారి నిజ జీవితములో అబ్రాహాము విశ్వాసమును ప్రదర్శించినవారే అబ్రాహాము సంతానమయ్యెదరు. ఆత్మ సంబంధులైన ఈ సంతానము వాగ్దానమందలి దీవెనలను పొందెదరు.

ఈ దీవెన యొక్క భావమును తదుపరి ధ్యానించెదము.

## 2. వాగ్దాన దేశమును స్వతంత్రించుకొనుటకు అబ్రాహాము, అతని సంతానము

దేవుడు అబ్రాహాముకు చాల స్పష్టమైన వాగ్దానము చేసినాడు. దేవుని ఆజ్ఞను బట్టి ప్రయాణము చేసిన దేసమును ఏదొకనాడు అతడు పొందగలడు. దాని పొడవు, వెడల్పులను దేవుడు కొలువమని ఆజ్ఞాపించినాడు. అనగా ఏదొకనాడు అది అతని స్వంతమగును. పౌలు ఈ విషయములో యింకనూ స్పష్టముగా చెప్పుచు ఈ లోకమునకు వారసుడని చెప్పినాడు (రోమా 4:13).

ఈ వాగ్దానము ఎక్కడైనా నెరవేరినదా?

దీనికి లేదు అను ఖచ్చితమైన జవాబున్నది. అబ్రాహామునకుఎన్నడూ ఏవిధమైన భూమి ఈయబడలేదు. అబ్రాహాము భార్య చనిపోయినప్పుడు ఆమెకు సమాధి స్థలమును అతడు ఖరీదుకు కొనినట్లు ఆదికాండములో వ్రాయబడినది. ఈ సందర్భములో అతడు చెప్పిన మాటను చూచెదము.

మీ మధ్యను నేను పరదేశినిగాను, పరవాసినిగాను వున్నాను ( ఆది.కా. 23:4).

అబ్రాహాము చనిపోవు సరికి అతడు వాగ్దాన దేశములోనికి రాలేదని క్రొత్త నిబంధన గ్రంథకర్తలు చెప్పుచున్నారు.

గుడారములలో నివసించుచు అన్యల దేశములో వున్నట్లుగా వాగ్దాత్త దేశములో పరవాసులైరి (హెబ్రీ. 11:9).

ఇందులో అతనికి పాదము పట్టునంత భూమినైనను స్వాస్థ్యముగా యియ్యక అతనికి కుమారుడు లేనప్పుడు అతనికిని, అతని తరువాత అతని సంతానమునకును దీనిని స్వాధీనపరతునని అతనికి వాగ్దానము చేసెను. (అపో.కా. 7:5).

అతనికి స్వాస్థ్యము లభించలేదు. వాగ్దానము అబద్ధమై యుండాలి. అదెట్లు? గానా దేవుడు వుండగా అట్లు జరుగుననుట ఊహాతీతము – గనుక అబ్రాహాము భూమిని స్వతంత్రించుకొనుట యనునది భావికాలములో జరుగవలసి యున్నది. హెబ్రీ పత్రికలోని మరికొన్ని వచనములలో యిది నిర్ధారించబడినది.

అబ్రాహాము పిలువబడినప్పుడు విశ్వాసమునుబట్టి ఆ పిలుపునకు లోబడి తాను స్వాస్థ్యముగా పొందనైయున్న ప్రదేశమునకు బయలు వెళ్ళెను (హెబ్రీ 11:8).

అబ్రాహాము అప్పటికప్పుడు స్వాస్థ్యముగా పొందుటకు యోచించలేదని మనము తెలుసుకొంటిమి.

వీరందరు (అబ్రాహాము, యిస్సాకు, యాకోబు అనువారు) ఆ వాగ్దానముల ఫలము అనుభవింపకపోయినను, దూరమునుండి చూచి, వందనముచేసి తాము భూమి మీద పరదేశులమును, యాత్రికులమునై యున్నామని ఒప్పుకొని, విశ్వాసముగలవారై మృతినొందిరి (హెబ్రీ. 11:13).

పితరుల విశ్వాసము పరదేశములో నూతనముగా నున్నట్టు తెలియుచున్నది. గాని భావికాలములో ఏదోకదినమున వారు ఆ భూమిని స్వతంత్రించుకొనెదరు.

అయితే అబ్రాహాము, ఇస్సాకు, యాకోబులు ఏనాడో మరణించినందున యిక ఈ వాగ్దానము ఏ విధముగా నెరవేరును? వారి పునరుత్థానము ద్వారా యిది నెరవేరవలసియున్నది. విశ్వాసులైన స్త్రీ, పురుషులు మాత్రమే పునరుత్థానము జెందిరని బైబిలు స్పష్టము బోధించుచున్నది. దీనిని కొంచెము దీర్ఘముగా యోచించినప్పుడు దేవుని రాజ్యము యొక్క ఉద్దేశ్యము మనకు జ్ఞాపకమునకు వచ్చును. ఈ లోకరాజ్యము మన ప్రభువు రాజ్యమును, ఆయన క్రీస్తు రాజ్యము నాయెను అని ప్రారంభ అధ్యాయములో ప్రకటన వచనములను నేను ఉదహరించితిని. ఈ క్రింది వాక్యమును చదివెదము.

మృతులు తీర్పు పొందుటకును, నీ దాసులగు ప్రవక్తలకును, పరిశుద్ధులకును, నీ నామమునకు భయపడువారికిని తగిన ఫలమునిచ్చుటకును గొప్ప వారేమి కొద్దవారేమి భూమిని నశింపజేయువారిని నశింపజేయుటకును, సమయము వచ్చియున్నదని చెప్పిరి. (ప్రకటన 11:18).

అబ్రాహామునకు మాత్రమేగాక ఆత్మసంబంధులైన ఆయన సంతాన మంతటికని మృతుల తీర్పు ఉన్నది. గనుక యిది పునరుత్థానములోనే సంభవము. యేసు యీ విధముగా చెప్పుచున్నాడు.

దీనికి ఆశ్చర్యపడకుడి. ఒక కాలము వచ్చుచున్నది. ఆ కాలమున సమాధులలోనున్న వారందరు ఆయన శబ్దము విని మేలు చేసినవారు జీవ పునరుత్థానమునకును, కీడు చేసినవారు తీర్పు పునరుత్థానమునకును బయటికి వచ్చెదరు (యోహాను 5:28,29).

ఈ అధ్యాయము ప్రారంభములో ఉదాహరించబడిన మాటలను చూచెదము. అబ్రాహాము, ఇస్సాకు, యాకోబులను వారు దేవుని రాజ్యములో చూచెదరు అని వ్రాయబడినది. అనగా అబ్రాహాము మృతులలోనుండి లేచి, తాను ఒకనాడు పరదేశిగా జీవించిన వాగ్దాన దేశమును స్వతంత్రించుకొనునని భావము, మరియు యిది ఒక జీవితకాల పరిమితిగా వుండునది కాదు. యిది నిత్య రాజ్యమై యున్నది.

అబ్రాహాము స్వాస్థ్యమును అతని సంతానము పంచుకొనుట

ఇది వాగ్దానము యొక్క ముఖ్య భాగమై యున్నది. వాగ్దానదేశము గూర్చి దేవుడు ఈ విధముగా చెప్పినాడు.

నీవు చూచుచున్న ఈ దేశమంతటిని, నీకును నీ సంతానమునకును సదా కాలము యిచ్చెదను (ఆది.కా. 13:15).

అబ్రాహాము సంతానమనగా భౌతికముగా అతనికి పుట్టిన వారై యుండనవసరము లేదని చదివితిమి. విశ్వాసములో పాలు పొందినవారే అతని సంతానము. వారు అబ్రాహాముతో కూడా ఈ దేశములో కొంత భాగమును పొందగలరని వాగ్దాన భావముఈ దీనిని యేసు కూడా ఒకసారి వివరించి బోధించినాడు. కొండమీద ప్రసంగములో ఆయన ధన్యతల దండను వివరించుచు...

సాత్వికులు ధన్యులు, వారు భులోకమును స్వతంత్రించుకొందురని చెప్పినాడు. (మత్తయి 5:5).

దేవుని రాజ్యము విషయములో బైబిలు నందలి సంబంధములేని వాక్యములు ఏ విధముగా ఐక్యము కాబడినవో యిప్పుడు నీవు అర్థము చేసికొనగలవు. బైబిలును ఎవరు కూర్చినప్పటికిని ఇవి అన్నిటికన్న గొప్ప అంశములైయున్నవి. కొన్ని ఆధునిక బైబిలు తర్జుమాలలో ఈ వాక్యము వెనుకగల గంభీరభావము విస్మరించబడినది.

3. అబ్రాహాము సంతానము శత్రువుల గవినిని స్వాధీనపరచుకొనుట

సంతానమనగా అది ఒకడు కావచ్చు, లేక అనేకులు కావచ్చు. ఈ రెండు విధములుగా యీ మాట బైబిలులో వ్రాయబడినది. యిచట అబ్రాహామునకు ఆ సంఖ్యాక

సంతానము ఉండవచ్చు, అదే విధముగా అతని సంతానములో ఒకడు కూడా అయివుండవచ్చు. ఆ ఒక్కడు అతి ప్రవీణుడై యుండవచ్చు.

నీ సంతతి వారు తమ శత్రువులగవిని స్వాధీనపరచుకొందురు.

బైబిలు కాలములో గవినివున్న ప్రదేశము చాల ప్రాముఖ్యమైనట్టిది. యిది పట్టణమునకు రక్షణ ప్రాకారము, మరియు వర్తక వాణిజ్యములన్నియు యిచటనే జరుగుచుండేవి. మరణశిక్షలు ఈ గవిని యొద్ద విధించబడును, ప్రజామన్నన పొందుటకై నగర పాలకులు యిచట కూర్చొనెదరు. గవిని అలవాటును గూర్చి లేఖనములలో వ్రాయబడినది. (రూతు 4:1,2; యిర్మీయా 38:7; 39:1-4) ఈ గవినులనగా నేటి ఆధునికనగరాలలోని నగరపాలక కార్యాలయములతో సమానము. ఒక పరదేశి వచ్చి గవినిని స్వతంత్రించుకొనుట యనగా ఆ నగరముపై పూర్తి ఆధిపత్యమును పొందుటయే యని భావము.

ఒకానొక దినమున గవిని స్వతంత్రించుకొనగల సంతానము అబ్రాహామునకు ఉండునని దేవుడు అతనికి వాగ్దానము చేసినాడు. యింతవరకు మనము చదివిన దానిని బట్టి దేవుని రాజ్యము నేర్పాటు చేయుటకు యేసును పంపగలుగుటయే దేవుని వాగ్దానమని తెలియుచున్నది. ఆయన వచ్చి ఈ లోక మనుష్యులకు చెందిన గవిని స్వతంత్రించుకొనునని, మానవరాజ్య స్థానములో ఆయన దేవుని రాజ్యమును స్థాపించునని అర్థమగుచున్నది. వేరొక వచనమును చూచెదము.

... ఈ లోకరాజ్యము మన ప్రభువు రాజ్యమును, ఆయన క్రీస్తు రాజ్యమునాయెను, ఆయన యుగయుగముల వరకు ఏలుననెను (ప్రకటన 11:15).

అబ్రాహాముయొక్క సంతానము క్రీస్తు ఒక్కడేనని మనము ఊహించరాదు. యిది క్రొత్త నిబంధనలో స్పష్టముగా వ్రాయబడినది. వాగ్దానమును గూర్చి మరి యొకసారి జ్ఞాకముచేసి, మొదటి శతాబ్దపు క్రైస్తవుల బోధనుకూడా చూచెదము.

... నీవు చూచుచున్న యీ దేశమంతటిని నీకును, నీ సంతానమునకును సదా కాలము యిచ్చెదను (ఆది.కా. 13:15).

నీ సంతానమను మాటకు భావమేమి. యిది క్రీస్తును సూచించుచున్నది.

అబ్రాహామునకును, అతని సంతానమునకును వాగ్దానము చేయబడెను (గలతీ. 3:16). యిచట నీ సంతానమునకు అని ఏకవచనము ప్రయోగించినారు గాని నీ సంతానములు అని వ్రాయబడలేదు. గనుక ఈ మాట క్రీస్తును సూచించుచున్నది.

ఈ పైరెండు వచనములను బట్టి అబ్రాహాము సంతానమనగా క్రీస్తు మరియు, అతని విశ్వాసములో పాలిభాగస్తులైన వారందరూ అనియు భావము వచ్చుచున్నది.

మనము చూచిన యితర వచనములను బట్టి దేవుని రాజ్యము అబ్రాహామునకు ఈయబడిన వాగ్దానములో యున్నట్లు చూచెదము.

ఈ వాగ్దానమును గూర్చి యోచించవలసినది మరియొకటున్నది.

4. అబ్రాహామునందును, అతని సంతానమందును ఈ లోకమంతయు ఆశీర్వదించబడినది

ఇది వాగ్దానముయొక్క అతి ముఖ్య గుణలక్షణమైయున్నది.

భూమి యొక్క సమస్త వంశములు నీయందు ఆశీర్వదించబడును (ఆది.కా. 12:3).

నీవు నా మాట వినినందున భూలోకములోని జనములన్నియు ఆశీర్వదించబడును (ఆది.కా. 22:18).

అబ్రాహామునకు వాగ్దాన సంతానము క్రీస్తు అని ఇదివరలోనే చూచినాము. ఆయన ఈ లోకమునకు తేనైయున్న ఆశీర్వాదమేమిటి?

అది రెండు రకములైన ఆశీర్వాదములు. మొదటిదిగా మృతులలోనుండి పునరుత్థానులైన అబ్రాహాము, అతని సంతానమునకు నిత్యజీవమును స్వాస్థ్యమును గ్రహించబడునను వాగ్దానమున్నది. అనగా యిది నిత్య జీవమిచ్చు బహూమానం.

రెండవదిగా రెండవరాకడలో వచ్చిన యేసునకు రాజ్యపాలన - దీనిద్వారా ఈ లోకమంతయు ఆశీర్వదించబడును. దీనిని గూర్చి 2వ అధ్యాయములో చదివితిమి.

## నిత్య జీవాశీర్వాదము

మానవ జీవితము మరణముతో అంతముకానున్నది. దీనిని గూర్చి వేరుగా చెప్పనవసరములేదు. మరణమునకు కారణములను బైబిలు వివరించును. ఈ కారణమునే

– దేవుడు పాపము అని పిలుస్తున్నాడు. ఆ పాపము తీసివేయబడినపుడు మనము నిత్యము జీవించుటకు ఆటంకములు తొలగినట్లే. యేసు బలి యాగము ద్వారా పాపము ఏ విధముగా తీసివేయబడినదో 9వ అధ్యాయములో చదివెదము. అయితే మానవాళికి యేసు నిత్య జీవము అనుగ్రహించినాడని యిపుడు భావించెదము.

ఏలయనగా పాపమువలన వచ్చు జీతము మరణము. అయితే దేవుని కృపావరము మన ప్రభువైన యేసు క్రీస్తునందు నిత్యజీవము (రోమా 6:23).

దేవుడు లోకమునెంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టినవానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను (యోహాను 3:160.

యేసు ద్వారా పాపములు క్షమించబడగలవు. గనుక నిత్యజీవము ఆయన ద్వారానే సాధ్యమగుచున్నది.

ఇది నా రక్తము. అనగా పాపక్షమాపణ నిమిత్తము అనేకుల కొరకు చిందింపబడుచున్న నిబంధన రక్తము (మత్తయి 20:28).

... అప్పుడు ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతిపాపమునుండి మనలను పవిత్రులనుగా చేయును... మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల ఆయన నమ్మదగినవాడును, నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును (యోహాను 1:7,9).

గనుక ఆశీర్వదింపబడు వాగ్దానములో ఒక భాగము అబ్రాహాము సంతానము ద్వారా పాపములు క్షమించబడి, దేవుని రాజ్యములో నిత్య జీవము సాధ్యమగును అనునదే. ఇది పాత, క్రొత్త నిబంధనలలో స్పష్టముగా బోధించబడినది. మీకా చివరి ప్రవచనమును గతములో ఉదహరించితిని. అబ్రాహాము వాగ్దానము నెరవేరుటను అతడు ప్రవచనము ద్వారా చూడగలిగినాడు. మీకా ప్రవచనమును పూర్తిగా చదివెదము.

తన స్వాస్థ్యములో శేషించినవారి దోషమును, పరిహరించి, వారు చేసిన అతిక్రమముల విషయమై వారిని క్షమించు దవుడవైన నీతో సముడైన దేవుడున్నాడా? ఆయన కనికరము చూపుటయందు సంతోషించువాడు గనుక నిరంతరము కోపముంచడు. ఆయన మరల మన యందు జాలిపడును. మన దోషములను అణచివేయును. వారి పాపములన్నిటిని సముద్రపు అగాధములలో నీవు పడవేతువు. పూర్వకాలమున నీవు మా పితరులైన అబ్రాహాము, యాకోబులకు ప్రమాణముచేసిన సత్యమును, కనికరమును నీవు అనుగ్రహింతువు (మీకా 7:18-20).

యేసు మరణ పునరుత్థానముల పిదప ఒక సందర్భములో పేతురు చెప్పిన మాటలు క్రొత్త నిబంధనలో వ్రాయబడినవి. అతను కూడా అబ్రాహామునకును చేయబడిన వాగ్దానమును, యేసు సిలువ త్యాగముద్వారా లభించిన పాపక్షమాపణను సమానముగా ఎంచినాడు.

ఆ ప్రవక్తలకును, దేవుడు అబ్రాహాముతో నీ సంతానమందు భూలోకవంశములన్నియు ఆశీర్వదింపబడునని చెప్పి మీ పితరులతో చేసిన నిబంధనకును, మీరు వారసులైయున్నారు. దేవుడు తన సేవకుని పుట్టించి, మీలో ప్రతివానిని వాని దుష్టత్వము నుండి మళ్ళించుట వలన మిమ్ము నాశీర్వదించుటకు ఆయనను మొదట మీ యొద్దకు పంపెనని చెప్పెను. (అపొ.కా. 3:25,26).

దేవుడు అబ్రాహామునకు వాగ్దానము చేసినపుడే లోకరక్షకుని రాకడ నిమిత్తము వాగ్దానము చేసినాడనుటలో సందేశములేదు. ఈయనద్వారానే పాపక్షమాపణ, నిత్యజీవము సాధ్యమైనది. ఈ లోకమునకు ఇదే గొప్ప ఆశీర్వాదము.

## సంపూర్ణ పరిపాలన ఆశీర్వాదము

యేసు యీ లోకమునకు తిరిగి వచ్చి దేవుని రాజ్యమును స్థాపించి, శత్రువులిని స్వాధీనపరచుకొనుట యనునది ఈ లోకమునంకంతటికి రానైయున్న ఆశీర్వాద ఫలముగా రెండవ అధ్యాయములో యిదివరకే యోచించితిమి. అబ్రాహాము వాగ్దానమును నెరవేర్చుటలో రాబోవు కాలమందు యేసు యొక్క సంపూర్ణ పరిపాలనను స్పష్టముగా గుర్తించు మరియొక్క వాక్యమును చెప్పనుద్దేశించు చున్నాను. యేసు క్రీస్తు యొక పరిపూర్ణ పరిపాలనలో దేవుని రాజ్యము యెుక్క సుందరమైన వర్ణన 72వ దావీదు కీర్తనలో వ్రాయబడినది. ఈ లోకమున శాంతి, నీతి ప్రబలును, బీదవారికి యిక శ్రమలుండవు.

భూమి ఫలవంతమగును, ఈ నూతన రాజునకు మిగిలిన భూరాజులందరు విధేయులయ్యెదరు, మరియు ఆయన పరిపాలన సర్వవ్యాప్తి నొందును. ఈ కీర్తన చివరిలో దేవుడు అబ్రాహానకిచ్చిన వాగ్దానము వినబడును భూలోకములోని జనములన్నియు నీ సంతానము వలన ఆశీర్వదించబడును అను మాట 72వ కీర్తనలో వినబడును.

అతనిని బట్టి మనుష్యులు దీవించబడుదురు; అన్యజనులందరును అతడు ధన్యుడని చెప్పుకొందరు (కీర్తనలు 72:17,18).

సారాంశము

అబ్రాహామునకీయబడిన వాగ్దానము ఏల సువార్తగా వర్ణించబడినదో యిపుడు మనము అర్థముచేసికొనగలము. ఇప్పటికి 4000 సం॥ల పూర్వము విశ్వాసపాత్రుడైన అబ్రాహాముతో దేవుడు చేసికొనిన నిబంధనలో యేసు యొక్క సమస్త క్రియల పరిస్థితి చేర్చబడినది. విమోచకుని ఆగమనము, వ్యక్తిగత రక్షణ, ఆయన దాని పరిపాలకునిగా క్రీస్తుతో దేవుని రాజ్యస్థాపన, అబ్రాహాము విశ్వాసములో పాలిభాగస్థులైన వారందరితో ఈ భూమి యొక్క నిత్యత్వ పరిస్థితి మొదలగున వన్నియు యిందు చేర్చబడినది. ఈ వాగ్దానములో ఏమివున్నదో దానిని చివరిగా మీకు జ్ఞాపకముచేయనిమ్ము.

1. అబ్రాహాము గొప్ప జనాంగమునకు తండ్రి కావలసియున్నది. యిది మొదట యూదులకు చెందినదని చూచితిమిగాని జనాంగమనగా యూదులైనను, అన్యులైనను అబ్రాహాము విశ్వాసము గలిగి దేవునియెడల నమ్మకము గలిగిన ఆత్మ సంబంధులైన ఇశ్రాయేలీయులని భావము.

2. ఒకప్పుడు కానానుగా పిలువబడిన పాలస్తీనా దేశమును అబ్రాహాము, అతని సంతానము శాశ్వత స్వాస్థ్యముగా పొందవలసి యున్నది. అనగా పునరుత్థానము, నిత్య జీవ బహుమానము యిందు యిమిడి యున్నవని భావము.

3. పేర్కొనదగిన ఒక వ్యక్తిగత సంతానము అతనితో వాగ్దాన భూమిని స్వతంత్రించుకొనగలడని అబ్రాహామునకు వాగ్దానము చేయబడినది. అతనే ఈ లోకమును పరిపాలించగలడు, ఈ మహానుభావుడు, గొప్ప వ్యక్తియైన యేసు క్రీస్తు అని చూచితిమి. ఈ వాగ్దానమనగా, మొదటి రాకడలో క్రీస్తు బోధించిన దేవుని రాజ్య సువార్తయేగాని వేరొకటి కాదు.

4. ఈ లోకమంతయు అబ్రాహామునందును, క్రీస్తునందును ఆశీర్వదించబడాలి. ఈ దీవెన మొదట పాపక్షమాపణ ద్వార నిత్యజీవము అనుగ్రహించబడుటయే. పాప క్షమాఫన యననది యేసు మరణము ద్వారా సాధ్యమయినది. మరియు రెండవదిగా క్రీస్తు దేవుని రాజ్యమును పాలించుచుండగా ఆయన సంపూర్ణ పరిపాలనను బట్టి సాధ్యమగును.

5. క్రీస్తు ద్వారాను, అపొస్తలుల ద్వారాను బోధింపబడిన అసలైన క్రైస్తవ నిరీక్షణకు అబ్రాహామునకీయబడిన వాగ్దానమే ఆధారమైనది.

చివరిగా ఈ అధ్యాయములో దేవుని రాజ్యమును గూర్చిన బైబిలు భావన విషయములో అవసరమైన బలమైన సాక్ష్యమునుగూర్చి నేను వ్యాఖ్యానించదలిచాను. మొదటిదిగా నెబుకద్నెజరు విగ్రహము ఒక చిన్న రాయి మూలముగా ధ్వంసమై తరువాత ఆ రాయి ఈ భూమియందంతట విస్తరించినది. అనగా మానవ రాజ్యమును తీసి, దేవుని రాజ్యమును స్థాపించుటకు స్పష్టమైన వాగ్దానమిది. యిపుడు వేరొక విధముగా బైబిలు యొక్క వేరొక భాగమునుండి యిదే సందేశము అనుగ్రహించబడినది. అబ్రాహాము సంతానము ఈ లోక పరిపాలన గైకొనినప్పుడు ఈ లోకమునకు శాంతి, ఆశీర్వాదము లభించును. అసలైన బైబిలు విద్యార్థి తాను సరియైన విధానములో పాఠములు అర్థము చేసికొనుచున్నట్లు భావించును.

రాజ్యమును గూర్చిన సాక్షాధారము ఇది ఒక్కటి మాత్రమే కాదు. తరువాత అధ్యాయములో తరువాత లేఖన భాగమును చదివెదము.

## 6వ అధ్యాయము

## రాజ్యపరిపాలన

అటు తరువాత కొన్ని వందల సంవత్సరము అబ్రాహాము సంతానమునకు ఎన్నో సంఘటనలు సంభవించాయి. అబ్రాహాము మనుమడైన యాకోబు దినములలో తూర్పు మధ్య ధారాప్రాంతమంతయు గొప్ప కరువు సంభవించినది. మరియు యాకోబు (ఇశ్రాయేలు) తన 11 మంది కుమారులు వారి భార్య పిల్లలతో సహ సుమారు 70 మంది కానాను నుండి, ఐగుప్తునకు వలసపోయిరి. ఈ కుమారులలో ఒకడైన యోసేపు ఇదివరకే ఐగుప్తు చేరినాడు, మరియు రాజు తరువాత ప్రధానమంత్రిగా పేరు తెచ్చుకున్నాడు. యోసేపునకు దేవుడిచ్చిన దూరదృష్టి, భవిష్యజ్ఞానమునుబట్టి, కరువు కాలములో దేశప్రజలందరికి సరిపడు ఆహారపదార్థములు భద్రపరచబడినవి.

కరువు కాలము ముగిసిన పిదప ఇశ్రాయేలు సంతానమని పిలువబడు వీరు యోసేపు వద్దనే వుండిపోయి అసంఖ్యాకులుగా వృద్ధి జెంది, సంఖ్యాబలములో ఐగుప్తీయులను మించిరి. ఇది వారి దేశ భద్రతకే ముప్పుగా ఐగుప్తీయులు భావించిరి. యోసేపు మరణానంతరము ఇశ్రాయేలీయుల యెడల ఐగుప్తీయుల విధానము పూర్తిగా మారినది, మరియు ఐగుప్తీయులకు బానిసలుగా ఉండుటకు నిర్బంధించబడిరి. వీరు ఫరో రాజు కొలువులో బానిసలుగా వుండి, అనేక భయంకర శ్రమలనుభవించిరి, రాజు నొద్ద మెప్పుపొందుటకై గొప్ప పట్టణములను నిర్మించిరి.

ఈ బానిసత్వము నుండి వీరు విడుదలపొందినట్లు, బైబిలులోని ద్వితీయ గ్రంథమగు నిర్గమ కాండములో వివరించబడినది. దేవుడు ఐగుప్తీయుల మీదికి గొప్ప శ్రమలను పంపగా, తత్ఫలితముగా ఈ బానిసలైన ఇశ్రాయేలీయులకు విడుదల లభించినది, వారు మోషే నాయకత్వములో ఐగుప్తుదేశమును వదలి, బయటకు ప్రయాణమైరి.

దేవుని నడిపింపును బట్టి మోషే ఈ విడుదలనొందిన బానిసలను అరణ్య మార్గమున నడిపించినాడు. ఈ ప్రయాణములో వారు సీనాయిపర్వతము నొద్ద బస చేసిరి. నాటకీయముగాను, భయంకర విధానములలోను దేవుడు తన సన్నిధిని వారికి ప్రత్యక్షపరచినాడు, మరియు వారిని తన ప్రత్యేక జనాంగముగా ఉండుమని ఆహ్వానించినాడు.

నేను ఐగుప్తీయులకు ఏమి చేసితినో, మిమ్మును గెద్దరెక్కల మీద మోసి నాయొద్దకు మిమ్మునెట్లుల చేర్చుకొంటినో మీరు చూచితిరి. కాగా మీరు నా మాట శ్రద్ధగా విని, నా నిబంధన ననుసరించి నడిచినయెడల మీరు సమస్త దేశజనులలో నాకు స్వకీయ సంపాద్యమగుదురు. సమస్త భూమియు నాదే గదా! మీరు నాకు యాజకరూపమైన రాజ్యముగాను పరిశుద్ధ జనముగాను ఉందురని చెప్పుము. నీవు ఇశ్రాయేలుతో పలుకవలసిన మాటలు ఇవే అని చెప్పగా (నిర్గ.కా. 19:4-6).

గనుక సీనాయి పర్వతమునొద్ద ఇశ్రాయేలు సంతానము దేవుని ప్రజలయిరి. ఒక విధముగా యిది దేవుని రాజ్యము.

ఐగుప్తు, కానానులమధ్య అరణ్య మార్గములో కొంతకాలము పయనించిన పిదప, నూతన జనాంగమైన ఇశ్రాయేలు తమ పితరులైన అబ్రాహాము, ఇస్సాకు, యాకోబు అనువారు ఒకప్పుడు దేశదిమ్మరులుగా తిరిగిన దేశమును యిపుడు జయించిరి. మొదటి కొన్ని శతాబ్దములకాలములో ఈ వాగ్దాన భూమిని వారు జయించిన పిదప న్యాయాధిపతులనబడు రాజులు (వీరికి వారసత్వ హక్కులేదు) వీరిని పాలించిరి. కాని కాలక్రమమున వారి కోరికను బట్టి చుట్టు ప్రక్కల జనాంగముల మాదిరిగా వీరికి కూడా దేవుడు ఒక రాజును ప్రవేశపెట్టినాడు అనగా అబ్రాహాము కాలమునుండి యిప్పటికి 900 సం॥ల కాలము చరిత్ర గడచినది. అయినను ఆ రోజుల ప్రారంభకాలములో దేవుని రాజ్య గొప్పతనము ప్రస్ఫుటించినది.

వారి మొట్టమొదటి రాజు సౌలు తన సమర్థతను నిరూపించుకొనలేదు. అయితే దైవికముగా ఎంచుకొనబడిన దావీదురాజు మంచి సైన్యసమూహము నేర్పాటుచేసి, ఆర్థిక, మత పరమైన రంగాలలో అభివృద్ధిని సాధించినాడు. భూమి మీద తన ప్రజలలో దేవుని రాజ్యమును స్థాపించెదనను తన సంకల్పమును దేవుడు ఈ దావీదు రాజునకు స్పష్టపరచినాడు.

### దేవుని యిష్టానుసారుడైన మానవుడు

దావీదు యొక్క ఉత్తమగుణములు దేవుని స్వంతమాటలలో వర్ణించబడినది.

... నేను యెస్సయి కుమారుడైన దావీదును కనుగొంటిని. అతడు నా యిష్టాను సారుడైన మనుష్యుడు... (అపొ.కా. 13:22).

తన పితరుడైన అబ్రాహాము వలెనే, దావీదు కూడా దేవుని యందు అధిక విశ్వాసముంచినాడు. ఆ విశ్వాసము గొల్యాతుతో అతడు చేసిన యుద్ధము ద్వారా బహిర్గతమైనది. ఈ విశ్వాస ధైర్యములు అతనిని ప్రజల మధ్య ప్రాపకము సంపాదించినవి. సౌలు చంపబడిన తరువాత ఇశ్రాయేలు సింహాసనమధిష్టించుటకు ప్రజల ద్వారా ఎంచుకొనబడినాడు. అతడు వేసిన మొదటి కార్యము యెరూషలేమును తనకు ముఖ్య పట్టణముగా చేసినాడు. అతడు వేసిన మొదటి కార్యము యెరూషలేమును తనకు ముఖ్య పట్టణముగా చేసినాడు. ఇచట తనకు ఒకకోటను నిర్మించుకొనినాడు. ఈ కోటలో వుండి అనేక యుద్దాలు చేసి, చుట్టు ప్రక్కల దేశములన్నిటిని దావీదుకు సామంతులుగా వుండునట్లు చేసినాడు.

దావీదు తన జీవితకాలమంతయు ఇశ్రాయేలీయుల పవిత్ర వస్తువు నిబంధనమందసమును గూర్చి పాటు పడినాడు. చెక్కతో చేయబడి, బంగారపు రేకుతో కప్పబడిన ఈ పెట్టె, కెరూబులతో చెక్కబడిన ఈ మందసము తన జనాంగము, రాజ్యమునకు మధ్య భాగములో దేవుడు నివసించుచున్నాడనుటకు గురుతుగా భావించినాడు. తన నూతన ముఖ్య పట్టణమునకు దావీదు ఈ మందసమును గొని తెచ్చినాడు. ఒక ప్రత్యేకమైన డేరాను ఆలయముగా నిర్మించి అందు ఈ మందసమునుంచినాడు. తనకు అతి పవిత్ర సామాగ్రయగు ఈ మందసమునకు మహిమాన్విత ఆలయమును నిర్మించ తలపెట్టినాడు. తానుకోటలో నివసించుచు, దేవుడు చిన్న డేరాలో ఉండుట మంచిది కాదని భావించినాడు. తన ఉద్దేశ్యమును ప్రవక్తయైన నాతానుకు తెలియజేసినాడు.

నేను దేవదారు మ్రానుతో కట్టిన గదియందు వాసము చేయుచుండగా, దేవుని మందసము డేరాలో నిలిచియున్నది. (2సమూ. 7:2).

అదే రాత్రి దేవుడు రాజు విషయములో నాతానుకు సందేశమందించినాడు. దావీదు దేవుని ఆలయము నిర్మించరాదని, దేవుడే దావీదునకు గృహము నిర్మించునని వివరించినాడు.

దావీదునకు దేవుని వాగ్దానము

మరునాటి ఉదయమున నాతాను, రాజు నొద్దకు వచ్చి దైవిక వాగ్దానమును వివరించినాడు.

నీ శత్రువుల మీద నీకు జయమిచ్చి, నీకు నెమ్మది కలుగజేసియున్నాను. మరియు యెహోవానగు నేను నీకు తెలియజేయునదేమనగా – నేను నీకు సంతానము కలుగజేయుదును. నీదినములు సంపూర్ణములగునప్పుడు, నీవు నీ పితరులతో జుకూడ నిద్రించిన తరువాత నీ గర్భములోనుండి వచ్చిన నీ సంతతిని హెచ్చించి, రాజ్యమును అతనికి స్థిరపరచెదను. అతడు నా నామ ఘనతకొరకు ఒక మందిరమును కట్టించును. అతని రాజ్య సింహాసనమును నేను నిత్యముగా స్థిరపరచెదను. నేనతనికి తండ్రినైయుందును. అతడు నాకు కుమారుడైయుండును. అతడు పాపముచేసిన యెడల నరులదండముతోను, మనుష్యులకు తగులు దెబ్బలతోను, అతని శిక్షింతును గాని, నిన్ను స్థాపించుటకైనేను కొట్టి వేసిన సౌలునకు నా కృప దూరమైనట్లు అతనికి నా కృప స్థిరమగును. నీ సింహాసనము నిత్యము స్థిరపరచబడును అనెను. (2సమూఈ 7:11-16).

ఇది చాల గొప్ప వాగ్దానమని దావీదు గ్రహించినాడు. తన యెడల చూపిన గొప్ప దయకు అతడు ముందుగా కృతజ్ఞతనర్పించనెంచినాడు.

దావీదు రాజు లోపల ప్రవేశించి యెహోవా సన్నిధిని కూర్చుండి ఈలాగున మనవి చేసెను – నా ప్రభువా, యెహోవా, ఇంతగా నీవు నన్ను హెచ్చించుటకు నేనెంతటి వాడను? నా కుటుంబము ఏ పాటిది? ఇంత హెచ్చగా చేసినదంతయు నీ దృష్టికి కొంచెమై, మానవుల పద్ధతిని బట్టి బహుకాలము జరిగిన తరువాత నీ దాసుడనైన నా సంతానమునకు కలుగబోవు దానిని గూర్చి నీవు సెలవిచ్చియున్నావు. యెహోవా, నా ప్రభువా, దావీదు అను నేను యిక నీతో ఏమి చెప్పకొందును? (2సమూ. 7:18,19).

దావీదునకిచ్చిన వాగ్దానసారాంశము

దావీదునకీయబడిన వాగ్దానమును వివరముగా పరిశీలించినప్పుడు, తాను అంత

అధికముగా గౌరవించబడినట్టు ఏల భావించినాడో చూడగలము. దేవుడు ఈ విధంగా ప్రమాణముచేసినాడు.

1. నిరంతరము జీవించ గల రాజు వంశమునకు దావీదు వ్యవస్థాపకుడు కానున్నాడు.

2. దావీదు సింహాసనము, ఆయన రాజ్యము ఎల్లప్పుడు వుండును.

3. నిరంతరము తన సింహాసనముపై కూర్చొని, తన రాజ్యమును పరిపాలించగల సంతానము అతని ద్వారా కలుగనున్నది.

4. ఈ కుమారుడు దేవుని గృహమును నిర్మించును.

5. ఆయన దేవుని కుమారుడు అని పిలువబడును.

ఆ కుమారుడు సొలొమోనా?

దావీదు సింహాసనముపైనుండి, రాజ్య పాలన చేయుటకు అతని కుమారుడు సొలొమోను వున్నాడు. ఇతను కూడా దేవుని గృహమగు దేవాలయమును నిర్మించినాడు. (1రాజులు 2:12; 6:1) గనుక సొలొమోనును బట్టి దావీదునకీయబడిన వాగ్దానము నెరవేరినట్లా? అదెన్నటికి కాదు. అబ్రాహామునకీయబడిన వాగ్దానము ఇశ్రాయేలీయుల ద్వారా కొంతవరకు నెరవేరినట్లే, దావీదునకీయబడిన వాగ్దానము సొలొమోనులో కొంతవరకు నెరవేరినది. అయితే దావీదు సింహాసనముపై అతను ఎల్ల కాలము కూర్చొనలేదు. అయితే సొలొమోను చనిపోయిన పిదప, చాల కాలము వరకు దావీదు వాగ్దాన నెరవేర్పును గూర్చి కనిపెట్టబడినది.

ప్రవక్తల యొక్క నిరీక్షణ:

పాత నిబంధన గ్రంథములను మనము చూచినపుడు, తన తండ్రి రాజ్యమును నిత్యము పరిపాలించగల దావీదుకుమారుని కొరకు యూదుల ప్రముఖముగా కనిపెట్టినట్టుచూచెదము. దావీదు చనిపోయిన పిదప మూడువందల సంవత్సరములకు యెషయా చెప్పిన ఈ క్రింది వచనములు మనకు ఉదాహరణ.

ఏలయనగా మనకు శిశువు పుట్టెను. మనకు కుమారుడు అనుగ్రహించబడెను. ఆయన భుజముు మీద రాజ్యభారముండునుఈ ఆశ్చర్యకరుడు, ఆలోచనకర్త, బలవంతుడైన దేవుడు, నిత్యుడగు తండ్రి, సమాధాన కర్తయగు అధిపతి అని అతనికి పేరు పెట్టబడును. ఇది మొదలుకొని మతిలేకుండ దానికి వృద్ధియు, క్షేమమును కలుగునట్లు సర్వకాలము దావీదు సింహాసనమును రాజ్యమును నియమించును. న్యాయువలనను, నీతివలనను రాజ్యమును స్థిరపరచుటకు అతడు సింహాసనాసీనుడై రాజ్యపాలన చేయును. సైన్యములకధిపతియగు యెహోవా ఆసక్తి కలిగి దీనిని నెరవేర్చును (యెషయా 9:6,7).

దేవుడు దావీదునకిచ్చిన వాగ్దానమును మనము ఒకసారి చూచిన యెడల, యెషయా అదే మాటలను తిరిగి చెప్పినట్లనిపించును. ఒక కుమారుడు దావీదు సింహాసనము ఆయన రాజ్యము, నిత్యము నిలుచును మొదలగు మాటలన్నిటిని గతములో నాతాను ఉపయోగించినాడు.

ఈ ప్రవచనము పలికిన కొన్ని దినములకు యెషయా మరియొక ప్రవచనమును పలుకుచు రూపకాలంకారముగా మొద్దు, చిగురు అను మాటలను ఉపయోగించినాడు.

యెషయి మొద్దునుండి చిగురు పుట్టును. దాని వేరులనుండి అంకురము ఎదిగి ఫలించును (యెషయా 11:1).

యెషయి అనగా యితడు దావీదు తండ్రి. మొద్దు అనగా యెషయి, దానినుండి పుట్టిన చిగురు దావీదు కాగా, వాని వేరుల నుండి అంకురము ఎదిగి ఫలించునది యేసు క్రీస్తు. ఈయన నీతిగల రాజు, ఈ లోక మంతటిని దీవించువాడు.

యితని తరువాత యిర్మీయా గొప్ప ప్రవక్త యితడు యూదుల కష్టకాలములో జీవించినాడు. దావీదు తరువాత నాల్గువందల సంవత్సరముల వరకు అతని సింహాసనమధిష్టించిన వారు నిజమైన దేవునినారాధించుటమాని, పొరుగు దేశాలవారి దేవతావిగ్రహములను పూజించిరి. వారిని వారించి హెచ్చరించుటకై దేవుడు అనేక మారులు తన దూతలను పంపినాడు గాని ప్రజలు, వారి మాటలను వినలేదు. గనుక దేవుడు దావీదు రాజ్యమును తాత్కలికముగా ముగించుటద్వారా వారిని శిక్షించదలచినాడు. బబులోను సైన్యమంతయు యెరూషలేమునకు వ్యతిరేకముగా యుద్ధమునకు బయలుదేరినది.

బబులోనునకు రాజు నెబుకద్నెజరు. ఈ మూడు సం॥ల కాలములో జరిగిన భయంకర సంఘటనలను ప్రవక్తయైన యిర్మీయా తన గ్రంథములో వ్రాసినాడు. పట్టణము చుట్టును కట్ర శిఖరములు కోటగోడలకు రక్షణగా నిర్మించబడినవి. పట్టణము లోపల సిద్కియా, దావీదు సింహాసనము మీద కూర్చున్నవారిలో చివరివాడు, యితనికాలములో పట్టణమందు గొప్ప కరువు సంభవించినది, ప్రజలకు భయంకర రోగములు సంభవించినవి. యిక రాజ్యపాలన అంతమగు సమయమాసన్నమయినది.

యిట్టి నిరాశా సమయములో దేవుడు యిర్మీయా ద్వారా గొప్ప నిరీక్షణతో కూడిన సందేశము నిచ్చినాడు. దావీదుతో యాన చేసిన వాగ్దానమును మరువలేదు. యిదివరలోవలె తరుచుగా దర్శనములీయక పోయినను ఒక దినములో తప్పక దర్శనమిచ్చెననినాడు. యెషయాకు చెప్పినట్లుగానే చిగురు అనే రూపాలంకార పదమును యిర్మీయాతో కూడ పలికినాడు. తన వాగ్దానమును నెరవేర్తునని చెప్పినాడు.

యెహోవా వాక్కు యిదే - ఇశ్రాయేలు వంశస్థులను, గూర్చియు, యూదా వంశస్థులను గూర్చియు, నేను చెప్పిన మంచిమాట నెరవేర్చుదినములు వచ్చుచున్నవి. ఆ దినములలో ఆ కాలమందే నేను దావీదునకు నీతి చిగురును మొలిపించెదను. అతడు భూమి మీద నీతిన్యాయములను అనుసరించి జరిగించును. ఆ దినములలో యూదావారు రక్షింపబడుదురు. యెరూషలేము నివాసులు సురక్షితముగా నివసింతురు. యెహోవాయే మనకు నీతియని యెరూషలేమునకు పేరు పెట్టబడును (యిర్మీయా 33:14-17).

మరియు దావీదున కీయబడిన ఈ వాగ్దానము ఖచ్చితముగా నెరవేర్చెదననుటకు విఫలమగుటకు అసాధ్యమైనదని దేవుడు ఒక విషయమును చెప్పినాడు. యెహోవా ఆజ్ఞ యిచ్చునదేమనగా - దివారాత్రములు వాటి సమయములలో ఉండకపోవునట్లు నేను పగటికి చేసిన నిబంధనను, రాత్రికి చేసిన నిబంధనను మీరు భంగము చేయగలిగిన యెడల, నా సేవకుడైన దావీదు సింహాసనము మీద కూర్చుండి, రాజ్యపాలన చేయుకుమారుడు అతనికి ఉండకమానడని అతనితో నేను చేసిన నిబంధన వ్యర్థమగును, మరియు నా పరిచారకులైన లేవీయులగు యాజకులతోను, నేను చేసిన నా నిబంధన వ్యర్థమగును (యిర్మీయా 33:20-21).

రెండువేల ఐదువందల సంవత్సరముల పిమ్మట ఈ ఉదయకాల సూర్యుడు దేవుని వాగ్దానమునకు ఋజువుగా ఉదయించినాడు.

దాని స్వాస్థ్యకర్త వచ్చువరకు అదియు నిలువదు

బబులోనునకు దూరముగా కొందరు చెరపట్టబడిన యూదులు కొనిపోబడిరి. గాని యెరూషలేము చెరపట్టబడినదను వార్తకొరకు యెహెజ్కేలు కొన్ని వారములు కనిపెట్టినాడు. అతనికి కూడా దేవుని నుండి ఒక సందేశము వచ్చినది. ఈసారి దుర్మార్గపు రాజైన సిద్కియాను గూర్చి వార్త వచ్చినది. దావీదు సింహాసనము, అతని రాజ్యము నశించునని ప్రవచించినాడు గాని యిర్మీయావలె, దావీదు యొక్క వాగ్దానపుత్రుని గూర్చి కనిపెట్టినాడు.

గాయపడినవాడా, దుష్టుడా, ఇశ్రాయేలీయులకు అధిపతి, దోషసమాప్తి కాలమున నీకు తీర్పు వచ్చియున్నది. ప్రభువైన యెహోవా యీలాగు సెలవిచ్చుచున్నాడు. తలాటమును తీసివేయుము, కిరీటమును ఎత్తుము, ఇది ఇకను యిట్లుండదు, యికమీదట నీచుని ఘనునిగాను, ఘనుని నీచునిగాను చేయుము, నేను దానిని పడద్రోయుదును, పడద్రోయుదును, పడద్రోయుదును, దాని స్వాస్థ్యకర్తవచ్చువరకు అదియు నిలువదు, అపుడు నేను దానిని అతనికిచ్చెదను (యెహె. 21:25-27).

అనగా దావీదు సింహాసనముపైన కమ్ముకొన్న కారు మేఘముకేవలము తాత్కలికమేనని తెలియుచున్నది. దాని స్వాస్థ్యకర్త వచ్చినప్పుడు అనగా దావీదు యొక్క వాగ్దానపుత్రుడని భావము, ఆదావీదు కుమారునికి ఆయన తన రాజ్యమును యిచ్చెదనని చెప్పుచున్నాడు.

మెస్సీయ

యూదులలో ప్రముఖ పితరులైన అబ్రాహాము, దావీదు అనువారి కీయబడిన రెండు గొప్పవాగ్దానములను చూచితిమి. ఒకానొకదినమున మానవాతీతుడైనవాడు వచ్చి ఇశ్రాయేలీయులకు, ఈ ప్రజలకు మంచిని చేయునని ఈ యిద్దరును ప్రవచించిరి. ఈ

గొప్ప వ్యక్తి ఈ భూమిని స్వతంత్రించుకొని, తిరిగి సంపాదించుకొని దావీదు సింహాసనముపై కూర్చొని యెరూషలేములోవుండి, జనులను పాలించును. రాబోవు కాలమందలి ఈ రాజు అభిషక్తుడనబడును. హెబ్రీ భాషలో మెస్సీయ అని పిలువబడును. రాబోవు మెస్సీయను గూర్చిన విశ్వాసమే – యూదుల నిరీక్షణకు అసలు పునాది. క్రొత్త నిబంధనలో కూడా మెస్సీయనుగూర్చి ఉదహరించబడినది. అయితే బైబిలులోని ఈ భాగము మొదట గ్రీకుభాషలో వ్రాయబడినది. గనుక మెస్సీయకు సరియైన గ్రీకు పదము క్రీస్తు అని వాడబడినది.

యూదులు చెరపట్టబడిన అంధకారదినములు చాల కాలము పిదప యిపుడు గతించినవి. సుమారు 70 సం॥ల తరువాత యూదులు తమ స్వదేశమునకు తిరిగి రావడం మొదలుపెట్టారు. యింతవరకు ఆ దేశము, విదేశీయులచేత పాలించబడినది, అయినను ఈ కాలమువరకు వారు తమ వాగ్దానమెస్సీయ ఏ తెంచునని వేచియుండిరి. ఆయనవచ్చి దావీదు సింహాసనమును యెరూషలేములో ప్రతిష్టించునని వీరి ఉద్దేశ్యము. యిట్లు దావీదు కుమారుడు సింహాసనమధిష్టించి, వారి శత్రువులనందరిని తరిమి, ప్రవక్తలు ప్రవచించినట్లుగా యూదులనందరిని దీవించునని భావించిరి.

## యేసే ఆ మెస్సీయ

పాత నిబంధన యావత్తు మెస్సీయ మరల రానైయున్నాడను అంశము వ్రాయబడినది. మెస్సీయ అనగా గ్రీకుభాషలో క్రీస్తు, గనుక క్రొత్త నిబందన ప్రారంభ వాక్యములెంత ప్రాముఖ్యమైనట్టివి?

అబ్రాహాము కుమారుడగు దావీదు కుమారుడైన యేసు క్రీస్తు వంశావళి (మత్తయి 1:1)

ఇంతకన్న స్పష్టమైన వాక్యముండునా? ఆ కాలపు యూదులకు మత్తయి ఈ విధముగా చెప్పనుద్దేశించినాడు. మీరు మెస్సీయకొరకు ఎదురుచూచుచున్నారు. ఆయన అబ్రాహాము, దావీదుల వాగ్దాన కుమారుడు. ఆయన యిక్కడనే వున్నాడు అని వివరించినాడు.

మెస్సీయ దేవుని రాజ్యమును ఈ భూమిమీద స్థాపించుటకు వచ్చి దానిని స్థాపించి, నిత్యము పోషించునని తెలిసికొనుటకు, ఈ అంశము నిమిత్తము మనము పాత, క్రొత్త నిబంధనలను చదవాలి. ఆదికాండము, సమూయేలు గ్రంథము, మరియు ప్రవక్తల గ్రంథాలలో యేసు జననమునకు సంబంధించిన సంఘటనలున్నవి.

## మరియకు గాబ్రియేలు దూత సందేశము

యేసు జనన కాలములో యూదులందరూ మెస్సీయ రాకడ కొరకు ఆత్రుతగా కనిపెట్టిరి. మనము 4వ అధ్యాయములో చూచినట్టుగా, డెబ్బది వారముల ప్రవచనమువలె బైబిలులో అనేక ప్రవచనములున్నవి. యివన్నియు ఏసమయములో నైనను మెస్సీయ ఏతెంచునని ప్రవచించినవే. ఇశ్రాయేలీయులు పోగొట్టుకొనిన సంపదలన్నిటిని తిరిగి సంపాదించగల సమర్థుడైన కుమారునికి తల్లిని కాగలనని ఆ కాలమందలి ఇశ్రాయేలీయులలోని అనేకమంది కన్యకలు పగటి కలలు కన్నారు. గాని చివరికి వారొక సత్యాన్ని గుర్తించారు. యూదా స్త్రీలందరు అబ్రాహాము సంతానమైనను వారందరు దావీదు వంశీయులు కాదు గనుక ఏ కొద్దిమంది కన్యకలకో అట్టి భాగ్యము లభించగలదని నిరాశజెందిరి. ఈ దావీదు సంతానములోనుండి వచ్చిన కన్యకకు మాత్రమే మెస్సీయ జన్మించును.

మరియు దావీదు వంశమునుండి నేరుగా జన్మించిన మరియకు యిట్టి ఆలోచన కలిగినదో, లేదో గాని ఆమెకు దూతదర్శనమైనప్పుడు ఆమె ఆశ్చర్యపడిన విధానమునుబట్టి మనము ఆమెను సందేహించలేదు. గాబ్రియేలు దూత ఆమెతో మాట్లాడిన విధానమును చూచెదము.

ఆ దూతలోపలికి వచ్చి ఆమెను చూచి – దయాప్రాప్తురాలా, నీకు శుభము, ప్రభువు నీకు తోడైయున్నాడని చెప్పెను. ఆమె ఆ మాటకు బహుగా తొందరపడి, ఈ శుభవచనమేమిటో యని ఆలోచించుచుండగా దూత మరియా భయపడకుము, దేవుని వలన నీవు కృపపొందితివి. ఇదిగో నీవు గర్భము ధరించి కుమారునికని ఆయనకు యేసు అను పేరు పెట్టుదువు. (లూకా 1:29-31).

ఈ బాలుని నిమిత్తము దేవుని చిత్తమైయున్నదో గాబ్రియేలు దూత వివరించుచున్నది. అయితే దీనికి ముందుగా దావీదు వాగ్దానములోని కొన్ని విషయములను చూచెదము.

దావీదు సింహాసనమధిష్ఠించుటకు,

ఇశ్రాయేలును నిత్యము పరిపాలించుటకు,

దేవుని కుమారునిగా వుండుటకు నీవంశములో నుండి ఒకడు వచ్చునని దేవుడు దావీదుతో చెప్పినాడు.

ఈ విషయములను మరియు యాకోబునకు మరియొక పేరు ఇశ్రాయేలనియు జ్ఞాపకముంచుకొనుము. యిపుడు గాబ్రియేలు చెప్పిన శుభవచనములను చదువుము. ఈ వచనములు దావీదు వాగ్దానమునకు సంబంధించినవేయనుటలో ఏదైనా సందేహమున్నదా?

ఆయన గొప్ప వాడై సర్వోన్నతుని కుమారుడనబడును. ప్రభువైన దేవుడు ఆయన తండ్రియైన దావీదు సింహాసనమును ఆయనకిచ్చును. ఆయన యాకోబు వంశస్థులను యుగయుగములు ఏలును. ఆయన రాజ్యము అంతములేనిదై యుండునని ఆమెతో చెప్పెను. (లూకా 1:32,33).

ఈ వాగ్దానము సంగహించి, క్లుప్తముగా చెప్పుట కష్టము. గాబ్రియేలు మరియతో నీ కుమారునిద్వారా వాగ్దానము సంపూర్ణము కావలసి యున్నదని మాత్రము వివరించినది.

యేసు జనన కాలములో దేవుని యందు భయభక్తులు గల యూదులలో కలిగిన ఆశ్చర్యమును ఊహించును. చివరికి నేడు అబ్రాహాము, దావీదులకు ఈయబడిన వాగ్దానము సంపూర్ణము కాబడుచున్నది. విశ్వాసులైన ఇశ్రాయేలీయులు కొన్ని శతాబ్దములనుండి నిరీక్షించుచున్నారు. వారి నిరీక్షణ యధార్థము కాబోతుంది. యోహాను తండ్రియైన జకర్యాయిదే పరిస్థితి నెదుర్కొనినాడు. రాబోవు దేవుని రాజ్యమునుగూర్చిన పాత నిబంధన వచనములన్నియు అతని ప్రవచనములో చూడగలము.

ప్రభువైన ఇశ్రాయేలు దేవుడు స్తుతింపబడునుగాక. ఆయన తన ప్రజలకు దర్శనమిచ్చి, వారికి విమోచన కలుగజేసెను. తన సేవకుడైన దావీదు వంశమునందు మన కొరకు రక్షణ శృంగమును అనగా, మన శత్రువుల నుండియు మనలను ద్వేషించువారందరి చేతినుండియు తప్పించి రక్షణ కలుగజేసెను. దీనిని గూర్చి ఆయన ఆదినుండి తన పరిశుద్ధ ప్రవక్తలనోట పలికించెను. ఆయన మన పితరులను కరుణించుటకును తన పరిశుద్ధ నిబంధనను అనగా మన తండ్రియైన అబ్రాహాముతో తాను చేసిన ప్రమాణమును జ్ఞాపకముచేసికొనుటకును మనము శత్రువుల చేతినుండి విడిపింపబడి, మన జీవితకాలమంతయు నిర్భయులమై, ఆయన సన్నిధిని పరిశుద్ధముగాను, నీతిగాను ఆయనను సేవింపను అనుగ్రహించుటకును ఈ రక్షణ కలుగజేసెను. (లూకా 1:68-75).

సుమారు ముప్పది సం॥ల తరువాత యేసు తన సువార్త విధానమును ఏర్పరచుకొనినప్పుడు అబ్రాహాము, దావీదుల వాగ్దానమును సంపూర్ణము చేయగలవాడును, అనాది కాలము నుండి యూదులు కనిపెట్టుచున్న మెస్సీయ ఈయనే అని, ఈ అధ్యాయమును చదివిన తరువాత ఒక నిర్దిష్టమైన నిశ్చయతకు రాగలము. దేవుని రాజ్యమునుగూర్చిన పాతనిబంధన ప్రవక్తల మహిమాన్వితమైన యథార్థతను అనుగ్రహించువాడీయనే యని విశ్వసించబడవలెను.

7వ అధ్యాయము

రాజ్యమును గూర్చి బోధింపబడెను

మన పాఠముయొక్క ముఖ్య భాగమునకు చేరితిమి. యేసు ఈ భూమిపై వున్నప్పుడు దేవుని రాజ్యమునుగూర్చిన పాత నిబంధన నియమమును బలపరచినాడా? లేక దానిని మార్పు చేసినాడా? ఈ ప్రశ్నకు జవాబు యీ అధ్యాయములో యివ్వబడుతుంది.

తాను మెస్సీయనని యేసు చెప్పినాడు

తాను వాగ్దాను చేయబడిన మెస్సీయ (క్రీస్తు) నని యేసు చెప్పినట్లు మనము ముందుగా గుర్తించాలి. యేసు పరిచర్య ప్రారంభకాలములో ఒక సమరయ స్త్రీ ఈ విధముగా చెప్పినది.

క్రీస్తనబడిన మెస్సీయ వచ్చునని నేనెరుగుదును ఆయన వచ్చినప్పుడు మాకు సమస్తమును తెలియజేయును

అందుకు యేసు వెంటనే చెప్పిన జవాబు:

నీతో మాట్లాడుచున్న నేనే ఆయనని ఆమెతో చెప్పెను (యోహాను 4:25,26).

యేసు తీర్పుపొందు కాలమున ఆయన వచ్చినపని పూర్తియగు సమయమున ప్రధానయాజకుడు క్రీస్తునుగూర్చి ఒట్టు పెట్టుకొనుచున్నాడు. దీనికి మరొక యూదుడెవరైనా తప్పుడుగానే జవాబిచ్చియుండును.

నీవు దేవుని కుమారుడవైన క్రీస్తువైతే ఆ మాట మాతో చెప్పమని జీవముగల దేవునితోడని నీకు ఆనబెట్టుచున్నాను అనెను.

ఈ యాజకుడు దావీదునకీయబడిన వాగ్దానమును ఏవిధముగా జ్ఞాపకముంచుకొనినాడో గమనించుము. క్రీస్తు కేవలము పరిపాలించుటకు మాత్రము కాదు. దేవుని కుమారుడైన యేసు యాజకుని యెదుట చెప్పిన జవాబును చూచెదము.

అందుకు యేసు - నీవన్నట్టే (మత్తయి 20:63,64).

ఈ జవాబు యేసు యాజకనిసం తప్పించుకొనుటకై చెప్పినట్టు మనకు తోచును గాని నిజముగా యేసు తన పూర్ణాంగీకారమును తెలిపినాడు. ఆ దినములలో న్యాయసభలయందు అవును లేక కాదు అని మాత్రమే చెప్పవలెను.

మరియొక చోట రోమా ప్రతినిది ఇదే ప్రశ్నను అడుగుచున్నాడు.

నీవు రాజువా?

మరల అదే జవాబు

అందుకు యేసు - నీవన్నట్టు నేను రాజునే (యోహాను 18:37).

యేసు ఈ విధముగా చెప్పుకొనినందుననే, యూదులాయనను ఎంతగా వ్యతిరేకించినను వినక నజరేయుడైన యేసు - యూదులకు రాజు అని సిలువపై రాయించినాడు (యోహాను 19:9).

యేసు తాను మెస్సీయనని చెప్పినట్టు యిప్పుడు స్పష్టమైనది. కాని తోటి యూదులు ప్రయోగించినట్టుగా ఆయన ఈ మాటను ప్రయోగించినాడా! దీవెనకరమైన ఈ సమయమును గూర్చి అనగా దేవుని రాజ్యములో దావీదు సింహాసనమునుండి రాజుగా పరిపాలింపబడుకాలమును గూర్చి యేసు బోధించినాడా?

లేక తమ విశ్వాసములో ఎల్లప్పుడు పొరబడినట్టుగా తన శ్రోతలకు ఆయన చెప్పినాడా? దేవుని రాజ్యము ఈ లోక సంబంధమైనది కాదని, ఆ రాజ్యము వారి ప్రస్తుత జీవితములకు అతీతమైనదని బోధించినాడా? సువార్తలు మామూలుగా చదివినప్పుడు దీనికి జవాబు లభించును. పాత నిబంధన ఉద్దేశ్యమయిన మెస్సీయను వాదమును యేసు పూర్తిగా అధిరోమించునది ఆ సమయమును గూర్చి యేసు చెప్పినాడు (మత్తయి 25:31). శిష్యులు తనతో బాటు పరిపాలనా బాధ్యతలు ఎప్పుడు స్వీకరించునది కూడా ఆయన తెలియజేసినాడు (మత్తయి 19:28). అబ్రాహాము, యాకోబు, ఇస్సాకు మరియు ప్రవక్తలందరూ దేవుని రాజ్యములో ఉండెదరని ఆయన చెప్పినాడు. ప్రపంచ నలుమూలలనుండి చేరిన ప్రజా సమూహముతో కూడి యుండుటనుగూర్చి కూడా ఆయన చెప్పినాడు (లూకా 13:29).

యేసును గూర్చి ప్రజల అభిప్రాయము

యేసునుగూర్చి వినిన వారందరు ఆయనను గూర్చి నిష్పక్షపాతముగా యోచించి,

ఆయనలోని మెస్సీయ లక్షణములను కనుగొందురు. అంద్రేయ తన సహోదరుడైన పేతురుతో ఈలాగు వాదించినాడు.

మేము మెస్సీయను కనుగొంటిమి (మెస్సీయ అనగా, క్రీస్తు అనగా అభిషక్తుడని అర్థము (లూకా 1:41).

ఫిలిప్పుకూడా తన స్నేహితుడైన నతానియేలుతో చెప్పినాడు.

ధర్మశాస్త్రములో మోషేయు ప్రవక్తలును యెవని గూర్చి వ్రాసిరో ఆయనను కనుగొంటిమి: ఆయన యోసేపు కుమారుడైన నజరేయుడగు యేసు అని అతనితో చెప్పెను (యేసు అనగా క్రీస్తు, మెస్సీయ అని మూలభాషలో బావము) (యోహాను 4:5).

యించుమించు ఒక సంవత్సరము జరిగిన పిదప, యేసును గూర్చి విని ఆయన అద్భుత శక్తిని, స్వస్థత శక్తిని చూచిన ప్రజలు ఆయనను ఈ విధంగా తలంచుచున్నారు.

ఈయన దావీదు కుమారుడు కాడా (మత్తయి 12:23).

యేసులో సుమారు మూడు సం॥లు గడిపిన శిష్యులు యేసును గూర్చి ఈ విధంగా తలంచారు. ఒక సందర్భములో యేసు తన శిష్యులను నన్ను మీరు ఎవనిగా తలంచుచున్నారని ప్రశ్నించగా శిష్యులలో బహు మాటకారియగు పేతురు:

నీవు సజీవుడగు దేవుని కుమారడవైన క్రీస్తువని చెప్పెను (మత్తయి 16:6)

యూదులు తలంచినట్టుగా యేసు మెస్సియ కాకపోయిన యెడల, యేసు ఇదే అదనుగా తానెవరో శిష్యులకు వివరించియుండెడివాడు. వారి భావు సరియైనదేనని యేసు మాటలనుబట్టి తెలియుచున్నది.

అందుకు యేసు – సీమోను బర్‌యోనా, నీవు ధన్యుడవు పరలోకమందున్న నా తండ్రి ఈ సంగతి నీకు బయలుపరచెనే గాని నరులు నీకు బయలుపరచలేదు (7వచ) అని యేసు జవాబిచ్చినాడు.

## క్రీస్తుయొక్క బోధ ప్రభావము

యూదులు నిస్సందేహముగా యేసును వెంబడించిరి. యేసు వారి సమాజమందిరములో బోధించుచు, రాజ్యసువార్త ప్రకటించుచు, ప్రతి విధమైన రోగమును ప్రతివిధమైన వ్యాధిని స్వస్థపరచుచు సమస్త పట్టణములయందును, గ్రామములయందును సంచారము చేయగా (మత్తయి 9:35) యూదులాయనను వెంబడించిరి. అబ్రాహాము, దావీదు అనువారితో చేసిన వాగ్దానము సంపూర్ణమగునని ఆయన బోధించినాడు. అయితే ఆయన తన రాజ్యమును ఎప్పుడు స్థాపించునో, అది మాత్రము ఖండితముగా వారికి చెప్పలేదు. తమ దేశమును రోమీయులు ఆక్రమించుకొని శ్రమలపాలు చేసిన దానిని యూదులు జ్ఞాపకముంచుకొని, యేసులో మెస్సీయ లక్షణములను చూచి ఆశ్చర్యపడలేదు. అప్పటికప్పుడు తమకాడిని త మీదనుండి తొలగించి దావీదు సింహాసనమును వెంటనే సిద్ధపరచి ప్రవక్తలు ప్రవచించినట్టుగా నీవి రాజ్యమును స్థాపించుమని యూదులు కోరి, చివరిగా ఒక సందర్భములో యేసు యెరూషలేమునకు వచ్చుచుండగా ఈ యోచన కార్య రూపము దాల్చినది. ఆయన యెరికో ప్రవేశించగా జనసమూహము ఆయనను వెంబడించి, స్త్రీ, పురుషులు, పిల్లలు ఆయనను దావీదు కుమారుడైన మెస్సీయగా భావించి ఈ విధంగా కొనియాడిరి:

జనసమూహములో ఆయనకు ముందు వెళ్ళుచున్నవారును, వెనుకవచ్చు చుండిన వారును – దావీదు కుమారునికి జయము, ప్రభువు పేరట వచ్చు వాడు స్తుతింపబడును గాక, సర్వోన్నతమైన స్థలములలో జయము అని కేకలు వేయుచుండిరి (మత్తయి 2:9).

అయితే ఆయన తదుపరి యెరూషలేము చేరినప్పుడేమైనది? యేసు వారి ఉద్దేశ్యమునకు భిన్నముగా బంధింపబడినాడు. అంతకు కొద్ది దినములకు ముందు ఆయనకు స్వాగతము చెప్పిన ప్రజానీయకము ఆయన సిలువ వేయబడినందుకు హృదయవేదన నొందినారు. యిక కొద్ది గంటలలో యేసు సిలువపై మరణించనున్నాడు. అనగా యేసు అను మెస్సీయ లేడని భావమా? ఆయన ఒక వంచకుడా? తాను అబ్రాహాము, దావీదు సంతానమని చెప్పుకొనిన సంగతి అసత్యమగునా?

అట్లెన్నటికిని కానేరదు. యూదులు మరింత నిశితముగా తమ లేఖనములను చదివి యుమడినయెడల మెస్సీయ కార్యములలోని రెండు గుణములను చూచి యుండెడివారు. అబ్రాహాము సంతానముద్వారా ఈ లోకమునకు రానైయున్న దీవెనను

మనము యిదివరకే చూచియున్నాము. మానవాళి పాపక్షమాపణయే ఆదీవెన. సిలువలో ఆయన చేసిన బలియాగము పాపపరిహారమును తెచ్చినది, మరియు యేసు పరిచర్య ఫలితమును రాబోవు ౯వ అధ్యాయములో చూచెదము. ఇప్పుడు దేవుని రాజ్యమును గూర్చిన యేసు బోధను చూచెదము.

యెరూషలేము ప్రయాణములో యేసు ఈ విధముగా చెప్పినాడు. దేవుని రాజ్యము ఈ భూమిపై వచ్చినప్పటికిని అది కంటికి కనుపించదని చెప్పినాడు – లూకా యేసుతో ఎక్కువ పయనించినాడు గనుక యేసు బోధలను వ్రాసియుంచినాడు.

వారు ఈ మాటలు వినుచుండగా తాను యెరూషలేమునకు సమీపమున ఉండుటవలన, దేవుని రాజ్యము వెంటనే అగుపడునని వారు తలంచుట వలనను ఆయన మరియొక ఉపమానమును చెప్పెను. (లూకా 19:11).

ఈ ఉపమానము వారి సంశయమును ఏ విధముగా మార్చును? దీనికి జవాబు తదుపరిమాటలలోనే యున్నది.

రాజకుమారుడొకడు రాజ్యమును సంపాదించుకొని, మరల రావలెనని దూరదేశమునకు ప్రయాణమై... (లూకా 19:12).

యిచట రాజకుమారుడనగా యేసు. యిప్పుడాయన దూరదేశము వెళ్ళవలెనని ఈ ఉపమానము ద్వారా చెప్పుచున్నాడు. అనగా ఆయన యిప్పుడు ఆరోహణుడై పరమునకు వెళ్ళవలెననుటలో సందేహము లేదు. ఆయన మరల భూమిమీదికి వచ్చి రాజ్యస్థాపనకు అధికారముతో రావలసియున్నది. కొద్ది దినముల తరువాత ఆయన తన శిష్యులకు ఇట్టి సందేశమునే యిచ్చినాడు. యెరూషలేముకు యూదులకు సంభవించనైయున్న అనేక భయంకర విషయములను ఆయన చెప్పినాడు, మరియు ఈ లోకమునకు రక్షణనందించుటకై తిరిగి వచ్చెదనని కూడా చెప్పినాడు.

అప్పుడు మనుష్యకుమారుడు ప్రభావముతోను, మహామహిమతోను మేఘారూఢుడై వచ్చుట చూతురు... అటువలె మీరు ఈ సంగతులు జరుగుట చూచినప్పుడు దేవుని రాజ్యము సమీపమాయెనని తెలిసికొనుడి (లూకా 21:27,31).

క్రీస్తు బోధనుగూర్చి క్రోడీకరించిన కొన్ని విషయములు ఈ క్రింద వ్రాయబడినవి:

1. దేవుని రాజ్యసువార్తను (శుభవార్తను) యేసు బోధించినాడు.
2. తమ పితరులకు వాగ్దానము చేయబడినట్లు ఈ భూమిపై ప్రత్యక్ష రాజ్యము వచ్చునని ఆయన శ్రోతలు తలంచితిరి.
3. ఎంతో కాలము నుండి కనిపెట్టుచున్న మెస్సీయ ఈ యేసేనని వారు గుర్తించిరి.
4. తన మొదటి పరిచర్యకాలములోకాక, రెండవరాకడ కాలములో తన రాజ్యము స్థాపించబడునని యేసు బోధించినాడు.

శిష్యుల విషయములో విచారించవలసిన విషయమేమనగా క్రీస్తు తనకు సంభవించబోవు మరణమునుగూర్చి ముందుగానే చెప్పినాడు గాని వారు దానిని జీర్ణించుకొనలేకపోయిరి. ఉవ్వెత్తున సముద్రముపై లేచిన ఒక కెరటమువలె యేసు జయోత్సాహముతో యెరూషలేము ప్రవేశించిన, వెంటనే ఆయన సిలువ మరణముతో శిష్యులందరు ఆ కెరటము ద్వారా దుఃఖ సముద్రములో చిక్కుకున్నారు. నిజముగా మెస్సీయ అని తలంచిన యేసు యిప్పుడు మరణించినాడు. కొన్ని దినముల తదుపరి వారిలో ఒకడు ఈ విధముగా వ్యాఖ్యానించినాడు.

ఇశ్రాయేలును విమోచించువాడు ఈయనే అని మేము నిరీక్షించియుంటిమి (లూకా 24:21).

అయితే అతి ఆశ్చర్యకరమైన విషయమొకటి జరిగినది. యేసు మరణించిన వారిలో నుండి లేచి, వారందరికి కనుపించినాడు. వారాయనతో మాట్లాడిరి, ఆయనతో భుజించిరి, మరియు మేకులతో రంధ్రములు చేయబడిన ఆయన చేతులను పరిశీలించిరి. ఆయన నిజముగా వారికి అనేక ప్రమాణములను చూపి, వారికి తన్ను తాను సజీవునిగా కనుపరచుకొనెను (అపో.కా. 1:3) మరియు పునరుత్థానుడైన యేసు, ఆయన శిష్యులు ఏమి మాట్లాడుకున్నారు? కేవలము దేవుని రాజ్యమునుగూర్చియే మాట్లాడుకున్నారు.

ఆయన శ్రమపడిన తరువాత నలువది దినముల వరకు వారికి కనుపడుచు, దేవుని రాజ్య విషయములనుగూర్చి బోధించుచు...

ఇప్పుడే సమయమా?

శిష్యులలోని ప్రతిస్పందనను ఊహించుట అంతకష్టముకాదు. యేసు తాను మెస్సీయనని తన పునరుత్థానముద్వారా నిరూపించుకొనినాడు. ప్రవక్తలు ప్రవచించిన దేవుని రాజ్యమును గూర్చి ఆయన మాట్లాడుచున్నాడు. చివరకు వారు కనిపెట్టుచున్న సమయమాసన్నమయినది. అత్యాశతో శిష్యులు ఆయనను దావీదు సింహాసనమును అధిష్టించి రాజుగా పరిపాలించెదవా అని అడిగిరి.

ప్రభువా! ఈ కాలమందు ఇశ్రాయేలునకు రాజ్యము మరల అనుగ్రహించెదవా (అపొ.కా. 1:6).

దేవుని రాజ్యమునుగూర్చిన వారి ఉద్దేశ్యము పొరపాటైన యెడల, వారి ఆలోచనను సరిచేయుటకు క్రీస్తునకు ఎంతటి గొప్ప అవకాశమిది. ఆయన వచ్చి, స్థాపించనున్న ఈ రాజ్యము ఆత్మసంబంధమైనదని వారికి వివరించుటకు ఆయనకెంత మంచిసమయమిది! వారు ఈ లోకమును మార్చుట యనగా విశ్వాసులను తయారుచేయుటద్వారా క్రీస్తు శరీరమును నిర్మించుచున్నారని, వారు దేవుని ప్రభావమును ఈ లోకమందంతట వెదజల్లనున్నారని వారికి వివరించుటకు ఆయనకెంతమంచి సమయము!

కాని యేసు వారిని సరిచేయలేదు. దేవుని రాజ్యమునుగూర్చి కాక, అది వచ్చు కాలము, సమయమునుగూర్చి మాత్రమే ఆయన వ్యాఖ్యానించినాడు.

కాలములను, సమయములను తండ్రి తన స్వాధీనమందుంచుకొని వాటిని తెలిసికొనుట మీపనికాదు (అపొ.కా. 1:7).

యేసు తన శిష్యులకు చెప్పిన యించుమించు చివరిమాటలివి. వారచట నిలుచుండి ఆయనను చూచుచుండగా ఆయన ఆకాశమునకు ఎత్తబడినాడు. యేసు తన పునరుత్థానము తరువాత నలుబది దినములు కనుపించి, తిరిగి కనుమరుగైనాడు, అయినను యిది ఆయన తుది అదృశ్యమగురీతి, వారాయన ఆరోహణమును మిక్కిలి హృదయభారముతో చూచిరి. బహుష యిదే చివరి ఘడియ అని వారు తిరిగి తలంచియుండవచ్చును. ఒకవేళ అదే నిజమయితే, తెల్లనివస్త్రములు ధరించిన ఆ యిద్దరు దర్శనమిచ్చి చెప్పినదేమి? ఆ దూతలు చెప్పిన వాగ్దానములనుచూచెదము.

గలిలయ మనుష్యులారా, మీరెందుకు నిలిచి ఆకాశమువైపు చూచుచున్నారు. మీ యొద్ద నుండి పరలోకమునకు చేర్చుకొనబడిన ఈ యేసే, ఏ రీతిగా పరలోకమునకు వెళ్ళుట మీరు చూచితిరో, ఆ రీతిగానే ఆయన తిరిగి వచ్చునని వారితో చెప్పిరి (11వ వచ)

గనుక దేవుని రాజ్యమును గూర్చిన నిరీక్షణ మిగియలేదని శిష్యులు గ్రహించిరి. గాని దాని నెరవేర్పు యేసు తిరిగి వచ్చిన పిదప మాత్రమేనని కూడా వారు గ్రహించిరి.

## క్రైస్తవ్యమును గూర్చిన మొదటి ఉపదేశము

తమ యజమానుడు ఆరోహణమైన కొన్ని దినముల తరువాత, గతములోని ప్రవక్తల మాదిరిగా, శిష్యులు పరిశుద్ధాత్మవశులైరి (అపొ.కా. 2:1-4). నూతనముగా వారు పొందిన యీ శక్తిని వెంటనే ఆచరణలో పెట్టి, మొదట యూదులను, తదుపరి యావత్ప్రపంచాన్ని యేసే - మెస్సీయ అని ఒప్పించుటకు ప్రారంభించిరి.

వారు మొదట యెరూషలేములో ప్రారంభించిరి. జనసమూహము చేరగా, యేసును గూర్చి వారికి పేతురు బోధించప్రారంభించినాడు. ఈ లోకమునకు మొట్ట మొదటిగా క్రైస్తవ్యము ఉపదేశించబడిన గొప్ప అవకాశమిది. పేతురు దేనినిగూర్చి బోధించినాడు? అతడు - దేవుడు దావీదునకు చేసిన వాగ్దానమునుగూర్చి గాక, మరి దేనిని గూర్చియు మాట్లాడలేదు. దావీదునకు ఒక కుమారుడు కలుగునని దేవుడు దావీదునకు చెప్పిన విషయమును జనులకు పేతురు జ్ఞాపకము చేసినాడు. దావీదు సింహాసన మధిష్ఠించువాని మరణ పునరుత్థానములను ముందుగానే చూచినాడు. అంతక్రితమే యూదులు సిలువవసి చంపిన క్రీస్తు, చనిపోయి వారిలో నుండి పునరుత్థానముచెందనున్నాడు, గనుక వాగ్దానము చేయబడిన దావీదు వారసుడు ఈ క్రీస్తే.

సహోదరులారా, మూలపురుషుడగు దావీదును గూర్చి మీతో నేనుధారాళముగా మాటలాడవచ్చును. అతడు చనిపోయి సమాధిచేయబడెను. అతని సమాధి నేటివరకు మన మధ్యను వున్నది. అతడు ప్రవక్తయై యుండెను గనుక - అతని గర్భములోనుండి అతని సింహాసనము మీద ఒకని కూర్చుండబెట్టుదును, అని దేవుడు తనతో ప్రమాణపూర్వకముగా ఒట్టు పెట్టుకొనిన సంగతి అతడెరిగి, క్రీస్తు పాతాళములో

విడువబడలేదనియు, ఆయన శరీరము కుళ్ళిపోలేదనియు, దావీదు ముందుగా తెలిసికొని, ఆయన పునరుత్థానమునుగూర్చి చెప్పెను. (అపొ.కా. 2:29-31).

క్రీస్తు మరణ పునరుత్థానములనుగూర్చి లేఖనములను చూపించి, పేతురు ఈ క్రింది విషయములను వివరించినాడు.

ఈ యేసును దేవుడు లేపెను. దీనికి మేమందరము సాక్షులము (32వచ).

మరియు ఈలాగు చెప్పచున్నాడు.

మీరు సిలువ వేసిన ఈ యేసునే దేవుడు ప్రభువుగాను, క్రీస్తుగాను నియమించెను. ఇది ఇశ్రాయేలు వశమంతయు రూఢిగా తెలుసుకొనవలెనని చెప్పెను. (36వ వచ).

యూదులను మెస్సీయ మార్గమునుండి ఏ విధముగాను తొలగించుటకు ప్రయత్నించుట లేదు. ఇది గమనించుము. యేసు వాగ్దాన పుత్రుడని తెలియజేయుటయే అతని ఉద్దేశ్యము.

దీనికి ఒకటి, రెండు రోజుల తరువాత పేతురు తన బోధలో పాత నిబంధన యందు చెప్పబడిన దేవుని రాజ్యము యేసు ఈ లోకమునకు తిరిగి వచ్చినప్పుడు స్థాపించునని వివరించినాడు.

మీ కొరకు నియమించిన క్రీస్తు యేసును ఆయన పంపునట్లును, మీ పాపములు తుడిచివేయబడు నిమిత్తమును, మారు మనస్సునొంది తిరుగుడి. అన్నిటికి కుదురుబాటు కాలములు వచ్చునని దేవుడు ఆది నుండి తన పరిశుద్ధ ప్రవక్తలనోట పలికించెను. అంతవరకు యేసు పరలోక వాసియయుండుట ఆవశ్యకము (అపొ.కా. 3:20,21).

యేసు యొక్క పనినిగూర్చి తెలిసికొనుటకై పాతనిబంధనను చూచుట పొరబడుటలేదు. ఈ ప్రదేశములోనే పేతురునకు అపొస్తలుని అధికారమనుగ్రహించబడినది. క్రీస్తు కార్యమును అర్థము చేసికొనుటలో హెబ్రీ లేఖనముల ప్రముఖ పాత్రను యిప్పుడు నీవు గుర్తించగలవా? బెబిలునందంతట అలము కొన్న బంగారు నియమమును నీవు స్తుతింపగలవా. యిది కేవలము దేవుని పనిమాత్రమేనని నీవూహించగలవా?

మొదటి శతాబ్దపు క్రైస్తవుల చర్చనీయ అంశము

క్రీస్తు కార్యములను వివరించు ఈ విధానము మొదటి శతాబ్దపు శిష్యులు అనుసరించిరి. యేసు రాకడ పిద వచ్చు దేవుని రాజ్యము అను విషయమే వారి ప్రధానాంశము. దీని విషయము చాలాసార్లు ప్రస్తావించబడినప్పటికిని క్రొత్త నిబంధనలోని ఆత్మపూర్ణులైన కొందరు బోధకులనుగూర్చి చెప్పదలచుకున్నాను. ఫిలిప్పునుగూర్చి చూచెదము.

అప్పుడు ఫిలిప్పు సమరయ పట్టణమువరకును వెళ్ళి క్రీస్తును వారికి ప్రకటించుచుండెను (అపొ.కా. 8:5).

క్రీస్తును గూర్చి అతడేమి ప్రకటించినది కొన్ని వచనముల తరువాత వ్రాయబడినది.

అయితే ఫిలిప్పు దేవుని రాజ్యమునుగూర్చియు, యేసు క్రీస్తు నామమునుగూర్చియు సువార్త ప్రకటించుచుండగా వారతని నమ్మి పురుషులును, స్త్రీలును బాప్తిస్మము పొందిరి (12వచ).

క్రీస్తునుగూర్చి బహుగా ప్రకటించిన గొప్ప వారిలో అపొస్తలుడైన పౌలు ఒకడు. యితను ప్రత్యేకముగా అన్యులకు బోధించినాడు. యితడు చేసిన ఒకటి, రెండు ప్రసంగములను చూచెదము. యెరూషలేములో పేతురువలెనే, అంతియొకయలో పౌల – కూడా దావీదునకు దేవుడు చేసిన వాగ్దానమునుగూర్చి జ్ఞాపకముచేసినాడు.

అతని సంతానము నుండి దేవుడు తన వాగ్దానము చొప్పన ఇశ్రాయేలు కొరకు రక్షకుడగు యేసును పుట్టించెను (అపొ.కా. 13:23).

అనగా యేసు దావీదు వాగ్దాన కుమారుడని పౌలు విశ్వసించెనని చూచుచున్నాము. ఏథెన్సు వారితో మాట్లాడుచు దేవుడు యేసు యొక్క నీతి పరిపాలననుబట్టి ఈ లోకమునకు తీర్పు తీర్చనున్నాడని చెప్పినాడు.

ఎందుకనగా తాను నియమించిన మనుష్యునిచేత నీతిననుసరించి, భూలోకమునకు తీర్పు తీర్చబోయెడి యొకదినమును నిర్ణయించియున్నాడు. మృతులలోనుండి ఆయనను లేపినందున దీని నమ్ముటకు అందరికిని ఆధారము కలుగజేసియున్నాడు. (అపొ.కా. 17:31).

ఎఫెసులో పౌలు సమాజ మందిరములోనికి వెళ్ళి ఈలాగు చెప్పినాడు.

తరువాత అతడు సమాజ మందిరములోనికి వెళ్ళి ప్రసంగించుచు, దేవుని రాజ్యమునుగూర్చి తర్కించుచు, ఒప్పించుచు, ధైర్యముగా మాటలాడుచు, మూడు నెలలు గడిపెను (అపొ.కా. 19:8) వారి మధ్య పయనించినట్టు వారికి చెప్పినాడు.

ఇదిగో దేవుని రాజ్యమునుగూర్చి ప్రకటించుచు నేను మీ మధ్యను సంచరించుచుంటిని (అపొ.కా. 20:25).

ఈ భూలోకరాజ్యములో యేసు రాజు అని పౌలు బోధించినాడు. థెస్సలోనికయలోని తిరుగుబాటుదారుల ప్రతిస్పందన యిందుకు నిదర్శనము.

వీరందరు యేసు అను ఒక రాజున్నాడని చెప్పి కెసైరం చట్టములకు విరోధముగా నడుచుకొనువారు అని కేకలువేసిరి (అపొ.కా. 17:7).

త్వరలో సంభవింపనైయున్న యేసు పరిపాలన రోమా చక్రవర్తికి భయముపుట్టించినది. అయినను ఒక విధముగా పరలోకమునుండి పాలించుచున్న రాజును గూర్చి బోధించినప్పుడు యింత తిరుగుబాటు యుండదు కదా?

పౌలు తన విశ్వాసమునుబట్టి బంధించబడినప్పటికిని, తనను కట్టబడియున్నాను (అపొ.కా. 28:20).

ఈ నిరీక్షణ ఇదే అధ్యాయములో కొన్ని వచనముల పిదప వర్ణించబడినది.

ఉదయమునుండి సాయంకాలమువరకు అతడు దేవుని రాజ్యమునుగూర్చి పూర్తిగా సాక్ష్యమిచ్చుచు, మోషే ధర్మశాస్త్రములోనుండియు, ప్రవక్తలలోనుండియు, సంగతులెత్తి యేసునుగూర్చి వివరముగా బోధించుచు వారిని ఒప్పించుచుండెను (అపొ.కా. 288:23).

అపొస్తలుల కార్యములు చివరి వచనములో పౌలుయొక్క పూర్తి కార్యక్రమమంతయు వివరించబడినవి.

ఏ ఆటంకమును లేక పూర్ణ ధైర్యముతో దేవుని రాజ్యమునుగూర్చి ప్రకటించుచు ప్రభువైన యేసు క్రీస్తును గూర్చిన సంగతులు బోధించుచుండెను (31వ వచ.).

నిజమైన క్రైస్తవుల నిరీక్షణ – యేసు రాకడే

యేసు క్రీస్తుయొక్క రాకడ యందు ఈ భూమిపై దేవుని రాజ్యమును స్థాపించుటయే విశ్వాసులయొక్క గొప్ప నిరీక్షణయని మొదటి శతాబ్దపు క్రైస్తవులు రచనలు అని చదువుట ద్వారా తెలియుచున్నది. పౌలు థెస్సలోనికయులకు వ్రాసిన పత్రిక యిందుకు తగిన ఉదాహరణ. విశ్వాసుల నిరీక్షణకు సంబంధించిన అనేక ఉదాహరణలున్నవి (ఉదా: 1థెస్స. 1:10, 2:19; 3:13; 4:15-16; 5:2).

క్రీస్తు నీతి పాలనద్వారా ఈ లోకమునకంతకు దీవెన కలుగునని మాత్రమేగాక, క్రీస్తు వచ్చిన పిదప మాత్రమే రక్షణ కలుగునని వారు విశ్వసించి, ఈలోకమునకు యేసు రాకడను గూర్చి బాగుగా యోచించబడినది. మరణానంతరము తక్షణమే శిక్ష, లేకబహు మానము అనునది క్రొత్త నిబంధన క్రైస్తవ్యములో లేదు. అపొస్తలుని బోధలలోని ఈ ఉదాహరణను జాగ్రత్తగా చదువుము.

దేవుని యెదుటను సజీవులకును మృతులకును తీర్పు తీర్చు క్రీస్తు యేసు యెదుటను ఆయన ప్రత్యక్షతతోడు, ఆయన రాజ్యముతోడు, నేను ఆనబెట్టి చెప్పునదేమనగా... ఇకమీదట నాకొరకు నీతి కిరీటముంచబడియున్నది. ఆదినమందు నీతిగల న్యాయాధిపతియైన ప్రభువు అదినాకును, నాకు మాత్రమే కాకుండ, తన ప్రత్యక్షతను ఆపేక్షించువారికందరికిని అనుగ్రహించును.

... మీ విశ్వాసము ఈ శోధనలచేత పరీక్షకు నిలచినదై యేసు క్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీకు మెప్పును, మహిమయు, ఘనతయు కలుగుటకు కారణమగును... కాబట్టి మీ మనస్సు అనునడుము కట్టుకొని నిబ్బరమైన బుద్ధిగలవారై యేసు క్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీకు తేబడు కృపవిషయమై సంపూర్ణ నిరీక్షణ కలిగియుండుడి. (1పేతురు. 1:7,13).

సువార్త యొక్క నిరీక్షణ సారాంశము

గత అధ్యాయములలో ప్రతి అధ్యాయము చివర ముఖ్య విషయములనుగూర్చిన సంగ్రహ చరిత్రను వ్రాసితిని. పాత, క్రొత్త నిబంధనలలో మనము చదివిన విషయములకు

కొంత వివరణతో కూడిన సంగ్రహ చరిత్రను మీకందించుట ఉపయుక్తమని తలంచుచున్నాను.

క్రీస్తు యొక్కయు అపొస్తులుల యొక్క బోధలలో దేవుని రాజ్య స్థాపన యనునది వారి ముఖ్యోద్దేశమని మొదటి అధ్యాయములో చదివితిమి. రాజ్యము ఈ లోకమున మనకంటికి కనుపించునట్టి దని చెప్పుటకు ఎన్నో వాక్యాధారములున్నవి. అయితే నెబుకద్నేజరు దర్శనమందలి వివిధ లోహ ప్రతిమను చూచినప్పు మానవ రాజ్యము ఏనాటికైనను నశించి, దేవుని రాజ్యము స్థాపించబడునని తెలియుచున్నది.

అద్భుతకరమైన ఈ సాధారణ విషయములను జ్ఞాపకముంచుకొని, ఆశ్చర్యకరమైన భవిష్యత్తులోనికి చూచెదము. పాత నిబంధన ప్రవక్తలు, క్రొత్త నిబంధన లేఖనములనుబట్టి ఈ లోకమున దుష్టత్వమంతయు నశించి, అది జ్ఞానవంతుడు నీతివంతుడగు దైవాధిపతిచేత పరిపాలింపబడుని తెసికొంటిమి.

ఈ గొప్ప సమయమును తెచ్చుటకు దేవుడు ఏ విధముగా సంకల్పించి, మార్గమును సరాళనము చేసినాడో చూచుట బైబిలు ఆరంభమైన ఆదికాండమును చూచెదము. తన జనాంగమునకు తండ్రిగా దేవుడు అబ్రాహామును ఏర్పాటు చేసికొనినాడు: మరియు అతనితో ఒక తిరుగు లేని వాగ్దానమును చేసినాడు. అబ్రాహామునకు ఒక వారసుడు కలుగును అతనినిబట్టి ఈ లోకమంతయు దీవించబడును. అతను ఈ లోకమంతటిని స్వయముగా పరిపాలించుచు, సకల దేశములను తన యాధీనమందుంచుకొనును.

మరియు సుమారు వేయి సంవత్సరములు గడచిన పిమ్మట దేవుడు దావీదు రాజునకు దర్శనమిచ్చినాడు. అతనికి కూడా ఒక కుమారుడు జన్మించవలసియున్నది. అబ్రాహాముతో చెప్పినట్టుగానే దేవుడు దావీదుతో కూడా చెప్పుచున్నాడు. అతడు ఈ లోకమును పరిపాలించునని మరల దేవుడు చెప్పుచున్నాడు. దావీదు కుమారుడు దావీదు సింహాసనముపై కూర్చొని, నిత్యము పరిపాలించవలసియున్నది. మరియు ఈ లోకమున నిత్యరాజ్యము స్థాపించవలసియున్నది.

ఈ రెండు వాగ్దానములను బట్టి యూదులు తమ్మును పరిపాలించు వానిని గూర్చి అనగా మెస్సీయనుగూర్చి కనిపెట్టుచున్నారు. ఈ మెస్సియ ద్వారా ఈ రెండు వాగ్దానములు సంపూర్ణము కావలసియున్నది. ప్రవక్తలు ఆత్మవశులై వ్రాసిన లేఖనములలో ఈ రాబోవు మెస్సీయను గూర్చి వివరించబడినది, మరియు ఈ లోకమునకు ఆశీర్వాదములు లభించునట్టు అతడు చేయబోవు కార్యములు కూడా వ్రాయబడినవి.

యిక క్రొత్త నిబంధనను మనము చూచినప్పుడు దాని ప్రారంభవాక్యమె ఈ వాగ్దానములకు సంబంధు కలిగియున్నదని తెలియుచున్నది, జనులు ఫలవంతులగుటకైన యేసు యొక్క జననము ప్రవచించబడినది. తానే మెస్సీయనని యేసు తన పరిచర్యయందంతట వివరించినాడు: మరియు తనదైవిక పరిపాలన మాత్రము ప్రస్తుతము తాను పరలోకమునకు వెళ్ళి తిరిగివచ్చిన పిదప మాత్రమే సంపూర్ణమగునని వక్కాణించినాడు.

యేసు తన పునరుత్థానము తరువాత కూడా దేవుని రాజ్యమునుగూర్చియే బోధించినాడు మరియు ఈ అంశమును అపొస్తులులు కూడా బోధించి, యేసు ఆశయ సిద్ధికి పాటుబడిరి. ఈ విధముగా బోధించి, అపొస్తులులు ఆనేక మంది స్త్రీ, పురుషులను క్రైస్తవులుగా మార్చిరి. పేతురు, పౌలు వంటి అపొస్తులులందరు ఈ భూమిపై దేవుని రాజ్యస్థాపనను ఒక ముఖ్య క్రైస్తవ సందేశముగా బోధించిరి, వీరి పత్రికలలో దీనికి తగిన వాక్యాధారములనేకములున్నవి.

మొదటి శతాబ్దము, దానికి భిన్నమైన ఇరువయ్యవ శతాబ్దము

పైన చదివిన పాఠములను బట్టి మనకొక ప్రశ్న ఉత్పన్నమగును. దేవుని రాజ్యమునుగూర్చిన బోధలు, విశ్వాసములనుగూర్చి మొదటి శతాబ్దపు క్రైస్తవుల వలెనే, నేడు ఈ ఇరువయ్యవ శతాబ్దపు క్రైస్తవులు కూడా దేవుని రాజ్యమునుగూర్చిన విశ్వాసమును కలిగియున్నారా? అను సందేహము కలుగవచ్చును.

అట్టి, విశ్వాసము నేడు సంఘములలో లేనియెడల, ఈ మార్పునకు గల కారణమేమైయుండును?

తదుపరి అధ్యాయములో దీనిని గూర్చి చదివెదము.

8వ అధ్యాయము

## రాజ్యమును గూర్చి వ్రాయబడలేదు

మనమింతవరకు చదివిన బైబిలులోని పాత నిబంధన యందంతట కనుపించు బంగారు కిరణమొక్కటే – అదే దేవుని రాజ్యము ఈ భూమిపై స్థాపించబడి, యేసు చేత పరిపాలించబడును, దీనిమూలముగా సర్వోన్నతమైన స్థలములలో దేవునికి మహిమయు, ఆయనకిష్టులైన వారికి భూమిమీద సమాధానము సంతోషము కలుగునని చదివితిమి. క్రీస్తు బోధలలోని సారాంశమిదే, మరియు అపొస్తలుల యొక్కయు, మొదటి శతాబ్దకాలపు విశ్వాసులయొక్క నిరీక్షణ కూడా ఇదియే యని శ్రోతలముందుంచుచున్నాము.

అయినను నేడు క్రైస్తవ సందేశములున్న ఏ పుస్తకము చూచినప్పటికిని, క్రైస్తవ విశ్వాసమును వివరించు ఏ క్రైస్తవ ప్రసంగము వినినను, దేవునిరాజ్యమునుగూర్చిన బైబిలు విషయములు ఉదహరింపబడకుండవుండవు. ఆంగ్లికన్ చర్చి సభ్యుల సూచనలతో వ్రాయబడిన గ్రంథము ఒకటి నావద్ద వున్నది. ఈ శతాబ్దపు విషయములు మొదలగు విషయములకు సంబంధించి 400 పుటలు వ్రాయబడిన గ్రంథమిది. దాని విషయసూచికలో సుమారు 600 విషయము క్షుణ్ణముగా చర్చించబడినట్టు వ్రాయబడినదిగాని దేవునిరాజ్యము అనే అంశము ఎక్కడా ప్రస్తావించబడలేదు. అయితే దేవునిరాజ్యము – సంగము సమానమని తెలియజేయు మూడు సందర్భములు మాత్రము అసలు పుస్తకములో వ్రాయబడినవి. అయినను ఈ పుస్తకమందు సంఘమునకు సంబంధించిన రుజువులు ఎచ్చటను లేవు. యేసు మొట్టమొదటి రాకడ సంభించిన 1900 సం॥ల తరువాత క్రీస్తు సందేశసారాంశము ఒక పుస్తకములో ప్రస్తావించబడినది. ఆ పుస్తకములో ఆయన స్థాపించిన విశ్వాసవిధానమును సరిచేయుటకు ప్రయత్నించబడినది. ఇది కేవలము ఉదాహరణగా చెప్పినది కాదు. క్రైస్తవ్యములో చాల ఆధునిక గ్రంథాలు దేవుని రాజ్యస్థాపనను గూర్చి ప్రస్తావించకయే ప్రచురించబడినవి. ఈ భూమిపై తన రాజ్యమును స్థాపించుటకు క్రీస్తు మరల రానైయున్నాడు అను అంశము ఆయన నామము ధరించిన సంఘాలలో ముఖ్యసందేశముగా వుండాలి. ఆలాగు ఉండుటలేదు. కారణము?

ఈ మార్పు ఏవిధముగా వచ్చినది? ఏల వచ్చినది?

## అపొస్తలుల హెచ్చరికలు

గ్రీకులకు ఎఫెసు పట్టణము చాల ప్రాముఖ్యమైనది. ఆ పట్టణములోనికి క్రైస్తవ్యమును తెచ్చినవాడు అపొస్తలుడైన పౌలు. మూడు సంవత్సరములు పౌలు వారితో గడిపి, విశ్వాసుల సమూహమును కూడగట్టి, తన సువార్తను కొనసాగించుటకు వేరొకచోటికి వెళ్ళిపోయినాడు. కొన్ని సంవత్సరముల తరువాత అతను యెరూషలేము వెళ్ళుచు, తాను బంధీయైనందున తన సువార్త ముగియనున్నదని ఎరిగి ఎఫెసు వద్ద తన ప్రయాణపు మజిలిచేసి క్రైస్తవులలోని పెద్దలందరిని అచటికి పిలచి, తన అంతిమ సలహాను అంగీకరించుమని కోరి, వారినందరిని దీవించినాడు. భవిష్యత్తులో సంభవించబోవు అపాయమునుగూర్చి వారిని హెచ్చరించుటకై పూనుకొని ఈలాగు చెప్పినాడు:

ఇదిగో దేవుని రాజ్యమునుగూర్చి ప్రకటించుచు నేను మీ మధ్యను సంచరించుచుంటిని; మీలో ఎవడును ఇకమీదట నా ముఖము చూడరని నాకిప్పుడు తెలియును.

పౌలు వారికి తాను యింతకాలము బోధించినదాని సంతటిని క్రోడీకరించి ఒక్కమాటలో దేవునిరాజ్యమునుగూర్చి అని చెప్పటను గమనించుము. మీకు తెలుపకుండ నేనేమియు దాచుకొనలేదు. (అపొ.కా. 20:25-27).

ఇప్పుడతను భవిష్యత్తును చూచుచున్నాడు. తాను బోధించిన సత్యములను ఒకసారి యోచించినా. అవన్నియు యిప్పుడు వ్యర్థమైనవి. గనుక విచారిమచుచు రాబోవు ఉగ్రతను గూర్చి పౌలు వారిని హెచ్చరించుచున్నాడు.

దేవుడు తన స్వరక్తమిచ్చి సంపాదించిన తన సంఘమును కాయుటకు పరిశుద్ధాత్మ మిమ్మును దేనియందు అధ్యక్షులనుగా ఉంచెనో, ఆయామత్తు మందను గూర్చియు, మీమట్టుకు మిమ్మును గూర్చియు జాగ్రత్తగా ఉండుడి. నేను వెళ్ళిపోయిన తరువాత క్రూరమైన తోడేళ్ళు మీలో ప్రవేశించునని నాకు తెలియును వారు మందను కనికరింపరు.

మరియు శిష్యులను తమ వెంట ఈడ్చుకొని పోవలెనని వంకరమాటలు పలుకు మనుష్యులు మీలోనే బయలుదేరుదురు (అపొ.కా. 20:28-30).

ఈ హెచ్చరిక క్రొత్తది కాదు. విశ్వాసములోనికి చొరబడుచున్న తప్పిదములు, పాపములను గూర్చి పౌలు మొదటినుండి వారిని హెచ్చరించుచునేయున్నాడు.

కావున నేను మూడు సంవత్సరములు రాత్రింబగళ్ళు కన్నీళ్ళు విడచుచు ప్రతిమనుష్యునికి మానక బుద్ధి చెప్పితినని మీరు జ్ఞాపకముచేసికొని, మెలకువగా ఉండుడి (31వ వచ).

దేవునియెడలను, ఆయన వాక్యము యెడలను సన్నిహితముగా వుండుట ద్వారా మనము పాపమునకు దూరముగా వుందుమని వారికి పౌలు నచ్చజెప్పినాడు. అప్పడే మనము రక్షణ కనుగొనగలము.

ఇప్పుడు దేవునికిని, ఆయన కృపావాక్యమునకును మిమ్మును అప్పగించుచున్నాను. ఆయన మీకు క్షేమాభివృద్ధి కలుగజేయుటకును, పరిశుద్ధ పరచబడిన వారందరిలో స్వాస్థ్యమనుగ్రహించుటకును శక్తిమంతుడు (32వచ).

తప్పడు బోధలు చేయుచు సంఘములో ప్రవేశించువారిని గూర్చి పౌలు చివరిగా హెచ్చరించుచు, దేవునికి, బైబిలునకు సన్నిహితముగా నుండుట ద్వారా, యిట్టి వారిని ఎదిరించవలెనని చెప్పినాడు.

ఎఫెసులోని క్రైస్తవజనాంగమును పౌలు అనంతరము నడిపించు భాధ్యత యవ్వనస్థుడైన తిమోతి మీద పడినది. పౌలు ఆత్మవశుడై అతనిని హెచ్చరించినాడు. రాబోవు కాలములో సువార్త సత్యము వక్రీకరించబడి జనులు మోసముతోను కఠిన హృదయులుగాను సంఘములో ప్రవేశించెదరని హెచ్చరించినాడు.

అయితే కడవరి దినములలో కొందరు అబద్ధికుల వేషధారణ వలన మోసపరచు ఆత్మలయందును, దయ్యముల బోధయందును లక్ష్యముంచి, విశ్వాసభ్రష్టులమగుదురని ఆత్మ తేటగా చెప్పచున్నాడు. అబద్ధికులు వాతవేయబడిన మనస్సాక్షిగలవారై వివాహము నిషేధిమచుచు సత్యవిషయమై అనుభవ జ్ఞానముగల విశ్వాసులు కృతజ్ఞతా స్తుతులు చెల్లించి పుచ్చుకొను నిమిత్తము దేవుడు సృజించిన ఆహారవస్తువులను కొన్నిటిని తినుట మానవలెనని చెప్పచుందురు (1తిమోతి 4:1-3).

ఈ హెచ్చరిక పౌలునుగూర్చి చెప్పినది కాదు. ఆదిలో ఇశ్రాయేలీయుల కాలమువలెనే, నేడు మీ మధ్యను అబద్ధబోధకులుందురు, అనగా క్రైస్తవుల మధ్యనే అబద్ధ బోధకులుందురని పేతురు పాఠకులను హెచ్చరించినాడు.

మరియు అబద్ధ ప్రవక్తలు ప్రజలలో వుండిరి. అటువలెనే మీలోను అబద్ధ బోధకులుందురు. వీరు తమ్మును కొనిన ప్రభువును కూడ విసర్జించుచు తమకు తామే శీఘ్రముగా నాశనముకలుగజేసికొనుచు, నాశనకరమగు భిన్నాభిప్రాయములను రహస్యముగా బోధించుదురు... వారు అధిక లోభులై కల్పనావాక్యములు చెప్పచు, మీ వలన లాభము సంపాదించుకొందురు. (2పేతురు 2:1-3).

దేవుని బలమైన ఈ వాక్యముల భావమునుండి తప్పించుకొనుటకు వీలులేదు అని అపొస్తలుడు ఖచ్చితముగా చెప్పచున్నాడు. మానవులు విశ్వాసమునుండి తొలగిపోవుదురు. అసలు భావమును పెడత్రోవపట్టించెదరు. నాశనకరమైన మతభేదములను పుట్టించెదరు. భయంకరమైన మాటలతో మోసకరమైన అబద్ధములను చెప్పి జనులను తమవెంట త్రిప్పకొందురు. నెబుకద్నెజరు కన్న కలవలెను, రాబోవు మెస్సీయనుగూర్చి దానియేలు పలికిన ప్రచనమువలె ఈ హెచ్చరికలన్నియు ఖచ్చితమైన దైవిక ప్రవచనములైయున్నవి, మరియు యివి ఖచ్చితముగా నెరవేర్చబడవలసినదే.

ఆత్మవశులైన అపొస్తలుల నిర్దేశికత్వము నశించగా, అనంతరము ఈ ప్రవచనములు సత్యములని ఋజువు పరచబడినవి. పన్నెండుమంది శిష్యులలో చివరివరకు జీవించిన యోహాను తన జీవిత చివరిదశలో ఒక పత్రికను వ్రాయుచు, తప్పడు సిద్ధాంతములను ప్రచారముచేయు అబద్ధప్రవక్తలను గూర్చి వ్రాయుచు అట్టి వారికి దూరముగా నుండమని తన పాఠకులను కోరుచున్నాడు (1యోహాను 4:1-3; 2యోహాను 7-8). బైబిలు యొక్క చివరిగ్రంథములో, యేసు తన విశ్వాసులకు వ్రాసిన పత్రికలో అబద్ధ ప్రవక్తలను గూర్చిన అసహ్యకార్యములను గ్రహించితిమి. సంఘములో చొరబడిన చెడు అలవాట్లను గూర్చి కూడా చదివితిమి. (ప్రకటన 2:14-16; 20; 3:1-3).

క్రీస్తు మరియు అపొస్తలులు బోధించిన అసలు సత్యమునుండి జనులు దిగారి పోవుదురను క్రొత్త నిబంధన బోధను ఈ ఉదాహరణలు స్పష్టముగా చూపించుచున్నవి. అపొస్తలుల కాలమునుండి తరువాత శతాబ్దమునకు వచ్చి చూపినప్పుడు అతి గొప్ప

సిద్ధాంతములన్నియు ఈ తప్పుడు బోధకుల చేతులలో వెఱ్రితలలు వేసినట్టు వీటితోబాటు దేవుని రాజ్యమును గూర్చిన సిద్ధాంతము కూడా పెడత్రోవ పట్టినట్టు చూచెదము.

దైవావేశమువలన కలిగిన చారిత్రాత్మక క్రొత్త నిబంధన వివరములు ఆగిపోయినప్పుడు, మానవ చరిత్రకారులు దానిని కొనసాగించారు. అట్టి ప్రముఖ సంఘ చరిత్రకారులలో అతిముఖ్యుడు డా॥ మోషియిము అనునతడు. 1755వ సంవత్సరమున యితడు ప్రచురించిన సంఘప చరిత్ర ఒక ప్రామాణిక గ్రంథమువలె అంగీకరించబడినది. రాబోవు కొన్ని పుటలలో యితనినిగూర్చి కొంతవరకు చదివెదము. దీనికితోడుగా చరిత్రకారుడైన గిబ్బన్ రచనల వంటి స్వతంత్ర్య వచనాలనుగూర్చియు, ఎన్‌సైక్లోపీడియా బ్రిటానికా వంటి యితర గ్రంథాలను గూర్చి కూడా చదివెదము.

## క్రైస్తవ్యము యొక్క మొదటి ఆరు శతాబ్దములు

మొషియిము గొప్ప చరిత్రకారుడు. ఇతడు వ్రాసిన క్రైస్తవ సంఘ చరిత్ర సంకల్పము చాలా సాధారణమైనది, అనువైనట్టిది. అపొస్తలుల కాలమునుండి యితడు సంఘ చరిత్రను శతాబ్దముల వారిగా గైకొని, సాంఘిక జీవితములోని ప్రతికాలమును పరిశీలించినాడు. ఈ విధముగా ఒక శతాబ్దములో సంఘమును పాడుచేసిన బాహ్యసంఘటనలనుగూర్చి ఒక అధ్యాయము, ఆ కాలమందలి ప్రముఖ వ్యక్తులనుగూర్చి ఒక అధ్యాయము, సంఘ ఆచారములను గూర్చి ఒక అధ్యాయము, వేరొక అధ్యాయములో సంఘ విభాగములు, మత భేదములు, ఈ విధంగా చర్చించబడినవి. ప్రతి శతాబ్దమునకు సంఘ సిద్ధాంతమును గూర్చి ఒక అధ్యాయము, మరియు దేవుని రాజ్యమును గూర్చిన బోధ కూడ అందు వ్రాయబడినది. వీటినిగూర్చి మనము ప్రత్యేకముగా చదివెదము.

మొదటి ఆరు శతాబ్దములలో శతాబ్దము వెంబడి శతాబ్దములో వృద్ధి అయిన విధానమును గూర్చి మోషియిము వ్రాసిన విధానమునుగూర్చి మీకు వివరించినుద్దేశించుచున్నాను. విశ్వాసమునుండి తొలగిపోయి, అబద్ధ బోధకుల మాటలు విని, అబద్ధ బోధకుల మాటలను అంగీకరించి, నాశనకరమైన మత బేధములను కలిగించిన వాటినిగూర్చి అపొస్తలులు ప్రవచించిన వాటి సంపూర్ణ యిదియే:

### 1వ శతాబ్దము: నియమము, ప్రామాణికమైన లేఖనము:

ఈ శతాబ్దములో క్రొత్త నిబంధన గ్రంథములు వ్రాయబడినవి గనుక వాటితో మిళితమైన పాతనిబంధనాధారముగా క్రైస్తవ బోధ సాగినది. ఈ కాలములోని క్రైస్తవ విశ్వాసము, ఆచారములను గూర్చి మోషియము ఈ విధముగా చెప్పుచున్నాడు:

నియమము మరియు ప్రామాణికమను ఈ రెండును దేవుడు తన చిత్తమును ప్రకటించిన ప్రకటన గ్రంథములో యున్నవి. మరియు ఈ దైవ గ్రంథములను సాధారణంగా పాత మరియు క్రొత్త నిబంధన గ్రంథముని పిలిచెదము. ఈ పవిత్ర గ్రంథములన్నియు క్రైస్తవులందరిచేతులలో వుండవలెననియు, విశ్వాసుల కూడికలలో యివి చదువబడి, వివరించబడవలెననియు అపొస్తలులు, మరియు శిష్యులు తమ శక్తి కొలది జాగ్రత్తలు వహించిరి. [పైన వ్రాయబడిన వ్యాఖ్యానములన్నియు మోషియిము 2వ భాగము, 3వ అధ్యాయమునుండి గ్రహించబడినవి]

### 2వ శతాబ్దము: అందమైన నిరాడంబరత్వము తుడిచి పెట్టబడుట:

ఈ యుగారంభములో ఆది సంఘపు ముఖ్యబోధలన్నియు అత్యధికముగా బోధించబడినవి. మోషియాము నివేదికలు:

ఇంతవరకు బోధించబడిన క్రైస్తవ విధానము దాని శృంగార, మహాత్య నిరాడంబరత్వమును కాపాడుకొనినది. బోధకుళందరు కేవలము అపొస్తలుల విశ్వాస ప్రమాణమును మాత్రమే బోధించిరి, మరేయితర సిద్ధాంతములను వారు ఉపయోగించలేదు.

కాని ఈ కాలములోనే ఈ నిరాడంబరత, సాధారణ నియమము గతించి వివాదాస్పదమైన వేదాంత విధానమును సంతరించుకున్నది.

చెప్పకోదగిన ఈ సాధారణ విధానము ఎంతో కాలము మానలేదు. మానవులు అతికష్టము, బాధలతో విద్యలనభ్యసించి, ఈ సాధారణ విధానమును క్రమేపీ తొలగించి, అంధకారమైన ఊహాజనిత నిగూఢ శాస్త్రమును అవలంభించిరి.

క్రైస్తవ మతము యొక్కయు వాటి ఫలితముల యొక్కయు

సాధారణత్వమునుగూర్చి వేదాంతముగూర్చి మాత్రమే ఇతడు తన గ్రంథములో వ్రాసాడు.

అప్పటికి నిజక్రైస్తవ్యము మటుమాయమై, కలవరము తత్తరపాటు మాత్రమే మిగిలింది.

గనుక యేసు పరిచర్య అనంతరము 150 సంవత్సరములకు సువార్త యొక్క సాధారణ సందేశము యించుమించు అదృశ్యమైంది.

3వ శతాబ్దము: వేదాంతమునకు లోబడిన పరలోక జ్ఞానము

గ్రీకు వేదాంతములనుండి మొదటిగా పుట్టిన ఆలోచనల నాధారముగా ఈ శతాబ్దములో క్రీస్తు యొక్కయు, అపొస్తలులయొక్కయు అసలైన బోధలు అతివేగముగా తుడిచిపెట్టుటకు పోయినవి. వీరిలో ఓరిజన్ అనునతడు ప్రముఖుడుగా బోధించినవే మనుష్యులకు ప్రవేశపెట్టబడెను. ఈ శతాబ్దమునుగూర్చి మోషియీము ఈ విధముగా వ్రాయుచున్నాడు.

భాషను, వేదాంతమును చదువుటకై సిద్ధపడిన క్రైస్తవడాక్టర్లు వారి వారి మార్గములను త్వరితముగా త్యజించి, భయంకరమైన మానవ ఆలోచనలకు తలయిగ్గిరి. పరలోకజ్ఞానమునకు సంబంధించిన సిద్ధాంతములను ఈ డాక్టర్ల వేదాంత సూత్రములకు విధేయులగునట్లు చేయుటయే తమ మహిమాన్విత కార్యముగా భావించిరి. యిట్టి ఊహాజనిత గోత్రమునకు మూలపురుషుడు ఓరిజన్ అనునతడు. ప్లాటో అనునతని వేదాంత మంత్రములకు ఈ మహామనిషి కూడా మంత్రముగ్దుడైనాడు. ఇది అన్ని మతములకు ఒక పరీక్షగా ఏర్పాటు చేసినాడు.

ఒక విధంగా చెప్పవలెననిన దేవుని బోధలు న్యాయబద్ధమైనవి అని వారి మానవ వేదాంతము ఆలోచించినయెడల వారు ఇట్టి మార్పులను వారు అట్లు చేయక ఈ సిద్దాంతములను తమయోచనలకు ఆధారముగా మార్చిరి. అంగీకరించి యుండెడివారుకారు.

4వ శతాబ్దము: నిరర్థకమైన కల్పనలు, విగ్రహారాధనాచారములు

ఈ కాలమున కాన్‌స్టంటైన్ అనునతడు రోమా దేశపు మొట్టమొదటి చక్రవర్తి. యితని కాలములో క్రైస్తవమతము రోమా రాజ్యమునకు అధికారిక మతమైనది. శ్రమలనుండి క్రైస్తవులు విడుదలనొందిరి. చక్రవర్తి అధికారము క్రింద సంఘము అభివృద్ధి విషయములో సంపూర్ణ అవకాశము పొందినది గాని అసలైన విశ్వాసము యొక్క పవిత్రత నశించినది. ఈ శతాబ్దములో వేదాంతము ఫలవంతమైనది. అనేకులు క్రైస్తవులగుటకు అనువుగా విగ్రహారాధానకు సంబంధించిన విధానములు ప్రవేశపెట్టబడినవి. దీని ఫలితముగా విగ్రహారాధిక క్రైస్తవులయిరి. మోషియీము వర్ణను చూచెదము.

ఆ నిరర్థకమైన కల్పనలు ప్లాటోనిక్ వేదాంతమునకు సంబంధించినవి. మరియు సామాన్య ఆలోచనలకు కూడా సంబంధించినవి. కాన్‌స్టంటైన్ కాలమునకు ముందు క్రైస్తవ వైద్యులలో అధిక సంఖ్యాకులు దీనిని ప్రవేశపెట్టిరి. అవి యిప్పుడు రూఢిపరచబడి, విస్తృతపరచబడి వివిధరకములుగా అలంకరించబడినవి.

నిజమైన మతము, అసలైన పరిశుద్ధత అనువాటి స్థానములో క్రమేపి అనేక విధములైన మూఢవిశ్వాసములు చోటుచేసుకున్నవి. ఇది విగ్రహారాధన ఆచారములను అనుసరించవలెనను కోరిక విగ్రహారాధన విధానమును క్రైస్తవ ఆరాధనలో మలచుకొనిరి... ఇవన్నియు మూఢవిశ్వాసములై ఆధిపత్యము వహించుటకు దోహదపడి, తద్వారా క్రైస్తవమతము నాశనమగుటకు కారణమైనది.

వారి పవిత్ర లేఖనములకన్న క్రైస్తవ సిద్ధాంతములు అంత అదృష్టవంతము కాలేకపోయినవి. ఓరిజన్ అనునతడు అందరికన్న గొప్పమాదిరిగావున్నాడు. అనేక క్రైస్తవ వైద్యులు యితనిని అనుసరించి, సువార్త సత్యములకు భావములను చెప్పిరి. యివి ప్లాటోనిక్ వేదాంతమునుబట్టి వివరించబడినవి. ఏలననగా ఓరిజన్ అనునతని భావములందరి తప్పులు సరిచేయబడి, విద్యలో పితామహుడైన ఈ ప్లాటోద్వారా మార్చబడినవి.

5వ శతాబ్దము: మూఢనమ్మకాలతో కప్పబడుట

మోషేయీము ఉద్దేశ్యము ననుసరించి ఆదికాలపు సత్యమునుసరించుచున్న ఈ 5వ శతాబ్దపు క్రైస్తవులు ప్రజల ఎగతాళికి గురియైరి. ఆ కాలములో ప్రజలకు నూతన

ఆలోచనలు పుట్టి సత్యమును అధికముగా మార్పుజేసిరి.

పూర్వమందలి ఈ గౌరవ ప్రదమైన పవిత్రవిధానములు ఎగతాళి యుగమందలి క్రైస్తవవైద్యుల అమాయకత్వము, అసభ్యతకన్న కొంచెము నయమని తోచినది.

ఈ కాలమునకు ముందు మతము యొక్క వెలుగు మూఢనమ్మకము చేత కప్పబడి మరియు దాని దైవిక విధానములు మానవ యోచనలతో మిళితమైయుండుటచేత, ఈ దుర్మార్గము తరిగిపోవుటకు బదులుగా, దినదినాభివృద్ధి చెందింది.

6వ శతాబ్దము: మానవుల నూతన కల్పనల కలయిక

మోషీయావము వ్యాఖ్యానములన్నియు మరల చెప్పబడుచున్నవి. గనుక ఈ శతాబ్దములో ఆయన పరిశీలనానంతరము క్రైస్తవ సిద్ధాంతములు వృద్ధి చెందినవని మా సంక్షిప్త పరిశీలనను బట్టి అభిప్రాయపడుచున్నాము.

సంఘ పరిచారకులు ఆదికాలపు దైవారాధననుండి ఒకసారి తొలగిపోయినప్పుడు, దైవిక సత్యము యొక్క పవిత్రత వివిధ రకములైన మానవ యోచనలతో మలినమైనప్పుడు, వృద్ధి జెందుచున్న ఈ దుర్నీతికి హద్దులు నిర్మించుట చాల కష్టము. దూషణ, తిరస్కారము దినదినము పెరిగినవి. అయినను మూఢ భక్తి నెమ్మదిగా నశించినను, నమ్మశక్యముగా గాని అసత్యములు క్రీస్తు యొక్క ఆయన అపొస్తలుల యొక్క సిద్ధాంతములకు జతపరచబడినవి.

దైవావేశ పూరిత ప్రవచనములు నెరవేర్పు

యివి మోషీయము కాలమునుండి వెలువడిన కొన్ని ఉదాహరణలు మాత్రమే, మరియు మొదటి శతాబ్దమందలి రచయితల ప్రవచనముల యధార్థతను యివి ప్రకటించినవి. ఘోరమైన తోడేళ్ళు ప్రవేశించినవి, మోసకారులు ప్రవేశించారు, అబద్ధ బోధకులు వచ్చి భయంకరమైన పుకార్లను పుట్టించారు. మరియు చాలమంది ఆదిలో బోధించబడిన విశ్వాసములనుండి తొలగిపోయిరి. క్రీస్తు చేతను, ఆయన శిష్యులచేతను బోధింపబడిన అసలైన విశ్వాసమునకు విధేయులుగా బహు కొద్ది మంది భక్తులైన క్రైస్తవులు మాత్రమే నిలిచియుండినట్లు చరిత్రలో వ్రాయబడినది.కాని కాలము గతించిన కొలది క్రైస్తవులుగా మారిన అనేకులు సంఘములో ప్రవేశించి విగ్రహారాధాన ఉద్దేశ్యములో సంఘాన్ని అపవిత్రము చేసి, విగ్రహారాధికులను ప్రోత్సహించిరి. ఈ కారణముగా సంఘము ఆర్థికముగా బలపడి, ప్రజలనందరిని శాసించగలస్థాయికి పెరిగినది. దేవుని రాజ్యమునకు సంబంధించిన అసలైన సువార్తకు ఈ నూతన సంఘ సందేశము కొంచెము పోలియున్నవి.

అక్షరార్థమైన రాజ్యము ప్రక్కకు నెట్టబడినది.

దేవుని రాజ్యమునకు రాజుగా యేసు క్రీస్తు లోకమునకు రానైయున్నాడను అసలైన సిద్ధాంతము ప్రాముఖ్యము విశ్వాసములలో ఒకటి. అయినను ఓరిజన్ వంటి వేదాంతుల పరిశీలనలో చిక్కినది వేరేనని చెప్పనవసరము లేదు. యితను అన్ని విషయములను ప్లాటో నియమములను బట్టి విలువ కట్టేడివాడు. ఆదికాలపు రచయితలద్వారాను, మరియు వెయ్యేండ్ల పరిపాలన సిద్ధాంతము గతకాలమునుండి ఏ విధముగా నడచినదో వివరించిన ఆధునిక చరిత్రకారుల ద్వారా, దీని ఫలితము వర్ణించబడినది.

అబ్రాహాము, దావీదులకు దేవుడు చేసిన వాగ్దానములు సంపూర్ణ మగుటకై క్రీస్తు ఈ భూమిమీదికి వచ్చి తన రాజ్యమును ఏర్పాటు చేయునని అసలైన క్రైస్తవులు కనిపెట్టుచున్నారనుట నిస్సందేహము. బ్రిటాన్నికా నిఘంటువు ఈ విధంగా చెబుతున్నది. ( )

క్రీస్తు రెండవ రాకడ సమీపముగా నున్నదను విశ్వాసము, మరియు ఈ లోకమును ఆయన మహిమ యుక్తముగా పాలించుటకై రాజ్యస్థాపన చేయుననునదియు ఆదికాలపు క్రైస్తవ సంఘములో చాల ప్రాముఖ్య విషయ మనుట నిస్సందేహము. (ఆర్ట్. మిల్లే నియమ్‌లోని 14వ ప్రచురణ).

ఆదికాలమందలి పితరులు రాబోవు వెయ్యేండ్ల పరిపాలనను విశ్వసించిరి. ఇందుకు కారణం అట్లు విశ్వసించుట సంఘ విశ్వాసము గనుక అని ఇదే అధ్యాయములో చదివెదము. ఇందును బట్టియే ఆ కాలపు వారిని వెయ్యేండ్లవారని అర్థమిచు మిలెనియన్లని పిలచెడివారు. క్రైస్తవుల భావికలములను గుర్చిన విషయములన్నీ వారివద్దనే లభించెడివి.

ఆదికాలపు పితరులనబడిన వారిలో ఇరేనియస్ () ఒకడు. క్రీ.శ. 177వ సంవత్సరములో లెయోన్స్ సంఘమునకు యితడు (బిషప్‌గా) పనిచేసినాడు. ఇతడు అపొస్తలుడైన యోహానుతో పరిచయమున్న వారితో మాట్లాడినవాడు. దేవుడు తన రాజ్యము యొక్క కాలమును నీతిమంతులకు అనుగ్రహించునని బోధించెడివాడు. మరియు దేవుడు అబ్రాహామునకు స్వాస్థ్యముగా యిచ్చెదనని వాగ్దానము చేసినది ఈ రాజ్యమేనని బోధించెడివాడు. ఈ స్వాస్థ్య దేశమును దేవుడు తన రాజ్యమని సంబోధించినట్టు చెప్పెడివాడు. ఈ రాజ్యములోనికి తూర్పునుండి, పడమరనుండి అనేకులు వచ్చి అబ్రాహాము, ఇస్సాకు, యాకోబులతో కలసి కూర్చొనెదరని చెప్పినాడు.

జస్టిస్ మార్టిర్ () అనునతడు కూడా యిదే కాలములో జీవించినాడు. రెండవ శతాబ్దము మధ్యకాలములో క్రైస్తవ సంఘములు జీవించుటకు యితడు చాల ప్రముఖవ్యక్తిగా వర్ణించబడినాడు. ట్రెఫోతో యితను మాట్లాడుచు క్రీస్తు వెయ్యేండ్ల పాలనను గూర్చి చెప్పినాడు. అసలైన క్రైస్తవులందరు ఈ రాజ్యపాలననుగూర్చి ఎరుగుదురనియు, యెరూషలేము పునర్నిర్మించబడి, దాని వైశాల్యము పెంచబడిన పిదప ఈ రాజ్యము వచ్చునని చెప్పినాడు. అబ్రాహాము యొక్క వాగ్దానము నెరవేర్పు క్రైస్తవుల నిరీక్షణగా ఈలాగు గౌరవించెడివాడు:

అబ్రాహాముతో మనము కూడా ఆ పరిశుద్ధ దేశమును పొందెదము, మరియు ఒకే విశ్వాసము ద్వారా మనము అబ్రాహాము బిడ్డలము గనుక నిత్య నివాసమును పొందెదము.

దేవుని రాజ్యమును గూర్చిన ఆదికాలపు క్రైస్వ విశ్వసములు, మనము ఈ పుస్తకములో చర్చించిన వాటితో సమానమని ఋజువైనది.

కాలక్రమమున వెనుకకు త్రోయబడింది

విగ్రహారాదికుల ఆలోచనలనుబట్టి సంఘ సిద్ధాంతములు భయంకరమైన మార్పులు సంతరించుకున్నవని మోషీయిము దృష్టాంతము ద్వారా మనము యిదివరలోనే చూచితిమి, మరియు దేవుని రాజ్యమునుగూర్చిన బోధకూడా ఈ విధానములనుండి తప్పించుకొనలేదని గ్రంథములు చెప్పుచున్నవి. తన రాజ్యమును స్థాపించుటకు యేసు ఈ లోకమునకు వచ్చుటను గూర్చి బ్రిటానికా నిఘంటువు వెయ్యేండ్ల పాలనను గూర్చి యీ విధంగా చెబుతుంది:

రెండవ శతాబ్దము మధ్యకాలానంతరం ఈ ఊహలన్నియు నెమ్మదిగా నెమ్మదిగా వెనుకకు నెట్టబడినవి. అయినను అవి నశించలేదు. పరిస్థితులు కూడా మారలేదు. ఒక నూతన భావము గెక్కొనబడినది. తత్వాపరమైన, వేదాంతపరమైన ఊహాలు, మరియు నీతి శాస్త్ర సంబంధమైన (నీడలు) అన్ని సంఘాలలోను వ్యాపించినవి. దీని పర్యవసానముగా భవిష్యత్తును గూర్చిన పురాతన నిరీక్షణను ఏమి చేయవలెనో తోచలేదు. మహిమాన్వితమైన క్రీస్తు రాజ్యమును అక్షరార్థమైనది కాదు అనే యీ కలలు సంఘనిర్మాణమును పాడుచేయుటకు మొదలు పెట్టినవి. వీటన్నిటిని అవములుచేయుటకు సంఘము సరియైనదిగా ఎంచబడినది.

ఆదికాలపు జనులు లేఖనాధారముగా కలిగియున్న గట్టి నిరీక్షణ యిప్పుడు భయంకరమైన కలగా భావించబడుచున్నది. యిది నిజముగా ఊహించనిది. అయినను యిది ఈ నూతన వేదాంతమునకు సరిపడనట్టిది. అయినను దేవుని రాజ్యమును గూర్చిన విశ్వాసముల పునఃపరిశీలన మూడవ శతాబ్దములోనే ప్రారంభించబడినది. మోషీయిము ఈ కాలమునుగూర్చి యిట్లు చెప్పుచున్నాడు.

క్రీస్తు ఈ లోకమునకు వచ్చి, మానవులమధ్య వెయ్యేండ్లు పరిపాలన సాగించునని ఈ కాలమును చాల పూర్వకాలమునుండి ఒక భావమున్నది. ఈ భావమునకు యింతవరకు ఎదురులేదు. కాని ఈ శతాబ్దములో ఈ భావము క్రమేపి క్షీణించినది. ఓరిజన్ సిద్ధాంతము దీనిని వ్యతిరేకించినది. ఏలననగా యిందలి కొన్ని సిద్ధాంతములు ఒకదానికొకటి పసగకున్నవి.

ఈ భూలోకముపై క్రీస్తు యొక్క పరిపాలన సిద్ధాంతమును ఓరిజన్ అతని అనుచరులు తృణీకరించుటలోని కారణమును గమనించుము. అతనిని నూతన ఆలోచనలతో ఈ సత్యమునకు సరిపడదు గనుక ఓరిజన్ దీనిని తృణీకరించినాడు. ఇది లేఖన విరుద్ధమని గాని, అసలు క్రైస్తవ్యము నందలి భాగము కాదని గాని ఓరిజన్ అనునతడు దీనిని తృణీకరించలేదు గాని, యిది అతని నూతన భావములకు సరిపడవని, ఈ

సిద్ధాంతమును తృణీకరించినాడు.

గనుక యిప్పుడు సిద్ధాంతపరమైన యుద్ధము ప్రారంభించబడినది. యేసును గూర్చి బోధించుటలో కొందరు యధార్థముగా జీవించినారు. అపొస్తలులు కూడా యిదే విధముగా జీవించినారు. వీరుగాక నాల్గవ శతాబ్దమునకు చెందిన కాన్‌స్టంటైన్ చక్రవర్తి కుమారుడగు లెక్టాంటెయన్ పేరు కూడా ఈ జాబితాలో చేర్చబడినది. గాని రానురాను నూతన ఆలోచనలు పొడిచూపినవి. రోమా చక్రవర్తి పతనమైనప్పుడు అసలు విశ్వాసము ఏవిధముగా గతించినదో గిబ్బన్ అనుచరిత్రాకారుడు ఈలాగు వివరించినాడు.

వెయ్యేండ్ల పాలనను గూర్చిన ప్రాచీన సిద్ధాంతము, యేసు క్రీస్తు యొక్క రెండవ రాకడతో సన్నిహితసంబంధము కలిగియున్నది. జస్టిన్ మార్టెర్, ఇరేనియస్ అను వారి పితరులు, వెయ్యేండ్ల పాలననుగూర్చి నిర్ధారించిరి. వీరు అపోస్తులుల శిష్యుల ద్వారా క్రైస్తవులయినవారు. వీరు మాత్రమే గాక కాన్‌స్టంటైన్ యొక్క పుత్రుడగు లెక్టాంటస్ కూడా దీనిని గూర్చి వక్కాణించినాడు. సాధారణ విశ్వాసుల పాలనవలనే యిది కనుపించును. గాని సంఘాభివృద్ధి పూర్తి అయినప్పుడు, ఈ తాత్కాలిక ప్రోత్సాహము ఆపుచేయబడును. ఈ భూమిపై క్రీస్తు పాలన సిద్ధాంతము మొదట గొప్ప దృష్టాంతముగానే కనుపించినది, గాని బైబిలు విద్యావంతులు దీనిని గూర్చి సందేహించిరి. చివరికి దీనిని అందరు తిరస్కరించి యిది ఒక పుకారుగా పరిగణించిరి. (15వ అధ్యాయము).

యేసు క్రీస్తు యొక్క యింతటి ప్రాథమిక బోధ ఆయన అనుచరుల చేత ఏ విధముగా త్రోసివేయబడినదో అర్థము చేసికొనుట అసాధ్యము. కాని మానవుడు దేవుని వాక్యము మీద ఆధారపడక, తన స్వకీయ మేధస్సు మీద ఆధారపడి యోచించినప్పుడు యిట్టిది సాధ్యమే.

### ప్రత్నామ్నాయ రాజ్యము

అయినను ఈ నాల్గవ శతాబ్దపు క్రైస్తవులకు దేవుని రాజ్యమును గూర్చిన అనేక ఉదాహరణలను గ్రహింపబడినవి. వీరి నూతన ఆలోచననుబట్టి ఈ రాజ్యము క్రీస్తు రెండవ రాకడలో స్థాపించురాజ్యము కానప్పుడు మరి ఆ రాజ్యము స్థానములో ఏమివుంచుదురు?

దేవుని రాజ్యమనగా సంఘమేనా! యిది 5వ శతాబ్దపు ప్రారంభకాలములో హిప్పో ఆగస్టీన్ గాని గట్టి విశ్వాసము ( ఈ ఆగస్టీన్ గాను చర్చ్ ఇన్ ఇంగ్లాండ్ వ్యవస్థాపకునిగా విశ్వసింపబడిన ఆగస్టీన్ కాదు.) వేయిసంవత్సరముల పరిపాలను గూర్చి బ్రిటిష్ వారి సర్వ సంగ్రహ నిఘంటువు ఈ క్రింది విధంగా వివరిస్తుంది. యిట్టి విషయములన్నియు 4వ శతాబ్దకాలమునుండి నెమ్మదిగా అంతరించినవి. ఈ మార్పు అనగా సంఘమందలి నూతన ఆలోచన - సంఘములో పుట్టిన రాజకీయ పరిస్థితి యాధారముగా ఆగస్టీను గారిచేత సంభవించినది. రాజ్యపరిపాలనా విధానముగా క్రీస్తు రాజ్యము కథోలికు సంఘమేనని మొట్టమొదటిగా చెప్పినాడు ఈ ఆగస్టీన్ గారు. వెయ్యేండ్ల పరిపాలన యేసు రాకడతోనే ప్రారంభించబడి వాక్యము నెరవేరినదని అతని వాదన. పాత కాలపు వెయ్యేండ్ల పరిపాలన సిద్ధాంతము పూర్తిగా తొలగించబడలేనప్పటికిని మూమూలు వేదాంతమునుండి ఈ విధముగా తొలగించబడినది:

దేవుని రాజ్యమనగా అది కంటికి కనుపించునది కాదనియు, ఆయన రాకడలో మాత్రమే ప్రారంభించబడునది కాదనియు, దేవుని రాజ్యమనగా సంఘమేననియు, దానికి రాజు యేసు క్రీస్తునియు సంఘము విశ్వసించుట ప్రారంభించినది. మనము వెనుకటి అధ్యాయములో చదివిన దానినిబట్టి, దేవుని రాజ్యమునుగూర్చిన లేఖన భాగముల నాధారముగా, యివన్నియు వేరని, దేవుని రాజ్యస్థాపన అనగా అది వేరే విధానమని నేను విశ్వసించాను. ఆదికాలపు క్రైస్తవులలో గ్రీకుల వేదాంతము, విగ్రహారాధన ఒక పద్ధతి ప్రకారము ప్రవేశించినదా? దానికి ఒక విధానమున్నదా? గ్రీకుల సిద్ధాంతములు మానవ శరీరములను, మనస్సులను కఠినముగాను, బలవంతముగాను పరిపాలించుచు, చివరికి వారనుకున్నది సాధించుటకైనరులను చంపుటకు కూడా వెనుకాడలేదు. ఈ భూమి పై క్రీస్తు రాజ్యమిట్లుండునా? దీనిమూలముగా సర్వోన్నతమైన స్థలములలో దేవునికి మహిమ కలుగునా? మానవులకు శాంతి సమాధానము, సంతోషము కలుగునా?

పైచెప్పబడినదే సత్యమని నీవుకూడ నమ్మిన యెడల ఈ భూమిపైదేవుని రాజ్యస్థాపనను గూర్చి బైబిలు చెప్పు ప్రతిదానిని నీవు వ్యతిరేకివే.

## కృపాపాలన

దేవుని రాజ్యమనగా ఈ లోకమున వృద్ధి జెందిన సంఘమని కొందరందురు. అట్లీది కాదనువారు మరింత లోతుగా యోచించి, దేవుని రాజ్యమనగా యేసును విశ్వసించినవారి హృదయాలలోని కృపాపరిపాలనయేనని నిర్ధారించుకున్నారు. యిట్టి యోచనను బట్టి యేసునందు విశ్వాసముంచిన వాని హృదయము రక్షకుని ఆధీనములోనుండునని భావించబడినది, గనుక మరీవిధముగా యేసు వారి హృదయాలలో వుండి పరిపాలన చేయును. యిట్టి యోచనగలవారు బైబిలునుండి ఒకే ఒక ఆధారాన్ని చూపుతారు దేవుని రాజ్యము మీలోనే వున్నది అని యేసు చెప్పినమాట వీరికి ఆధారముగాయున్నది.

మతపరంగా మనము యోచించవలసిన విషయమొకటున్నది. జనులు లేఖనములలోని ఒక మూలనున్న ఒక వాక్యమునుపట్టుకొని, దానినే ప్రామాణికముగా అంగీకరించి అనుసరించెదరు. ఇది చాల చివారకరము. సామాన్య బైబిలు బోధలకు వ్యతిరేకముగా యోచించెదరు. యిందుకు తగిన ఉదాహరణ దేవుని రాజ్యమును గూర్చిన యోచన.

ఈ క్రింద వ్రాయబడిన ఒక లేఖన భావమును చూచెదము.

దేవుని రాజ్యమెప్పుడు వచ్చునని పరిసయ్యులు ఆయననడిగినప్పుడు – ఆయన దేవుని రాజ్యము ప్రత్యక్షముగా రాదు. ఎందుకనగా ఇదిగో దేవుని రాజ్యము మీ మధ్యనే యున్నది. గనుక ఇదిగో యిక్కడనని, అదిగో అక్కడనని, చెప్పవీలుపడదని వారికి ఉత్తరమిచ్చెను.

మరియు ఆయన తన శిష్యులతో యిట్లనెను: మనుష్య కుమారుని దినములలో ఒక దినము చూడవలెనని మీరు కోరుదినములు వచ్చును గాని, మీరు ఆ దినమును చూడరు. వారు ఇదిగో ఇక్కడనని, అదిగో అక్కడనని మీతో చెప్పినయెడల వెళ్ళకుడి, వెంబడింపకుడి. ఆకాశము క్రింద ఒక దిక్కునుండి మెరుపుమెరసి ఆకాశము క్రింద మరియొకదిక్కున కేలాగు ప్రకాశించునో ఆలాగున మనుష్యకుమారుడు తన దినమున వుండును. అయితే ముందుగా ఆయన అనేక హింసలు పొంది, ఈ తరము వారిచేత ఉపేక్షింపబడవలెను. (లూకా 17:20-25).

మనముందున్న ఈ లేఖనమంతటిని మనము సరిగ్గా అర్థముచేసికోవాలి. యేసు ఎవరితో ఈ మాటలు మాట్లాడినాడో మొదట గమనించు. వారు పరిసయ్యులు, వారు యేసును తమ శత్రువుగా భావించిరి, తరువాత యేసు శిష్యులను కూడా శత్రువుగా భావించిరి.

ఈ సంఘటనలో మనకు మొదటిగా వచ్చు ప్రశ్న పరిసయ్యులు ఈ ప్రశ్నను ఏల అడుగవలసివచ్చినది? యేసు దేవుని రాజ్యమును గూర్చి బోధించుచుండగా కృపయొక్క ఆత్మీయ పాలనయే క్రీస్తు బోధ అయినప్పుడు మరియు ఆయన సందేశము యొక్క ఉద్దేశ్యము దేవుని రాజ్యమే అయినప్పుడు – ప్రతివాడు (పరిసయ్యులతో) సహా ఆయన రాజ్యము వచ్చునప్పటి గురుతులను గూర్చి కనిపెట్టనవసరము లేదుకదా? ఏలననగా వివిధ ప్రజల మధ్య, వివిధ సమయాలలో వచ్చియుండును. కాబట్టి యిప్పుడు ఈ ప్రశ్న మనకు అనవసరము. ఈ ప్రశ్న ఎప్పుడు అడిగినను, అది దేవుని రాజ్యమునుగూర్చి యేసు చెప్పిన విషయములను మాత్రమే వివరించును.

## దేవుని రాజ్యమనగా పరిసయ్యులా?

రెండవ ఆలోచన పరిసయ్యులను మాటను గూర్చి, పరిసయ్యులనగా ఎట్టివారో సువార్తలు చదివిన ప్రతివానికి తెలియును. మతపరమైన విషయాలలో వారి అధికారమునకు యేసు క్రీస్తు గర్భశత్రువని భావించినారు. యిట్టి వారియాలోచన నిమిత్తము వారు విషయసేకరణ నిమిత్తము వారు యేసును ప్రశ్నించెడివారు, క్రీస్తును పెడమార్గము పట్టింపప్రయత్నించారు, ఆయన బోధలు వినవచ్చిన వారి దృష్టిని మరల్చుటకు ప్రయత్నించారు. ఇందుకు తగిన అనేక ఉదాహరణలు నాల్గు సువార్తలలో వ్రాయబడినవి. గనుక ఈ ప్రశ్న యేసుకు ఒక సవాలుగా మారినది. నీవు పదే పదే మాట్లాడుచున్న దేవుని రాజ్యమెప్పుడు వచ్చునని పరిసయ్యుల ప్రశ్న. ఈ ప్రశ్న ఎవరడిగినను యేసు సూటిగా సమాధానమీయలేదు. దేవుని రాజ్యమునుగూర్చి సత్యములను చూడనొల్లని వారు గ్రుడ్డివారుగానే ఉండిపోయెదరు.

అందుకాయన దేవుని రాజ్యమర్మము తెలిసికొనుట మీకు అనుగ్రహింపబడియున్నది. గాని, వెలుపలనుండువారు ఒక వేళ దేవునివైపు తిరిగి పాపక్షమాపణ పొందుదురని, వారు చూచుటకైతే చూచియు, కనుగొనకయు, వినుటకై వినియు, గ్రహింపకయు నుండుటకును, అన్నియు ఉపమానరీతిగా వారికి బోధింపబడుచున్నవని వారితో చెప్పెను (లూకా 4:11,12).

క్రీస్తు సువార్త నాశించని గుంపులో పరిసయులున్నారని మనమెరుగుదుము. ఇందుకు క్రీస్తు జవాబుకూడా ఉపమాన రీతిలో యున్నది. మర్మరూపములో చెప్పబడిన క్రీస్తు ఉపమానమును మనము పూర్తిగా గ్రహించవలసిన అవసరమున్నది. దేవుని రాజ్యము మీతోనేయున్నదని యిచట యేసు పరిసయ్యులతో అనుచున్నాడు. అనగా వారి హృదయాలలో యేసు నివసించుచున్నాడని భావమా? యిచట యేసు ఉద్దేశ్యమేదనగా దేవుని రాజ్యము పాపులైన మీ మధ్య వున్నదని బావము. అందుకు యేసు పరిసయ్యులనుగూర్చి:

అయ్యో, వేషధారులైన శాస్త్రులారా, పరిసయ్యులారా, మీరు సున్నము కొట్టిన సమాధులను పోలియున్నారు. అవి వెలుపల శృంగారముగా అగపడును, గాని లోపల చచ్చిన వారి యెముకలతోను, సమస్త కల్మషముతోను నిండియున్నవి. అలాగే మీరు వెలుపల మనుష్యులకు నీతిమంతులుగా నగపడుచున్నారు గాని లోపల వేశధారనతోను, అక్రమముతోను నిండియున్నారు. (మత్తయి 23:27,28).

ఈ విధంగా పరసయ్యుల హృదయాలు పాపముతో నిండియున్నవని క్రీస్తు చెప్పచుండగా దేవుని రాజ్యము వారి మధ్య ఎట్లు నివసించును? అయితే మరి ఆయన భావమేమి?

దేవుని రాజ్యము మీకు సమీపముగా యున్నది

యేసు ప్రయోగించిన రెండు మాటల వ్యాఖ్యానమును చూచెదము. దేవుని రాజ్యము కనిపెట్టుట ద్వారా సంభవించినదని ఆయన చెప్పియున్నాడు. ఇచ్చట ప్రయోగించబడిన అసలు ఆంగ్లపదము ఆంగ్ల బైబిలునందంతట ఒకేసారి వాడబడినది. ఈ మాట వేరొకచోట కనిపెట్టియుండుట కాచుకొని యుండుట అని వ్రాయబడినవి. పరిసయ్యులను గూర్చి యేసు చెప్పినాడు (మార్కు 3:2; లుకా 6:7; 14:1) దమస్కు ద్వారములయొక్క పొలుకొరకు భటులు కాచుకొని యుండిరని వ్రాయబడినది. వెమౌత్ గారి బైబిలు తర్జుమా ఈ క్రింది విధముగా నున్నది:

ఎంత నిశితముగా మీరు కనిపెట్టినను దేవుని రాజ్యము ఆ విధముగా రాదు. మీలో అనుమాట కూడా బైబిలులో తరచుగా వాడబడలేదు. దాని మూలపదములు వాడబడినవి. ఉదా: లో, మీలో, మీ మధ్య, మీ ద్వారా మొదలగునవి అయితే మీ మధ్య అను మాట బహుగావాడబడినది.

అయితే పరిసయ్యుల మధ్య దేవుని రాజ్యమున్నదని యేసు చెప్పటలోని ఆయన భావమేమి? ఈ విషయమును బైబిలు ద్వారానే చర్చించెదము. యేసు పల్లెలో పయనించుచు, ఆయా ప్రాంతమందలి పట్టణాలకు తన శిష్యులనుపంపి సువార్తను ప్రకటించుమని ఆజ్ఞాపించినాడు. వారు చేయు అద్భుతములనుబట్టి వారు యేసును తెలుసుకొందురనియు, ప్రాబల్యము పెరిగిన పిదప యేసు వెళ్ళవచ్చునని తలంచినారు. ఆయన తన శిష్యులకీవిధంగా ఆజ్ఞాపించినాడు.

అందులో నున్న రోగులను స్వస్థపరచుడి. దేవునిరాజ్యము మీ దగ్గరకు వచ్చి యున్నదని వారితో చెప్పడి (లూకా 10:9).

యేసు తనకు తానుగా అద్భుతములను చేసినప్పుడు దేవుని రాజ్యము వచ్చియున్నదని భావించబడినది.

నేను దేవుని వ్రేలితో దయ్యములను వెళ్ళగొట్టుచున్నయెడల నిశ్చయముగా దేవుని రాజ్యము మీ యొద్దకు వచ్చియున్నది. (లూకా 11:20).

యేసు ఈ మాటలను ఏ విధానములో ప్రయోగించినాడో చూచుట చాల సుళువు. దేవుని రాజ్యము వారికి మిక్కిలి సమీపముగా వచ్చినది, లేక వారి మధ్యనేయున్నది, అనగా దానిని గూర్చిన మాటలను విను అవకాశము జనులకు లభించినదని భావము, మరియు దేవుని రాజ్యమును స్థాపించగల గొప్ప శక్తిని వారు చూచు అవకాశము లభించినది. అద్భుతములను పొలు రాబోవు యుగ సంబంధమైన శక్తులని వర్ణించినాడు. పౌలు (హెబ్రీ 6:5). దేవుని రాజ్యమునకు రాబోవు రాజు అనగా దేవుని రాజ్యము యొక్క శరీరాకారము

వారి మధ్యను ఉన్నది.

యేసు పరిసయ్యుల నెదుర్కొను సందర్భములో వారి ప్రశ్నలకు యేసు వారికి తగినట్టుగానే జవాబునిచ్చినాడు. మీరు దేవుని రాజ్యమునుగూర్చి కనిపెట్టి యుండనవసరము లేదు. మీరు చూచుటకు కన్నులు గలిగియుంటే, మీ మధ్యనున్న నన్ను చూడుడి. నేను రాబోవు కాలములో దేవుని రాజ్యము పాలించువాడను. బోధించుటద్వారా, అద్భుతములు చేయుట ద్వారా దేవుని రాజ్యమును మీ మధ్యకు తెచ్చియున్నాను, మీ సమీపమునకు తెచ్చియున్నాను. అయినను మీరు నిశితముగా ప్రశ్నించినప్పటికిని మీరు నన్ను గుర్తించలేకున్నారు. నేను నిజముగా ఎవరినైయున్నానో కనుగొనలేకున్నారు. నిజముగా యిది ద్వేషపూరితమైన తిరుగుబాటు జవాబు. కాని పరిసయ్యులాయనను తప్పుపట్టుటకు ప్రయత్నించినప్పుడాయన ఈ విధంగా జవాబునిచ్చినాడు. మనము కూడా క్రీస్తు మాటలకు భావమును వక్రీకరించకూడదు.

శిష్యులతో క్రీస్తు మాటలు

పరిసయ్యులకు జవాబిచ్చిన తరువాత యేసు తన శిష్యులవైపు తిరిగి, దేవుని రాజ్యమును స్థాపించుటకు తాను రానైయున్నానని బాహాటముగాను, స్పష్టముగాను వివరించినాడు. మొదటిగా తాను శ్రమలు పొంది మరణిం, అప్పుడు నరులనుండి వేరుచేయబడవలెనని, అప్పటినుండి ఆయన రాకడకు మనము కనిపెట్టవలెనని శిష్యులకు బోధించినాడు. భావికాలములో తాను రావలసియున్నదని, అప్పుడు పరిసయ్యుల పరిస్థితి యిప్పటివలెనే వుండునని వారికి వివరించినాడు.

మరియు ఆయన తన శిష్యులతో యిట్లనెను – మనుష్య కుమారుని దినములలో ఒక దినము చూడవలెనని మీరు కోరుదినములువచ్చును గాని మీరు ఆ దినమును చూడరు. వారు ఇదిగో యిక్కడనని, అదిగో అక్కడనని మీతో చెప్పినయెడల వెళ్ళకుడి వెంబడింపకుడి. ఆకాశము క్రింద ఒక దిక్కునుండి మెరుపు మెరసి, ఆకాసము క్రింది మరియొకదిక్కున కేలాగు ప్రకాశించునో ఆలాగున మనుష్య కుమారుడు తన దినమున ఉండును. అయితే ముందుగా ఆయన అనేక హింసలు పొంది ఈ తరమువారి చేత ఉపేక్షింపబడవలెను. (లూకా 17:22-25).

ఈ విధముగా దేవుని రాజ్యము కొరకు కనిపెట్టియుండవలెనని యేసు తన శిష్యులకు వివరించినాడు. ఒకవేళ రాకడ సంభవిస్తే, అది అందరికి సంబంధించి యుండునని వివరించినాడు.

యేసు బోధించిన యితర అంశములవలెనే దేవుని రాజ్యము మీ మధ్యనే వున్నది అని యేసు బోధించిన విషయమును కూడా యోచించెదము. 7వ అధ్యాయములోని విషయములను కూడా చర్చించినప్పుడు దేవుని రాజ్యమనగా మన హృదయాలలోని కృపాసామ్రాజ్యమనుటకెట్టి యాధారములును లేవు. లేఖనమందలి ఒకే వాక్యమును విశ్వసించుట చాల ప్రమాదకరము. యిట్టి వచనములను సందర్భసహితమైన యితర వాక్యములతో చదివి, వాటి భావమును గ్రహించవలెనుగాని, మొత్తము బైబిలు బోధలకు వ్యతిరేకముగా బోధించినప్పుడు, దాని ఫలితముగా మన వ్యక్తిగత నాశనమును కొని తెచ్చుకొందుముగాని, అంతమాత్రమున అనగా వాక్యమును తప్పుడుగా అర్థముచేసికొనినంత మాత్రమున అది దేవునికి అగౌరవము మాత్రము కాదు.

దేవుడు స్త్రీ, పురుషుల హృదయాలలో జీవించగలడనుటకు స్పష్టమైన వాక్యాధారములున్నవి. తమను ప్రేమించి, తమ యందు విశ్వాసముంచిన వారి హృదయాలలో దేవుడు, క్రీస్తు నివశించునను గొప్ప సత్యమును వివరించు అనేక బైబిలు ఉదాహరణలున్నవి. క్రీస్తులో ఆత్మీయ దేవాలయమును కనుగొనినట్టు అపొస్తలులు ప్రముఖముగా బోధించిరి. ఈ దేవాలయములో దేవుడు ఆత్మ రూపములో నివసించును, భావికాలమందు కూడా ఆయన జీవించగలవాడు ఇదిగో దేవుని నివాసము మనుష్యులతో కూడ వున్నది. ఆయన వారితో కాపురముండును... (ప్రకటన 21:3). అయితే ఈ నివాసమునకు, దేవుని రాజ్యనకు భేదమున్నది. దేవుడు తన రాజ్యములో పరిపాలన చేయును, తన దేవాలయములో నివశించును.

సారాంశము

దేవుని రాజ్యమునుగూర్చి యేసును, ఆయన శిష్యులును చేసిన ప్రసంగము 7వ

అధ్యాయములో చూచిన తరువాత ఆయన అసలు సందేశమునకు, నేటి క్రైస్తవ బోధలకు తేడా గలదని తెలియుచున్నది.

తమ మరణానంతరు యవ్వనదశలోవున్న, సంఘమునకు వెలుపల, లోపల విశ్వాస కాలుష్య మేర్పడి సంఘ విశ్వాసము పాడగునని అపొస్తలులు ముందుగానే హెచ్చరించినట్లు 7వ అధ్యాయము ప్రారంభములోనే చూచితిమి.

కొందరు అధికారిక చరిత్రకారుల నాధారముగా, అపొస్తలుల తరువాత కొన్ని శతాబ్దముల వరకు గల చరిత్రను చూచితిమి. సంఘమునకు సంబంధించి రెండవ శతాబ్దపు ద్వితీయార్థ భాగములో సంఘము నూతన విశ్వాసముతో జీవించినట్లు తెలియుచున్నది. గ్రీకుల వేదాంతము క్రైస్తవ సంఘములో ప్రవేశపెట్టబడినది. అటుపిమ్మట విగ్రహారాధికులను ఆకర్షించుకొనుటకుగాను ఈ గ్రీకు వేదాంత విధానము బాహాటముగానే ప్రవేశపెట్టబడినది. ఈ విధంగా విగ్రహారాధన విదానము సంఘ విశ్వాసమునకు జోడించబడి, అప్పటికి పురాతన విశ్వాసము గలవారికి హింసలు, శ్రమలు ప్రారంభించబడినవి.

సంఘములో వ్యతిరేకతలు, తిరుగుబాటుకు చోటు చేసుకున్నవి. వీటన్నిటికి మూలకారణము యేసు క్రీస్తు ఈ లోకమునకు వచ్చి దేవుని రాజ్యమునుస్థాపించి స్థిరపరచుననునది వీరందరికి ముఖ్యాంశమైయున్నది. సుమారు క్రీ॥శ॥ 300 సం॥ల ప్రాంతములో యిది గొప్ప వివతముగా పరిణమించినది.

క్రీస్తు తన సంఘముపై ఆదిపత్యము కలిగియున్నాడు గనుక దేవుని రాజ్యము స్థాపించబడినదని 4వ శతాబ్దములోనే ఊహించబడినది. అయినను సిద్ధాంతపరముగా సంఘములోపభూయిష్టమైనది.

ఒకని హృదయము దైవిక విషయములవైపు మరల్చబడినప్పుడు సర్వాధిపతియైన దేవుడు ఆ వ్యక్తి జీవితమును ఏలును అని ఇదే, దేవుని రాజ్యమని ఇటీవల కాలములో భావించబడినది. ఈ సందర్భము కొరకు మనము ఒకే ఒక బైబిలు వాక్యమును చూచెదము. దేవుని ర్జాజ్యము మీ మధ్యనున్నది. ఇది మోసకారులైన పరిసయ్యులనుద్దేశించి యేసు చెప్పినాడు. వీరు దేవుని బిడ్డలుకారని యేసు తలంచినాడు. మీ మధ్యను అనగా ఆయన వారి మధ్యవున్నాడు గనుక, ఆయనే కేంద్రమైయున్నాడు గనుక దేవుని రాజ్యము మీ మధ్యవున్నదని చెప్పి యుండవచ్చును. గానా దేవుని రాజ్యమును గూర్చి బైబిలిచ్చుచున్న నిర్వచనము విశ్వాసి హృదయము ఏలుటకాదని రుజువగుచున్నది.

పురాతనమార్గమును గూర్చి కోరుట

ఆదికాలములో ఇశ్రాయేలీయులు నిజమైన దేవుని నారాధించుటమాని, ప్రక్కకు తొలగిరి. తనవైపు మరలుమని దేవుడు వారిని కోరుచున్నాడు.

యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు – మార్గములలో నిలిచి చూడుడి పురాతన మార్గములనుగూర్చి విచారించుడి. మేలు కలుగువమార్గమేది అని అడిగి అందులో నడుచుకొనుడి, అప్పుడు మీకు నెమ్మది కలుగును. అయితే వారు – మేము అందులో నడుచుకొనమని చెప్పచున్నారు. (యిర్మీయా 6:16).

నేటికాలమందలి సంఘములకు ఆయన ఏవిధమైన సలహా యిచ్చియుండును?

## ౯వ అధ్యాయము

## దేవుని రాజ్యము సాధ్యపరచబడెను

సిలువలో యేసు మరణము క్రైస్తవ సందేశాలలో చాలా మందికి ములాంశమును, ముఖ్యాంసమైయున్నది. అయితే క్రీస్తు యొక్క పని అనబడే పుస్తకంలో ఆయన సిలువ కార్యము బలిదానము అసలు పేర్కొనబడలేదంటే నీకు ఆశ్చర్యము కలుగవచ్చు. ఇందుకు కారణము సిలువపైయేసు మరణము అది ముగింపు కాదు గాని ఒక ముగింపునకు మార్గమని వారు తలంచియుండవచ్చు. కాని దేవుని రాజ్యము ఈ భూమి పై స్థాపించబడినప్పుడు, స్త్రీ, పురుషులందరూ సృష్టికర్తతో సరియైన సంబంధము కలిగియుమడెదరని లేఖనముచెప్పచున్నది. ఆ సత్సంబంధము ఏ విధముగా సంభవించునో యిప్పుడు మనము యోచించెదము. ఇప్పుడు మనము యేసును గొప్ప శక్తిగల రాజుగా చూడక, ఒక విధేయుడైన, ప్రేమ పూర్వక మానవునిగాను, మానవాళి సంక్షేమము నిమిత్తము తన ప్రాణమును సహితము అర్పించగల గొప్ప విధేయునిగా చూసున్నాము.

### అయితే ఆయన బలిదానము సాధించినదేమిటి?

మానవుడు ఈ లోకమున చరించిన పురాతనకాలము నుండి సృష్టికర్తకు, మానవునికి మధ్య పెద్ద అడ్డు బండ ఒకటున్నది. ఈ అడ్డు బండను బైబిలు పాపమనిపిస్తుంది. అయితే పాపమును పూర్తిగా తొలగించి దేవునితో మానవుని ఐక్యము చేయుటయే యేసు తన మొదటి రాకడలోని అంతర్యము. పాపమనగా అర్థమేమి? అది ఏ విధంగా పుట్టినది? అనువాటిని ఈ అధ్యాయములో పరిశీలించి, అటు తరువాత ఈ లోకము యావత్తును రక్షించగల యేసు విజయమునుగూర్చి ఈ అధ్యాయములో చూచెదము.

### పాపమనగా నేమి?

బైబిలునందంతట దేవుని రాజ్యముతో బాటు పాపము కూడా కనబడుతుంది. ఆదికాండము నుండి ప్రకటన వరకు పాపమునుగూర్చి చదువగలము. లేఖనము యొక్క ఆది అంతముల మధ్య పాపమునుగూర్చి వందలాది ఉదాహరణలున్నవి. అవిధేయత, అన్యాయము, అక్రమము మొదలైన మాటలు కూడా పాపమునకు చేర్చితే యివి లెక్కకు మించి రెట్టింపగును. అప్పుడు లేఖనమునందలి ప్రతి పుస్తకములోను పాపము అనేమాట వ్రాయబడియుండును.

పాపమునుగూర్చి నీకేమి అర్థమైనదని అడిగితే, దొంగతనము, అబద్ధము, నరహత్య వంటి తప్పిదములన్ని మనలో చాలమంది చెప్పుదుము. వేరు విధంగా చెప్పాలంటే మానవుడు చేసే తప్పిదమును పాపమని అంటాము. అయితే పాపమను మాటకు బైబిలులో మరింత క్లుప్త సమగ్రభావమున్నది. దైవావేశమున వ్రాసిన గ్రంథకర్తలు పాపమనగా నీతిమార్గమునుండి తప్పిపోవుట అని, వక్రమార్గమున పయనించుటయని వ్రాసిరి. ఇందుకు ఉదాహరణగా న్యాయాధిపతులు 20:16 చూచెదము. ఆ సమస్త జనములో నేర్పరచబడిన ఏడువందల మంది ఎడమ చేతివాటముగలవారు. వీరిలో ప్రతివాడును గురిగా నుంచబడిన తలవెంట్రుక మీదికి వడిశెలరాయి (గిరి) తప్పక విసరగలవాడు యిచట తప్పక అను పదమును మరికొన్ని చోట్ల వందలాదిసార్లు పాపము, అని తర్జుమా చేయబడింది.

పాపమనగా మార్గమువిడచుట, గురి తప్పుట లేక అనుకున్నది సాధించలేకపోవుట అని కూడా అర్థమున్నది. ఈ గురి తప్పుట యను మాటను క్రొత్త నింబంధనలో వేరు విధముగా ప్రయోగించిరి.

అందరునుపాపముచేసి దేవుని మహిమను పొందలేకపోవుచున్నారు (రోమా 3:23). దేవుని మహిమ భౌతికముగా కనబడుటయేగాక యిది దేవుని సంపూర్ణ గుణ లక్షణమని తెలియుచున్నది. ఒకసారి మోషే దేవుని ఈ విధముగా ప్రార్థించినాడు. దయచేసిన నీ మహిమను నాకు చూపుము (నిర్గమ. 33:18). దేవుడతని మొర వినియు ఆయన తన నైతిక గుణములను ఈ విధముగా ప్రదర్శంచినాడు.

అతి యెదుట యెహోవా అతని దాటి వెళ్లుచు, యెహోవా కనికరము, దయ, దీర్ఘశాంతము, విస్తారమైన కృపాసత్యములుగల దేవుడైన యెహోవా... ఆయన ఏ మాత్రమును దోషులను నిర్దోషులగా ఎంచక... (నిర్గమ. 34:6,7).

దేవుని మహిమ యనునది ఆయన నైతిక గుణము అని యోహాను కూడా వివరించినాడు. అతను యేసునుగూర్చి చెప్పుచు:

తండ్రివలన కలిగిన అద్వితీయకుమారుని మహిమవలె మనము ఆయన మహిమను కనుగొంటిమి (యోహాను 1:14).

యేసు ఈ లోకమున ఉన్నప్పుడు ఆయన దేవుని మహిమను బాహాటముగా కనుబరచలేదు. యేసు దేవుని గుణమును మాత్రమే ప్రతిబింబించినాడు. దేవుని మహిమయనగా ఆయన గుణముల సారాంశమని అర్థము. ఈ విషయము 3వ అధ్యాయములో వివరించబడినది. పౌలు యొక్క భావములో దేవుని మహిమను పొందలేకపోవుట కూడా పాపమే. ఈ భావమునుబట్టి అందరూ పాపముచేసిరి అనుట భావ్యమే. బైబిలులో పాపమునుగూర్చి వ్రాయబడిన యితర వాక్యములను కూడా చూచెదము.

సకల దుర్నీతియు పాపము (యోహాను 5:17).

ఆజ్ఞాతి క్రమమే పాపము (యోహాను 3:4).

ఈ రెండు వాక్యములు ఒకే భావమును తెలుపుచున్నవి. మూడవ అధ్యాయములో దేవుని నీతి, న్యాయములను చూచితిమి. ఈ వాక్యములు దేవుని గుణ లక్షణములను సూచించుచున్నవి. మానవుని అవినీతి, ప్రేమలేక పోవుటయనునవి లేఖానుసారముగా పాపము. యివిలేనప్పుడు అతని జీవితము వృథా. ఇదేవిధముగా పాపమనగా న్యాయము లేకపోవుట యని అర్థము. దేవుని నియమమును మానవుడు జీవిత నియమముగా పాటించాలి. ఆ నియమము పాటించనప్పుడు అతడు పాపి.

దేవుని చిత్తమును మానవుడు ఎరిగనప్పటికిని అతడు పాపముచేయరాదు. దేవుని నియమము తెలియకపోయినను అతడు తెలిసికొని, దానిని పాటించాలి. లోక సంబంధముగా కూడా ఒకడు తప్పచేసి, అవి తప్పు అని నాకు తెలియదు గనుక క్షమించునని మనమెవరిని అడుగలేము.

మానవుడు పాటించడానికి దేవుడు కూడా కొన్ని నియమ నిబంధనలు ఏర్పరిచాడు. మనము చేయవలసినవి, చేయరానివి బైబిలూలో అనేక ఉదాహరణలు వ్రాయబడినవి. ఈ నియమములను ఎరిగియుండియు వాటిని అనుసరించనియెడల అది గొప్ప పాపము. దేవుని ఆజ్ఞలను పాటించక, వాటిని అతిక్రమమించినవాడు పాపుచేసినవాడగును. వేరు విధంగా చెప్పవలెనంటే దేవుడు గీసిన గీతదాటినట్లే అని అర్థము.

రెండు కారణములకు మనము పాపులమగు అవకాశమున్నది. మొదటిదిగా మనము దేవుని లక్షణములను పొందుటలో నిఫలమైనప్పడు రెండవదిగా దేవుని ఆజ్ఞలను ఎరిగియుండియు, వాటిని అనుసరించనప్పుడు మనము పాపముచేసిన వారమగుదుము. మొదటి రకమైన పాపము ఒక వ్యక్తి యొక్క గాని, ఒక సంఘము యొక్క గాని పరిస్థితిని తెలుపును రెండవ రకము దేవుని చిత్తము నెరిగినవారు దేవుని ఆజ్ఞలకు అతిక్రమించుట అని భావము.

సర్వసామాన్యమైన పాపము

పాపమునుగూర్చిన వివరణను చూచియున్నాము. మానవాళి అందరూ పాపములో యున్నారని విని ఆశ్చర్యపడవచ్చును. పౌలు చెప్పిన మాటలను మన మెరుగుదుము అందరును పాపముచేసియున్నారు – యిట్టి నిర్వచనములు యింకనూ అనేకములున్నవి.

... యూదులెమి, గ్రీసుదేశస్థులేమి అందరును పాపమునకు లోనైయున్నారని యింతకుముందు దోషారోపణ చేయున్నాము (రోమా 3:9).

లేఖనము అందరిని పాపములో బంధించెను (గలతీ 3:22).

...లోకపాపము... (యోహాను 1:29).

ఇందునుబట్టి పాపమనునది ఈ లోకమందంతట నిర్మింపబడియున్నదని తెలియుచున్నది. మానవ ప్రభుత్వ నియమములను బట్టి ప్రతి ప్రభుత్వము అది పరిపాలింపబడుటకు శాశన నిర్మాణముండును. ఆ శాసనాధారముగా దేశ ప్రజలు పరిపాలింపబడెదరు, మరియు ఆ దేశములో జన్మించినవాడు తనకు యిష్టమున్నను, లేకపోయినను ఆ దేస నియమములను పాటించవలసినదే. ఇదే విధంగా ఈ భూమిపై జన్మించిన ప్రతివాడు పాపనైజమును కలిగియుండును. ఇది మానవులనైజమైయున్నది.

మానవ సంఘములో ప్రతి క్రియ పాపభూయిష్టమే. గనుకనే పాపము మరణమును ఆధారముచేసికొని యేలుచున్నది (రోమా 5:21).

## పాపముయొక్క మూలము

పాపము రాజ్యమేలుచున్న ఈ భూమిపై జన్మించిన మనకు - పాపముయొక్క మూలమును వివరించుట అంత సులభము లేదు. పాపము యొక్క మూలము మానవుల అనుదిన జీవితములో పాలిభాగముగా వుండి, దాని ఫలితములు సర్వసాధారణములుగా వున్నవి. సత్యము చెప్పవలెనని ఈ పాపరాజ్యములో పాపముయొక్క మూలములు లెక్కలేనన్ని.

పాపముయొక్క మొదటి ఫలితము, దేవునినుండి వేరగుట. అనగా దేవునితో సన్నిహిత అనుభవమును మనమెన్నడూ పొందము. ఈ పర్యవసానము నుండి తప్పించుకొనుట మనకు అసాధ్యము, కష్టతరము కూడా కావచ్చును, గాని సృష్టికర్తకు మానవునికి మధ్య ఈ పాపము ఒక అడ్డుగోడను సృజించునని బైబిలు స్పష్టముగా బోధించుచున్నది.

మీ పాపములు ఆయన ముఖమును మీకు మరుగుపరచెను గనుక ఆయన ఆలకింపకున్నాడు (యెషయా 59:2).

ఏలయనగా శరీరానుసారమైన మనస్సు దేవునికి విరోధమైయున్నది. (రోమా 8:7).

ఈ ప్రకృతియంతటిలో ఈ భూమి చాల దురదృష్టమైనట్టిది. పరలోకమందు నీ చిత్తము నెరవేరుచున్నట్లు అని యేసు ప్రభువే ఒప్పుకొనుచున్నాడు. అనగా ఈ భూమికాక, మిగిలిన ప్రకృతి, అనంతాకాశములు మొదలగు అన్ని స్థలములలోను ఆయన చిత్తము నెరవేరుచున్నది గాని ఈ భూమిపై అది నెరవేరుట లేదు. ఒక విధంగా చెప్పవలెనినిన, దేవుడు ఈ లోకపాపమునుబట్టి ఈ భూమిని దృష్టించలేకున్నాడని భావము.

నీ కనుదృష్టి దుష్టత్వము చూడలేనంత నిష్కళంకమైనదిగదా (హబ. 1:13)

గనుక దేవుడు వచ్చి తన రాజ్యమును స్థాపించి, మన మధ్యను నివసింపవలెననిన, ఏదొక విధముగా ఈ భూమిపైనుండి పాపము యావత్తును తీసివేయాలి.

పాపము యొక్క మరియొక పర్యవసానమేమనగా, పాప ఫలితముగా ఈ భూమి శ్రమలు, మరణముతో నిండియుండును. అయినను పాపము ఈ లోకమున సర్వసాధారణము గనుక కేవలము పాపమువలన మరణము కలుగదని కొందరనవచ్చు. గనుకనే ఇందునుగూర్చి బైబిలులో స్పష్టముగా వ్రాయబడినది.

పాపముయొక్క జీతము మరణము (రోమా 6:23).

... పాపము పరిపక్వమై మరణమును కనును (యాకోబు 1:15).

రెండవ అధ్యాయములో చెప్పిన బైబిలు ప్రవచనము యిచ్చట పేర్కొనదగినది. మరియు దేవునిరాజ్య స్థాపన చివరిదశలో వున్నప్పుడు మరణము యిక వుండదు (ప్రకటన 21:14). దీని అర్థము మరణమునకుములకారణమైన పాపము సంపూర్ణముగా తీసివేయబడును. అనగా దేవుని రాజ్యమునకు అతి ముఖ్యాంశమేమనగా దేవుడు ఈ లోకమును తనతో సమాధానపరచుకొని, పాపమును సంపూర్తిగా తొలగించుటకైన తన సంకల్పమును నెరవేర్చుకొనును. పాపమును క్షమించెదనని దేవుడు అబ్రాహామునకు వాగ్దానము చేసియున్నాడు గాని దీనిని మరింత లోతుగా చర్చించి తెలిసికొనుటకు బైబిలు ప్రారంభమును కూడా చూచెదము. మానవాళికి పాపము మీద మక్కువ ఏర్పడి, ఈ లోకాధిపత్యమును మానవుడు ఏ విధముగా సాధించినాడో మనము యిచట చూడగలము.

## పాపముయొక్క ఆరంభము

ఈ పాఠ్యభాగములో ఏదెను వనమందు నిజముగా జరిగిన సంఘటనలను చూచెదము. యేసును వెంబడించు ప్రతివాడు చూచునదికూడ ఇదియే. ఆదాము, హవ్వలను చారిత్రక ప్రముఖులుగా ఆయన చిత్రించినాడు. మరియు పాపములో పడిన విధానము యాదృచ్ఛికమని వ్రాయబడినది (మత్తయి 19:4,6). మరియు క్రొత్త నిబంధనను వ్రాసిన అపొస్తలులు కూడా యిదే విధముగా తలంచిరి. పాపపరిహారమును గూర్చిన దైవ, మానవసిద్ధాంతము యావత్తు యిత ఏ సిద్ధాంతములతోను పోల్చలేనట్టిదైయున్నది, ఊహాతీతమైనట్టిదైయున్నది.

బైబిలునందలి ప్రారంభ దృశ్యములు చాల ఆనందమైనట్టివి. (ఆదికా. 2) నూతనముగా సృజించబడిన యీ దంపతులు ఒక అందమైన వనములో తినుటకు ఉపయోగపడు ఫలవృక్షములతో నిండిన వనములో నివసించిరి. ఈ వనమందలి వృక్షజాలమును, భూమిని తడుపుటకు దేవుడు నదులు, సముద్రములను సృజించినాడు. ఆదాము, హవ్వల ఆనందమును హరించగల ఏజీవియు అచట లేవు. అన్నిటికన్న వారి ఆనందమునకు ముఖ్యకారణము దేవునితో, వారికిగల సంబంధము నోటితో ఉచ్ఛరించలేని ఒక సంతోష విధానములో వారు తమ సృష్టికర్తతో చరించిరి. ఆయన తననుగూర్చి వారిద్దరికి అన్ని విధాములా తెలియబరచినాడు. వారికి సమస్తము బోధించినాడుఈ సరియైన విధానములో జీవించునట్లు ఈ యిద్దరిని హెచ్చరించినాడు.

అయితే దేవునియొక్క ఈ ఉద్దేశ్యము చెడిపోయినది. కేవలము ప్రపంచమును సృజించుటద్వారా ఆయన ఉద్దేశ్యము తృప్తి జెందలేదు. భౌతిక విషయములనుబట్టి దేవుడు బహుకొద్దిగా మాత్రమే ఆనందించుచున్నాడని కీర్తన గ్రంథములో చూచెదము.

గుఱ్ఱముల బలమునందు ఆయన సంతోషించడు. నరుల కాలిసత్తువ యందు ఆయన సంతోషించడు.

ప్రేమతో ఆయుననుగూర్చి స్పందించిన వారియందు ఆయన నిజముగా ఆనందించునని కీర్తనల గ్రంథకర్త బ్రాయుచున్నాడు.

ప్రేమతో ఆయుననుగూర్చి స్పందించిన వారియందు ఆయన నిజముగా ఆనందించునని కీర్తనల గ్రంథకర్త వ్రాయుచున్నాడు.

తనయందు భయభక్తులుగల వారియందు, తన కృపకొరకు కనిపెట్టువారియందు యెహోవా ఆనందించువాడైయున్నాడు. (కీర్తన 147:10,11).

ఆదాము, హవ్వలు ఈ భూమిపైయదాలాపముగా తిరుగుచు తమతమ పనులు చేసుకొనుచుండగా యెహోవాకు వారియందు ఆనందము లభించలేదు. లేక రోబోట్స్ యంత్రములవలె బానిస జీవితములో దేవునికి లోబడునట్లు వారికి స్వేచ్ఛనివ్వలేదు గాని, ప్రజలు ఏదిమంచిది, ఏది చెడ్డది అని యోచించుకొని, వారు దేవునికి మంచి నడవడిక గల జనులుగనుండుట, స్వేచ్ఛతో ఆయన ఆజ్ఞకు లోబడునట్లు కోరెను, అవసరమని తెలియుచున్నది.

దీనిని దృష్టియందుంచుకొని దేవుడు ఆదాము, హవ్వలకు ఒక పరీక్షను పెట్టినాడు. ఈ దంపతులకు గొప్ప ఆకలిని పుట్టించు ఒక చెట్టును చూపించి, దాని పండ్లను తినవలదని, అసలు ఆ చెట్టును తాకవలదని ఆజ్ఞాపించినాడు.

... ఈ తోటలోనున్న ప్రతి వృక్ష ఫలములను నీవు నిరభ్యంతరముగా తినవచ్చును. అయితే మంచిచెడ్డల తెలివినిచ్చు వృక్షఫలములను తినకూడదు. నీవు వాటిని తినుదినమున నిశ్చయముగా చచ్చెదవని నరునికాజ్ఞాపించెను. ( ఆదికా. 2:16-17).

దేవుడు తనకనుగ్రహించిన జ్ఞాన సంపత్తితో ఆదాము దేవుడు చెప్పిన యీ మాటలను పూర్తిగా అర్థముచేసికొనినాడు. యిప్పుడు ఆ చెట్టు ఫలములమీద వారికి ఆశలేదు. వారు ఎన్నో మారులు ఆ చెట్టు క్రిందనుండి నడిచి యుండవచ్చును. వారు నడుచునప్పుడు దానిని తాకకుండ జాగ్రత్తపడి యుండవచ్చును. అట్లు తాకి, తమ నాశనమును వారే కొనితెచ్చుకొందురా? అది మనమెరుగము అయినను దేవునికి అవిధేయులగుటకు వారిని ఏ శక్తియు శోధించలేదు.

కాని ఒక దినమున హవ్వ ఒంటరిగానున్నప్పుడు ఒక సర్పము ఆమె యొద్దకు చేరినది ఈ సర్పమునకు కొంత వివేచనజ్ఞానము, మాట్లాడుశక్తి యున్నది. యిప్పుడు ఆ సర్పము ఈ స్త్రీ మనస్సులో కొన్ని అనుమాన బీజములను నాటడానికి ప్రయత్నించింది.

ఇది నిజమా? ఈ తోట చెట్లలో దేనిఫళములనైనను మీరు తినకూడదని దేవుడు చెప్పెనా? అని అడిగింది.

ఇందుకు హవ్వ చెప్పిన జవాబునుబట్టి ఆమె దేవుడు చెప్పిన వాక్యములను అర్థముచేసికొన్నదని తెలియుచున్నది.

ఆ స్త్రీ - ఈ తోట చెట్ల ఫలములను మేము తినవచ్చును. అయితే ఈ తోట మధ్యనున్న చెట్టు ఫలములనుగూర్చి దేవుడు మీరు చావకుండునట్లు వాటిని తినకూడదనియు, వాటిని ముట్టకూడదనియు చెప్పెనని సర్పముతో అనెను. (ఆదికా. 3:1-3).

దీనిని సర్పము త్రోసిపుచ్చినది. దేవుడు తన ఉనికిని కాపాడుకొనుటకై అట్లు ఆజ్ఞాపించినాడని వాదించినది. మీరు దీనిని తినిన వెంటనే దేవునితో సమానముగా

జ్ఞానవంతులయ్యెదరని, మిక్కిలి ఆశ్చర్యకరమైన జ్ఞానము, అవగాహన కలుగునని ఆశచూపినది. మీరు చావనే చావరని చెప్పినది.

మీరు చావనేచావరు. ఏలయనగా మీరు వాటిని తినుదినమున మీ కన్నులు తెరువబడుననియు, మీరు మంచిచెడ్డల నెరిగినవారై దేవతలవలె ఉందురనియు దేవునికి తెలియునని స్త్రీతో చెప్పగా... (4,5 వచ).

ఆ స్త్రీలో ఆత్రుత పెరిగినది. మాట్లాడే ఈ సర్పము నిజమే చెప్పినదా? తెలివి జ్ఞానవములను సంపాదించుకొనుటకు కేవలము మరణమే ఆటంకముగాయున్నదా? ఆమెలో ఎత్తబడిన అనుమాన విత్తనము పెరిగి పెద్దది అగుట ప్రారంభించినది. ఆ చెట్టునవున్న పండు గొప్ప ఆకర్షణగా వ్రేలాడుతుంటే, హవ్వకు దేవునియెడలగల విశ్వాసము సన్నగిలుతుంది. యిక మరణమే ఆమెకు శరణ్యం, నెమ్మదిగా ఒక పండును ఆమెకోసి తిన్నది. యింతలో ఆమె ఆదామును చూచి, తన పనికి కొంతసంజాయిషీ చెప్పకొని, ఒక పండును ఆదామునకు యిచ్చినది. ఈ విధంగా పాపము ఈ లోకములోనికి ప్రవేశించినది.

ఆజ్ఞాతిక్రమ ఫలితము

ఆదాము, హవ్వలు ఏమి చేసిరో యోచించుము, వారు ఏదోయా దృచ్ఛికముగా చేసిన పొరపాటు మూలముగా దేవునికి అవిధేయులుకాలేదు. అయితె యిది దేవునికి ఒక సవాలుగా నిలచినది. వారు ఆజ్ఞను అతిక్రమించిననాడు నిశ్చయముగా చనిపోదురని దేవుడాజ్ఞాపించినాడు. వారు చేసిన పనినిబట్టి మేము నిన్ను విశ్వసించము అని చెప్పినట్టున్నది. వారికి దేవుడు తాను సృష్టికర్తనని, బోదకుడనని వారికి కనుబరచుకొనినాడు. అయితే ఆదాము హవ్వలు గర్విష్ఠులై కనురెప్ప పాటున దేవునితో సమాన జ్ఞానము పొందనాసించినారు. వారు దేవుని చిత్తమును జయించుటకు తమ స్వంత జ్ఞానమునుపయోగించినాడు. దేవుని ఆధిక్యతను వారు సవాలుగా గెకొనిరి.

సర్వశక్తిమంతుడు, సర్వోన్నతుడు, నీతికార్యనిర్వాహకుడైన దేవునికిది ఒక సవాలుగా నిలచినది గనుక వారి అవిధేయతకు మరణమును అపరాధ రుసుముగా యోచించినాడు. పాపులైన వారికి మరణ దండనను రాబోవు పాఠాలలో చూచెదము.

దేవునియొక్క కోపము వెనువెంటనే ప్రదర్శింపబడలేదు. వారు తమనూతన స్థితిని చూచుకొనుటకు దేవుడు కొంత సమయాన్ని వారికనుగ్రహించాడు. తినవద్దనిన ఫలము ఈ దంపతుల కడుపులోనికి వెళ్ళి వారికన్నులు వేరువిధంగా చూచునట్లు వారి కన్నులు తెరచినది. ( ఆదికా. 3:7). వారు మొట్టమొదటిగా తాము దిగంబరులుగావున్నామని గ్రహించిరి. గతములో స్వాభావికులుగానున్న వారిపుడు సిగ్గుతో పొదలచాటుకు పారిపోయారు. వారి పాపమంతయు దిగంబరులుగా క్రోడీకరించబడినది. తమ్మును తాము తక్షణమే కప్పుకొనవలెనని తలంచి, వారిరువురు తమకు చేరువలోవున్న అంజూరపు ఆకులను వస్త్రములుగా కప్పకున్నారు. ఇది చాల పేర్కొనదగిన గొప్ప కార్యము. వారి గొప్ప పాపమునకు ఫలితముగా వారిప్పుడు తమ శరీరములను కప్పుకొనవలెనని తలంచినారు యిక దేవుని సమక్షములో దిగంబరులుగా రాలేకపోవుచున్నారు.

అయితే యికవారు తమ భయంకర పరిస్థితినెదుర్కొను సమయ మాసన్నమయినది. గతములో వారి జీవితమునకు ఆనందమునకు కారణ భూతమైన శబ్దము యిప్పుడు వారికి వినిపించగా వారిలో భయముపుట్టినది. ఆదామా! నీవెక్కడ అని దేవుడు పిలిచాడు. యిప్పుడు ఆదాము చెట్లచాటున దాగియున్నాడు. తన పాపము దేవుని దృష్టినుండి కనుమరుగు కాదని అతను గ్రహించినాడు. సృష్టికర్తనుండి ఈ పాపము మూలముగా వేరు చేయబడినానని అతడు గ్రహించినాడు. వారిమధ్యగల సత్సంబంధము తెగిపోయినదని గ్రహించినాడు.

నేను తోటలో నీ స్వరమువినినప్పుడు దిగంబరినిగా ఉంటిని గనుక భయపడి దాగుకొంటిననెను. అందుకాయన – నీవు దిగంబరివని నీకు తెలిపినవాడెవడు? నీవు తినకూడదని నెను నీకాజ్ఞాపించిన వృక్షఫలములు తింటివా? ( ఆదికా. 3:10,11).

సిగ్గుముఖాలతో ఆ యిద్దరూ చెట్ల చాటునుండి దేవునికి ఎదురుగా వచ్చి నిలబడ్డారు. వారి పనికి ప్రతిఫలముగా శిక్షననుభవించనున్నారు. య్పిడు ఆ ముగ్గురికి అంధకారము అలముకొని, తోటనుండి బయటికి నెట్టబడ్డారు. దేవునికి, మానవునికి మధ్య ఒక్క ఆశాకిరణము మాత్రమే కనుపిస్తుంది దాని ద్వారా ఆదాము, హవ్వల శాపవిముక్తి కనుపిస్తుంది.

ఆదాము శాపము

ఆదాము శిక్ష చాల కఠినమైనది. భూమిని దున్ని పంట పండించుటకై అతడు జీవితాంతము చెమట ఓడ్చ వలసినదే. యిప్పుడు భూమికూడా యితని మూలముగా శిక్షింపబడినది. అతి కష్టముగాను దుఖముతోను పంటలు పండాలి. చివరిగా మానవుడు చనిపోయి, తాను నిర్మింపబడిన మంటిలో కలిసిపోవాలి. (ఆదికా. 3:17-19).

ఈ శాపము కేవలము ఆదామునకు మాత్రమే పరిమితముకాలేదు. సమస్త పురుష సంతానము ఈ శిక్షననుభవించవలసినదే. అతని పాపనైజ సందర్భములో క్రొత్తనిబంధన వ్యాఖ్యానము చాల స్పష్టముగాయున్నది.

ఒక మనుష్యునిద్వారా పాపమును పాపముద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో, ఆలాగుననే మనుష్యులందరు పాపముచేసినందున మరణము అందరికి సంప్రాప్తి ఆయెను. (రోమా 5:12).

పాపము, దాని మూలమునుగూర్చి రెండు విషయములు యిచట వివరించుట మంచిది. మొదటిదిగా పాపము, దాని మూలము, దాని పర్యవసానమును బైబిలు ఎల్లప్పుడు మానవునికి (పురుషునికి) అంటగడుతుంది. మానవుని దుస్థితికి వేరెవ్వరూ కారకులు కాదు. ప్రతి వాడును తన స్వకీయమైన దురాశచేత ఈడ్వబడి మరులుకొల్పబడినవాడై శోధింపబడుచున్నాడు. (యాకోబు 1:14).

రెండవదిగా పాపమునకు శిక్షయైన మరణము మూలముగా మానవుడు యిక జీవించడు. మరణమైనవాడు నిత్యుడై జీవించగలడనుట బైబిలుబోధకు వ్యతిరేకము. మరణము మనకు శిక్షకానిచో, దావీదు దేవునితో ఈ విధముగా ఎందుకు మాట్లాడినట్లు?

మరణమైనవారికి నిన్నుగూర్చిన జ్ఞాపకమే లేదు పాతాళములో ఎవరు నీకు కృతజ్ఞతా స్తుతులు చెల్లించుదురు? (కీర్త 6:5).

యిదే విషయము అనేకచోట్ల బోధించబడినది.

బ్రతికియుండువారు తాము చత్తురని యెరుగుదురు. అయితే చచ్చినవారు ఏమియు ఎరుగరు (ప్రసంగి 9:5).

వారి ప్రాణము వెడలిపోవును, వారు మంటిపాలగుదురు. వారి సంకల్పములు నాడేనశించును (కీర్తన 146:4).

మరణము సంభవించుట యధార్థమే కాని అది వ్యక్తికి అంతముకావలసిన అవసరము కాదు. సమాధి తదుపరి మనకొక నిరీక్షణ యున్నది. దానినిగూర్చి కూడా రాబోవు పాఠాలలో చదివెదము.

హవ్వపై శాపము

హవ్వ శాపములోకూడా దుఖము, శ్రమలువున్నవి. యిప్పుడు ఆమె వేదనతో పిల్లలను కనుచు, తన భర్తకు విధేయురాలిగా జీవించాలి (ఆదికా. 3:16).

ఆదాము, హవ్వల ఈ శిక్షను చూచినప్పుడు మానవునికి యిక ఏ నిరీక్షణ లేదని భావించెదము. సర్వశక్తిమంతునివారు వ్యతిరేకించి, తమ చిత్తమును దేవునికి వ్యతిరేకముగా చిత్రించుకొనిరి. దేవుడు మన పాపములను క్షమించుననుట యిప్పుడు చర్చించదగినది కాదు. అయినను ఆయన ప్రేమ, దయ, యిప్పుడు మానవునితో సంధిచేసికొనుచున్నది, ఆదికాండము మూడవ అధ్యాయము చివరిలో దేవుని దయ, కనికరములకు వ్యతిరేకముగా ఆయన ఆదాము, హవ్వలకు తీర్పు యిచ్చినట్లు చూచెదము. అయినను శాపవాక్యములో కూడా ఆయన తన ప్రేమ, కనికరములకు సాదృశ్యముగా, మానవునికి ఒక మార్గమును చూపినాడు. సర్పమునకిచ్చిన శాపములో ఆయన తన సంకల్పమునకు చిన్న మార్గమును చూపినాడు.

సర్పమునకు శాపము

ఈ శాపములో మనకు నిరీక్షణ కిరణాలు మొట్ట మొదటిగా కనపించును. ఆదాము, హవ్వలను పాపముచేయుటకై ప్రోత్సహించిన సర్పము యిప్పుడు శపించబడాలి. ఈ శిక్షకారణములో సర్పము సృష్టియంతటిలో అతి క్షుద్రమైనదిగా ఎంచబడినది. సర్పము ఈ లోకములోనికి పాపము తెచ్చుటలో ఉపకరించి, చివరికి మానవాళి శాప విమోచనానికి మార్గము చూపినది. దేవుడీవిధముగా చెప్పినాడు.

నీకును, స్త్రీకిని, నీ సంతానమునకును, ఆమె సంతానమునకును వైరము

కలుగజేసెదను. అది (ఆయన) నిన్ను తలమీద కొట్టును: నీవు దానిని మడిమె మీద కొట్టుదువని చెప్పెను. (ఆదికా. 3:15).

ఆ లేఖనములో ఒక ముఖ్య విషయము దాగియున్నది. స్త్రీకి సంతానము కలుగవలసియున్నది. అప్పటివరకు దేవుని వాగ్దానము నెరవేరదు. స్త్రీతోపాటు సర్పమునకు కూడా సంతానము కలగాలిఈ అటు పిమ్మట ఈ రెండుసంతానములకు వెరైము కలగాలి. స్త్రీ సంతానము ఈ సర్పసంతానము శిరస్సును చితక గొట్టాలి. సర్పసంతానము తల చితక కొట్టినప్పుడు సర్పసంతానము నశించును సర్పసంతానము, స్త్రీ సంతానము మడిమమీద కొట్టినందువలన స్త్రీ సంతానము నశించదు. తాత్కాలిక బాధ మాత్రమే. దీనినుండి వారికి ఉపశమనము లభించగలదు.

ఈ క్రిమద వ్రాయబడిన పట్టికను చూడుము:

| | | |
|---|---|---|
| నీ సంతానము (సర్ప) నకు | స్త్రీ సంతానమునకు | వెరైము |
| నీ సంతానము (స్త్రీ) నకు | సర్పసంతానమునకు | వెరైము |
| వారు | నీ తలను | చితకగొట్టెదరు |
| నీవు | వారి | మడిమె మీద కొట్టెదవు |

ఇవి రూపకాలంఖారములు. ఇవివేటికి సాదృశ్యముగానున్నవి?

## సర్పము మరియు దాని సంతానము

పాపము ఈ లోకములో ప్రవేశించుటకు సర్పము ఒక విధంగా ముఖ్యకారణమైనది. గనుక యిది పాపమునకు సాదృశ్యముగా చెప్పుటకు తగియున్నది. పాపపు జీవితములో జీవించు వారందరూ సర్పసంతానమని బైబిలులో వ్రాయబడినది. దుర్మార్గులగు పరిసయ్యులను యేసు సర్పములారా, సర్పసంతానమా (మత్తయి 23:33) అని సంబోధించినాడు.

మరియొక సందర్భములో ఆదికాండమందలి సంఘటనను జ్ఞాపకముచేసికొనుచు (యోహాను 8:44)లో నిందించినాడు. గనుక స్త్రీ సంతానము చేత నాసనము చేయబడు సర్పము లోకపాపమునకు సాదృశ్యముగానున్నది. పాపము యిచ్చట పాము రూపములో వర్ణించబడినది.

బైబిలునందలి పాపము వేరే విధంగా కూడా వర్ణించబడినది. ఉదాహరణకు జ్ఞానము వీధులలోకేకలు వేయుచున్నదని సామెతలు 1:20లో వ్రాయబడినది. యిది రూపకాలంకారము మాత్రమెగాని జ్ఞానము కేకలు వేయుటకు దానికి స్వరమెక్కడిది.

బైబిలును నిశితంగా పరిశీలించినప్పుడు దెయ్యము, సాతాను అనునది కూడా పాపమునకు సాదృశ్యపదములని తెలియును. అంతేగాక యివి మానవాతీత శక్తులుకాదు.

## స్త్రీ సంతానము

సర్పమును నాశనముచేయుగలవాడు స్త్రీ సంతానము నుండి జన్మించునని వాగ్దానము చేయబడినది. సర్మనగా పాపముయొక్క శక్తి. అబ్రాహాము సంతానము, దావీదు సంతానము వలె ఈ స్త్రీ సంతానపు వ్యక్తి యేసు క్రీస్తు. ఏదెనులో హవ్వకు ఈయబడిన వాగ్దానమునుగూర్చి గలతీ పత్రికలో చూచెదము.

అయితే కాలము పరిపూర్ణమైనప్పుడు దేవుడు తనకుమారుని పంపెను ఆయన స్త్రీయందు పుట్టి... (గలతీ 4:4).

మానవాళిని పాపకూపమునుండి రక్షించగలవాడు రానైయున్నాడని యెషయా 53వ అధ్యాయములో వ్రాయబడినది. యిక్కడ వ్రాయబడిన పదప్రయోగములో స్త్రీ సంతానము మనకు జ్ఞాపకమువచ్చును.

మన యతిక్రమములనుబట్టి అతడు హాయపరచబడెను. మన దోషములనుబట్టి నలుగగొట్టబడెను. మన సమాదానార్థమైన శిక్ష అతని మీదపడెను. అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్తత కలుగుచున్నది... యెహోవా మనయందరి దోషమును అతనిమీద మోపెను... అతని నలుగ గొట్టుటకు యెహోవాకు యిష్టమాయెను... నీతిమంతుడైన నా సేవకుడు జనుల దోషములను భరించి తనకున్న అనుభవ జ్ఞానము చేత అనేకులను నిర్దోషులనుగా చేయును. (యెషయా 53:5-6, 10,11).

ఏదేనులోని వాగ్దానముయొక్క ముఖ్య లక్షణములు

ఈ వాగ్దాన సంగ్రహమును చూచినప్పుడు వాగ్దానముయొక్క ముఖ్య విషయములు మనకు జ్ఞాపకముండును.

మానవునికి శిక్ష:

అతనిని గూర్చి భూమి శపించబడినది జీవితము కష్టతరము, దుఃఖమయము. అతడు చనిపోయి, మన్నైపోవును.

ఆదాముసంతాన మందరూ పాపములో జన్మించి, అతనివలెనే మన్నైపోవుదురప.

సర్పమునకు శిక్ష:

రాబోవు కాలములో నశించును

స్త్రీ యొక్క శిక్ష:

వేదనతో పిల్లలను కనును

భర్తకు విధేయురాలై యుండును.

కాని పాప పరిహారమునకు ఈమె శిక్షలో ఒక పరిష్కారమున్నది. ఆమె సంతానము (యేసు) ఆ సర్పమును తలచితుకగొట్టును, యిట్లుచేయుటలో ఆయన కొన్ని తాత్కాలిక శ్రమలనుభవించవలసివచ్చును.

చర్మపు చొక్కాయిలు

స్త్రీ సంతానముచేయు కార్యములనుబట్టి రాబోవుకాలములో దేవుని, నరునికిని సత్సంబంధమేర్పడునని ఆదాము, హవ్వలకు ఏదెనులో చెప్పినట్లుగానే, పాపము ఏవిధముగా క్షమించబడునో అను దానికి ఒక ప్రత్యక్ష పాఠమును వారికి నేర్పించినాడు. పాపము చేసిన వెనువెంటనె మన ఆది తల్లిదండ్రులు దిగంబరులమని గ్రహించినట్టు యిది త్వరలోనే గుర్తించితిమి. గనుక వారు అంజూరపు ఆకులు కచ్చడములుగా చేసుకొని తమ శరీరములను కప్పుకొనిరి, ఈ దిగంబరత్వము వారి పాపమునకు గురుతు. ఆకులు కుట్టుకొని శరీరములు కప్పుకొనుట యనగా తమ స్వంత ఆలోచనద్వారా పాపపరిహారమునకు ప్రయత్నించుట ఇది వారికి అసాధ్యము. అప్పుడు దేవుడు చెప్పుకొనదగిన గొప్ప కార్యమును చేసినాడు.

దేవుడైన యెహోవా ఆదామునకును, అతని భార్యకును చర్మపు చొక్కయిలను చేయించి వారికి తొడిగించెను. (ఆది.కా. 3:21).

దేవుడుచేసిన ఈ కార్యము ఆదామునకు రెండు విషయములు బోధించినది, మొదటిది మానవాళి తన పాపములను తనకుతానుగా కప్పిపుచ్చుకొనలేరు: రెండవదిగా చర్మములు - చంపబడిన జంతువులనుండి వచ్చుననియు, ఇది పాపములను కప్పిపుచ్చుటకు మార్గము అనగా ఒక మరణము (వధించబడిన జంతువు) మూలముగా మాత్రమే సాధ్యమగుననియు బోధించినది. జంతువుయొక్క మరణము మూలముగా చర్మపుచొక్కాయిలను ఏర్పరచబడెను. అనగా స్త్రీ సంతానముయొక్క యేసు మరణముద్వారా ఈ లోకపాపములను కప్పిపుచ్చుకొనగలమని మనకు బోధించుచున్నది.

రాబోవు యుగమందలి సంతానమునకు దేవుడు ఈ పాఠమును చెప్పినాడు. ఆదాము కుమారుడు కయీను పండ్లు, కాయలు మొదలగు వాటిని దేవునికి సమర్పించగా, ఆయన వాటిని తిరస్కరించినాడు. పాపములను కప్పిపుచ్చుటకు అంజూరపు కచ్చడములు నిరుపయోగమైనట్టుగానే ఈ పండ్లను కూడా దేవుడు తిరస్కరించినాడు. ఆదాము రెండవ కుమారుడు హేబేలు ఈ మర్మమును గ్రహించి పాపమునకు ప్రాయశ్చిత్తము మరణముద్వారా మాత్రమే సాధ్యమని గ్రహించి గొఱ్ఱెపిల్లను దేవునికి బలియివ్వగా, దానిని దేవుడంగీకరించినాడు.

ఈ విధంగా మానవాళియొక్క పాపపరిహారార్థ విధానము మానవ చరిత్ర ఆరంభములోనే ఏర్పరచబడి, ఆదికాండములో లిఖించబడినది. దీని మూలముగా రాబోవు తరములవారు విమోచకునిగూర్చి కనిపెట్టియుందురని, మానవాళి పాపపరిహారార్థము ఆ విమోచకుడు మరణించునని వారు గ్రహించచెదరని దేవుడు ఏర్పాటు చేసినాడు.

## రక్షకుడైన యేసు

పాత నిబంధన బోధలలో యేసు యొక్క పాపపరిహారార్థబలి అంత స్పష్టముగా తెలియబడకపోయిననను, క్రొత్తనిబంధనలో మాత్రము యిది గొప్ప కార్యముగా గుర్తింపబడినదనుట నిస్సందేహము. పాపపరిహారార్థము యేసు తనకు తానుగా సిలువలో తన ప్రాణము పెట్టినాడని పదేపదే పేర్కొనబడినది. రక్షకుని జననమునుగూర్చి చాటించుచు, దేవదూత ఈ విధంగా ప్రకటించినది.

తన ప్రజలను వారి పాపములనుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు యేసు అను పేరు పెట్టుదువనెను (మత్తయి 1:21).

ఆయన తన్ను తానే బలిగా అర్పించుకొనుటవలన పాపనివారణ చేయుటకై యొక్కసారే ప్రత్యక్షపరచబడెను (హెబ్రీ 9:26).

... ఎట్లనగా మనమింకనూ పాపులమైయుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను. (ఎఫేసు 1:7).

ఆయన సిలువ రక్తముచేత సంధిచేసి.. వాటన్నిటిని ఆయనద్వారా తనతో సమాధానపరచుకొనవలెననియు తండ్రి అభీష్టమాయెను (ఖొల 1:20).

ఆయన మాంసయుక్తమైనదేహమందు మరణమువలన యిప్పుడు మిమ్మును సమాధానపరచెను. (కొలొ. 1:22).

ఆయన తానే తన శరీరమందు మన పాపములను మ్రాను మీద మోసికొనెను (1పేతురు 2:24).

ఆయన సమస్తమైన దుర్నీతినుండి మనలను విమోచించి... తన సొత్తుగా చేసికొనుటకు తన్నుతానే మనకొరకు అప్పగించుకొనెను. (తీతు 2:1,14).

నీవు వధింపబడినవాడవై నీ రక్తమిచ్చి... దేవుని కొరకు మనుష్యులను కొని మా దేవునికి వారిని ఒక రాజ్యముగాను యాజకులనుగాను చేసితివి (ప్రకటన 5:9,10).

ఈ లోకము దాని రక్షకుని కొరకు యింత కాలము ఏల కనిపెట్టవలసి వచ్చినది? ఏ ఒక్కడైనను తన జీవితమును బలిగాయిచ్చి దేవునితో సత్సంబంధమును తిరిగి ఏల పొందలెకపోయెను? ఇందుకు తగిన జవాబు ఒక్కటే. కేవలము బలి యిచ్చుట మాత్రమే సరిపడదు. ఈ బలి మనవాళి నుండి వచ్చిన ఒక ప్రతినిధి ఈయవలసియున్నది.

## యేసు మన మానవనైజమును కలిగియున్నాడు

యేసులోవున్న ఏకైక పిత్రులక్షణాలను గత పాటములలోనే పేర్కొనియున్నాను. పరిశుద్ధాత్మవలన గర్భధారణ జరిగినది గనుక యిందునుబట్టి యేసు దేవుని యొక్క కుమారుడుగాను, ఆయనకు కన్య మరియ ఆయనకు మానవత్వమందు తల్లి గనుక ఆయన మనుష్యకుమారునిగాను ఎమచబడినాడు, ఈయనే క్రీస్తు యేసు నరుడు (తిమోతి 2:5). ఆదామునుండి సంక్రమించిన సమస్త మానవ గుణగణములను ఆయన కలిగియున్నాడని, మనవలెనే ఆయన శోధించబడినాడని బైబిలు స్పష్టపరచుచున్నది.

ఆ పిల్లలు రక్తమాంసములుగలవారైయుందున ఆ ప్రకారమె మరణముయొక్క బలముగలవానిని అనగా అపవాదిని మరణముద్వారా నశింపజేయుటకు... ఆయనకూడా రక్తమాంసములలో పాలివాడాయెను (హెబ్రీ. 2:14).

కావున... అన్ని విషయములలో ఆయన తన సహోదరులవంటి వాడు కావలసి వచ్చెను. (హెబ్రీ. 2:17).

మానవాళికిగల గుణగణములను యేసు కలిగియున్నాడని పైరెండు వాక్యములలో వ్రాయబడినది గమనించుము. ఇదే విషయమును పౌలు వక్కాణించవలసివచ్చినది. అయితే యిందుకు భిన్నముగా ఆయనను కుమారుడైన దేవుడు అని పిలుచుచున్నారు. ఈ మాట బైబిలులో ఎచ్చటను వ్రాయబడలేదు. మరియు ఆయనకు భౌతిక గుణములు అంటగట్టుట కూడా విరుద్ధము: మరియు అట్టిది యేసు విషయములో అసాధ్యము. యిట్లు యోచించిన వారికి ఆయన రక్షణ కార్యమును అర్థముచేసికొనుట అసాధ్యము, దుర్లభము.

## యేసు పాపములేనివాడు

యింత మానవాళివలెనే యేసు పాపముచేయుటకై శోధనలూ కలిగియున్నను యితరులకు లెనట్టి జయజీవితము అనగా శోధనలను జయించగలిగిన జయ జీవితమును ఆయన కలిగియున్నాడు. దీని ఫలితముగా ఆయన ఎన్నడూ ఏ పాపమునుచేయలేదు. అన్ని సందర్భములలోను ఆయన దేవుని మహిమను పొందగలిగినాడు. ఆయన దేవుని చిత్తమునకు ఎన్నడును అవిధేయుడు కాలేదు. నా తండ్రిని సంతోషపరచిన

కార్యములనేచేసితినని ఆయన ధైర్యముగా చెప్పగలడు. ఈ గొప్ప జయమునుగూర్చి లేఖనములో పదేపదే వ్రాయబడినది.

నిర్దోషమును నిష్కళంకమునగు గొఱ్ఱెపిల్ల (1పేతురు 1:19).

నాయందు పాపమున్నదని మీలో ఎవడుస్థాపించును (యోహాను 8:46).

... మన బలహీనతలయందు మనతో సహానుభవములేనివాడు కాదు గాని సమస్త విషయములోను మనవలెనే శోధింపబడినను ఆయన పాపములెనివాడుగా ఉండెను. (హెబ్రీ 4:15).

యేసు క్రీస్తు మానవ పాపనైజమును ధరించుకొనినను, ఆయన పాపమును సంపూర్ణముగా జయించినందున ఆయన మానవాళిపాపమును క్షమించి నిత్యజీవితము ననుగ్రహించగలుగుచున్నాడు. దీనిని యోచించుటకన్న ముందుగా ఆయన సాధించిన ఘనకార్యముయొక్క గొప్పతనమును చూచెదము.

యేసుయొక్క జీవితము, బలియాగము

మానవాళిని విమోచించుటయను తన తండ్రియొక్క ఉద్దేశ్యమును నెరవేర్చుటకు యేసు తన బాల్యమునుండి తన జీవితమును పెంచి, వృద్ధిచేసుకొని, సమర్పించుకొనినాడు. ఆయన లేఖనములను, పాత నిబంధనను చదువుటయందే లక్ష్యముంచినాడు. ఈ లెఖనములద్వారాను, ఆ పవిత్ర లేనవములు తన నిమిత్తము వ్రాసిన పాత్రను సిద్ధపరచుకొనుటక్శ్రమించినాడు. ఆయన తన ముప్పదియవ సంవత్సరము ప్రాయములో దేవుని రాజ్యమునుగూర్చిన సువార్తను ప్రకటించుట ప్రారంభించినాడు. ప్రజలు ఒక అద్వితీయ పురుషుని ఆయనలో చూచినారు. లేఖనములందలి జ్ఞానమునకు అసమానుడైన మానవుని, వారు చూచిరి. ఆ కాలమందలి వృద్ధపండితులకన్న మించిన జ్ఞానమును ఆయన ప్రదర్శించినాడు. ఈయన సువార్త సందేశమును అనేక అద్భుతములు, సూచనలు, కలిగి, ఆయన దేవుని శక్తిని కలిగియున్నట్టు ప్రకటించినాడు.

తాము అనేక సంవత్సరములనుండి కనిపెట్టుచున్న మెస్సీయ ఈయనే అని వారు ఆశ్చర్యపడిరి, మరియు చివరిగా ఒక సందర్భములో తమకు రాజుగావుండుమని ఆయనను బలవంతముచేసిరి, కాని తన రాజరికము రెండవ రాకడలో సంభవించనున్నదని ఆయనెరుగును. గనుక తన మరణము నిమిత్తము ఈయన జనులను సమాయత్త పరచుటకు సిద్ధపడినాడు. ఈ విషయము కూడా పురాతన కాలపు ప్రవక్తలచేత ప్రవచించబడినది.

ఆ కాలములో యేసు యూదుల మతప్రవిష్టుల వ్యతిరిక్తతను ఎదుర్కొనవలసివచ్చినది. స్త్రీ సంతానమునకును, సర్పసంతానమునకున్న వైరమిది. ఈ వైర్యము అనెక వందల సంవత్సరముల క్రితము ఏదేనులో ముందుగానే చెప్పబడినది. యిప్పుడది నెరవేరనున్నది. యేసు క్రీస్తు యొక్క వ్యక్తిగత ఘనత, మరియు ఆయన యూదుల మోసమును బహిర్గతముచేసినందునను యిప్పుడు యేసును చంపుట తప్ప యూదులకు వేరుమార్గము కనుపించలేదు. యేసుకు వ్యతిరేకముగా పూర్వప్రజల అభిప్రాయమును సేకరించుట బహు తేలికయని పరిపాలకులు భావించిరి, మరియు అనతికాలములోనే ఆయన యెరూషలేము ప్రవేశించుచుండగా మా రాజువు నీవేయని పొగడి, స్తుతించుచు, ఉరేగించిన ఆ ప్రజలు యిప్పుడు ఆయనను సిలువ వేయుమని కేకలు వేసియున్నారు.

వీటన్నిటిని అదుపుచేయగల శక్తిని యసు కలిగియున్నాడని మనము జ్ఞాపకముంచుకొవాలి. అన్నివేళలా ఆయన శాస్త్రుల, పరిసయ్యుల చర్యలను ముందుగా గమనించి, అదుపు చేయగలడు. యేసు బంధించ బడినప్పుడు తనకు బాసటగా నిలచుటకు పరమునుండి కోట్లాది దేవతలను తేగలనని ఆయన ప్రకటించినాడు. అయితే మానవాళి రక్షణయను దెవసంకల్పమును యిది అదుపుచెయగలదు గనుక ఆయన:

నేను వేడుకొన యెడల ఈలాగు జరుగవలెనను లెఖనము ఏలాగు నెరవేరునని (మత్త. 26:53) చెప్పినాడు.

ఈ లేఖనములన్నిటిని యేసు చదివి సర్పము స్త్రీ సంతానము మడిమమీద కొట్టునని గ్రహించి, తనను బంధించి, శ్రమలపాలుచేయుటకు స్వచ్ఛందముగా లొంగిపోయినాడు. శ్రమలు, బాధలు హేళనలు భరించుటకు అంగీకరించినాడు. ఈ భయంకర శ్రమలనుండి ఆయన తప్పించుకొని యుండవలసినదే, మరియు తీర్పులో

తనకు తాను వాదించుకొని యుండవలసినదే గాని ఆయన అట్లుచేయలేదు. ఇందుకు మారుగా తన చిత్తానుసారముగా సిలువను చేరినాడు. తన తండ్రి చిత్తమునకువిధేయుడు కావలెనని మాత్రము యేసు చిత్తుము ఆయనను నిర్భందించినది. తన స్నేహితులనుగూర్చిన అనంత ప్రేమ ఆయనను సిలువకు చేరువగా నడిపించినది.

రోమనుల సిలువ అతి భయకర విధానము. యాజకులు పిలాతును బెదిరించి, ఆయన చేత క్రీస్తుకు సిలువ మరణ శిక్షను విధింపజేసిరి. యేసు వారిచేత దూషింపబడినాడు. చివరి భాగములో ఎముకల ముక్కలచేత కట్టబడిన కొరడాతో ఆయన వీపుమీద ముప్పది తొమ్మిది కొరడా దెబ్బలున్నట్టు చరిత్రకారులు నమ్మిరి. ఆయన వీపు రక్తమైయుండగా ఆయన తన సిలువను వీపున పెట్టుకొని గొల్గొతా కొండపెకి నడువవలసి వచ్చినది. ఈ లోన సైనికుల స్థావరములకు ఆయనను గొనిపోయి, గతములో తాను యూదులకు రాజుగా ప్రకటించుకొనినందున ఆయన తలకు ముండ్లకిరీటమల్లి, శిరస్సుకు ధరించినారు. అవహేళన విధానములో ఆయనకు రాచత్రాళ్ళుచుట్టి నీవిప్పుడు యూదుల రాజవని ఆయన యెదుట మోకరిల్లి హేళన గావించిరి. మరణ శిక్షనొందినవాడు తన మరణ సాధనమును అతడే గొనిపోవుట అలవాడు, గనుక ఆ సిలువ రక్త సిక్తమైన ఆయన వీపుపై మోపబడినది. యేసు దానిని అతి భారముతో గొల్కోతాకు గొనిపోయినాడు. అచ్చట సిలువను నేలపైవుంచ్చి, ఆయనను దానిపైపరుండబెట్టి, సిలువను లేవనెత్తి, త్రవ్విన గోతిలోనికి ఆ సిలువను ఎత్తి కుదించిరి. ఆ క్షణములో ఆయన పడిన బాదను ఊహించగలమా?

ఏ శిక్షను ఎరుగని ఈ పాపరహితుడైన నరుడు సుమారు ఆరు గంటల కాలము సిలువపై శ్రమలు భరించినాడు. ఆయన చుట్టు భక్తి విశ్వాసములు గల బోధకులున్నారు, గేళిచేయు బోధకులున్నారు. యూదులకు రాజు – నజరేయుడైన యేసు అని ఆయన సిలువపై వ్రాయబడిన విలాసమును వారందరూ చూచుచున్నారు. అల్లరి మూక ఈ విధంగా గేళిచేస్తుంది.

ఇశ్రాయేలు రాజగు క్రీస్తు ఇప్పుడు సిలువ మీదనుండి దిగి రావచ్చును. అప్పుడు మనము చూచి నమ్ముదమని యొకరితో యొకరు చెప్పకొనిరి. (మార్కు 15:3).

సిలువలో వ్రేలాడుచుండగా యేసు ఆలోచనలు, మరియు దుఃఖకరమైన ఆదినమును గూర్చిన సంఘటనలు పాతనిబంధనలో ముందుగానే వ్రాయబడినవి.

నేను నీళ్ళవలె పారబోయబడియున్నాను, నాయెముకలన్నియు స్థానము తప్పియున్నవి. నా హృదయము నాయంతరంతమందు మైనమువలె కరిగియున్నది. నా బలము యెండిపోయి, చిల్లపెంకులవలె ఆయెను. నా నాలుక నా దవడను అంటుకొనియున్నది. నీవు నన్ను ప్రేతల భూమిలోపడవేసియున్నావు. కుక్కలు నన్ను చుట్టుకొనియున్నవి. దుర్మార్గులు గుంపుకూడి నన్ను ఆవరించియున్నారు. వారు నా చేతులను, నా పాదములను పొడిచియున్నారు. నా యెముకలన్నియు నేను లెక్కింపగలను. వారు నిదానించుచున్నను తేరిచూచుచున్నారు. నా వస్త్రములు వారు పంచుకొనుచున్నారు. నా అంగీకొరకు చీట్లువేయుచున్నారు. (కీర్తన 22:14-18).

నిందకు నా హృదయము బద్దలాయెను. నేను బహుగా కృశించియున్నాను కరుణించు వారికొరకు కనిపెట్టుకొంటినిగాని యెవరును లేకపోయిరి. ఓదర్చు వారికొరకు కనిపెట్టుకొంటిని గాని యెవరును కానరారైరి. వారు చేదును నాకాహారముగా పెట్టిరి. నాకు దప్పియైనప్పుడు చిరకను త్రాగనిచ్చిరి. (కీర్తన 69:20,21).

శారీరకముగాను, మానసికముగాను యింతటి ఘోర బాధ అనుభవించుచు, లోక రక్షకుడు తన తండ్రి చిత్తమునకు విధేయతగాను, విశ్వాసముతోను వున్నాడు. తన శక్తి నశించుచుండగా యేసు తాను యుద్ధములో విజయుడనైతినని గ్రహించగలిగినాడు. గనుక విజయోత్సాహముతోను, మహిమన్వితముగాను సమాప్తమైనది అని చెప్పగలిగినాడు, అటు పిమ్మట అపస్మారక స్థితిలో ప్రాణము విడిచినాడు.

నజరేయుడగు యేసు లోక రక్షకుడైన విధానమిది. దేవుడు మానవుడు సమాధాన పడుటకును, దేవుని సృష్టి సాధించవలసిన గమ్యము పొందగలుగుటకును చెల్లించవలసిన మూల్యమిది.

క్రీస్తుయొక్క బలియాగము ఏ విధముగా సఫలమైనది?

మన పాపము తీసివెయుటకు యేసు సిలువలో ఏల మరణించినాడో తెలిసికొనుట మన జ్ఞానమునకు అందనిది, అది రక్షణ, దేవుని సంకల్పమైయున్నది.

నా తలంపులు మీ తలంపుల వంటివికావు, మీ త్రోవలు నా త్రోవలవంటివి కావు ఇదే యెహోవా వాక్కు. ఆకాశములు భూమికిపైన ఎంత ఎత్తుగా నున్నవో, మీ మార్గములకంటే నా మార్గములు, మీ తలంపులకంటే నా తలంపులు అంత ఎత్తుగానున్నవి అని చెప్పిన దానిదే. తన కుమారుని మరణముద్వారా మాత్రమే దేవుని ఉద్దేశ్యము నెరవేరునని, యిది నిస్సందేహమని మనము ఆ అత్యున్నతుని సముఖమున అంగీకరించవలసినదే. యేసు యొక్క బలిదానమునుగూర్చిన కారణము మనకు పూర్తిగా అర్థముకాకపోయినప్పటికిని ఈ విషయములో హృదయపూర్వక విశ్వాసము మాత్రము అవసరము.

మానవ పాపక్షమాపణ పొందుటలో క్రీస్తు మరణము సఫలమైనదని తెలియజేయుటకు లేఖనములు కొన్ని కారణములను సూచించుచున్నవి. దేవునియొక్కసమస్త కార్యములను తెలిసికొనుటకు జీవితాంతము చదివినను, కాలము సరిపడదు కాని, దైవ సూత్రములు కొన్నింటిని దేవుని వాక్యమును నిశితముగా పరిశీలించుటద్వారా తెలిసికొనగలము.

పాపియైన మానవుని శిక్ష విషయములో యేసు క్రీస్తునకు మానవాళికి సంబంధించినంతవరకు ఆయన తీర్పు, నిత్య శిక్ష అని మాత్రము చెప్పగలము. సాధారణముగా తప్పుచేసిన వానికి మరణశిక్ష విధించబడినప్పుడు అతనికి మిక్కిలి సన్నిహితుడగు స్నేహితుడు ముందుకు వచ్చి తన స్నేహితునికి బదులుగా అతని ప్రాణము అర్పించుట కూడా కొన్ని సందర్భాలలో జరుగుతుంది. యిట్టి చావును ప్రాశ్చాత్య దేశాలలో కొందరంగీకరిస్తారు. ఇదే విధంగా పాప మానవాళి రక్షణ నిమిత్తము దేవుడు తన కుమారుని మరణానికి అంగీకరిస్తున్నాడు అని మన భావన గాని ఇది బైబిలు బోధకు విరుద్ధమైనట్టిది. ఇందుకు ఒక కారణమున్నది. మానవాళి పాపములనిమిత్తము యేసు మరణించి యుంటే యిక మానవాళికి నరకము, మరణ మనునవి సంభవించకూడదు కదా? అయితే నేడు మనం ఈ మరణాన్ని పొందుతునే యున్నాముగదా? యిట్లు మానవాళికి బదులుగా క్రీస్తు మరణ మనునది దేవుని ఉద్దేశ్యమునకు వ్యతిరేకము. యేసు మరణము న్యాయము నిమిత్తమును, నీతి నిమిత్తమునైయున్నదని పౌలు వివరించినాడు. అయితే పాపమెరుగని యేసును చంపుట కేవలము నీతి న్యాయములను వక్రీకరించుటయే అని పౌలు భావము.

మానవాళి పాపమును దేవుడు క్షమించగలుగునట్లు సిలువలో జరిగిన విషయమేమి? సిలువకు ముందున్న స్థితి క్రీస్తు సిలూవ మరణానంతరము ఏల మార్పు జెందినది. ఈ ప్రశ్నలకు బైబిలులో జవాబులను చూడగలము. దేవుడు తన అనంతమైన జ్ఞానమునుబట్టి తన నీతిని కాపాడుకొనుచు, మానవుడు అతని పాపము నిమిత్తము మరణించునట్టి ఒక విచిత్ర విధానమును ఏర్పాటు చేసినాడు అయినను యిదే సమయములో పాప క్షమాపణ మార్గమును కూడా ఏర్పాటు చేసినాడు, అనగా ఆయన నీతిపరుడును, రక్షకుడనగు దేవుడనని తెలియజెప్పుచున్నాడు. (యెషయా 45:21).

యేసు సాధించిన దానికి, ఆదాము చేసిన దానికి పూర్తి విరుద్ధమని బైబిలు వివరిస్తుంది. ఏదెనులో ఆదాము – దేవుడు తినవద్దనిన పండు తిని, ఆయనకు అవిధేయుడైనాడు. అనగా దేవుని ఔనత్యమును అతడు సవాలు చేస్తాడు. దేవుని చిత్తమునకు బదులుగా అతని చిత్తమును ప్రయోగించినాడు. ఈ సందర్భములో మనము కూడా హెచ్చరించబడుచున్నాము. వాటిని తిను దినమున మీకన్నులు తెరువబడుననియు, మీరు మంచి చెడ్డలను ఎరిగినవారై దేవతలవలె ఉందురనియు సర్పము హవ్వను శోధించినది. దురదృష్టవంతులైన ఈ దంపతులు తాము దేవునితో సమానులము కావలెనని దేవునికి అవిధేయులైరి. దేవుని యొక్క సర్వాధి సత్యమునే సవాలుచేయునట్టి ఈ అవిధేయత క్షమించరానిది. ఆదాము చేసిన పాపమునకు శిక్ష మరణము శిక్ష అతని సంతానమంతయు అనుభవించవలసినదే. ఏలననగా నరులందరూ పాపములోనే జన్మించిరి.

ఈ సంఘటనను సిలువ సమయమందలి పరిస్థితితో పోల్చి చూడుము. అన్ని విషయములలోను పతనమైయున్న ఒక పాప మానవునిగా యేసు సిలువలో బలి కాబడినాడు. పాప శోధనలను కూడా అనుబవించినాడు. అయినను తనకు తానుగా మానవాళికి రక్షణ మార్గమనుగ్రహించలేదు. అనగా ఆదామువలెకాక, యేసు దేవుని చిత్తమునకు విధేయుడైనాడు, ఇదే విషయము పాత నిబంధనలో కూడా ప్రవచించబడినది. దేవా! నీ చిత్తము నెరవేర్చుటకు ఇదిగో వచ్చియున్నాను అని వ్రాయబడినది. (హెబ్రీ. 10:7; కీర్త 40:6). ఇదే విషయమును యేసు క్రోడీకరించి, నా చిత్తము నెరవేర్చుటకు కాదు, నీ

చిత్తము నెరవేర్చుటకె వచ్చియున్నానని (యోహాను 6:38). చెప్పుచున్నాడు. ఆయన కుమారుడైయుండియు తాను పొందిన శ్రమలవలన విధేయతను నేర్చుకొనెను (హెబ్రీ. 5:8).

ఇది క్రీస్తునకు, ఆదామునకువున్న మరియొక బేధము. తినవద్దనిన చెట్టు పండును తినుటద్వారా ఆదాము దేవునితో సమానత్వమును కోరుకొనినాడు యేసు తాను దేవుని కుమారుడైయుండియు యిట్టి అవిధేయతను ఎన్నడూ ప్రదర్శించలేదు. ఇదే విషయమును పౌలు ఈ విధముగా వివరించినాడు. ... ఆయన ఆకారమందు మనుష్యునిగా కనబడి మరణముపొందునంతగా అనగా సిలువ మరణము పొందినంతగా విధేయత చూపినవాడై తన్నుతాను తగ్గించుకొనెను. (ఫిలిప్పీ 2:8).

ఇదియుగాక దేవుడు ఏదేనులో ఆదాముచేసిన పాపమునకు మరణమును న్యాయమైన శిక్షగా విధించినాడు. దీనికి భిన్నముగా యేసు పాప పరిహారమునకు తన ప్రాణమును బలిగా అర్పించినాడు. యేసు తనకు తానుగా చేసిన స్వచ్ఛందకార్యమిది. దేవుడు పాపమునకు శిక్షగా మరణమును కోరుచున్నాడని యిందు మూలముగా మనకు తెలుస్తుంది.

గనుక ఏ మార్గములో ఆదాము విఫలుడైనాడో, అదే మార్గములో యేసు విజయుడైనాడు. ఈ సంఘటన మూలముగా ఏమి సాధించబడినది? ఇది దేవుని యొక్క ఉన్నత స్థానమును వివరిస్తుంది. దేవుడు నీతి మంతుడని వివరిస్తుంది పౌలు యిచ్చిన ఈ వివరణను యిప్పుడు మనము పరిశీలించెదము.

## దేవునియొక్క నీతి

దేవుని యొక్క విమోచన సంకల్పమునుగూర్చి పౌలు చెప్పుచు, యేసు యొక్క మరణమునుగూర్చి ఒక చోట చక్కగా వివరించినాడు.

ఇట్టుండగా ధర్మశాస్త్రమునకు వేరుగా దేవుని నీతి బయలుపడుచున్నది. దానికి ధర్మశాస్త్రమును, ప్రవక్తలును, సాక్ష్యమిచ్చుచున్నారు. అది యేసు క్రీస్తునందలి విశ్వాసమూలమైనదై నమ్మువారందరికి కలుగు దేవుని నీతియైయున్నది. ఏ భేదమును లేదు, అందరును పాపముచేసి దేవుడనుగ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారు. కాబట్టి నమ్మువారు ఆయన కృప చేతనే క్రీస్తు యేసునందలి విమోచనద్వారా ఉచితముగా నీతిమంతులని తీర్చబడుచున్నారు. పూర్వము చేయబడిన పాపములను దేవుడు తన ఓరిమివలన ఉపేక్షించినందున ఆయన తన నీతికనబరచవలెనని యేసు క్రీస్తునందలి విశ్వాసముద్వారా ఆయనను కరుణాధారముగా బయలుపరచెను. దేవుడిప్పటి కాలమందు తన నీతిని కనబరచు నిమిత్తము తాను నీతిమంతుడును, యేసునందు విశ్వాసముగలవానిని నీతిమంతునిగా తీర్చువాడునైయుండుటకు ఆయన ఆలాగుచేసెను. (రోమా 3:21-26).

ఈ మాటలను నిశితముగా పరిశీలించినప్పుడు మనకు అనేక ముఖ్య విషయములు బయల్పడును. మొదటిదిగా దేవుని నీతిని బయలుపరచుటకు యేసు యొక్క సిలువ మరణము యిచట నాల్గు మారులు పేర్కొనబడినది. వీటన్నిటి ప్రతిఫలము పాపక్షమాపణయని చదివెదము. క్రీస్తునందు విశ్వాసముంచు వారికి పాపక్షమాపణ లభించి, నీతిమంతులముగా తీర్చబడుదుమని కూడా చెప్పబడినది. ఈ రెండు కార్యములు యేసునందును, సిలువలో ఆయన కార్చిన రక్తమునందును విశ్వాసముంచుటద్వారా లభించును.

క్రీస్తు బలియాగముద్వారా ఏమి లభించినదో యిచట గ్రహించగలము. దేవునియొక్క నీతి మరియొక సారి బహిర్గతమైనది. మరియు అటుతరువాత యేసునందు విశ్వాసముంచిన వారికి పాపక్షమాపణగలదని తెలియుచున్నది.

దేవుని నీతిని ప్రకటించుటకు సిలువ ఏ విధముగా ఉపయోగపడినది? దీనిని ఈ విధంగా పరిశీలించండి. యేసు ఈ లోకసంబంధమైన ఆదాము వంశీయుడు మరియు అన్ని విషయములలోను యితడు ఆదాము వంశమునకు ప్రతీకగావున్నాడు గాని ఆయన పాపము లేనివాడు. అయితే ఆయన ఆ విధముగా మరణించుట మంచిదా? ఆయన మరణమును కోరుటలో దేవునికి అది న్యాయమా? అదేనా ఆయన నీతి? యేసు తన స్వచ్ఛంద బలియాగముద్వారా యిది దేవునికి న్యాయమేనని ప్రకటించినాడు. దేవుడు ఆదామును శిక్షించుట న్యాయమేనని, మానవ నైజము కూడా అదేవిధముగా శిక్షింపబడవలెనని ఆయన చెప్పినాడు.

నేడు మనము గ్రహించిన దేవునియొక్క ఈ సర్వాధికారము, నీతి న్యాయములు ఏదేనులోని పరిస్థితులకు వ్యతిరేకము. ఈ నూతన పరిస్థితుల నాధారముగా దేవుడు మనకు క్షమాపణను అనుగ్రహించినాడని తలంచవలదు. సిలువలో ఆయన బలిదానమును గుర్తించిన వారికి మాత్రమే ఆయన పాపక్షమాపణను అనుగ్రహించినాడు, దీనిని యింకనూ విపులముగా చర్చించవచ్చును గాని ఒకటి మాత్రము యధార్థము. దేవుడు నీతి మంతుడు గనుక యేసు క్రీస్తునందు విశ్వాసముంచిన వారు నీతిమంతులగుదురని గ్రహించుట చాలును.

దేవునితో సమాధానపడుడని క్రీస్తు పక్షముగా మిమ్మును బలిమాలుకొనుచున్నాను. ఎందుకనగా మనమాయనయందు దేవుని నీతియగునట్లు పాపమెరుగని ఆయనను మన కోసము పాపముగా చేసెను. (1కొరింథీ. 5:20,21).

గనుక నరులు యేసునందు విశ్వాసముంచినయెడల వారు అనీతిమంతులైనను, పాపులైనను, నీతిమంతులుగా తీర్చబడెదరు. విశ్వాసమనగా నిధియే. ఈ విధముగా ఏదేనునందలి శిక్షను మనము త్రిప్పివేయగలము.

మనము నీతిమంతులముగా తీర్చబడుటకై లేపబడెను

క్రీస్తు యొక్క పాపరాహిత్యము చేయు క్రియ మరియొకటున్నది. పాపమునకు శిక్ష మరణము, రకీస్తు పాపరహితుడు, ఎన్నడూ పాపముచేయలేదు. గనుక మరణము ఆయనను బంధించియుంచుట అసాధ్యమైనది (అపొ.కా. 2:24).

ఈ విషయము ఏ దేనులోనే సర్పముతో చెప్పబడినది. అది నరుని పాదముమీద కొట్టును అనగా అది తాత్కలిక శ్రమ, బాధ మాత్రమే, అనగా యిప్పుడు క్రీస్తు మరణము కూడా తాత్కాలికమైనది, చనిపోయిన వారిలోనుండి దేవుడాయనను మొదట లేపినాడు.

యేసు పునరుత్తానమనునది ఆయన సాధించిన విమోచన కార్యములలో ఒకటి. ఆయన పునరుత్తానమూలముగా యేసు బలియాగము యొక్క లాభములు యితర విశ్వాసులకు అందించబడినవి. యేసుద్వారా అనుగ్రహించబడిన యీ నీతిగూర్చి పౌలు మాట్లాడుచు యిది యేసునందు విశ్వాసముంచిన వారందరికి అనుగ్రహించబడినదని చెప్పుచున్నాడు.

మన ప్రభువైన యేసు మృతులలోనుండి లేపినవానియందు విశ్వాసముంచిన మనకును ఎంచబడునని మన నిమిత్తముకూడా వ్రాయబడినది. ఆయన మన అపరాధముల నిమిత్తము అప్పగింపబడి, మనము నీతిమంతులముగా తీర్చబడుటకై లేపబడెను. (రోమా 4:24,25).

గనుక విశ్వాసుల రక్షణ నిమిత్తము యేసు పునరుత్థానముచాల అవసరము.

క్రీస్తు లేపబడనియెడల మీ విశ్వాసము వ్యర్థమే. మీరింకను పాపములోనేయున్నారు. (1కొరింథీ. 5:17).

ఈ లోక రక్షణనుగూర్చి మనము దేవునియొక్క పూర్తి ఉద్దేశ్యమును చూచినప్పుడు ఈ మాటలయందలి సత్యమును మనము చూడగలము. యేసు పునరుత్థానము జరుగనిదే దేవుని సంకల్పము సంపూర్ణముకాదు. పునరుత్థానుడైన యేసు మనకు మధ్యవర్తిగా గొప్ప పాత్రను నిర్వహించుచున్నాడు. (రోమా 8:34; 1తిమోతి 2:5; హెబ్రీ 4:14,15). మరియు దేవుడు క్రీస్తునిమిత్తము విశ్వాసుల పాపములను క్షమించుచున్నాడు. ఇదియు గాక క్రీస్తు ఈ భూమికి మరల వచ్చినప్పుడు ఆయన బలియాగముద్వారా మనకు నిత్యజీవమనుగ్రహించనున్నాడు. సమాధిలోనే క్రీస్తు ఉండిపోయి యుంటే ఆయన మనకు మధ్యవర్తిగావుండలేడు.

చివరిగా దేవుని రాజ్యము ఈ భూమిపై స్థాపించబడినప్పుడు యేసు యొక్క ప్రేమపూర్వక బయలియాగముద్వారా దేవమానవ సంపూర్ణ సహవాసము స్థాపించబడును. మరణము పూర్తిగా తొలగించబడును, దేవునికిని, మానవునికి మధ్య అడ్డుగోడ తొలగించబడును. గనుక మనము దేవునికి కృతజ్ఞతా స్తుతి ఆరాధనలు ఏ విధముగా చెల్లింతుము? ఎవని మరణముద్వారా మనకు సాధ్యపరచినాడో, ఎవరినైతే దేవునిగా మనము తలంచుచున్నామో, ఈ సృష్టియందంతట ఎవడు అత్యున్నతునిగా ఎంచబడుచున్నాడో అట్టి వానికి మనమేవిధముగా స్తుతులు చెల్లింతుము?

వారు వధింపబడిన గొఱ్ఱెపిల్ల – శక్తియు, ఐశ్వర్యమును, జ్ఞానమును బలమును, ఘనతయు, మహిమయు, స్తోత్రమును పొందనర్హుడని గొప్ప స్వరముతో చెప్పుచుండిరి...

నీవు వధింపబడిన వాడవై, నీ రక్తమిచ్చి, ప్రతి వంశములోను, ప్రతి ప్రజలలోను, ప్రతి జనములోను, దేవుని కొరకు మనుష్యులను కొని మా దేవునికి వారిని ఒక రాజ్యముగాను, యాజకులను గానుచేసితివి. (ప్రకటన 5:12,9).

## దేవుని కృప

మానవ హక్కులనుగూర్చి చర్చించి, పోరాడే ఈ దినాలలో విమోచనకు సంబంధించి మానవునికి ఎట్టి హక్కులు లేవు. మానవుని రక్షించకూడదని దేవుడు తలచియుంటే, దానికి వ్యతిరేకముగా ఏ ఒక్కడును పోరాడియుండలేదు. అయితే నశించిన మానవుని రక్షించుటకు దేవుని కృపవున్నట్టు బైబిలునందంట స్పష్టపరచబడినది. దేవుని కృపనుగూర్చిన బైబిలు సత్యమిది. ఈ కృప యనునది అనంతమైనది, దానికి వైశాల్యములేదు. ఘన పరిమాణము లేదు. మనమింకను పాపులమైయుండగా దేవుడు మనకొరకు చనిపోయెనని వ్రాయబడియున్నది. (రోమా 5:8). సంపూర్ణ నిస్సహాయ స్థితిలోవుండి నాశనమగుచున్న మానవునియెడల ఆయనకుగల అత్యంత ప్రేమ అనునది దేవుని రక్షణ సంకల్పమును ఋజువైయున్నది. క్రొత్త నిబంధన రచయితలు దీనిని ఎంతో కృతజ్ఞతా భావముతో వ్రాసియున్నారు! యేసునుగూర్చి పౌలు ఈ విధముగా వ్రాస్తున్నాడు.

దేవుని కృపామహా దైశ్వర్యమునుబట్టి ఆ ప్రియునియందు ఆయన రక్తమువలన మనకు విమోచనము, అనగా మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగియున్నది (ఎఫెస్సీ 1:7).

అయినను పాపము మరణమును ఆధారముచేసికొని యేలాగు ఏలెనో, ఆలాగే నిత్య జీవము కలుగుటకై నీతిద్వారా కృపయు, మన ప్రభువైన యేసు క్రీస్తు మూలముగా ఏలు నిమిత్తము పాపమెక్కడ విస్తరించెనో అక్కడ కృప అపరిమితముగా విస్తరించెను (రోమా 5:21).

ఏ పురుషుడుగాని, స్త్రీ గాని తమ స్వంత ప్రయత్నము ద్వారా దేవుని రాజ్యమును సంపాదించుకొనలేరు. పౌలు ఈ విధముగా జ్ఞాపకముచేయుచున్నాడు.

మన క్రియలనుబట్టి కాక తన స్వకీయ సంకల్పమునుబట్టియు... తన కృపను బట్టియు మనలను రక్షించి పరిశుద్ధమైన పిలుపుతో ఆయన మనలను పిలిచెను (1తిమో. 1:10).

## పాప క్షమాపణ అందిరికి

యిపుడు క్రీస్తు చనిపోయెను, దేవుని నీతి ప్రదర్శించబడినది గనుక పాపక్షమాపణ మానవులందరికి ఉన్నదా? అని నీవడుగవచ్చును. అది కాదు క్షమాపణ అందరికి అనుగ్రహించబబడలేదు. యేసునందును, ఆయన మరణమందును విశ్వసించిన వారికి మాత్రమే పాపక్షమాపణ అనుగ్రహించబడినది. అనేక బైబిలు వచనములు ఈ విషయమును స్పష్టపరచుచున్నవి.

... ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టినవానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవమును పొందునట్లు ఆయనను అనుగ్రహించెను (యోహాను 4:16,17).

మరియు రక్షకుడు మరల ఈ విధముగా చెప్పుచున్నాడు,

నాయందు విశ్వాసముంచు వాడు చనిపోయినను బ్రదుకును (యోహాను 11:25).

... బ్రదికి నాయందు విశ్వాసముంచు ప్రతివాడును ఎన్నటికిని చనిపోడు (యోహాను 11:26).

పాపములోయున్నవాడు తన పాపస్థితినిగూర్చి ఒప్పుకొనుట అవసరము. వాడు, సిలువలో మరణించుచున్న క్రీస్తువైపు చూచి నీవు నా పాపముల నిమిత్తము ఈ కార్యము చేసితివని, నీ ప్రేమ పూర్వక బలియాగముద్వారా నా పాపములు క్షమించబడి, దేవునితో సమాధానపడగలనని నేను విశ్వసించుచున్నాను అని చెప్పవలెను. మనము విశ్వసించవలెననిన, మన పాపములను బాహాటముగా ఒప్పుకొని, యేసు నందు మాత్రము విశ్వాసముంచవలెను. పౌలు ఈ విధంగా చెప్పుచున్నాడు:

యేసు ప్రభువని నీనోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలోనుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించినయెడల నీవు రక్షింపబడుదువు. (రోమా 10:9).

యేసు జీవితము, ఆయన కార్యములకు సంబంధించిన ఈ మాటలనుగూర్చిన

విశ్వాసియొక్క స్పందన చాల ప్రాముఖ్యమైనది. ఈ పాఠము ముగించకమునుపు పాపము, దాని నివారణ సందర్భముగా బైబిలు చెప్పిన దానిని క్లుప్తముగా వివరించనిమ్ము.

సారాంశము

పాపమనునది మొదటి మానవునిలో సృజించబడలేదనియు, అని మానవునిని, దేవుని నుండి వేరుచేయుచున్నదనియు ఈ అధ్యాయములో మనము చూచెదము. రెండవదిగా దేవుని చిత్తము నెరిగిన జనులు ఆయన ఆజ్ఞలను ధిక్కరించిన వారియెడల దేవుడు చేయు కార్యమును యిది వివరించును. పాపమునకు ఫలితమనగా దేవుని సహవాసమును కోల్పోయి, శ్రమలు, కష్టములు భరించి, చివరికి మరణముపాలయ్యెదము.

మన మొదటి తల్లిదండ్రుల అవిధేయత మూలముగా పాప, మరణములు ఈ లోకమున ప్రవేశించినవని, క్రొత్త నిబంధన రచయితలకు మూలాధారమైన పాత నిబంధనద్వారా నేర్చుకొనియున్నాము. కాని ఆదాము హవ్వలను న్యాయముగా శపించు సందర్భములో దేవుడు పాపశక్తిని నాశనముచేయుటకు హవ్వ సంతానమునుండి ఒకడు రానున్నాడని వాగ్దానమును గ్రహించినాడు.

అట్టి వాగ్దానము చేయబడిన రక్షకుడు యేసు క్రీస్తే. ఆయన యొక్క సంపూర్ణ ప్రేమ, సిలువ బలియాగముద్వారా దేవుడు మానవ పాపములు క్షమించి, దేవుని రాజ్యములో నిత్యత్వమనుగ్రహించుటకు సాధ్యపడినది.

అన్నిటికన్న ముఖ్యముగా మన వ్యక్తిగత విషయమునుగూర్చి ఈ అధ్యాయములో చదువవలసియున్నది. మనలో ప్రతి ఒక్కరు మన పాపముల నిమిత్తము క్షమాపణ అవసరమైయున్నది మరియు మరణమునుండి విడుదల మనందరికి అవసరమైయున్నది మరియు యేసు క్రీస్తు నీకును, నాకును విమోచకునిగా ఎట్లుకాగలడో మనము చూచియున్నాము.

గనుక యిప్పుడు నీవు ఏమిచేయవలెనో యోచించుకొనుము.

## 10వ అధ్యాయము

### మొదట మీరు దేవుని రాజ్యమును వెదకుడి

యేసు క్రీస్తును రారాజుగా నియమించి ఈ భూలోకమంతటిని దేవుని రాజ్యముగా మార్చి ఆయన చేత ఏలుబడి చేయించుటను దేవుని ఉద్దేశ్యమును ఇంతవరకు చదివిన పాఠములద్వారా తెలుసుకొంటిమి. నిత్యత్వము అనుగ్రహింపబడిన స్త్రీ పురుషులతో ఆయన సంపూర్ణమైన సహవాసము కలిగియుండి వారితో భూమిమీద నివాసముచేయును. యేసు బలియాగముద్వారా ఇట్టి సమాధానము ఎట్లు సాధ్యమగునో అను విషయములనుగూర్చి కూడ కొంత మనము పరిశీలించితిమి. అయితే మహిమతో నిండుకొనబోవు యిట్టి భవిషత్ యొక్క వ్యక్తిగత సంబంధము ఏలాగుండబోవునో అనునది తాజా ప్రశ్నయైయున్నది. పాపము కడుగబడిన వారితోపాటు నీవు నేను ఆ రాజ్య ప్రవేశమునకు ఏలాగు ఆహ్వానించబడుదుము? ఈ అధ్యాయముయొక్క శీర్షికననుసరించి మొదట దేవుని రాజ్యమును వెదకుడి అని యేసు ఆహ్వానిస్తున్న దానిని బట్టి (మత్తయి 6:33). ఇది ఏలాగు జరుగబోవునా? అను సంగతులనుగూర్చి వివరముగా ఆలోచించెదము.

దేవునియొద్దకు చేరు మార్గమునుగూర్చి ప్రతివారు ఏదో విధముగా తలంచుదురు. అది ప్రతివాని వ్యక్తిగత నిర్ణయమైయున్నది. కొందరైతే పవిత్ర మనస్సుతోను, నిబ్బరమైన హృదయముతోను ఈ జీవితమును గడిపినచాలు దేవుడు మనలను గుర్తించి తిరిగి తనలోనికి ఐక్యమగుటకు మరలా పిలుచునని చెప్పుదురు. అన్ని త్రోవలు దేవుని దగ్గరకే చేరును లేక నీ మట్టుకు నీ మార్గములో దేవుని పూజించు నా ఉద్దేశ్యముచొప్పున నేను పూజిస్తాను. చివరకు గమ్యము ఒకటే అని కొందరంటూవుంటారు. ఆయా క్రైస్తవ శాఖలు, అట్లే ఇతర మతాలు కూడా ఇదే నిజమని నమ్ముచున్నారు.

అయితే దేవుని తలంపు ఏమిటి? ఆయన రాజ్యమునుగూర్చి మొదట వెదకుడి అని చెప్పిన దానిని గూర్చి జ్ఞానముగా మను విచారించుట యుక్తము కాదా?

కొర్నేలి

అన్ని త్రోవలు ఒకే చోటకు చేరునను సిద్ధాంతమునకు వ్యతిరేకముగా కొర్నేలి అను ఈ వ్యక్తిని గూర్చి మీ ముందుంచుచున్నాము. ఇతడు రోమా శతాధిపతి, పేరుగాంచిన మంచిగుణములు కలవాడు, తన జీవన స్రవంతిలో మచ్చలేని వ్యక్తిగా మసులుకొన్న వ్యక్తి అయ్యుండును. అందుకే అతనిగూర్చి ప్రత్యేక విధముగా ఈలాగు వ్రాయబడినది.

అతడు తన ఇంటివారందరితోకూడ దేవునియందు భయభక్తులుగలవాడైయుండి ప్రజలకు బహు ధర్మములు చేయుచు ఎల్లప్పుడును దేవునికి ప్రార్థనలు చేయువాడు (అపొ.కా. 10:2).

దీనినిగూర్చి నీవు బాగుగా ఆలోచించవలసియున్నది. తనయింటివారందరితో కూడా దేవునియందు భయభక్తులు కలిగి అనుదినము ప్రార్థించుచుండుట ఒక వ్యక్తి జీవితములో చేయవలసిన దైవిక విధానమైయున్నది. అప్పటి ప్రజలమధ్య ఇతడు దేవునియెడల నమ్రతగలవాడై దేవునిచే గుర్తించబడిన వ్యక్తిగా కనబడుచున్నాడు. అయితె ఇతడు మతసంబంధమైన వ్యక్తిగా కనబడుచు జీవించుచున్నాడా? ఈలాంటి వ్యక్తులు నిజముగా నిత్యజీవమునుగూర్చి విచారించవలసిన పనిలేదు. ఈ జీవిత యాత్ర తదుపరి పొందబోవు బహుమానమునకు వారు నిశ్చయముగా యోగ్యులని ఇట్టే చెప్పవచ్చును.

అయితే కొర్నేలిపట్ల దేవుని వర్తమానమేమైయున్నది? అతడు అవశ్యకముగా చేయవలసిన మరికొంతపని ఉన్నదని దేవుడు చెప్పచున్నాడు. అదేమిటి?

యొప్పేకు మనుష్యులకు పంపి, పేతురు అను మారు పేరు కలిగిన సీయోనును పిలిపించుము... అతడు చెప్పిన మాటలు వినవలెను. (అపొ.కా. 10:5-22).

నిష్కపటలును, భక్తిగలవారును, బహు ధర్మములుచేయుచు, ప్రార్థనలు దైవిక జీవితము కలిగినవారు కూడ దేవుని చేర్చుకొనుటలో సంపూర్ణముకానివి కొని కలవని పై వాక్యమునుబట్టి కనబడుచున్నవి. మనుష్యుడు దేవునియొద్దకు చేరవలెనన్న ఆయన కుమారుని అంగీకరించాలి అని కొర్నేలి జీవితాన్ని అపొస్తులులు వ్రాసి భద్రపరచినారు.

జీవితముయొక్క ఒకే మార్గము

బైబిలు అంతటిలోను మానవ జీవిత మార్గమునుగూర్చిన వివరణ చిత్రీకరించబడింది. తెలివినిచ్చు వృక్షముతో పాటు ఏదేను తోటలో నిత్యజీవము పొందునట్లు దాని పండ్లు తినుటకై జీవవృక్షము కూడ కలదని ప్రారంభ అధ్యములో చెప్పబడింది. రాబోవు కాలములో దేవుడు ఇవ్వనైయున్న దానికిది ముందు గుర్తుగానున్నది. అయితే అదాము హవ్వల పాపముద్వారా దేవుని సన్నిధినుండి వారు వెళ్ళగొట్టబడి, జీవవృక్షమునకు పోవు మార్గము మూసివేయబడింది. ఏలయనగా వారు పాపముతో జీవవృక్షఫలమును తినిన పక్షమున వారు నిత్య పాపాత్ములుగానే యుమడవలసివచ్చును.

అప్పుడాయన ఆదామును వెళ్ళగొట్టి ఏదేను తోటకు తూర్పు దిక్కున కెరూబులను జీవవృక్షమునకు పోవు మార్గమును కాచుకొనుట ఇటు అటు తిరుగుచున్న ఖడ్గజ్వాలలను నిలువబెట్టెను (ఆది.కా. 3:24).

తిరిగి దేవుని సన్నిధిచేరుటకు ఒకటే మార్గమున్నదనియు అది మూసివేయబడినదని పై వాక్యము అర్థమిచ్చుచున్నది. ఇది భాషసంజ్ఞయైయున్నది. అయితే యేసు యొక్క కార్యము ద్వారా దేవుని వెదకు వారందరికి ఈ మార్గము తిరిగి తెరువబడింది.

నే మార్గమును సత్యమును జీవమునైయున్నాను. నా ద్వారానే తప్ప ఎవడును తండ్రి యొద్దకు రాడు (యోహాను 14:6).

క్రీస్తు అను ఈ ఒకనిద్వారానే లోకానికి నిత్యజీవము పొందసాధ్యమగునని క్రీస్తు తిరిగి లేచిన తదుపరి అపొస్తులుల బోధను విన్నవారందరికి బోధించారు.

మరి ఎవని వలనను రక్షణ కలుగదు. ఈ నామముననే మనము రక్షణ పొందవలెను గ్నుని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము. (అపొ.కా. 4:12).

ఈ కార్యము బహు కారణ యుతమైనందున ఋజువుచేస్తుంది. పాప శిక్షనుండి విడిపించుటకు దేవుడు తన కుమారుని పంపి లోక పాపముకొరకై శ్రమపడి చనిపోవలసియున్నదనుట పూర్తిగా నమ్మదగినది. కాబట్టి దేవునితో సమాధానపడుటకు క్రైస్తవ విశ్వాసమందు మాత్రమే ఆ మార్గము కనుగొనగలము.

అయితే క్రైస్తవ్యము అంటే ఏమిటి? క్రైస్తవ్యమును అన్యమత నమ్మికలతో పోల్చి చెప్పటకు ముందుగా, దీనిలోనే అనేక విధములైన నమ్మికలతో వివిధ శాఖలుగానున్నందున

దీనినిగూర్చి బాగుగా ఆలోచించవలసిన ప్రాముఖ్యతవుంది. ముందుగా క్రైస్తవుడు అని బోర్డును పెట్టుకొని పేరు సంపాదించినంత మాత్రాన్న ఈ మార్గములోనికి ప్రవేశించినట్లగునా? జీవితమునకు ఒక్క మార్గముకంటే ఎక్కువ మార్గములను బైబిలు చూపించలేదుకాని, లోకమంతటికి రెండే రెండు మార్గములు యివ్వబడినాయి. ఈ రెండును ఒకదానికొకటి వ్యతిరేకముగా పయనించుచున్నవి. ఇందు ఒకటి తిన్ననిదిగా వెళ్ళు ఇరుకు మార్గము. ఇది బహు కష్టముగా పయనించు జీవమార్గము రెండవది నాసనమును పోవు విశాలమార్గము. అది ఇప్పడు రద్దీగావుంటుంది.

ఇరుకు ద్వారమున ప్రవేశించుడి. నాశనమునకు పోవు ద్వారము వెడల్పు ఆ దారి విశాలము, దాని ద్వారా ప్రవేశించు వారు అనేకులు. జీవమునకు పోవు ద్వారము ఇరుకును ఆ దారి సంకుచితమునైయున్నది. దాని కనుగొనువారు కొందరే (మత్తయి 7:13).

మతతత్వ విశాలగోళములో ఈ సత్యమునుగూర్చి అన్వేషణ ఏ మాత్రము లేదు. ఈ రెండు మార్గముల భేదము వారి మనస్సునకు స్ఫురించుటలేదు. ఆలాగే ప్రాచీన క్రైస్తవ సంగములు ఈ విధముగానున్నను వాటిని కాదనలేరు. అయితే క్రొత్త నిబంధన కాలపు అపొస్తలులు మాత్రము జీవ మార్గము అను ఒకే మార్గమును గుర్తించారు. పౌలు కన్నీరు కార్చుచు ఈలాగు వ్రాసాడు (2కొరింథీ. 2:4, ఫిలిప్పీ 3:18) తాను బోధించిన బోధను విడచిపెట్టక స్థిరముగా వుండవలెనని అప్పటి విశ్వాసులను బ్రతిమాలుచున్నాడు. బైబిలునందలి అనేక సత్యములను ప్రస్తుతము అనేక సవరణలు చేస్తున్న తీరుచూస్తే అది పూర్తిగా నీతి బాహ్య చర్యయైయున్నది. జీవమరణముల యొక్క స్థితి బైబిలు స్పష్టముగా చూపించుచున్నది. ఆలాగే పౌలు కూడ ఎందరో కృపనుండి తొలగియున్నారు అని పౌలు చెప్పుచున్నాడు. (గలతీ 5:4).

తన యజమానుడైన యేసు క్రీస్తుద్వారా ప్రేరేపించబడిన పౌలు ఒకే సువార్తనుగూర్చి మాత్రమే బోధించినను, తదుపరి ఈ సువార్తను స్వల్పమార్పులు చేసినను నాసనము లోనగుదురని పౌలు ఈ క్రిందవచనమును సవాలుగా తెలియజేస్తున్నాడు.

మేము ప్రకటించిన సువార్తను గాక మరియొక సువార్తను మేమైనను పరలోకమునుండి వచ్చిన యొక దూతయైనను మీకు ప్రకటించినయెడల అతడు శాపగ్రస్తుడగునుగాక. (గలతీ 1:8-9).

కాబట్టి ఇంతవరకు పరిశీలించిన విధముగా అసలు క్రైస్తవ్యము బోధించుచున్నట్లు అన్ని త్రోవలు దేవుని యొద్దకు నడిపించవు (). ఏకెక మార్గముకలదు. అది ఇరుకు మార్గము ఈ మార్గము దారి తొలగిపోవునది కాదు. ఇది ఇతర మార్గములలో కలువదు. అది దేవుని రాజ్యమునకు చేర్చును.

ఆ దారిని నీవు కనుగొన్నావా?

## బైబిలు ఒక్కటే మార్గదర్శి

మానవాళితో దేవునికిగల సంబంధమునుగూర్చి బైబిలు సూచించుచున్న అనేక విషయాలను మన పాఠములో సవివరముగా ఒక్కాణించి చెప్పుచున్నది. దేవుడు ఏ విధముగా తన కార్యమును నిర్వర్తించుచున్నాడో వాటిని గ్రహించి, తద్వారా ఆయన సంకల్పములోనికి మనము ఏ విధముగా ఏకీభవించి ప్రవేశించవలెనో అను సత్యమును లేఖనములు స్పష్టముగాను, కారణాయుతముగాను బోధించుచున్నాయి. దేవుని రాజ్యమునుగూర్చి బైబిలు బోధించునట్లుగాక, మరియొక విధముగా దానిని మార్చిన తప్పుడు అవగాహన కలిగినను, లేక మరియొక త్రోవను వెదకినను అది చివరకు నాశనమునకు మాత్రమే నడుపుతుంది. అనేకులు మతసంబంధమైన విషయాలనుగూర్చి ప్రస్తావించుచున్నప్పుడు సంభాషణలలో ఏను అనుకొంటున్నది. ఏమిటంటే... అని మొదలుపెడతారు. ఆ తదుపరి బైబిలు చెప్పుచున్న దానినిగూర్చి మొదలుపెడతారు. బైబిలు ఎల్లప్పుడు మత సంబంధమైన మన సొంత ఆలోచనల్ని మన పద్దతుల్ని మన నిర్ణయాలన్నింటిని ఎక్కువగా విమర్శిస్తుంది. ఎందుకనగా ఆలాంటి ఆలోచల్నీ బైబిలు ఖండిస్తూ ఈలాగు చెప్తుంది.

యెహోవా తమ మార్గము నేర్చుకొనుట నరులవశములో లేదనియు, మనుష్యులు తమ ప్రవర్తన యందు సన్మార్గమున ప్రవర్తించుట వారి వసములో లేదనియు నేనెరుగుదును. (యిర్మీయా 10:23).

ఒకని మార్గము వాని దృష్టికి యదార్థముగా కనబడును. అయినను తుదకు అది మరణమునకు చేరును (సామె. 16:25).

కాబట్టి జీవమార్గమును ఆశించువాడు లేఖనమును మార్గదర్శిగా అంగీకరించాలి. ధర్మశాస్త్రమును ప్రమాణ వాక్యమును విచారించుడి. ఈ వాక్యప్రకారము వారు బోధించనియెడల వారికి అరుణోదయము కలుగదు. (యెషయా 8:2).

క్రీస్తు యేసునందుంచవలసిన విశ్వాసముద్వారా రక్షణార్థమైన జ్ఞానము నీకు కలిగించుటకు శక్తిగల పరిశుద్ధ లేఖనములను... (2తిమోతి 3:15).

సంఘము యొక్క బోధలు ఏమైయున్నాయి? అను ప్రశ్న నీవు అడగవచ్చు. పేరుగాంచిన పెద్ద సంఘాలు బోధించేవి దేవుడు వ్రా తెలియపరచిన అధికారపూర్వకమైన క్రీస్తు బోధలుకావా? దీనికి జవాబు ఏమిటి? పెద్ద సంఘాలు అనగానే ఏయే సంఘాలు అవి? రోమన్ కథోలిక్ సంఘమా? గ్రీక ఆర్థోడిక్ సంఘమా? పోటస్టంట్ సంఘమా? ఈలాంటి సంఘమును చూస్తున్న మనము అసలైన నిజసంఘము పై వాటికి దేనికి సంబంధించినవి కాదా? ఈ సంఘములలో క్రైస్తవ్యము వేరు వేరు విధానములుగా కనబడుచున్నది. వీటిలో ఏది సరియైనది? సంఘచరిత్రలో కాలము జరుగుచున్నకొలది విశ్వాస, నమ్మికలు మారిపోయినట్లు స్పష్టముగా మనకు కనబడుచున్నాయి. అయితే అందరు – తాము ప్రాచీన క్రైస్తవ విశ్వాసముతో పౌలు బోధించినట్లే ఒకే సువార్తను కలిగియున్నామని చెప్పుకొంటున్నారు. నేటి క్రైస్తవ జీవిత అభ్యాసములో ఎన్నో మార్పులు వచ్చాయి. ఇప్పుడే కాదు అపొస్తలుల తదుపరి ప్రాచీన సత్యములకు ఎన్నో మార్పులు బైబిలుకు చేర్చారు. వీరు క్రీస్తు అధికారము చేత ఈ మార్పులు మధ్యయుగములో చేసారా? ఈ సత్యము తెలుసుకోవడం ఆ శక్తికరమైన సంగతి అది దేవుని చిత్తమయితే ప్రారంభ మందివ్వబడిన సత్యము మార్చబడిందా? లేక దేవుని ప్రాణము మరియు ఆయన ఆవశ్యకత మారిపోయిందా?

నిజము చెప్పాలంటే, నేటి ఆధునాతన క్రైస్తవ్యము అపొస్తులులు మరియు క్రీస్తు యొక్క మూలబోధలకు బహు కొంచెము సంబంధము మాత్రమే కలిగియున్నారు. దేవుని రాజ్యమునుగూర్చి బోధలు నేటి క్రైస్తవ స్త్రీ పురుషులు ఏ మాత్రము నమ్మలేని స్థితిలో వాటిని గుర్తించకుండ దిగజారిపోయారు. మత సంబంధమైన అధికారమెక్కడ నుండి వచ్చినదని ప్రశ్నిస్తే, అది బైబిలు నుండి మాత్రమే కలిగినది. అట్లుకాని పక్షమున మరి ఏ మధ్యవర్తిత్వముద్వారా అది కలుగులేదు.

## రక్షించబడుటకు నేనేమిచేయవలెను

ఫిలిప్పులోనున్న చెరసాల నాయకుడు పౌలు సీలల యెదుట అరచిన హృదయపూర్వక కేక ఇది. వీరు దేవునిచేత పంపబడిన బోధకులని అతడు గుర్తించాడు. పౌలు అతని ప్రశ్నకు జవాబుగా వెంటనే ప్రభువైన యేసు క్రీస్తునందు విశ్వాసముంచుము. అప్పుడు నీవును నీ యింటివారును రక్షింపబడుదురు అనెను. యిదె మొదటి శతాబ్దములోని వారిని క్రైస్తవులుగా మార్చిన మార్గమునకు ఉదహారణయైయున్నది.

ఆ చెరసాల నాయకుడు రక్షణనుగూర్చి మరికొంత సవివరముగా తెలిసికోవలెనని ఆశ కలుగుట చేత ఇంకను వారు ఈలాగు బోధించిరి.

అతనికిని అతని యింటనున్న వారికిని దేవుని వాక్యము బోధించిరి. (అపొ.కా. 16:21-32).

ఈ బోధ ఫలితముగా అతను అతని ఇంటివారును బాప్తిస్మము పొందిరి. రాత్రి ఆ ఘడియలోనే అతడు వారిని తీసుకొనివచ్చి వారి గాయములను కడిగెను. వెంటనే అతడు అతని యింటి వారందరును బాప్తిస్మము పొందిరి. (అపొ.కా. 16:33).

ఈ విషయమును గ్రహించినప్పుడు, యేసు అతని శిష్యులకిచ్చిన చివరి ఆజ్ఞను పౌలుకూడ అనుసరించి చెరసాల నాయకుల యెడల బాధ్యతతో చేసెను. ఆ ఆజ్ఞ ఏదనగా – మీరు సర్వ సృష్టికి వెళ్ళి సువార్తను ప్రకటించుడి. నమ్మి బాప్తిస్మము పొందువాడు రక్షించబడును. నమ్మనివానికి శిక్ష విధింపబడును. (మార్కు 15:16).

దేవుని రాజ్యమువైపు పయనించుచున్న మీకు రెండు మెట్లు ఇందు సూచించుచున్నాయి. ఇందు ఒకటి నమ్మిక, రెండవది బాప్తిస్మము.

## యేసులో విశ్వాసము

నమ్మిక లేక విశ్వాసమనునది దేవుని అంగీకరించుటకు మొదటి పునాదియైయున్నది. దేవునియెడల అనుమానము, ఆయన సంకల్పము యెడల నమ్మకము లేకపోవుటవలన యేవ్యక్తి కూడ దేవునియొద్దకు రాలేడు. విశ్వాసము లేకుండా దేవునికిష్టుడైయుండుట అసాధ్యము (హెబ్రీ 11:6). దేవుని కుమారునిద్వారా దేవుని అభిమతమును బయలుపరచి నెరవేర్చిన విధమును గుర్తించుటయే నమ్మిక.

యేసునుగూర్చి క్రైస్తవుడు సంపూర్ణముగా ఎరిగియుండుట ఎంతో నిరీక్షింపదగినది. ఈ నిరీక్షణతో బాగముగా పనిచేయుటకు మనము రెండు ప్రధానమైన విషయములను అంగీకరించవలసియున్నది. మొదటి శతాబ్దపు క్రైస్తవ అనుభవమును చూచినట్లయితే వారు దేవుని రాజ్యమునుగూర్చియు యేసు క్రీస్తు నామమునుగూర్చియు, నేర్పింపబడినవారై వాటిని సాధనచేసిరి.

అయితే ఫిలిప్పు దేవుని రాజ్యమునుగూర్చియు, యేసు క్రీస్తు నామమును గూర్చియు సువార్త ప్రకటించుచుండగా వారతనిని నమ్మి పురుషులును స్త్రీలును బాప్తిస్మమును పొందిరి (అపో.కా. 8:12).

ఈ రెండు విషయములలోను మానవాళి పట్ల దేవుని సంకల్పముయొక్క వర్తమానమంతయు ఇమిడియున్నది. దేవుని రాజ్యమునుగూర్చిన విషయములు అని నేను ఈ పుస్తకములో వివరించిన విధముగా భవిష్యత్తుకొరకైన ఆయన సంకల్పమే బైబిలుయొక్క సారాంశముగా యిది సూచించుచున్నది. యేసు అనగా రక్షకుడని అర్థమిచ్చుచున్నది.

కాబట్టి ప్రభువైన యేసు క్రీస్తునుగూర్చిన విషయములు ముందు అధ్యాయములో మనము పరిశీలించిన విధముగా సిలువ మరియు పాపము కొరకై ఆయన బలియాగముద్వారా దేవుని రాజ్యములో రక్షణ పొందుటకు సాధ్యపరచింది.

క్రీస్తు సంపూర్ణముచేసిన కార్యమునుగూర్చి బాగుగా గ్రహించుటకు ప్రతివాడును ఈ రెండు ప్రధాన భాగములు విశ్వసించి తప్పనిసరిగా అంగీకరించాలి.

## మారు మనస్సు

దేవుని రాజ్యము మరియు యేసు క్రీస్తునుగూర్చిన విషయమును జంటగా సమకూర్చబడిన యేసు అభిమతమును నమ్మి అర్థము చేసుకొనుటద్వారానే ఒక వ్యక్తి నిజమైన మార్పు చెందును. పాపముద్వారా మనుష్యులు దేవునికి దూరస్థులగుదురు. జీవితములో వ్యక్తిగత సంతోషము మించినదిలేదని అంటారు. దానిని పరిశీలిస్తే ప్రతి సంతోషము తాత్కలికమే చివరకు అది అనాలోచితముగాను గురిలేనిదగును. యేసుయొక్క స్వచ్ఛమైన జీవిత ప్రేమను ఎరిగియున్నప్పుడే ప్రతివ్యక్తి తాను యేలాంటి నిత్యజీవపు భవిషత్తును కలిగియున్నాడో దానిని తెలిసికొనుట సాధ్యమగును. ఇందుశాశ్వతమైన సంపూర్ణ సంతోషముకలదు.

బైబిలునందు వ్రాయబడిన మారుమనస్సు ఈ మాటకు సంపూర్ణముగా మార్పుచెందబడిన జీవితము అని అర్థమిస్తుంది. హృదయము మరియు మనస్సునందు ఈలాంటి మనస్సు రాకపోతే బాప్తిస్మము పొందియుండడము బాహ్యసిద్ధాంతమై యగును. దానివలన ప్రయోజనముండదు. క్రొత్త నిబంధనలో ఈ సత్యము యేకగ్రీవముగా అంగీకరిస్తుంది.

బాప్తిస్మమిచ్చు యోహాను అరణ్యములో ఉండి పాపక్షమాపణ నిమిత్తము మారు మనస్సు విషయమైన బాప్తిస్మము ప్రకటించుచు వచ్చెను (మార్కు 1:4).

పేతురు – మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము రపతి వాడును యేసు క్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి. (అపో.కా. 2:38).

## బాప్తిస్మము

బాప్తిస్మము అను ఈదైవవిధి సామాన్యముగా తలంచుచూ, అది ఒక ప్రసంగముగాను తలంచుచు, చిన్న పిల్లలకు సహితము విచక్షణ లేకుండా సంఘములో బాప్తిస్మమిచ్చుట ప్రవేశపెట్టబడింది. అయితే దేవుని రాజ్యమువైపునకు పయనించు మార్గములో బాప్తిస్మమను పక్రియ విధిగా చేయవలసిన మొదటి మెట్టుగానున్నది. యేసు తానే ఈలాగు చెప్పెను.

ఒకడు నీటిమూలముగాను ఆత్మ మూలముగాను జన్మించితేనే గాని వాడు దేవుని రాజ్యములో ప్రవేశింపలేడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను (యోహాను 3:5).

నమ్మిక, మారు మనస్సు తదుపరి నీటిద్వారా జన్మించడము అను ఈ మెట్టు క్రొత్త నిబంధనలో అనేకచోట్ల వ్రాయబడినట్లు మనము చూడగలము. అపొస్తలులు సువార్త ప్రకటించు కార్యములలో క్రైస్తవునిగా మార్చబడువానికి బాప్తిస్మమనే పక్రియ చేయుట ప్రధానమైనది.

ఒకటి మాత్రము స్పష్టమైన సంగతి. అదే మంటే నమ్మిన తదుపరి మాత్రమే బాప్తిస్మము పొందవలెను. యెరూషలేమును దర్శించిన ఐతోపియా దేశస్తునికి ఫిలిప్పు యేసునుగూర్చి బోధించగా అతడు నమ్మి బాప్తిస్మమును అడిగెను. అప్పుడు ఫిలిప్పు ఈలాగు జవాబిచ్చెను. నీవు నీ హృదయపూర్వకముగా నమ్మిన యెడల దీనిని పొందుదువని చెప్పెను. (అపొ.కా. 8:37).

కాబట్టి బాప్తిస్మము అనునది మారుమనస్సు పొందినప్పుడు పెద్దవారు మాత్రమే పొందుట సరియైనది. ఈ నియమము ఏ విధముగాను మార్పు చేయుటకు వీలులేనిది.

## బాప్తిస్మము అంటే ఏమిటి?

యేసునందలి విశ్వాసము మరియు మారు మనస్సు కలిగిన ప్రతివాడు సంపూర్ణముగా నీటిలోనికి ముంచబడుటయే క్రైస్తవ బాప్తిస్మము. దీనిని బైబిలుద్వారాను, చరిత్రత్మాకముగాను కావలసినవన్ని ఆదారములున్నాయి. మరియు దీని అర్థము ఏకొంచెము మార్పుజేసినను అది ఏ మాత్రమును అంగీకరింపబడనిది. బాప్తిస్మము అను మాటకు గ్రీకు భాషలోను అలాగే ఆంగ్ల భాషలోను సమానమైన అర్థమిచ్చుచున్నది. అనగా పూర్తిగా ముంచుట లేక నీట మునుగుట అని అర్థము. అపొస్తులుల కాలములలో వారు మాట్లాడిన విధమునుగూర్చి ప్రాచీన గ్రంథములందు () ఈలాగు చెప్పబడెను.

బాప్తిస్మము సమయమందు వ్యక్తిని సంపూర్ణముగా నీటను ముంచుటయే నిజమైన పక్రియ లేఖనమునసరించి –

నీళ్ళు విస్తారముగా నున్నచోట... యోహాను బాప్తిస్మము ఇచ్చెను. (యోహాను 3:23).

యేసు బాప్తిస్మము పొంది నీటినుండి బయటకు వచ్చెను. (మత్తయి 3:16).

ఫిలిప్పు మరియు ఇతియోపీయుడు నీళ్ళలోనికి దిగిరి... అంతట ఫిలిప్పు అతనికి బాప్తిస్మమిచ్చెను. (అపొ.కా. 8:38).

దీనిని చరిత్రకారుల సాక్ష్యముతో పోల్చిచూచెదము. అపొస్తలుల కాలమునుగుర్చి మోషియీమము ఇలాగు చెప్పుచున్నాడు.

బాప్తిస్మము అను పవిత్ర ఆచరణ ఈ శతాబ్దములోనుండి నిర్వహించబడినది. ఇది ప్రజల సమాజముయెదుట చేయబడినది కాదు... మరియు ఇది సంపూర్ణముగా శరీరమును నీటిలో ముంచబడుటయే

మరియు డీన్ స్టాన్లీ () ఈలాగు అంగీకరించాడు.

అసలైన బాప్తిస్మమునుగూర్చి ప్రశ్నించవలసిన పనిలదు... అసలు ఈ మాటయొక్క అర్థమునసరించి – సంపూర్ణముగా ముంచుటయే నీటి బాప్తిస్మమైయున్నది.

కాబట్టి యేసును ఆయన శిష్యులును ఒక పద్ధతిననుసరించి యీ బాప్తిస్మము పక్రియను ఆచరించారనుటలో సందేశములేదు.

## బాప్తిస్మముయొక్క ప్రతిఫలము

బాప్తిస్మముయొక్క పక్రియద్వారా ఒక వ్యక్తి యేసు యొక్క సిలువమరణ పునరుత్థానమున బాహటముగా అంగీకరించి, విశ్వాసముతో పశ్చాత్తాపపడుటకు గురుతుగానున్నది. నిజమైన బాప్తిస్మము పొందిన వారికి వెంటనే పాత జీవిత పాపములన్ని కొట్టివేయబడినాయి. తద్వారా నూతన జీవితము ఆ దినము నుండి తాజాగా ప్రారంభించుటకు అంగీకరించును. ఆ విధముగా నీటిలో కడుగబడిన జీవితమునకు సాదృశ్యముగా చెప్పబడిన రిఫరెన్సలు చూద్దాము.

మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసు క్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి (అపొ.కా. 2:38).

లేచి... బాప్తిస్మము పొంది నీ పాపములు కడిగివేసుకోమని చెప్పెను. (అపొ.కా. 22:16).

ఆ విధముగా ఆదామునకు బదులుగా క్రీస్తులో విశ్వాసి శుద్ధిచేసుకొని యేసు

బలియాగముద్వారా పొందబోవు లాభములన్నింటిని సంపాదించుటకు బాప్తిస్మముద్వారా సమీపించుచున్నారు. పౌలు కొరింథీయులకు నొక్కి చెప్పు జీవిత మార్పునుగూర్చి ఈలాగు చెప్పుచున్నాడు.

ఆదామునందు అందరు ఏలాగు మృతిపొందుచున్నారో ఆలాగుననే క్రీస్తునందు అందరు బ్రతికింపబడుదురు. (1కొరింథీ 15:22).

ఆదామునందు అనగా పాప అంకిత స్వభావముకలిగినవారమనియు, అది అతనినుండి అందరికి సంప్రాప్తమాయెననియు, పాపక్షమాపణలేని పక్షమున మరణమేదాని ఫలితమైయున్నదని పై వచను సూచించుచున్నది. అయితే క్రీస్తులోనికి బాప్తిస్మముపొందిన వారందరు ఆయననుబట్టి పాపములు క్షమించబడి, నిత్యజీవమునకు వారసులగుదురు.

కాబట్టి బాప్తిస్మమనునది కర్మ సంబంధమైన ఆచారము కాదు గాని, విడుదల పొందుటకు సంబంధించినదై క్రీస్తు సిలువపై మరణముద్వారా ఏర్పడిన సమాధానమును సాధ్యపరచుచున్నది.

## బాప్తిస్మముయొక్క ప్రాముఖ్యత

ముంచబడుట యను చర్యయొక్క అర్థమును తెలిసికొన్నప్పుడే బాప్తిస్మముయొక్క అసలు ప్రాముఖ్యతను గ్రహించవచ్చును. రోమీయులకు పౌలు వ్రాసిన పత్రికలో బాప్తిస్మము పొందుట అనగా యేసు యొక్క నిజమైన అనుభవమునకు సాదృశ్యముగా విశ్వాసియాత్ర సాగించుటయే. క్రీస్తు సిలువలో చనిపోయి, సమాధిలో పెట్టబడిన తదుపరి నూతన జీవముకొరకై తిరిగిలేచెను. ఆలాగే బాప్తిస్మము పొందు వ్యక్తి ఇదే అనుభవాన్ని పొందనైయున్నాడు. అట్టివాడు పాత జీవితమునందు చనిపోయి నీటిలో పాతిపెట్టబడి, తాత్కాలికమైన సమాధి నుండి తిరిగి లేపబడి నూతన జీవితము పొందును. పౌలు ఈలాగు చెప్పుచున్నాడు.

క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా? కాబట్టి తండ్రి మహిమవలన క్రీస్తు మృతులలోనుండి యేలాగు లేపబడెనో, ఆలాగే మనమును నూతన జీవముపొందినవారమై నడుచుకొనునట్లు మనము బాప్తిస్మమువలన మరణములో పాలుపొందుటకై ఆయనతోకూడ పాతిపెట్టబడితిమి. మరియు ఆయన మరణముయొక్క సాదృశ్యమందు ఆయనతో ఐక్యముగలవారమైన యెడల, ఆయన పునరుత్థానముయొక్క సాదృశ్యమందును ఆయనతో ఐక్యముగలవారమైయుందుము. ఏమనగా మనమికను పాపమునకు దాసులముకాకుండుటకు పాపశరీరము నిరర్థకమగునట్లు మన ప్రాచీన స్వభావము ఆయనతోకూడ సిలువవేయబడెనని యెరుగుదుము. మనము క్రీస్తుతో కూడ చనిపోయినయెడల... ఆయనతో కూడ జీవించుదుమని నమ్ముచున్నాము. (రోమా 6:3-8).

కాబట్టి విశ్వాసియొక్క బాప్తిస్మము సిలువ విధానమునకు సాదృశ్యముగానున్నది. ప్రాచీన పురుషుడు అనగా పాత జీవితము పాపముద్వారా జయించబడినదైనను, బాప్తిస్మముద్వారా పాతనైజము విడిచిపెట్టబడును. నీటిలోనుండి తిరిగి లేచిన తదుపరి క్షమాపణ మరియు నూతన జీవితమును క్రీస్తులోనికి నడుపబడుతుంది.

మరియు బాప్తిస్మము తదుపరి తమ యజమానుని కూడ మార్చుకొందురు. తద్వారా ఆ సమయమునుండి మనసేవా ఫలితము మారును. పాపమునకు దాసులమైన పూర్వస్థితినుండి జీవముపొందుచుండగా ఆయన దీవెనలను పొందుటకు దేవునికి దాసులమగుదుము.

మీరు పాపమునకు దాసులైయుంటిరిగాని యే ఉపదేశ క్రమమునకు మీరు అప్పగింపబడితిరో దానికి హృదయపూర్వకముగా లోబడి నీతకి దాసులైతిరి (రోమా 6:17).

అయినను ఇప్పుడు పాపమునుండి విమోచింపబడి దేవునికి దాసులైనందున పరిశుద్ధత కలుగుటయే మీకు ఫలము, దాని అంతము నిత్యజీవము. ఏలయనగా పాపమువలన వచ్చు జీతము మరణము అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తుయేసునందు నిత్యజీవము (22,23 వచనము)

కాబట్టి జీవితయాత్రలో బాప్తిస్మము ప్రాముఖ్యమైన ఒక మెట్టయ్యియున్నది.

## బాప్తిస్మము క్రైస్తవ మతములోనికి మార్చుతుందా?

ఇంతవరకు మనము పరిశీలించిన దానిని బట్టి బైబిలు బోధించిన బోధలు మనము గట్టిగా ప్రశ్నించుకోవలసియున్నది. ఒక పసిబిడ్డ తల మీద నీళ్ళు చుక్కలు చిలకరించడము మొత్తానికి క్రైస్తవ బాప్తిస్మము యొక్క ప్రథమ సూత్రాలన్నింటిని వ్యర్థపరచినట్లగుచున్నది. అభం శుభం తెలియని పసివారికి నమ్మకము అనుమాటకు అర్థము కాని మారు మనస్సు అను ఆలోచనకు రాని వయస్సులో వారికిచ్చు చిలకరింపును బాప్తిస్మముగా వక్రీకరించుటలో దైవాజ్ఞను విస్మరించడమే. ఆలాగే చిలకరింపు అనునది క్రీస్తుతో సమాధి చేయబడుటకును, తిరిగి లేచుటకును తద్వారా నూతనజీవితమునకు సాదృశ్యమేమి కాదు. కాబట్టి పసిబిడ్డలపై చిలకరింపును అధికార దేవుని వాక్కుద్వారా ఏ మాత్రము అంగీకరింపబడదు.

శిశు బాప్తిస్మమునుగూర్చి లేఖనములను కొంచెము మార్పుచేయడము ఏ మాత్రము న్యాయ సమ్మతము కాదు. గత శతాబ్దములో వేదపరిశీలకులు దీనినిగూర్చి ఈలాగు కనుగొన్నారు.

శిశు బాప్తిస్మముగూర్చి అనేకులకు నమ్మికయున్నను వాటినిగూర్చి పఠనము చేసేముందు తమ్మునుగూర్చి తామే పరిశీలించుకొంటే అది ఏ మాత్రము కనబడకపోవుట వారికి ఆశ్చర్యము కలిగించును.

డీన స్టాన్లీ 1879లో అసలైన అనుభవమునుండి మార్చబడుట అను అంశమునుగూర్చి ఈ విధముగా చెప్పాడు.

విశ్వమంతటిలో బాప్తిస్మము పొందిన వారందరి అనుభవమును పరిశీలిస్తే క్రొత్త నిబంధనలో మనము చదువుచున్నట్లుగా... బాప్తిస్మము పొందినవారందరు నీటిలో పూర్తిగా ముంచబడిన వారే... ఆ విధముగా ఏడవ శతాబ్దపు ప్రారంభము వరకు జరిగినది... అయితే లేఖన విధి నుండి కొంచెము భాగము తీసివేసి నీటిలో ముంచబడు బాప్తిస్మమునకు బదులుగా కొంచెము నీళ్ళు చుక్కలు ముఖముపై జల్లడము అను పద్ధతికి పశ్చిమ దేశ చర్చిలు (సంఘాలు) మార్పుచేసుకున్నాయి. ఆ విధముగా మార్చుటకు కూడ గల కారణము స్పష్టముగావుంది... అపొస్తలులు మరియు ప్రాచీన కాల క్రైస్తవులు అభ్యసించిన నీటి ముంచుట అను అలవాట్లు పశ్చిమ ఉత్తర దేశాలకు ఏ మాత్రము రుచించలేకపోవుట, మరియు అనుకూలముగా లేకపోవుట చేత నిర్లక్ష్యపరచిరి... అందుచేత ఏ ఒక్కరు ఇప్పుడు ఆ ప్రాచీన పద్ధతి అనుసరించుటకు వెనుకకు వెళ్ళుట లేదు. గాని తద్వారా యేసు మరియు అపొస్తలులు అనుసరించిన పద్ధతి అంతటిని పూర్తిగా తృణీకరించి, బాప్తిస్మము అను చర్యనే సంఘములో నుండి తీసివేసినారు. చిలకరింపును ఎందరో అంగీకరించి విజయోత్సాహములో దానికి రూపు నిచ్చి నడిపిస్తూ అది కట్టబడిన పద్ధతిగాను, ఆచారముగాను మార్చివేసిరి.

కాబట్టి పాపక్షమాపణ నిమిత్తము, మరియు నిత్యజీవము నిచ్చుటకును దేవుడు ఏర్పాటుచేసిన విధిని మార్పుచేయడము సామాన్య మర్యాదగావుందేమో తీర్పు తీర్చు బాధ్యత మీకె అప్పగించుచున్నాను. చిలకరింపు పద్ధతి మరి అనుకూలముగా ఉంటే సిలువపై యేసు కూడ మరణించకుండ తనకు అనుకూలమైన విధముగా మార్చుకొంటే బాగుండునేమో అనుకున్న ఫరవాలేదేమోనని క్రైస్తవులను ప్రశ్నించవచ్చు? ఆయనను వెంబడించువారందరు ఆయన ఆజ్ఞలను ఏమాత్రము నిరాకరింపరు.

## యేసులోనికి విశ్వాసము

బాప్తిస్మము పొందిన తదుపరి ప్రతి విశ్వాసి క్రీస్తునందు సహోదరి సహోదరులుగా పరిగణించబడెదరు. ఇప్పుడు వారు దేవుని రాజ్యమునకు జీవ మార్గములోనికి ప్రవేశించి యేసుద్వారా చూపించబడిన దేవుని ప్రేమ హృదయపూర్వక కృతజ్ఞత కలవారై వెలుగునందు అడుగులు వేసుకొంటు పయనించెదరు. క్రైస్తవ పరిస్థితి ఇప్పుడు గొప్ప ఆదిక్యత కలిగియుండి సమాన భాధ్యతలతో పయనించును. క్రీస్తును కలిగిన జీవితమేమిటో వారిని వెంబడించునట్లు ఈ క్రింద విషయాలు వివరముగా తెలుపుచున్నాము.

## క్షమాపణ

క్రైస్తవ జీవితము బహుదూరము పయనించు మార్గమైయున్నది. ఈ మార్గములో సుఖము కనబడదు. ఏలయనగా పౌలు చెప్పిన ఈ సత్యమైన మాటలు వాటికి ఋజువుగానున్నవి.

... అనేక శ్రమలను అనుభవించి మనము దేవుని రాజ్యములో ప్రవేశించవలెనని వారిని హెచ్చరించినప్పుడు మనము చేయవలసిన విదమేమి ఉండదు గాని, ప్రార్థనలద్వారా

దేవునికి అప్పగించుకొనువారమై యున్నాము. అయితే బాప్తిస్మము తదుపరి కూడ పాత స్థితిలోనే జీవిస్తు శ్రమలు పొందుచున్నామని చెప్పుకొనిన పక్షమున మనము వ్యర్థముగా జీవించుచూ పాపముచేయుచునేయున్నాము. అయితే బాప్తిస్మము తదుపరి గొప్ప మార్పు కలిగి జీవించాలి. అనగా పాత జీవితమునకు స్వస్థిచెప్పి, మారు మనస్సు కలిగినప్పడె క్రీస్తు ద్వారా పాపములన్నియు తుడిచివేయబడి నూతనముగా జీవగ్రంథపుపుటలో లిఖించబడుదుము. మనకు మధ్యవర్తిగా తండ్రి వద్దనున్న యేసుద్వారా ఈ విధానము ప్రాప్తించును. ఆయన నిమిత్తము దేవుడు మనలను అమితముగా క్షమించుటకు అంగీకరించుచున్నాము.

...శరీరమునమనుసరింపక ఆత్మననుసరించియే నడుచుకొను మనయందు ధర్మశాస్త్ర సంభంధమైన నీతి విధి నెరవేర్చబడవలెనని... (రోమా 8:3).

నా చిన్న పిల్లలారా, మీరు పాపము చేయకుండుటకై యీ సంగతులను మీకు వ్రాయుచున్నాను. ఎవడైనను పాపముచేసినయెడల... (1యోహాను 2:1).

... దేవుడొక్కడే దేవునికిని నరులకు మధ్యవర్తి ఒక్కడే ఆయన క్రీస్తుయేసను నరుడు (1తిమోతి 2:5).

మన సహజస్థితిలో మనము పొందు శ్రమలను మన మధ్యవర్తియైన యేసుకూడ తన వ్యక్తిగత అనుభవమును పొందినవాడైనందున ఆయన మనకు తాలిమిచూపించును. మానవ దృక్పదములోని సమస్య అనుబవమంతటిని ఆయన జ్ఞాపకముచేసుకొనును.

... కావున ప్రజల పాపములకు నివృత్తి కలుగజేయుటకై దేవుని సంభంధమైన కార్యములలో కనికరమును నమ్మకమునుగల ప్రధాన యాజకుడగు నిమిత్తం అన్ని విషయములలో ఆయన తన సహోదరులవంటివాడు కావలసివచ్చెను. (హెబ్రీ 2:17).

మన ప్రధానయాజకుడు మన బలహీనతలయందు మనతో మహానుభవము లేనివాడు కాడుగాని సమస్త విషయములలోను మనవలెనే శోధింపబడినను ఆయన పాపము లెనివాడుగా వుండెను (హెబ్రీ. 4:15).

ఈయన తన ద్వారా దేవునియొద్దకు వచ్చువారి పక్షము విజ్ఞాపనముచేయుటకు నిరంతరము జీవించుచున్నాడు గనుక వారిని సంపూర్ణముగా రక్షించుటకు శక్తిమంతుడైయున్నాడు. (హెబ్రీ 7:25). బాప్తిస్మము పొందిన విశ్వాసికి అతిమిక్కిలి దయను అవగాహన కలిగినదైయుండి విశ్వమంతటి ప్రతినిధిగా క్షమాపణ యేసుద్వారా దేవుడు తన కుమారుని చిత్తప్రకారము ఏ పాపమైనను క్షమించును.

ప్రార్థన

క్షమాపన చాలా సులువగా ఒప్పబడును గాని అది ప్రార్థనలో అడుగుటద్వారానే సలహాయివ్వబడును.

గనుక మనము కనికరింపబడి సమయోచితమైన సహాయముకొరకు కృపపొందునట్లు ధైర్యముతో కృపాసనము నొద్దకు చేరుదుము. (హెబ్రీ. 4:16).

ప్రార్థన అనునది క్రీస్తుయొక్క సహోదరి సహోదరులకివ్వబడిన ఆధిఖ్యతయైయున్నది. ఈ ప్రార్థనలు కేవలము క్షమించుమని కోరడానికి కాదు. కష్టసమయాన ఆయన సహాయం కోరుటకును, ఆలాగే దేవునికి కృతజ్ఞత చెల్లించుటకును ఉపయోగమును. ఈ ప్రార్థన అనుభవము పొందువారు తదేకముగా ప్రసంగించినట్లు మరలా మరలా చెప్పచూ ఎక్కువగా ప్రార్థించనక్కరలేదు.

ఎల్లప్పడును సంతోషముగావుండుడి; యెడతెగక ప్రార్థన చేయుడి. ప్రతి విషయమునందు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి... (1థెస్స. 6:17).

దేవునిగూర్చియు చింతపడకుడిగాని ప్రతివిషయములోనూ ప్రార్థన విజ్ఞాపనముల చేత కృతజ్ఞతా పూర్వకముగా మీ విన్నపములను దేవునికి తెలియజేయుడి (ఫిలిప్పీ 4:6).

వారు తిరుగక నిత్యము ప్రార్థన చేయవలెనని ఆయన వారితో చెప్పెను (లూకా 16:1).

యేసుని వెంబడించుచు

యేసు మన యెదుట పయనించి మార్గము యొక్క గమ్యానికి చేరి జీవ వృక్షఫలమును భుజించాడు. సువార్తలలో అతని జీవితాన్నిగూర్చి తెలియజేసిన విధముగా దానిని పద్ధతిగా అనుసరించునట్లు మనకు ఈలాగు తెలియుచున్నది.

క్రీస్తు యేసుకు కలిగిన యీ మనస్సును మీరును కలిగియుండుడి (ఫిలిప్పీ. 2:5).

ఆయన వాక్యము ఎవడుగైకొనునో వానిలో దేవుని ప్రేమ నిజముగా పరిపూర్ణమాయెను ఆయనయందు నిలిచియున్నవాడని చెప్పుకొనువాడు ఆయన ఏలాగు నడుచుకొనెనో ఆలాగే తనును నడుచుకొనబద్దుడైయున్నాడు. (1యోహాను 2:6).

క్రీస్తు కూడా మీ కొరకు బాధపడి ఈరు తన అడుగుజాడలనుబట్టి నడుచుకొనునట్లు మీకు మాదిరియుంచిపోయెను. (1పేతురు 2:21).

తన తండ్రియైన దేవునికొరకై క్రీస్తుయొక్క స్వచ్ఛమైన జీవితము మరి తన చిత్తముకొరకైన విధేయతనుబట్టి తన అనుచరులను యేసు ప్రేమించి దయ జాలిజూపువాడైయున్నాడు. అన్నికాలములందు తన శిష్యులు అనుసరించు విధమును సువార్తలలో పొందుపరచినాడు.

క్రీస్తునందలి విధేయత

యేసు మాదిరికర జీవితమును చూపించుటయేగాక, తన స్నేహితు విశ్వాస ప్రేమలు పరీక్షించుటకై సుస్పష్టమైన ఆజ్ఞలనిచ్చెను. అనేక సమయములలో ఆయన ఈ ముఖ్యవిషయమును తెలియజేసెను.

ఒకడు నన్ను ప్రేమించువాడైతే నా మాటగైకొనును. అప్పుడు నా తండ్రి వానిని ప్రేమించును. మేము వాని యొద్దకు వచ్చి వాని యొద్ద నివాసము చేతుము (యోహాను 14:23).

నేను నా తండ్రి ఆజ్ఞలు గైకొని ఆయన ప్రేమయందు నిలిచియున్న ప్రకారము మీరును నా ఆజ్ఞలు గైకొనినయెడల నా ప్రేమయందు నిలిచియుందురు (యోహాను 15:10).

నేను మీకాజ్ఞాపించువాటిని చేసినయెడల మీరు నా స్నేహితులైయుదురు. (యోహాను 15:14).

పైచెప్పబడిన మాటలలో ఏ లోపములేదు. గురువుకున్న విధేయతనుబట్టి వెంబడించుటయే క్రైస్తవ నిజ శిష్యరికమైయున్నది. అయితే ఈ రోజులలో ఆజ్ఞలుపాటించి దాని ఒత్తిడికి గురికావలసినంత అవసరత ఏమిటి? అని కొందరు వ్యక్తిత్వ స్వేచ్ఛకోరుచు దేవుని ఆజ్ఞలను అనుసరించకుండా తప్పించుకుంటున్నారు. అయితే ఆలాగు ఆజ్ఞలకు లోబడకుండా యేసు ఆజ్ఞలను మీరుచున్న క్రైస్తవ్యమును ఈలాగు దృవీకరిస్తున్నాడు.

మరియు మనమాయన ఆజ్ఞలను గైకొనినయెడల, దీనివలననే ఆయనను కలిగియున్నామని తెలిసికొందుము. ఆయనను ఎరిగియున్నానని చెప్పుకొనుచు ఆయన ఆజ్ఞలను గైకొననివారు అబద్ధికుడు; వానిలో సత్యములేదు (1యోహాను 2:3-4) ఈ విధినిబట్టి వారు తీర్పు తీర్చబడినట్లయిన క్రైస్తవ దేశములు మరియు ప్రజలు అనబడువారు ఎక్కడ నిలువబడుదురు?

క్రీస్తు ఆజ్ఞలు

యేసు తన అనుచరులకు ఇచ్చిన అనేక రకములైన ఆజ్ఞలనుగూర్చి (అనగా శిష్యత్వముయొక్క జీవితములో అనుసరించవలసిన విధి) అనగా ఈ విధులన్నిటిలో ప్రాముఖ్యమైనదిగా యితరులతో క్రైస్తవునికున్న సంబంధమెట్లనగా:

నేను మిమ్మును ప్రేమించిన ప్రకారము మీరొకనినొకడు ప్రేమింపవలెననుటయే నా ఆజ్ఞ. తన స్నేహితులకొరకు తన ప్రాణము పెట్టువానికంటే ఎక్కువైన ప్రేమగల వాడెవడును లేడు. (యోహాను 15:12,13).

పైవచనము రెండవకోవకు చెందినది. అయిననూ ప్రదానముగా దేవునికి లోబడి ఆయనను ప్రేమించవలెను.

నీవు నీ పూర్ణ హృదయముతోను, నీ పూర్ణ ఆత్మతోను, నీ పూర్ణ వివేకముతోను నీ పూర్ణ బలముతోను, నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెననునది ప్రధానమైన ఆజ్ఞ. రెండవది, నీవు నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమింపవలెననునది రెండవ ఆజ్ఞ వీటికంటే ముఖ్యమైన ఆజ్ఞ మరేదియు లేదని అతనితో చెప్పెను. (మార్కు 12:30-31).

నీవు నీ పూర్ణహృదయముతోనూ నీ పూర్ణాత్మతోను, నీ పూర్ణవివేకముతోనూ నీ పూర్ణ బలముతోనూ... నిన్నువలెనె నీ పొరుగువానిని ప్రేమించుచూ వుండవలెనని మంచిసమరయునిగూర్చిన ఉపమానము యేసు చెప్పెను. (లూకా 10:27-37).

ఒకసారి యేసు ఒకరినొకరు ప్రేమించుకొనవలెననియు ఆలాగే ఇతరులను నిర్లక్ష్యపరచువారు తన్ను నిర్లక్ష్యపరచినట్లే అని చెప్పెను.

అందుకు రాజు మిక్కిలి అల్పులైన యినా సహోదరులలో ఒకనికి మీరు చేసితిరి గనుక నాకు చేసితిరని నిశ్చయముగా మీరో చెప్పచున్నాని వారితో అనును. (మత్తయి 25:40).

ఒకరినొకరు ప్రేమించుకొనుట క్రైస్తవుని కర్యవ్యమొకటే కాదుగాని, కొండమీద ప్రసంగములో క్రీస్తు క్రమముగా భోదించన ఆజ్ఞలను అనుసరించాలి. (మత్తయి 5-7 అధ్యాయములు) తన శిష్యులు తన విధులకు ఏ విధముగా ప్రవర్తించవలెనో దానిని సవివరముగా బోధించాడు. ఈ ప్రసంగములో ఇంకనూ ఈలాగు చెప్పబడినది. కోపము మరియు దురాలోచనలు, విడాకులు, సత్యముగా జీవించుట, వ్యక్తిగతముగా వ్యతిరేకించుట, లేక నిందించుట, ఇతరులయెడల అమర్యాద, వేషదారణ, ప్రార్ధనపూర్వకములేమి, దేవునియందు నమ్మికకం ధనమునందు నమ్మికవుండుట. ఇరుకు మార్గమునకు వెంబడించుట మియు అబద్ధభోదకులను విడిచిపెట్టుట. ఈ ఆజ్ఞలన్ని అనేకులు చదువుచున్నప్పటికి, అవి ఊరకే చదువుకొనడమేగాని, వాటిని అభ్యసించడము ఎవరికి సాధ్యము? ఇప్పటి సమాజము అప్పడువుంటే ఏమాత్రము భరించలేరు సుమా అని అంటున్నారు.

యేసు ఈ ఉద్దేశ్యము తీసుకోలేదు! గాని తన్ను వెంబడించిన వారిలో కొందరు నామకార్థ క్రైస్తవులువున్నారను ప్రమాదమును ఆయన చూచెను. విధేయత యొక్క అతి ప్రాముక్యతను యేసు బోధించాడు.

ఆయన ఇచ్చిన ఆజ్ఞలు స్పష్టమైనను వాటిని వెంబడించిన పక్షమున దేవుని రాజ్యములోనికి ప్రవేశము దొరుకును. అవిధేయతవలన తృణీకారముపొందుదురు.

ఆ దినమందు అనేకులు నన్నుచూచి ప్రభువా, ప్రభువా మేము నీ నామమున ప్రవచింపలేదా? నీ నామమున దయ్యములను వెళ్ళగొట్టలేదా? నీ నామమున అనేకమైన అద్భుతములు చేయలేదా? అని చెప్పదురు (మత్తయి 7:21).

పైచెప్పిన వచనమును బలపరచు మరియొక ఉపమానము వారితో చెప్పెను. (మత్తయి 7:24-27).

వీటన్నిటినిగూర్చి జ్ఞాపకముచేస్తున్న నేను నిత్యజీవము పొందుదుమనుట ఊరకే దొరుకుతుందని చెప్పటలేదు. విడుదల అనునది దేవునిపరము. అది ఆయన ఉచిత కృపచేతనే ఇవ్వబడుతుంది. పరసయ్యులలోనున్న లోపము ఏమిటంటే మేము మంచి పనులుచేస్తే చాలు దేవునిచేత అంగీకరింపబడుదుము అనే నమ్మకముతో ఉన్నారు. అయితే వరము లెక బహుమాన మనునది మంచి కార్యములుచేసినంత మాత్రమున పొందేదికాదు. దేవుడు మనకిచ్చిన సామర్థ్యము మరియు సదావకాశమును సద్వినియోగపరచుటద్వారా ఆధారపడియున్నది. తలంతులనుగూర్చి యేసుం భోధించిన ఉపమానము దీనినిగూర్చి బాగుగా వివరించబడింది. (మత్తయి 25:14-30). చివరిగా తన స్నేహితులకు యేసు చెప్పిన విధముగా, తనయందు ప్రేమ, విధేయతలతోవుండు వారిని దేవుని రాజ్యములోనికి పయనింపజేసి చివరి జీవవృక్షఫలము భుజింపనిచ్చును.

ఇదిగో త్వరగా వచ్చుచున్నాను... నేనే అల్ఫాయు ఒమేగను... జీవవృక్షమునకు హక్కు గలవారై గుమ్మముల గుండా ఆ పట్టణములోకి ప్రవేశించునట్లు తమ వస్త్రము ఉదుకుకొనువారు ధన్యులు (ప్రకటన 22:12-14).

## ఆయన నామముకొరకై జనులను పిలుచుట

ఇంతటి వాగ్దాన పూర్వకమైన విధులు చూస్తున్న మనము వాటిని విశ్వసించి తత్ విధముగా ప్రవర్తించుటలో క్రైస్తవ్యము తప్పిపోవుచున్నదని, మన తీర్పువల్ల బయలు పడుతుంది. వారు తదుపరి వారం రోజుల్లో లోకము దుర్మార్గతతో బలత్కారము, వస్తుసంబంధ విషయాలలో పెరిగిపోవడంవల్ల యేసు బోధించినవన్ని భ్రమగాను కనపడుచున్నాయి. తద్వారా క్రైస్తవ అనుభవముద్వారా లోకానికి బోధించబడిన లోకశాంతి, సమాధానపు కాలము కొరకు వేచియుండు వారి నమ్మకములోను సమస్యచోటుచేసుకుంటుంది. అందుచేత క్రైస్తవ్యమేమైయున్నదను ప్రస్తుతము అర్థము లేకుండావుంది. బైబిలు దేవునిగూర్చి బోధిస్తుంది? బైబిలు మాత్రము లోకాన్ని మార్చివేయాలి అని మాత్రము వివరించి బోధించడము లేదని గుర్తించుట ఆశ్చర్యము

కలిగిస్తుంది. అయితే లోకమునుండి బయటకు రావలయునని విశ్వాసులైన స్త్రీ పురుషులను పిలుచుచూ, క్రీస్తు తిరిగి వచ్చి స్థాపించు దేవుని రాజ్యములో పాలుపొందుటకు సిద్ధపడునట్లు బోధించుచున్నది. యేసు మరియు అపొస్తలులు ఈలాగు భోదించిరి.

అన్యజనులలోనుండి దేవుడు తన నామముకొరకు ఒక జనమును ఏర్పరుచుకొనుటకు వారిని ఏలాగు మొదట కటాక్షించెనో సుమెయోను వివరించియున్నాడు. (అపొ.కా. 15:14).

మీరు లోకసంబంధులైన యెడల లోకము తనవారిని స్నేహించును. అయితే మీరు లోకసంబంధులుకారు, నేను మిమ్మును లోకమునుండి ఏర్పరచుకొంటిని; అందుచేతనే లోకము మిమ్మును ద్వేషించుచున్నది. (యోహాను 15:16).

లోకములోనుండి నీవు నాకు అనుగ్రహించిన మనుష్యులకు నీ నామము ప్రత్యక్షపరచితిని ... లోకము కొరకు ప్రార్థనచేయుటలేదు... వారికొరకే ప్రార్థనచేయుచున్నాను. (యోహాను 17:6,9).

నేను లోకసంబంధిని కానట్టు వారు లోక సంబంధులు కారు గనుక లోకము వారిని ద్వేషించును. నీవు లోకములోనుండి వారిని తీసికొనిపొమ్మని నేను ప్రార్థించుటలేదు గాని దుష్టుని నుండి వారిని కాపాడుమని ప్రార్థించుచున్నాను (యోహాను 17:14-15).

కాబట్టి ఆత్మీయ స్థితిలో క్రీస్తు యొక్క అనుచులు లోకమునుండి వేరై అట్టి జీవిత మార్గమును అనుభవ పూర్వకముగా త్యణికరించుదురు, కానీ వారు వాస్తవానికి ఈ లోకములోనేవున్నారని గ్రహించాలి. కొండమీద ప్రసంగములో ఆజ్ఞలు వెంబడించుట యనునది ఒక సమాజానికి, లేక గొప్ప జనసమూహమునకు ఇవ్వబడిన చట్టము కాదుగాని, లోకము నుండి తమ్ము తాము ప్రత్యేకించుకొని క్రమముతో జీవించు కొద్దిమంది కొరకు మాత్రమే ఇవ్వబడినది.

## ఎక్లీషియా

ఎక్లీషియా అనగా బయటకు పిలుచుట అని అర్థమిచ్చుచున్నది. దానిని క్రొత్త నిబంధనలో సంఘము అని తర్జుమాచేయబడినది. అసలు సంఘము లేక ఎక్లీషియా అనునది ఒక కట్టడము కాదు గాని క్రైస్తవ ఆరాధికుల సమాజము. ఎక్లీషియా అనునది రెండు గ్రీకు పదములనుండి వచ్చినది. ఎక అనగా బయటకు మరియు క్లీసిస్ అనగా పిలుచుట కాబట్టి ప్రాచీన క్రైస్తవులు లోకమునుండి బయటకు పిలువబడిన వర్గమునకు చెందిన వారనియు, అనగా యేసునందలి విశ్వాసముంచు స్త్రీ, పురుషులందరిని నేటి దినమువరకు బయటకు రమ్మని పిలుచుచున్నాడు. దీనికి సంబంధించి పరిశుద్ధుడు అనుమాట ఒకటున్నది. సంఘములో ఒకానొక వ్యక్తి పరిశుద్ధుడు అనియు అతడే సంఘమునకు మత గురువుగా బైబిలు బోధించుటలేదా కాని ఎవడు ప్రత్యేకజీవితముకలగి జీవిస్తాడో అతనిని బైబిలు బలపరుస్తుంది. కాబట్టి పరిశుద్ధుడు అనగా క్రైస్తవ శరీరమను సంఘు సభ్యులు మాత్రమెయైయుండి లోకమునుండి వేరుపడి క్రీస్తు సేవకునిగా జీవించువాడైయున్నాడు.

## ప్రేమించు విధేయతగలవారికిచ్చు ఒక బహుమానము

కాబట్టి బాప్తిస్మము పొంది రకీస్తును అనుసరించు వారందరును అనుదినము క్రమమైన జీవితాన్ని కోరబడుచున్ననూ వారి మారు మనస్సు ఆనంద సమాధానములతో కూడినదై క్రీస్తు కొరకు సేవచేచున్నారు. అన్నింటికన్నా పైగా దేవుని రాజ్యములో బహుమానము కొరకై వారు ఎదురుచూచుచు ముందుకు సాగుచున్నారు. యేసు తిరిగి వచ్చి రాజ్యస్థాపన చేయునప్పుడు వారి పనికి తగిన బహుమానము, ఆనగా నిత్యజీవముతోపాటు ఆయనతో ఏలుటకు దీవించబడెదరు. ఎమత ఆనందము వారు పొందెదరు!!! ఈ బహుమానము పొందుదురు, గాని వటినిగూర్చి ఈ అధ్యయమందు పూర్తిగా వివరింపబడలేదుగాని ఈ అంశమునుగూర్చి క్లుప్తముగా వివరించబడినది. విశ్వాస విధేయతలతో రాజ్యమును వెదకిన యెడల తప్పనిసరిగా దానిని కనుకొనగలము.

బహుమానముగూర్చి ప్రజలకు మధ్య ఆనాలోచితమైన అభిప్రాయము పెరిగింది. సత్ప్రవర్తనకు అనంతట అదే బహుమానము పొందును అను సామెతనుబట్టి శ్రేష్ఠమైన క్రైస్తవ జీవితముతో తర్గించుకొని సేవచేయుటద్వారా బహుమానము పొందుటను సూచించుచున్నది. ఈ సంగతిగూర్చి బైబిలు అంతటను బోధించుచున్నది. దుర్భరమైన

జీవితము భరించిన దేవుని కుమారుడు రాబోవు కాలములో శ్రేష్ఠమైన సంతోషానందములు పొందుననని మనము వినిన విధముగా మనలను అదే సత్యము ప్రోత్సాహిస్తుంది. మరియు మనము ఆలాగుననే ఆయనను మాదిరిగా ఆయనవైపు చూస్తూ ముందుకు వెళ్ళవలసియున్నదని మిమ్ములను బ్రతిమాలుచున్నాము.

విశ్వాసమునకు కర్తయును దానిని కొనసాగించువాడునైన యేసువైపు చూచుచూ మనయెదుట వుంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదము ... ఆయన దేవుని సింహాసనముయొక్క కుడిపార్శ్వమున ఆసీనుడైయున్నాడు. (హెబ్రీ. 12:1-2).

విశ్వాస్యతకు బహుమానము యివ్వబడు సమయమున్నదని లేఖనము స్పష్టంగా తెలియజేస్తున్నది. విశ్వాసియొక్క మరణమునందు ఆ బహుమతి పొందుటకాదుగాని, యేసుభూలోకానికి వచ్చు దినమున పునరుత్థానము పొంది తదుపరి ఆ బహుమానము పొందును. ప్రకటన గ్రంథమందు ఈ లోక రాజ్యములు మన ప్రభువు రాజ్యమును ఆయన క్రీస్తు రాజ్యమును ఆయెను అను కాలముగూర్చి జరుగు సంగతులనుగూర్చి చెప్పబడుచున్నది.

జనములు కోపగించినందున నీకు కోపము వచ్చెను. మృతులు తీర్పు పొందుటకును, నీ దాసులగు రపవక్తలకును పరిశుద్ధులకును నీ నామమునకు భయపడు వారికిని తగిన ప్రతిఫలమిచ్చుటకును... (ప్రకటన 11:18).

## పునరుత్థానము

యేసు తిరిగి భూమి మీదకు వచ్చినప్పుడు పరిశుద్ధుల పునరుత్థానము జరుగునని బైబిలు అంతట స్పష్టముగా బోధిస్తుంది. దేవుని విశ్వాసులందరు దీనిని గొప్ప నిరీక్షణ పూర్వముగా వివరించి చెప్పారు. యోబు, దావీదు, హిజ్కియా, యెషయా, దానియేలు, పౌలు మరియు అనేకులు దీనినిగూర్చి తెలియజేసారు. (యోబు 14:14-15; 19:25-27; కీర్తన 17:15; యెషయా 26:19; దానియేలు 12:2; ఫిలిప్పీ 3:11 మొదలగునవి) మరణము అనునది స్మృతి లేనిదైయుండును. (ప్రసంగి 9:5). దేవుని పరిశుద్ధులను యసు తన స్వరముతో పిలిచినప్పుడు తిరిగి యదార్థస్థితితో సమాధినుండి వచ్చెదరు.

మృతులు దేవుని కుమారుని శబ్దము విను గడియ వచ్చుచున్నది, ఇప్పుడే వచ్చి యున్నది; దాని విను వారు జీవింతురని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. (యోహాను 5:25).

ఒక కాలము వచ్చుచున్నది. ఆ కాలమున సమాధులలోనున్నవారందరు ఆయన శబ్దము విని మేలుచేసినవారు జీవపునరుత్థానమునకును కీడు చేసినవారును తీర్పు పునరుత్థానమునకును బయటికి వచ్చెదరు (యోహాను 5:28-29).

తమ ప్రియులు మరణించినప్పుడు వారి ప్రతి స్పందనగా యేసు శిష్యుల నిరీక్షణను ఈ విధముగా పొందిరి.

అంత్యదినమున పునరుత్థానమందు లేచునని యెరుగుదుననెను. (యోహాను 11:24).

ఆర్భాటముతోను, ప్రధానదూత శబ్దముతోను, దేవుని బూరతోను పరలోకమునుండి ప్రభువు దిగివచ్చును. క్రీస్తునందు మృతులైన వారు మొదట లేతురు (1థెస్స 4:16,18).

## క్రీస్తు తీర్పు సింహాసనము

ఎప్పుడు ఎక్కడ ఏ విధముగా తీర్పు జరుగునో మనకు స్పష్టముగా తెలియక పోయిననూ మృతులైన పరిశుద్ధులు తిరిగిలేచి, క్రీస్తురాకయందు సజీవులై తీర్పునకు బాధ్యులగువారమదరు వారి జీవితములకొరకై యేసు ఎదుట తీర్పు పొందుదురు. దీనినిగూర్చి పౌలు ఎక్కువగా జ్ఞాప్తికి తెస్తున్నాడు.

ఎందుకనగా తాను జరిగించిన క్రియలచొప్పున అవి మంచివైననూ సరే చెడ్డవైనను సరే, దేహముతో జరిగించిన వాటి ఫలమును ప్రతివాడు పొందునట్లు మనందరమును క్రీస్తు న్యాయపీఠము యదుట ప్రత్యక్షము కావలయును (2కొరింథీ. 5:10).

దేవునియెదుటను సజీవులకును మృతులకును తీర్పు తీర్చు క్రీస్తు యేసు ఎదుటను, ఆయన ప్రత్యక్షత తోడు (2తిమోతి 4:1).

యేసు తన శిష్యులకు చివరిగా బోధిస్తూ గొఱ్ఱెల కాపరి కలిసియున్న గొఱ్ఱెలను, మేకలను ఏ విధముగా రెండుగా విడదీయునో దానిని వివరించి, గొఱ్ఱెలను కుడివైపునను, మేకలను ఎడమవైపునకు నిలువబెట్టునని చెప్పెను. మహిమతో ఆయన దిగివచ్చి తను తిరిగి కట్టబడిన దావీదు సింహాసనమందు కూర్చుండునని ఆయన రాకడ సమయమునుగూర్చి చెప్పెను. శిక్షింపబడుటకును నశించుటకును మేకలను ఆయన సముఖమునుండి పొమ్మనును. అయితే మానవ చరిత్ర పారంభమునుండి ఏర్పాటుచేసిన దేవుని రాజ్యములో ప్రవేశించుటకు గొఱ్ఱెలను ఆహ్వానించును.

అప్పుడు రాజు తన కుడివైపున ఉన్నవారిని చూచి - నా తండ్రి చేత ఆశీర్వదింపబడినవారలారా రండి, లోకము పుట్టినది మొదలుకొని మీ కొరకు సిద్ధపరచబడిన రాజ్యమును స్వతంత్రించుకొనుడి (మత్తయి 25:34).

## విశ్వాసులకొరకైన బహుమానము

యేసు తిరిగివచ్చినప్పుడు ఆయనద్వారా అంగీకరించబడు వారికి ఇచ్చు బహుమానమేమైయుండును? ఇది అనేకవిధములుగా నుండును. అయితే ముఖ్యమైనవి ఏమంటే నిత్యజీవమను వరము. చిట్ట చివరకు యేసు చెప్పిన మాటలు నెరవేరును.

నేను వాటికి నిత్యజీవము నిచ్చుచున్నాను గనుక నశింపక ఎన్నడును వాటిని నా చేతిలోనుండి అపహరింపడు (యోహాను 10:28).

కుమారుని చూచి ఆయనయందు విశ్వాసముంచు ప్రతివాడును నిత్యజీవము పొందుటయే నా తండ్రి చిత్తము. అంత్యదినమున నేను వానిని లేపుదును (యోహాను 6:40).

ఇదిగో మీకు ఒక మర్మము తెలుపుచున్నాను. మనమందరము నిద్రించము గాని నిముషములో ఒక రెప్పపాటున, కడబూర మ్రోగగానే మనమందరము తీర్పు పొందుదుము... విజయము కలుగునట్లుగా మరణము మ్రింగబడెను అని వ్రాయబడిన వాక్యము నెరవేరును, ఓ మరణమా! నీ విజయమెక్కడ? ఓ మరణమా నీ ముల్లెక్కడ? (1కొరింథీ 15:52-55).

## భూమిని స్వతంత్రించుకొందురు

అక్షయులైన వీరందరు భూమిని నిత్యము నివసించు స్థలముగా స్వతంత్రించుకొందురు. నీతిమంతులకు పరలోకము స్వాస్థ్యముగా ఇవ్వబడునని బైబిలు ఎన్నడు వాగ్దానము చేసియుండలేదు. దీనినిగూర్చి దావీదు మరియు యేసు ఒకే విధముగా చెప్పిరి.

దీనులు భూమిని స్వతంత్రించుకొందురు. బహు క్షేమము కలిగి సుఖించెదరు. నీతిమంతులు భూమిని స్వతంత్రించుకొందురు వారు దానిలో నిత్యము నివసించెదరు. (కీర్తన 37:11,29).

సాత్వీకులు ధన్యులు వారు భూలోకమును స్వతంత్రించుకొందురు (మత్తయి 5:5).

అబ్రాహామునకు దేవుడేమని వాగ్దానముచేసెనో వాటిని 5 అధ్యాయములో స్పష్టముగా వివరించబడుట నీవు తిరిగి జ్ఞప్తికి తెచ్చుకొనవలెను. అతనికివ్వబడిన దేశమును అతను నిత్యస్వాస్థ్యముగా స్వతంత్రించుకొనును అని చెప్పెను. అనగా అతడును, అతనితోపాటు అతని సంతతి యేసు క్రీస్తును ఆయనద్వారా ఆత్మీయ వంశీకులందరును, అనగా పరిశుద్ధులందరును ఆ దేశమును నిత్యము స్వతంత్రించుకొని జీవించెదరు.

## గొఱ్ఱెపిల్ల వివాహము మహోత్సవము

నిత్యత్వము పొందిన పరిశుద్ధులు సంతోషము పొందుదుననేది అన్నిటితోపాటు చివరిగా జరగబోవుటకు సిద్ధముగానున్నది. విడుదల పొందినవారి మధ్యను యేసు మధ్యను జరుగబోవు ఐక్యతను మొదటిగా క్రీస్తు రెండవ రాకడలో చూచెదము. పెండ్లి కుమారుడు పెండ్లి కుమార్తెతో ఏకము చేయబడునట్లు ఈ కార్యము జరుగును. అప్పుడే దేవదూతలు ప్రేక్షకులుగా ఈ కార్యమునకు సంతోషముతో వచ్చెదరు. (ప్రకటన 19:6-9) పరిశుద్ధులతో యేసు కుడుకొనుటనుగూర్చి పౌలు కూడ సూచిస్తున్నాడు. (1థెస్స. 4:16-17). కాని ఎక్కడ ఎప్పుడు ఈ విధముగా కూడుకొందురో అది బయలుపరచబలేదు. యేసు సిలువపై పొమదిన శ్రమలను తాను ఓర్చిన విధమును ఆ దినము మరియొకసారి జ్ఞాపకముచేయును. ఆలాగుననే ఓర్చుకొన్నవారు ఆయనతో విలువ పొందినవారై సంతోషించెదరు.

నీతిమంతుడైన నా సేవకుడు జనుల దోషములను భరించి తనకున్న అనుభవజ్ఞానము చేత అనేకులను నిర్దోషులుగాచేయును (యెషయా 53:11).

దేవునికి రాజులు మరియు యాజకులు

యేసు తన పెండ్లి కుమార్తెతో ఆనందాతిశయముతో గొప్ప ఏకీభావము పొందును. అనగా భూమి మీద దేవుని రాజ్యము స్థాపించబడుటకు వారందరు కార్యసాధనచేయుట ప్రారంభింతురు, తద్వారా భూలోకము ఆశ్చర్యకరస్థితిలోనికి మార్పు చెందునని రెండవ అధ్యాయములో చూచితిమి. యేసు సర్వభూమికి రాజైయుమడగా పరిశుద్ధులైన సహోదరి సహోదరు అక్షయులై ఆయనతో పాటు రాజ్యపాలన చేయుటకు పాలుపంచుకొందురు. రాబోవుచున్న రాజకుమారుడు సర్వలోకానికి రాజై పరిపాలించుచు తీర్పు తీర్చు విధమునుగూర్చి యెషయా ముందుగా చెప్పినట్లు చూస్తున్నాము. యేసు తన విశ్వాసులకు యిచ్చిన కొన్ని సూచనలను ఈ సత్యముతో ఏకీబవించినట్లు ఈ క్రిందచూచెదము.

పునర్జన్మమందు మనుష్యకుమారుడు తన మహిమగల సింహాసనము మీద ఆసీనుడైయుండునప్పుడు నన్ను వెంబడించిన... (మత్తయి 19:28).

నా తండ్రి నాకు రాజ్యమును నియమించినట్టుగా నా రాజ్యములో నా బల్ల యొక్క అన్నపానములు పుచ్చుకొని... (లూకా 22:28-30).

కాని అపొస్తులులను పరిపాలకులుగా కనుపరచుకోలేదు. రక్షించబడి విడుదల పొందిన ప్రతి ఒక్కడు రాబోవు కాలములో లోక రాజ్యములన్నిటిమీద పరిపాలకులుగా అధికారము పొందును. నాక్రియలను అంతమువరకు జాగ్రత్తగా చేయువానికి... అని క్రీస్తు వారికి ఈ విధమైన వాగ్దానముచేసాడు.

నేను నా తండ్రివలన అదికారము పొందినట్లు జయించుచు అంతము వరకు నా క్రియలు జాగ్రత్తగా చేయువానికి జనులమీద అదికారమిచ్చెదను. అతడు ఇనుప దండముతో వారిని ఏలును వారు కుమ్మరివాని పాత్రలవలె పగులగొట్టబడుదురు. (ప్రకటన 2:26-27).

ఆ విధముగా యేసు బలియాగముద్వారా నిత్యత్వమును సంపాదించుకొనువారందరు ఆయనకు వందనములు చెప్పచు తమకివ్వబడిన ఏలుబడి అధికారమును పొందెదరు.

నీతి వధింపబడినవాడవైనీ రక్తమిచ్చి ప్రతివంశములోను, ఆయా భాషలు మాట్లాడువారులోను, ప్రతి ప్రజలలోను, ప్రతి జనములోను, దేవుని కొరకు మనుష్యులను కొని మా దేవునికి వారిని ఒక రాజ్యముగాను యాజకులుగాను చేసితివి; గనుక వారు భూలోకమును ఏలుదురని క్రొత్త పాట పాడుదుర. (ప్రకటన 5:9-10).

క్రీస్తును ఆయన పరిశుద్ధులును ఆ విధముగా వేయి సంవత్సరములు పరిపాలన చేయుదురు అట్టివారు క్రీస్తు శ్రమలలో పాలివారైయుండిరి అని ప్రకటన గ్రంథమందు మరియొకచోట చెప్పచున్నది.

వారు బ్రతికినవారైవేయి సంవత్సరములు క్రీస్తుతోకూడ రాజ్యముచేసిరి. (ప్రకటన 20:4).

వేయి సంవత్సరముల పరిపాలనద్వారా లోకమందున్న దుర్మార్గత మరియు పాపము శుద్ధిచేయబడును. తద్వారా దేవునికి మనుష్యులకు మధ్య స్వచ్చమైన సహవాసము పొందగల్గును. అలాంటి సంతోషకరముగా సంభవించు దినమే దేవుని రాజ్యస్థాపనతో శాశ్వతముగా ప్రారంభ దినమగును. దీనినిగూర్చి మనము గత అధ్యాయములో పరిశీలించితిమి.

సారాంశము

ఈ పుస్తకమునందు మొదటి అధ్యాయములో భూమియెడల దేవుని సంకల్పమేమిటో అను చిత్రీకరణ యొక్క బాహ్య వర్ణన చూచితిమి. తరువాత అధ్యాయములలో వాటిని గూర్చి మరిన్ని వివరములను గమనించితిమి. అయితే యిప్పుడు దేవుని రాజ్యమునుగూర్చిన బైబిలు యొక్క సంపూర్ణ చిత్రమును మీ మనస్సులోనికి పూర్తిగా వచ్చి యుండునని తలంచుచున్నాను. అయితే అక్కడక్కడా వంటరిగావున్న లేఖన బాగాలను మీకు చూపించి ఈ రాజ్యమునుగూర్చి నిర్మాణముచేయుటలేదుగాని, బైబిలు అంతటిలోను చెప్పబడుచున్న సత్యమును అర్థముచేసుకొని ఈ సువార్తమానమును కళ్ళకు కట్టినట్టుగా తెలియచూపించుచున్నాను.

## 11వ అధ్యాయము

## వచ్చుచున్న రాజు

ప్రస్తుత ప్రపంచము అడ్డు త్రోవలలో ప్రయాణముచేస్తూ సరియైన తిన్నని మార్గము గుర్తెరగలేక చివరికి ఏటవాలుగా ఉన్న మార్గము గుండా ప్రయాణముచేసి లోయలో పడినట్లుగా నాశనము తెచ్చుకొంటున్నారు. కొందరు ఆలోచన పరులకు ఈ మాట నచ్చకపోవచ్చు. ఏమైనా జాగ్రత్తగా పరిశీలిస్తే ఇది నిజమేననిపిస్తుంది. ఒక మార్గము నుండి మరియొక మార్గములోనికి ప్రవేశిస్తూ అనేక బడిదుడుకులు ఎదుర్కొన్నవారికే తప్ప ఇలాంటి మార్గములను గురించి వివరించడం కష్టం. నిజానికి చెప్పాలంటే భవిషత్తు గురించి ఎందరో ఉద్దేశ్య పూర్వకమైన నిర్ణయానికి రాలేక ఏ నిరీక్షణ లేని వారిగా మిగిలిపోతున్నారు. ఇది నిజమే మనుష్యులు అనేక సమస్యలను ఎదుర్కొనుటద్వారా విజయవంతమైన మార్గముదాజ్వరా చివరికి చేరలేకపోతున్నారు.

ప్రస్తుతము లోకములోని వ్యవహారాలు ఒక ఉదాహరణగా మనము తీసుకోవచ్చు ఏ వార్తా పేపరు చదివినా మన ఆధునూతన ప్రపంచమునుగూర్చిన ఫిర్యాదులలో ఎక్కడో ఒకచోట నాశనముచేయబడడము, పాడుచేయడం వంటి విషయాలు కనబడుతూనే ఉంటాయి. ప్రజలకును వారి ఆస్తులకును వ్యతిరేకముగా బలత్కారములతో మరియొకరు స్వతం చేసుకోవటం సామాన్యమైపోయింది. నీటితోకూడిన సామాన్య జీవితము కాలుజారిపోయింది. ఈ విషయంలో మన గ్రహం కాలుష్యానికి నిలయంగా ఉంది. మిలియన్ల ప్రజలు కాలుష్యమునుండి తప్పించాలని చూస్తూంటే మరికొన్ని మిలియన్ల ప్రజలు కాలుష్యముతో నింపివేస్తున్నారు. మరియు భయంకరమైన శక్తిగల ఆయుధాలతో రోజు రోజు పెరిగిపోతున్న భయంకర ఆయుధ నిర్మాణశక్తిని బట్టి ఈ భూగోళాన్ని అనేకసార్లు మొత్తానికే నాశనముచెయగల అణునిర్మాణము అనుకొనని విధముగా సంభవించినదా? లేక ఆలోచనతో కూడినదా?

మరికొందరు తప్పులేన్ను వారు తమయొక్క స్వంత న్యాయముననుసరించి ఈ లోకము అడ్డ రోడ్డులన్నింటిని దాటివెళ్ళి ఎప్పుడో తనకు తాను నాశనముచేసుకోవడానికి ఒకే వంకర మార్గము గుండా ప్రయాణముచేస్తుందని చెప్పుతున్నారు.

అయితే లోకము పోకడలను గుర్తించగలిగే వీరు ఈ లోకము దేవుని ఆదీనమందు మాత్రము వారెరుగరు. మరియు ఈ లోకముయొక్క సమస్యలన్నింటిని పరిష్కారము చేయబడి ఆయన ఆధిపత్యముతో మానవాళిని నడిపించుకాలము కూడ సమీపించినది. ఈ సత్యమునుగూర్చి బైబిలు ఆశ్చర్యము కలిగించు విధముగా తెలియజేస్తున్న గొప్ప సత్యమును ఈ అధ్యాయములో తెలియజేయుచున్నాము. ఆనగా ఈ లొకము యొక్క విపత్కాలమునుండి మార్పుజేసి ఒక నూతన యుగమును స్థాపించుటకు చాల కాలమునుండి వాగ్దానము చేయబడిన దేవుని రాజ్యమును భూమిమీద స్థాపించుటకు యేసు తిరిగి వచ్చును.

## యేసు రాకడ

యేసు తిరిగి ఈ భూలోకమునకు వచ్చునని అనేకులు మాట్లాడుకొనుట నీవు విని నీ మనస్సులో ఈ విధముగా స్పందించవచ్చు. అదేమనగా - యేసు తిరిగివస్తాడా? నీవు దానిని నమ్మకపోవచ్చు - అవునా? ఇప్పటికి దాదాపు రెండువేల సం॥ల క్రితము వెళ్ళిపోయిన ఇతడు తిరిగి వచ్చునని ఏ మాత్రము ఆలోచించడము లేదు. మానవ కార్యముల్నియు కూడ క్రమేపి వృద్ధి యగుచున్నవని నిరీక్షణ ఉన్నది కాని దేవుడు అకస్మికముగా ఒకసారే నాటకీయ రీతిగా ఈ లోకములోనికి ప్రవేశించి ఆధిపత్యముగా ఏలును అను ఆశ్చర్యమైన సంగతే దానిని అంగీకరించు వారు కొద్ది మంది మాత్రమే.

అపొస్తలుడైన పేతురు క్రీస్తు వచ్చుటకు ముందు జరుగుదినములను గూర్చి ప్రేరణ శక్తిద్వారా వివరించి చెప్తూన్నాడు. పరిశుద్ధ ప్రవక్తలద్వారా ముందుగా మాట్లాడిన విధానమునుగూర్చి మనకు జ్ఞాపకముచేస్తున్న విధమునుబట్టి ఆయన రెండవ రాకడయొక్క ప్రాముఖ్యత ప్రజలలో ఏ విధముగా ఉన్నదో దానినిగూర్చి ఈలాగు తెలియజేస్తున్నాడు.

అంత్యదినులలో అపహాసకులు అపహసించుచూ వచ్చి తమ స్వకీయ దురాశల చొప్పున నడచుకొనుచు ఆయన రాకడనుగూర్చిన వాగ్దానమేమాయెను. పితరులు నిద్రించినది మొదలుకొని సమస్తమును సృష్టి ఆరంభముననున్నట్లే నిలచియున్నదే అని చెప్పుదురని మొదట మీరు తెలిసికొనవలెను. (2పేతురు 3:3,4).

మానవుడు లెక్కవేయు కాలమునకు దేవుని కాలముతో సంబమధము లేదు. ఏలయనగా లోకము అనుకొనని సమయమందు క్రీస్తు తిరిగి వచ్చునని ఆయన యొక్క రాకడ ఆలస్యమునుగూర్చి పేతురు ఇంకను ఈలాగు చెప్పుచున్నాడు.

ప్రియులారా ఒక సంగతి మర్చిపోకుడి. ఏకనగా ప్రభువు దృష్టికి ఒకదినము వెయ్యి సంవత్సరములవలెను వేయి సంవత్సరములు ఒక దినమువలెను ఉన్నవి. కొందరు ఆలస్యమని యెంచుకొనునట్లు ప్రభువు తన వాగ్దానమునుగూర్చి ఆలస్యము చేయువాడుకాడు... అయితే ప్రభువు దినము దొంగవచ్చునట్లు వచ్చును. (2పేతురు 3:8-10).

పై మాటలను పరిశీలించిన ఒక విషయము మనకు గోచరమగుచున్నది. వేయి సంవత్సరములు మన దృష్టికి బహు చాలకాలముగా కనబడును గాని దేవుని దృష్టికి అది ఒక్క దినముతో సమానము. దీనిని ఆధారముగా ఈ పేజీలన్నియు నీవు చదివినయెడల యేసు పరలోకమునకు వెళ్ళి రెండు దినములాయెనని శిష్యులు ఎదురుచూస్తున్నట్లు గ్రహించవచ్చును. కాబట్టి దేవునియొక్క ఆలోచన స్థితిని గ్రహించగలిగిన యెడల యేసును తప్పక వెనుకకు పంపించుటలో ఆలస్యమేమియు లేదని గుర్తించవచ్చును.

గత అధ్యాయములలో మనము చూచిన విధముగా యేసు తిరిగి భూలోకమునకు వచ్చునని మొదటి శతాబ్దపు రకైస్తవ్యము ఈ నిరీక్షణతో బోధించిరి. ఇప్పుడు బైబిలు ఇచ్చుచున్న ఈ నిరీక్షణ యొక్క నెరవేర్పును మరియు దాని వర్ణననుగూర్చి బైబిలువెప్పుకు మనము తిరిగినయెడల ఆయన రాకడ మరియు రాజ్యస్థాపనయొక్క విషయములు స్పష్టము గ్రహించగలము.

## క్రీస్తురాకడయొక్క గురుతులు

క్రీస్తు లోకమునకు రాబోవు విధమునుగూర్చి బైబిలు యిచ్చుచున్న వివరణనుబట్టి లోకము పోల్చి చూచిన ప్రస్తుతము ఖచ్చితముగా సరిపోవుచున్నది. అనగా లోకము ఆయన రాకడనుగూర్చి ఎదురుచూడకుండినను ఈ గ్రహమును ఆయన రాకడ ఎంతో ప్రాముఖ్యమైనది. మరియు బలత్కారము, దురాశ, భయము, మరియు క్లిష్టపరిస్థితులతో నిండిపోయిన ఈ భూగోళములో వస్తు సేకరణే ముఖ్యముగా ఎంచుకొన్న మానవజీవితములోను, అలాగే మత సంబంధమైన ఆశక్తిగల మరికొందరును దాని శక్తిని ఎరుగకుండా మంచి కొరకై జీవించుట అను అనుభవాన్ని ఎదరుగనివారైయున్నారు.

దేవుని ఆలోచనలు వాటి అభివృద్ధి తప్పక నెరవేరునని పూర్వమునుండి తన మార్గములు తన ప్రవక్తలద్వారా తెలియజేసినాడు.

తన సేవకులైన ప్రవక్తలకు తాను సంకల్పించిన దానిని బయలుపరచకుండ ప్రభువైన యెహోవా యేమియుచేయడు (ఆమోసు 3:7).

యేసు మొదటి రాకడ నిజమాయెనని మనము ముందుగా చూచితిమి. డెబ్బది వారములు ప్రవచనమునుగూర్చి పఠనముచేయుచున్న కాలమున యేసు జన్మించెను. ఆలాగే దేవుని రాజ్యము తప్పనిసరిగా స్థాపించబడునని ఎదురుచూచుచున్న చివరికాలములో మనము ఆయన రెండవ రాకడ తప్పకా సంభవించును. దేవుని సంకల్పము యొక్క చివరి సమయము ఆసన్నమాయెను. యేసు తిరిగి వచ్చుటకు ముమదుగా నిర్దిష్టమైన సూచనలు జరుగునని చెప్పాడు. ఒలీవ కొండ మీద శిష్యులు ఆయనను ఏకాంతముగా ప్రత్యేక ఒక ప్రశ్నను అడిగిరి. అదేమనగా:

నీరాకడకును ఈ యుగ సమాప్తికిని సూచన లేవి? మాతోచెప్పమనగా... (మత్తయి 24:3).

దానికి జవాబుగా యేసు ఒకానొకకాలమును గూర్చి వివరించి చెప్పాడు. ఆయన రాకడకు ముందుగా జరుగబోవు గురుతులనుగూర్చి ఒలివా కొండమీద చెప్పిన ప్రవచనాన్ని మనము బాగుగా పరీక్షించుకొనవలసియున్నది.

కొందరైతే బైబిలు ఒక్కసారి పరిశీలించి, యేసు క్రీస్తు తిరిగి ఈ సంవత్సరము, ఈ నెల, ఈ గంటలో వస్తాడని చెప్పి, ప్రజలందరిని నమ్మించి, ప్రచురించి, ఆ రోజుకొరకై ఎదురుచూసిననూ ఆయన ఇంకనూ రాలేకపోవుటచేత ఈలాంటివారిని బట్టి ఆయన రాకడనుగూర్చిన తలంపు అనేకులలో సన్నగిల్లినది. అయితే ఆయన రాకడ గురుతులు, మాత్రము ఆయన తప్పక ఈ కాలమందు, ఈ తేదీలో వస్తాడని మాత్రము స్పష్టముగా తెలియజేయుటలేదని గుర్తించగలరు. ఒలివ కొమడ ప్రవచనములో – నా రాకడ నిర్ణిత

తేదిని మాత్రము గుర్తించవల్ల పడదని హెచ్చరికనిచ్చియున్నాడని గ్రహించాలి.

ఆ దినమునుగూర్చియు ఆ గడియను గూర్చియు తండ్రి తప్ప ఏ మనుష్యుడైనను, పరలోకమందలి దూతలైనను కుమారుడైనను ఎరుగరు (మార్కు 13:32).

కాబట్టి యేసుకు కూడ ఆయన రాకడ దినము తెలియదు. ఆయనకే ఆ గమనదినము తెలియని పక్షమున లేఖనమును గురించి మనము కూడ ఆ దినమునుగూర్చి పలానా రోజునవస్తాడని ఖచ్చితంగా లెక్కవేయుట మనకు తగదు. అయితే ఆయన వచ్చు దినము మనకు దాచబడినప్పటికిని ఈ భూమి మీద జాతీయ అంతర్జాతీయ సామాజిక పరిస్థితులు ఆయన రాకడకుముందు ఏ విధముగా నుండునో అను సత్యమును బైబిలు గ్రంథము స్పష్టముగా వివరించుచున్నది. వాటినే గురుతులు అని ఆయన తెలియజేసాడు.

## చివరిదినములు

చివరి దినములు, దినముల అంత్యము, కాలాంతము మరియు ప్రభువు దినము అను పదములను బైబిలు అంతటిలో స్పష్టముగా కనబడుచున్నవి. (యెషయా 2:2; 2తిమోతి 3:1; యెహెజ్కేలు 38:8; దానియేలు 11:40; యోవేలు 3:14; 2పేతురు 3:10).

పైరిఫరెస్సులు పరిశీలించిన యేసుయొక్క రాకడకు సంబంధము కలిగించుచు ముందుగా జరగబోవు సంగతులను వివరించుచున్నది. కాబట్టి యేసు యొక్క రాకడ ఎంత సమీపముగానున్నదో ప్రవచన ఆధారముగా ప్రస్తుతపు లౌకపు తీరును పోల్చుకుంటూ ఒక ఆకారము నిర్మించుకోవచ్చు. అపొస్తలుడైన పౌలు చెప్పిన జోప్యమె మనందరికి మొదటి ఉదాహరణగా కనుగొనగలము.

## చివరి దినములనుగూర్చి పౌలుయొక్క వివరణ

యేసు రాగానే వెంటనే దేవుని రాజ్యము స్థాపించునని అపొస్తలులు పౌలుయొక్క నిరీక్షణను ఇదివరకే చూచియున్నాము. ఈ విషయమునుగూర్చి తిమోతికి పౌలు వ్రాస్తూ, యేసువచ్చిన వెంటనే ఏమిచేయునో ఆ విషయమును ఆ పత్రికలో ఈలాగు వివరిస్తున్నాడు...

దేవుని యెదుటను సజీవులకును మృతులకును తీర్పుతీర్చు క్రీస్తు యేసు ఎదుటను ఆయన ప్రత్యక్షత తోడు ఆయన రాజ్యము తోడు... (2తిమోతి 1:4).

ఈ పత్రికలో ముందుగా క్రీస్తు యొక్క ఆగమనమునుగూర్చి తెలియజేస్తూ అంత్య దినములలో లోకస్థితి ఏలాగుండునో వివరించి చెప్పాడు. అట్టి దినములలో నీతిబాహ్యమైన విధానము పెచ్చు పెరిగిపోవునని చదువరులకు తాను ఈలాగు వివరించి చెప్పెను...

అంత్యదినములలో అపాయకరమైన కాలములు వచ్చునని తెలిసికొనుడి ఏలాగనగ మనుష్యులు స్వార్థప్రియులు, ధనాపేక్షులు, బిఖములాడువారు, అహంకారులు, దూషకులు, తల్లిదండ్రులకు అవిధేయులు, కృతజ్ఞతలేనివారు, అపవిత్రులు, అనురాగ రహితులు, అతిద్వేషులు, అపవాదకులు, అజితేంద్రియులు, క్రూరులు, సజ్జనద్వేషులు, ద్రోహులు, మూర్ఖులు, గర్వాంచులు, దేవునికంటే సుఖానుభావము ప్రేమించువారు. పెక్కి భక్తిగలవారునైయుండి దాని శక్తిని ఆశ్రయించనివారునైయుందురు. ఇట్టివారికి విముఖుడవైయుండుము. (2తిమోతి 3:1-5).

పైచెప్పబడినవన్నియు వార్తా పత్రికలో చూచిన ప్రపంచములో ప్రతిదేశము నేటి దినములలో వీటిననుసరించుచు ఎంతనీచకముగా ప్రవర్తించుచున్నవో గుర్తించగలము. పౌలు ముందుగా చెప్పిన ఈ సంగతులు నేటి ఇరవైయువ శతాబ్దములోని సమాజము యొక్క తీరుకు తార్కాణమైయున్నది. వీటిలో ముఖ్యముగా పెక్కి భక్తిగలవారైయుండి దాని శక్తి నాశ్రయించనివారు అను నీతిహీనతనుగూర్చి చెప్తున్నాడు. ప్రస్తుత పరిస్థితి ఈలాగువున్నది. పౌలు చెప్పిన విధముగా భక్తి ప్రజల్లో ఎక్కువగా కనబడుచున్నది గాని దాని శక్తిని అనుసరించి ప్రవర్తించు విధము లోపించునట్లు స్పష్టముగా కనబడుతుంది. ఆలాగే ఆ భక్తిద్వారా మనుష్యునిలోని స్వాభావిక దుర్మార్గత ఏమాత్రము అదుపుచేసుకోలేకపోతున్నారు. ఉదాహరణకు జారత్వము, వ్యభిచారము బలత్కారము మరియు దురాశ అనువాటిని ప్రస్తుత క్రైస్తవ సంఘములన్ని పాపముగానే

పరిగణించుచున్నను లోకవములో ఇవి రోజు రోజు పెరిగిపోయిననను వహౌనవముగా వుండిపోతున్నారు. బాల్యదశలో గర్భము దాల్చుటనుగూర్చి ఒక వార్తా పత్రికలో ఇటీవల వ్రాస్తూ భక్తి గలిగిన ప్రజలకు వారి ప్రవర్తన జీవితములో శక్తిని ఎరుగనివారు అను శీర్షికతో వెల్లడించారు.

క్రైస్తవ సంఘాలలో ప్రస్తుతమున్న పరిస్థితిని పరిశీలిస్తే 8 ముఖ్యముగా క్రైస్తవ మతగురువుల వాగ్దాటి సమ్మెట దెబ్బవలె క్రైస్తవుల మధ్య బోధిస్తున్న విధము యుక్తముగానే కనిపిస్తుంది. అయితే సెక్స్ సంబంధమైన పాపములు చూస్తే, పవిత్రమైన క్రైస్తవ వివాహములు చెయు మన సంఘములో అవి సాధారణమైన విషయాలుగానే పరిగణిస్తున్నారు. ఒక మతాధికారి గాని, బోధకుడు గాని జారత్వమునుగూర్చి ప్రసంగముచేస్తే యిప్పుడు ఆలాంటివి బోధలలో ఖండించడము ఎంతవరకు కొనసాగిస్తున్నారో మనకు అర్థమగుతుంది. లాటిన్ ఆమెరికాలో ఆదివారం చర్చికి హజరైతే రిగన్‌వంటి దేశనాయకుల పాపములను ఎత్తిచూపించె మతాధికారులున్నను, వారి ఇంటి ప్రక్కనున్న వారు చేస్తువున్న భంయంకర సెక్స్ సంబంధమైన పనులను చూస్తు ఏమాత్రము దండించలేకున్నారు.

అవును ఇప్పటి నూతన క్రైస్తవ్యము పళ్ళువూడిపోయిన పులివలె, పాపము కనబడినప్పుడు దానిని ఎదుర్కొనలేకపోవుచున్నారు.

ప్రస్తుత కాలనికి చెందిన దేవునికంటే ఎక్కువ సుఖానుభావమును ప్రేమించు వారినిగూర్చి అపొస్తులుడైన పౌలు యీ ప్రజలనుగూర్చి వ్రాస్తున్నాడు. పశ్చిమ దేశాలను పరిశీలిస్తే ఇది కచ్చితముగా సత్యమే. అనేకమంది తమ తీరిక సమయాన్ని కూడ వారికున్న మరిన్ని పనులలో నిమగ్నముచేస్తున్నారు. అవి ఆటలు, వినోద కాలక్షేపములు, వ్యక్తిగత సరదాలు కావచ్చు, ఇవన్ని మతములో చోటుచేసుకున్నాయి. ఆదివారములు సముద్ర తీరములకు వెళ్ళడము, సరదాగ అందమైన స్థలములకు పర్యటించడం, అందాన్ని చూచి ఆనందించుదాము అన్న నినాదాలు అనేక దేశాల్లో నిజమైన సంగతులు.

యేసు తిరిగి వచ్చునప్పుడు లోకము ఈలాగుంటుందని, అపొస్తలుడైన పౌలు వివరించిన విధము ఆశ్చర్యముకాదా?

అంత్యదినములనుగూర్చి క్రీస్తు వివరణ

నేను సూచించిన విధముగా, యేసు తిరిగి వచ్చునప్పటి కాలము గురుతులు బట్టి లోకము ఏలాగు మారునో వివరించి చెప్పాడు. ఆయన రాకడ ఎందరికో ఆశ్చర్యము కలిగించుననియు చెప్పినాడు. అయితే ఫలాన రోజున వచ్చునని మాత్రము చెప్పలేదు. అందుకే మెలుకువగానుండుడి అని చెప్పాడు. (లుకా 12:37).

మరియు యేసు తిరిగి వచ్చుటకు ముందుగా జరుగు రెండు ముఖ్య సంగతులు తెలియజేసాడు. అందొకటి లొకపు తీరు, రెండవది ఇశ్రాయేలు దేసపు పరిస్థితి ఈ రెండు ప్రాముఖ్యమైనవి.

నోవాహు దినములలోవున్నట్లుండును

పాత నిబధనలో వ్రాయబడిన అనేక సంగతులు జలప్రళయముగూర్చి వ్రాసి భద్రపరచిన సంగతి నాటకీయముగా కనబడుచున్నది. జలప్రళయముద్వారా దుర్మార్గముగా జీవించిన మరియు నీతిమంతుడైన నోవాహు అతని కుటుంబము మాత్రమే ఓడద్వారా తప్పించబడింది. అప్పటినుండి నోవాహు సంతతిద్వారా భూమి అంతయు తిరిగి అభివృద్ధిచెందిరి. అయితే లోకమందు జాతులుగా విడిపోయిన మనుష్యులలో ఈ జలప్రళయమునకుగూర్చిన జ్ఞాపకము వారి మనస్సులలో బహు తక్కువగా కనబడుచున్నది.

ఆ తదుపరి మరొక సమయమందు దేవుడే స్వయముగా దుర్మార్గుల మీద ప్రత్యక్షచర్య తీసుకొని నాశనముచేసెను. యొర్దాను లోయకు క్రింది భాగమందున్న సొదొమ గొమొఱ్ఱా అను పట్టణము నాశనముచేసి అందు నివసించుచున్న అబ్రాహాముయొక్క సోదరుని కుమారుడైన లోతును అతని ఇద్దరి కుమార్తెలను తప్పించెను (ఆది.కా. 19).

నోవాహు దినములలో జరిగినట్టు మనుష్య కుమారుని దినములలోను జరుగును. నోవాహు ఓడలోనికి వెళ్ళిన దినమువరకు జనులు తినుచు త్రాగుచు పెండ్లాడుచు పెండ్లికియ్యబడుచుండిరి. అంతలో జలప్రళయము వచ్చి వారినందరిని నాశనముచేసెను. లోతు దినములలో జరిగినట్టును జరుగును జనులు తినుచు త్రాగుచు కొనుచు

అమ్ముచున్నారు. నాటుచు ఇండ్లు కట్టుచునుండిరి. అయితే లోతు సొదొమ విడిచిపోయిన దినమున ఆకాశమునుండి అగ్ని గంధకములు కురిసి వారినందరిని నాశనముచేసెను. ఆ ప్రకారమే మనుష్య కుమారుడు ప్రత్యక్షమగు దినమున జరుగును. (లూకా 17:26-30).

కాబట్టి యజమానుడు అనుకొనని సమయమున అకస్మాత్తుగా తిరిగి వచ్చునని పైవచనములు స్పష్టముగా చెప్పుచున్నాయి. అప్పటివరకు ప్రజలు తమ తమ పనులలో మునిగియున్న సమయమున అకస్మికముగా యేసు తిరిగి వచ్చును. మరికొన్నిచోట్ల చూచిన ఆయన రాకడ దొంగవచ్చు రీతినవచ్చుననియు, ఇంటివారు నిద్రించుచుండగా దొంగ వచ్చినట్లు వచ్చునని చెప్పెను.

ఇదిగో నేను దొంగవలె వచ్చుచున్నాను (ప్రకటన 16:15).

అనుకొనని సమయమున క్రీస్తు వచ్చునని పౌలు థెస్సలొనిక క్రైస్తవులకు హెచ్చరించిన విధమునుకూడ చూచెదము.

రాత్రివేళ దొంగ ఏలాగు వచ్చునో ఆలాగే ప్రభువు దినము వచ్చునని మీకు బాగుగా తెలియును. లోకులు నెమ్మదిగా ఉన్నది. భయమేమియు లేదని చెప్పుకొనుచుండగా... అకస్మికముగా వారికి నాశనము తటస్థించును.

కాని ఇంకను విశ్వాసులతో ఈలాగు చెప్పాడు.

సహోదరులారా, ఆ దినము దొంగవలె మీ మీదికి వచ్చుటకు మీరు చీకటిలో ఉన్నవారు కారు (1థెస్స. 5:2-4).

ఆ విధముగా దేవుని రాజ్యమును స్థాపించుటకు యేసు తిరిగివచ్చు సమయమునుగూర్చి అధికారపూర్వకముగా క్రొత్త నిబంధన తెలియజేస్తున్న విధమును చూస్తే లొకమునకు ఆయన రాకడ ఆశ్చర్యమును, ఆయన రాకడ గురుతులు ఎరిగియున్న నిజక్రైస్తవునికి ఆశతో కనిపెట్టుటయగును.

అయితే క్రీస్తురాకడను గూర్చి సంపూర్తిగా గ్రహించిన పక్షమున, నోవాహు కాలము కంటెను లోతుకాలమునందలి తీర్పు కంటే మరీ విచారకరముగా నుండును? ఆయన ఈ రెండు ఉదాహరణలకు మించి లోకమందలి చరిత్రలో సంఘటనలో ఏ ఉదాహరణను తీసుకొనలేదు. గానా ఈ రెండు సంగతులు జరిగినవనుట సత్యము. జలప్రళయము సమయానికి అప్పటి జనులు ఊహించలేని విధముగా ఉండినందున, వారు ఏ విధముగా శిక్షించబడిరో అట్లే నేడుకూడ ప్రజలు సిద్ధపాటు లేనందున ఆలాంటి శిక్షనే అకస్మికముగా భరించునట్లు చేయునని, థెస్సలొనిక సంఘమునకు పౌలు చెప్పుచున్నాడు, ఆలాగే జలప్రళయమునకు ముందున్న విధముగా లోక పరిస్థితి ఆయన రాకడకు ముందుగా వుమడుననియు, జలప్రళయముద్వారాను, అగ్నిచేతను నాశనముచేయబిడిన లోకము సొదొమ శిక్షకు సమానముగా నుండును.

## భక్తిహీనుల లోకము

ఆదికాండము వ్రాయబడిన విధమునుగూర్చి పేతురు వివరిస్తూ జలప్రళయముద్వారా లోకము శిక్షించబడిన విధమును జ్ఞాపకానికి తెస్తున్నాడు (2పేతురు 2:5). మానవుని ఆలొచన మరియు చర్యలు దేవుని దృష్టిలో ఉలికిపాటు కలిగించునవిగానున్నవి.

నరులచెడుతనము భూమిమీద గొప్పదనియు, వారి హృదయముయొక్క తలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడు కేవలము చెడ్డదనియు యెహోవా చూచి... భూలోకము దేవుని సన్నిధిని చెడిపోయి ఉండెను. భూలోకము బలత్కారముతో నిండియుండెను. దేవుడు భూలోకమును చూచినప్పుడు అది చెడిపోయి ఉండెను. భూమిమీద సమస్త శరీరులు తమ మార్గమును చెరిపివేసుకొనిరి ( ఆది.కా. 6:5-12).

దైవభక్తిని మరియు ఆయన కార్యముచేయు శక్తిని నిరాకరించు మనుష్యులందరిని ఆయన తక్కువగా ఎంచును. యోబు గ్రంథములో ఈలాంటి దుష్ట జనులనుగూర్చి దేవుని చిత్తమేమైయుండెనో ఉదాహరణకు దానిని తెలియజేసాడు.

వారు ఆ కాలముగా ఒక్క నిమిషములో నిర్మూలమైరి. వారి పునాదులు జలప్రవాహముద్వారా కొట్టుకొనిపోయెను. ఆయన మంచి పదార్థములతో వారి ఇండ్లను నింపినను మా యొద్ద నుండి తొలగిపోవుమనియు, సర్వశక్తుడగు దేవుడు మాకు ఏమి చేయుననియు వారు దేవునితో అందురు. (యోబు 22:16-17).

పైరెఫరెన్సులను కలిపి చదివిన జలప్రళయము కాలమునందు జనులందరును

దేవుని దృష్టికి దుర్మార్గులైనట్లును చెడు ఆలోచనలతో తమ్మును తాము చెరుపుకొనునట్లు తెలియజేయుచున్నది. అదేకాకుండా బలత్కారముతో భూమినిండియుండెను. గనుక దేవుడు వారిపట్ల జోక్యము కలుగజేసుకొను శక్తిగలవాడని తెలిసియుండినను వారు ఆయనను ఎరుగమన్నట్లున్నారు.

దీనిని మనస్సునందుంచుకొని యేసు చెప్పిన మరియొక అర్ధము చుద్దాము. మనుష్య కుమారుని ప్రత్యక్షత దినములలో ఆలాగు ఉండును. (లుకా 17:30).

20వ శతాబ్దములో భక్తిహీనత లోకము

నోవాహు దినములనుగూర్చి వివరించిన విధముగా నేడు లోకము ఆలాగేవుందా? దుష్ట ఆలోచనలు గూర్చిన సంగతులుగూర్చి విచారించుదాము. ప్రపంచములో అనేక దేశములలో సెక్సు సంబంధమైన వస్త్రములు, తయారుచేసి ఎదుటవారిని రెచ్చగొట్టే విధముగా శరీరము కనబడునట్లు వస్త్రములను తయారు చేయు పరిశ్రమలు నెలకొల్పుటకు కొట్లాది రూపాయలు పెట్టుబడులతో నిర్మిస్తూ, దుష్టత్వమును ప్రోత్సాహించు ఆలోచనలతో మునిగియున్నారు. వాటిని ధరించి పాశ్చాత దేశాలలో యౌవన స్త్రీ పురుషులు అంగంగ ప్రదర్శనలుచేస్తూ పట్టణ వీధుల్లో తిరుగుతుంటె సెక్కు సంబంధమైన, విపరీతముగా బాధించు సంఘటనలు మరియు మానబంగములు విపరీతముగా పెరిగిపోతున్నాయి.

ఈ విధముగా నేటి లోకము దుష్టత్వాన్ని ప్రోత్సాహింపజేయడమే గాక అది నూతన ప్రపంచములో ఈలాంటి వికృతచర్యలు ఆనాటి నోవాహు కాలపు జల ప్రళయమునకు ముందు దినము పోల్చిచూస్తే ఏమాత్రము తేడా లేనిదిగా ఉన్నది. గత ఇరువది లేక మరికొద్ది ముందు సంవత్సరములనుండి అంటే ఇటీవల కాలములోని ఈ వికృత చేష్టలు ఎక్కువగా మనుష్యుల్లో కనబడుచున్నవనుటలో సందేహము లేదు.

యేసు తిర్గివచ్చు కాలమందు ఈ విధముగానే జరుగునని ముందుగా చెప్పియున్నాడు. సొదొమ నాసనము జరిగిన మరియొక సంఘటనను, సాదృశ్యముగా చెప్పు లోక స్థితి ఆయన రాకడకు కూడ ఆలాగే యుమడనని లోతు కాలపు సంఘటనను ఎంపిక చేసి మరీ చెప్పాడు. సొదొమ, గొమొర అను ఈ రెండు దేశముల పాపము మహ గొప్పదిగా అది కొండములో చదువుచున్నాము. ఈ వ్రాతననుసరించి ఆ కాలమందలి వారు సెక్స్ సంబంధమైన అవ్వాచములు భయంకరముగా అభ్యసించినట్లు గ్రహించగలము ( ఆది.కా. 19:4-9). ప్రస్తుత దినములలో కూడ నీరసించిన ప్రవర్తనకులోనై, అధికార సంబంధ సంస్థలు కూడ సమాజాన్ని వీటికి ప్రోత్సాహిస్తున్నారు.

యేసు రాకడనుగూర్చిన యీ గురుతును మరియొక సారి చూద్దాము. ఆ దినము లోతుదినములవలెను... అప్పుడు మనుష్యకుమాడు ప్రత్యక్షమగును.

లోతు బలత్కారము

నోవాహు దినములనుగూర్చి యేసు చెప్పిన సంఘటనలో సమానమైన దినములు ఆయన రాకడయందువచ్చును అని బలత్కారముతో నిండిపోయిన కాలమే! లోకములోని బలత్కారముల సంఖ్య రోజు వారిగా లెక్క వేస్తే అన్నింటికన్న ఎక్కువగానే తూకములోనికి వస్తుంది. అది ఎంత భయంకర విషయమో.

కొన్ని దేశాలలో బలత్కారనేరములు నాటకీయ రీతులలో జరుగుచు పెరిగి పోతున్నాయి. రాత్రులందు మనుష్యులు వీధులలో నడవడానికి భయపడుచున్నారు. మరికొన్ని చోట్ల పగలే నడవడానికి వీలులేకున్నది. ముసుకువేసుకొని అకస్మికము మీదపడి బలత్కారమునకు గురిచేయడమో లేక, కఃరముగా ఎదురు తిరగడమో జరుగుతుంది. హత్య చేయడం అతి సామాన్యమైపోయింది. అది ప్రజల్లో క్రొత్తగా కనిపించడము లేదు. పైగా చాలా మంది ప్రజలను ఆకర్షిస్తుంది. అంతర్జాతీయ ఆటలపోటీలు జరుగుచున్నప్పుడు ఈ బలత్కార ప్రయోగము ప్రస్తుతము క్రొత్తగా కనబడుతుంది. అనాలోచితమైన ఈ పరిస్థితులు అపారమైన ఆస్తి ప్రాణ నష్టాన్ని కలిగిస్తున్నాయి. ప్రభుత్వముకూడ ఈ మూర్ఖపు బలత్కార చర్యలను టివిల్లో చూపిస్తూ ప్రజలకు పోషిస్తున్నట్లు కనబడుతుంది. తద్వారా దుష్టకార్యములు ఏలాగు చేయాలో అనే మార్గాన్ని ఆనేకులు వెదకుచూ, తగిన ప్లాను గీస్తున్నారు. ఇది రక్తపాతము కూడిన సంక్షేమము అనగా, చిత్రవధలు వంటి చిత్రాలు వాటిలో కనబడుచున్నాయి. యిలాంటి బలత్కారములనేకములు ప్రారంభములోనే తగిన చర్య తీసుకోలేకపోవుట చేత జీవితము మీద యీ ప్రయోగం తారాస్థాయిచేరుకుంది.

యీ శతాబ్దములో ప్రపంచములో రెండు ముఖ్యయుద్ధాలలో వందల మిలియన్ల ప్రజలు రక్తపాతానికి గురియెరై. యూరప్ దేశములో గత 40 సంవత్సరాలలో శాంతి నెలకొని యున్నదని తలంచుచున్నారే గాని ఇది ఒక భాగములోనున్న శాంతి మాత్రమే. అది యావత్ ప్రపంచానికి చెందదు. రెండవ ప్రపంచ యుద్ధము తరువాత లొకానికి 40 రకములైన తీరని తీవ్ర సమస్యలు తలెత్తినాయి. తద్వార ఆ ప్రజలు క్లిష్ట పరిస్థితులు ఎదురైనాయి. తద్వారా అంతరంగిక యుద్దాలు ప్రజల్లో తలెత్తి మత సంబంధమైన జాతి సంబంధమైన విభేదాలు లేచి, మరలా బలత్కారములకు దారితీసి, రక్తపాతము జరిగింది.

తద్వారా నీతినియమము ప్రజల మధ్య క్షీణించి, బలత్కారము పెరిగపోయి నేటి కాలమందు తారాస్థాయికి చేరింది. నోవాహు అనునతడు బలత్కారము చూచి అసహ్యంచుకొని దేవుడు జోక్యముకలిగించుకొనిన ఎంత బాగుండనని తలంచుకొనియుండును. యేసు కూడ తానే ఆగమన సమయమున ఆయన రాకడ అంత అవసరమో అని తలంచును.

క్రీస్తు మరియు పౌలు కూడ యేసు భూమిమీదకు వచ్చు సమయమందు జరుగబోవు సంగతులను సవివరముగా చిత్రీకరించారు.

## ఇశ్రాయేలు దేశము

యేసు సిలువ శిక్షవేయబడుటకు కొద్ది రోజులకు ముందుగానే యెరూషలేము మందిరము కట్టడముయొక్క గొప్పతనమును శిష్యులాయనకు తెలియజేయ సాగిరి, కంటిద్వారా చూచి యిచ్చిన సాక్ష్యమునుబట్టి మందిరముయొక్క గర్భాలయము, దాని ప్రాంగణముయొక్క చెక్కడములు, నిర్మాణము యొక్క వైభవమును వారు వివరించారు. అనగా ఆయన శిష్యులు ఆ మందిరముయొక్క నిర్మాణమునుగూర్చి అనగా వారి దేశములో దేవుని ఆరాదించు స్థలమునుగూర్చి గర్వించునట్లు అర్థమగుచున్నది. కాని క్రీస్తు వారి అధిక ఆశక్తినిగూర్చి ఈలాగు జవాబిచ్చాడు: అందుకాయన ఇవి అన్నియు చూచుచున్నారు కదా, రాతిమీద రాయి ఒక్కటైనను ఇక్కడ నిలిచియుండకుండ పడద్రోయబడునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నానని వారితో అనెను. (మత్తయి 24:2).

ఈ విధముగా సంపుర్ణ నాశనము దానికి సంభవించుటనుగూర్చి వారు విని ఆశ్చర్యపడిరి గాని శిష్యులు ఆయన మాటకుబదులు చెప్పక మవునులైరి గాని యెరూషలేమునకు గూర్చునవున్న ఒలీవ కొండవరకు శిష్యులు ఆయనతో వెళ్ళిన తదుపరి అచ్చటి శిఖరమున కూర్చునియుండగా అప్పటికి సాయంకాలపు సూర్యుడు దేవాలయము వెనుకబాగమునుండి అస్తమిస్తూ పట్టణపు నీడలు క్రింది లోయలో కనబడుచున్న సమయమందు వారు ఆయనను ఏకాంతముగా దేవాలయమునుగూర్చి ప్రవచనము ఎప్పుడు జరుగును అని అడిగిరి.

ఇవి ఎప్పుడు జరుగును? నిరాకడకు యుగసమాప్తికి సూచన లేవి మాతో చెప్పుమనగా? (మత్తయి 24:3).

పైన రెండు రకములైన ప్రత్యేక ప్రశ్నలు కనబడుచున్నవి, వారు మొదటిగా ఇవి ఎప్పుడు జరుగును? అని అడిగిన ప్రశ్న నిలువైనది. అనగా మందిరముయొక్క నాశనముగూర్చియు అట్లే ఆయన రాకడయొక్క గురుతులను గూర్చియు వారు తెలుసుకొన ప్రశ్నించారు.

## యెరూషలేము మరియు దేవాలయ నాశనము

ఒలీవ పర్వత ప్రవచనము అని పిలువబడే యేసు క్రీస్తు బోధ చాలపొడవైనది. ఇందు అనేక విషయాలకు జవాబులున్నవి (మత్తయి 24, మార్కు 13, లూకా 21). యూదా జనాంగమునకు క్షణము తీరిక లేని సమయము రానున్నదని యేసు మొదటిగా ప్రవచించినాడు. ఈ సమయములోనే యెరూషలేము చెరపట్టబడి, దేవాలయము నాశనమగునని వ్రాయబడినది.

యెరూషలేము దండ్లచేత చుట్టబడుట మీరు చూచునప్పుడు దాని నాశనము సమీపమైయున్నదని, తెలిసికొనుడి (లూకా 21:20).

యేసు యీ మాటలు చెప్పిన తదుపరి సుమారు 35 సం॥లకు ఈ ప్రవచనము నెరవేరినది. రోమా చక్రవర్తి యూదా జాతినంతటిని నాశనముచేయుటకై ఉద్దేశించి, దాని నిమిత్తము నిరంతరము శ్రమించుచు, చివరిగా తీతు అనువాని ఆధీనములో సైన్యమును

వినియోగించి యూదులనందరిని హతమార్చుటకు తీర్మానించుకొనినాడు. తీతు అనువాడు యెరూషలెమును రెండు సంవత్సరముల వరకు చుట్టు ముట్టి బంధించి యుంచినాడు. ఈ సమయములో అందలి నివాసులు అంతర్గత యుద్ధములతోను, రోగములతోను, కరువుతోను శ్రమలనుభవించిరి. (ఈ విషయము 1500 సం॥లకు పూర్వము మోషేద్వారా కూడా ప్రవచించబడినది. ద్వితీ. 28:49-57). క్రీ॥శ॥ 70వ సంవత్సరములో ఈ నగర వాసులు చివరిగా రోమా అధికారమునకు లోంగిపోయిరి. తీతు అనువాడు దేవాలయమును పాడుచేయవలదని సెన్యమునకాజ్ఞాపించినప్పటికిని, యూదుల తిరుగుబాటు స్వభావమును బట్టి సెనికులు ఆగ్రహముచెంది, దేవాలయమును కూడా నేలమట్టమునకు కూల్చివేసిరి. అటు తరువాత రోమనులు ఈ దేవాలయ శిథిలములన్నిటిని తొలగించి, ఆ స్థలములో వారి ముఖ్య దేవతయెన బృహస్పతికి ఒక దేవాలయమును కట్టుటకె నిశ్చయించిరి.

ఈ విధముగా దేవాలయము నాశనమునుగూర్చి యేసు చెప్పిన ప్రవచనులు యధార్థముగా నెరవేరినవి.

అన్యజనుల కాలము

యెరూషలేము నాశనమునుగూర్చి మాత్రమే గాక, యేసు యింకనూ ప్రవచించినాడు. యూదుల వివిధ అదృష్టులనుగూర్చి, రాబోవు కాలముతో వారి ముఖ్య పట్టణ స్థితిగతులనుగూర్చి యేసు ప్రవచించినాడు. దేవాలయమునుగూర్చి ఆయన చెప్పిన ప్రవచన నెరవేర్పునుచూచితిమి. యిప్పుడు అన్యులకాలములనుగూర్చి ఆయన చెప్పిన వచనములను చూచెదము.

వారు కత్తివాత కూలుదురు. చెరపట్టబడినవారె, సమస్తమెన అన్యజనులకు మధ్యకుపోవుదురు. అన్యజనముల కాలములు సంపూర్ణమగువరకు, యెరూషలేము అన్యజనములచేత త్రొక్కబడును. (లూకా 21:240.

దేవుడు తన రాజ్యమును స్థాపించుటను అర్థముచేసికొనుటకె నేను గతములో కొన్ని లేఖన భాగములను చూపించితిని. యిప్పుడిది మరియొక ఉదాహరణ. ఈ కొద్ది వాక్యములలో దేవుని సంకల్పము యొక్క కాలమునుగూర్చిన అనేక సంగతులు ఇమిడియున్నవి. దేవాలయ నాసనమునుగూర్చిన మొదటి ప్రశ్నకు జవాబు నిచ్చిన పిదప యేసు రెండవదిగా తనరాకడ కాలపు గురుతులనుగూర్చి చెప్పినాడు. రోమీయులు దండెత్తిన తరువాత మూడు విషయములు జరుగునని యేసు తన శిష్యులకు చెప్పినాడు.

యూదులు లోకమంతట చెదరిపోవుదురు.

యెరూషలేము యూదేతరుల ఆధీనమును వచ్చును.

అన్యులకాలములు గతించిపోవును గనుక అప్పుడు యెరూషలేములో అన్యుల ప్రభావమువుండదని వివరించినాడు.

ఈ చివరి విషయమునకు తగినట్టుగా ఈ పుస్తకము మొదటి అధ్యాయములోవలె దానియేలు ప్రవచనము సమానముగానుండును. దేవుడును గ్రహించిన కలలో రాజెన నెబుకద్నెజరు చూచిన ప్రతిమను మనము జ్ఞాపకముచేసికొనెదము. ఆదర్శనులో మానవ రాజ్యము నలుగురు అన్యరాజుల ఆధీనములోనుండెడిది. ఈ మానవ రాజ్యము నిత్యము జీవించదు. దానియేలు గ్రంథములోని ప్రతిమను ఒక చిన్నరాయి నాశనముచేసినది. ఆ రాయి క్రీస్తుకు సాదృశ్యముగా చెప్పబడినది. యిప్పుడు క్రీస్తు రాకడ సంభవించిన వెంటనే ప్రతిమ కూలినట్టుగా ఈ అన్యుల రాజ్యము నాసనమై, దేవుని రాజ్యము ఈ అన్యుల రాజ్య శిథిలములపె నూతనముగా నిర్మింపబడును.

ఒలీవ పర్వతముపె ప్రవచించుచు యేసు ఈ సంఘటననుగూర్చియే చెప్పినాడు. అన్యుల కాలము సమాప్తమై దేవుని రాజ్యము స్థాపించబడునని అప్పటి వరకు యెరూషలేము అన్యులచేత పరిపాలింపబడునని బోధించినాడు. చెదరిపోయినను వారి ఉనికిని కోల్పోలేదు. ఇదే విషయము దేవుని మాటలలో కూడా ప్రవేశించబడినది.

యెహోవా వాక్కు యిదే. నిన్ను రక్షించుటకు నేను నీకుతోడెయున్నాను. నిన్ను చెదరగొట్టిన జనములన్నిటిని నేను సమూలనాశనముచేసెదను. గాని, నిన్ను సమూలనాశనము చేయును. అయితే ఏ మాత్రమును నిర్దోషినిగా ఎంచకుండనే నిన్ను మితముగా శిక్షించుదును. (యిర్మీయా 30:11).

ఇది నెరవేరు సమయమాసన్నమయినది. రానురాను శతాబ్దములు జరిగినకొలది యూదులు ప్రతిదేసములోను కనుగొనబడిరి. వారి దేశములో యూదులు లేరు. వారు

చెదరిపోయిరి. యితర దేశాల వారిచేత అసహ్యించబడి, శ్రమలపాలై వేలకొలదిగా చంపబడిరి. అయినను వారెచటనున్నను యిప్పుడు వారి ఖ్యాతినిబట్టి తేలికగా గుర్తించబడుచున్నారు. ఆనాడు వారిని వెంటాడిన బబులోను వారు, అష్షూరువారు యిప్పుడు కనబడుటలేదు గాని యూదా జాతి మాత్రము వున్నది. ఏలయనగా దేవుని రాజ్యపాలన నేర్పరచు ఆయన సంకల్పములో యూదులు ప్రాముఖ్యులుగా పేర్కొనబడిరి.

తిరిగివచ్చుటనుగూర్చిన వాగ్దానము

క్రీ॥పూ॥ 600 సం॥ల ప్రాంతములో ప్రవక్తయైన యెహెజ్కేలు గొప్ప దైవ దర్శనమను పొందినాడు. దేవుని శక్తినిబట్టి అతడు ఒక లోయలో పురాతన మానవ ఎముకలు ఎండిపోయివున్నవి. ఆ ఎముకలతోనిండిన ఒక లోయను చూచినాడు. అతను చూచుచుండగా ఆ ఎముకలు ఒకదానికొకటి కలిసికొని అస్థిపంజరములుగా మారి, ఆ పిదప నరములు, మాంసము వాటి మీదికి రాగా, వాటిపైన చర్మము కప్పెను. ఆయినను వాటిలో జీవాత్మలేదు. తరువాత ప్రవచనమునుబట్టి జీవాత్మ వారిలోనికి ప్రవేశింపగా వారు సజీవులలైచి, లెక్కింపశక్యము కాని మహాసైన్యమై నిలిచెను.

ఈ ఎండిపోయిన ఎముకలు చెదరిపోయిన ఇశ్రాయేలును సూచించుచున్నవని దేవుడు యెహెజ్కేలుతో చెప్పినాడు. జాతీయముగా చూచినయెడల అప్పటికి యూదులు చనిపోయియున్నారు. వారికి రాజు లేడు, రాజ్యము లేదు, ప్రభుత్వము లేదు. కాని యూదాజనాంగమంతయు పునరుత్థానము పొంది, జీవించు కాలము రానైయున్నది. అప్పుడు యూదులందరు తమ మాతృభూమికి చేరెదరు. దేవుడు చెప్పిన వాక్యమిదియే.

...ఈ ఎముకలు ఇశ్రాయేలీయులనందరిని సూచించుచున్నవి - వారు మన ఎముకలు ఎండిపోయెను, మన ఆశ విఫలమాయెను, మనము నాశనమైపోతిమి, అని యనుకొనుచున్నారు. కాబట్టి ప్రవచనమెత్తి వారితో యిట్లనుము ప్రభువగు యెహోవా సెలవిచ్చునదేమనగా - నా ప్రజలారా, మీరున్న సమాధులను నేను తెరచెదను. సమాదులలో నుండి మిమ్మును బయటికి రప్పించి, ఇశ్రాయేలు దేసములోనికి తోడు కొనివచ్చెదను. [యెహె. 37:11-12].

ఆ కాలమున ఈ దర్శన సందేసము అతి తేలిక భాషలో వివరించబడినది. యూదులు తిరిగి ప్రోగుచేయబడుటయే గాక, వారు తమ రాజుకు ఏర్పరచుకొని, సదాకాలము దేవునితో సమాధానముగా నుందురు.

... ప్రభువైన యెహోవా సెలవిచ్చునదేమనగా - ఏయే అన్యజనులలో ఇశ్రాయేలీయులు చెదరిపోయిరో, ఆయా అన్యజనులలోనుండి వారిని రక్షించి, వారు ఎచ్చటెచ్చటవున్నారో అచ్చట నుండి, వారిని సమకూర్చి, వారి స్వదేసము లోనికి తోడుకొని వచ్చి... వారిని ఏకముగా చేసి... వారిని రక్షించి, వారిని పవిత్రపరచెదను. అప్పుడు వారు నా జనులగుదురు. నేను వారి దేవుడనైయుందును. [యెహె. 37:21-23].

ప్రవక్తల గ్రంథాలలో యిట్టి ప్రవచన వాక్యములనేకములు వ్రాయబడినవి. [ఉదా. యెహె. 36:24; యిర్మీయా 31:1-10; జెకర్యా 8:7-9]. ఈ వాక్యములన్నిటిలోను దాగిన సందేసమేమనగా కాలము సంపూర్ణమైనప్పుడు యూదులు శాశ్వతముగా నివసించుటకై తమ మాతృదేశము చేరుదురు. వారు తన నీతిగల రాజుచేత పరిపాలింబడెదరు, మరియు దేవునితో సదాకాలము సమాధానము కలిగియుందురు. వే విధంగా చెప్పాలనిన యూదులు తమ మాతృభూమికి తిరిగి వచ్చుటయనగా గతములో చేయబడిన వాగ్దానమును నెరవేర్చుటకు అనగా దేవుని రాజ్యము స్థాపించుటకు యేసు ఈ లోకమునకు వచ్చు సమయమాసన్నమైనదని భావము. ఒలీవ పర్వతముపై యేసు యిది వరలో చెప్పినట్లుగా అన్యులకాలము సంపూర్ణమగువరకు యూదులు చెరపట్టబడి, యెరూషలెము యూదుల ఆధికారము క్రింద ఉమడవలసివచ్చునని భావము.

ఆధునిక అద్భుతము

పందొమ్మిదవ శతాబ్దము మధ్య కాలములో నాడు పాలస్తీనుగా పిలువబడిన ఇశ్రాయేలు దేశములో కేవలము వందమంది యూదులు మాత్రమే జీవించియుండిరి. మిగిలిన జనాంగమంతయు లోకమందంతట చెదరిపోయిరి. 1980వ సం॥రము వచ్చేసరికి తమ జన్మభూమిలో నాల్గు మిలియన్ల మంది యూదులు మాత్రమే వుండిరి. వీరు తమకు తాముగా సామ్రాజ్యమును స్తాపించుకొని జీవించుచుండిరి. ఈ విధముగా

యూదాజనాంగము జాతీయ యూదాజనాంగమునుగూర్చి 1897లో మొదటి సారిగా తీర్మానించబడి మొదటి సారిగా యూదులు తమ మాతృభూమికి వలసవచ్చిరి. 1917లో బ్రిటీషు వారు ఈ దేసమును టర్కీ పాలన నుండి విముక్తిచెయుటద్వారా యిది సంభవించినది, ప్రథమ ద్వితీయ ప్రపంచ సంగ్రామ మధ్య కాలములో ఈ వలస ప్రారంభమైనది, నా జీయుల దుర్మార్గమును బట్టి యూదులు మరింత వేగముగా యెరూషలేమునకు తిరిగి వచ్చిరి. రెండవ ప్రపంచ యుద్ధానంతరం ఈ యూదులు వరదవలె ఒక్కుమ్మడిగా వచ్చిచేరుటను ప్రారంభించిరి. అయినను వీరు తమ పొరుగువారైన అరబ్బులచే వెనువెంటనే ఎదుర్కొనిరిగాని, శైశవ దశలోవున్న దైవిక రాజ్యము అనేక యుద్ధములను ఎదుర్కొని తన స్థానమును నిలద్రొక్కుకొని, నేటికింకను స్వతంత్ర్యదేశముగా తన ఉనికిని చాటుచున్నది.

1967లో యూదులు అత్యధికముగా తిరిగి చేరిరి. ఈ సమయములోనే వారు తమ పురాతన పట్టణమైన యెరూషలెమును ముట్టడించిరి. సుమారు 1900 సం॥లు తమ పురాతన పట్టణము దావీదు సింహాసనమున్న పట్టణము అన్యుల ఆధీనమందున్నది. ఈ విషయమును యేసు కూడా ముందుగానే చెప్పినాడు గాని ఈ పట్టణము మరియొక సారి యూదుల అధిపత్యమందున్నది.

అంతమాత్రమున అన్యుల కాలము సంపూర్ణము కానున్నదని, నెబుకద్నెజరు దర్శనములోని లోహప్రతిమ నేలకూలిపోయి, మానవ రాజ్యము అంతమగు సమయమానసన్నమగుచున్నదని భావించగలమా?

అనగా దేవుడు జోక్యముచేసికొను సమయమాసన్నమయినదని తెలియుచున్నది. యిక రెండవ సూచనగా యూదులు ఈ పట్టణము పైతమ అధికారమును తత్కాలికముగా వదలుకొనియుందురు. అంతిమ ఘడియలలో వారు ఈ పట్టణమును శాశ్వతముగా పొందెదరు.

యూదుల సూచనలనుగూర్చిన సంగ్రహచరిత్ర

యేసు ఒలీవ కొండపై ప్రసంగించుచు తన రాకనుగూర్చిన సూచనలను తన శిష్యులకు చెప్పినాడు వీటిని విస్మరించి, అనేక యితర విషయములనుగూర్చి చూచితిమి. గనుక క్రీస్తు రెండవ రాకడకు సంబంధించి, యూదులనుగూర్చి యెరూషలేమునుగూర్చి మనము నేర్చుకొనిన దానిని ఒకసారి జ్ఞాపకముచేసికొనుట మంచిది.

1. యెరూషలేము ముట్టడించబడి, దేవాలయము నాసనముచేయబడును.

2. యూదులు లోకమందంతట చెదరిపోవలసియున్నది. ఇశ్రాయెలీయులు తమ దేవునికి విధేయులైన సందర్భములు పాత నిబంధన ప్రవక్తలు ఈ విషయమును ముందుగా ప్రవచించిరి.

నెరవేర్పు: మొదట అష్షూరీయులు, అటు తరువాత క్రీ॥శ॥ 70 సం॥లో రోమనులు.

3. యూదులు చెదరిపోగా, యెరూషలేము అన్యుల ఆధిపత్యమును పరిపాలిచబడును.

నెరవేర్పు: క్రీ.శ 70వ సం॥నుండి యెరూషలేము యితర దేశస్థుల చేత పరిపాలించబడి, 1967 వరకు అరబ్బుల ఆధిపత్యములో పాలింపబడినది.

4. యూదుల పునరుజ్జీవమునుగూర్చిన ఒక సమయమునుగూర్చి ప్రవక్తలు ముందుగానే చెప్పిరి. వారు తమ మాతృదేశమునకు తిరిగివచ్చుటనుగూర్చి కూడా ప్రవచించిరి.

నెరవేర్పు: 1948లో ఇశ్రాయేలు దేశము ఆవిర్భవించిన ఫలితముగా ప్రస్తు శతాబ్దములో యూదుల తిరుగు ప్రయాణములు మొదలు పెట్టబడినవి.

5. యెరూషలేము నగరము యితరుల ఆధీనమునుండి స్వతంత్ర్యము పొందినప్పడు అన్యుల కాలము సంపూర్ణమైనదని యేసు చెప్పినాడు.

నెరవేర్పు: బహుష 1967లో ఇశ్రాయేలీయులు యెరూషలేమును ఓడించిన తదుపరి కావచ్చును. లేదా దీనినిగూర్చి తరువాత చర్చించెదము. యివి రెండును కానప్పుడు నేడు మనము నివసించు కాలమే కావచ్చును.

6. యేసు రెండవ రాకడ సమీపముగానున్నదనుటకు యూదులు తమ మాతృ దేశమునకు తిరిగి వచ్చుట ఒక సూచన కావచ్చును.

నెరవేర్పు: యూదులు తిరిగి వచ్చుచున్నారు గనుక ఆయన రాకడ

సమీపమగానున్నది. ఇవి జరుగనారంభించినప్పుడు మీరు ధైర్యము తెచ్చుకొని మీ తలలెత్తుకొనుడి. మీ విడుదల సమీపించియున్నది అని క్రీస్తు చెప్పియున్నాడు. (లూకా 21:28).

క్రీస్తు ఈ లోకమునకు వచ్చి దేవుని రాజ్యమును స్థాపించుటకైన రెండు విభిన్న సూచనలను యిప్పుడు మనము చూచియున్నాము. మొదటిగా ఈ లోకము నైతికముగా పతనముజెందును. రెండవదిగా యిశ్రాయేలు రాజ్యము స్థాపించబడును. ఈ రెండు విభిన్న విషయములు యిప్పుడు జరుగుచున్నవి గనుక, మనము రెండవ రాకడకు సమీపకాలములో జీవించుచున్నవని విశ్వసించుచున్నాము. ఈ ముగింపు నిర్ధారించు వేరొక సూచనలేమైనవున్నవా?

నిజముగానేవున్నవి. అంత్యదినములనుగూర్చి బోధించు మరియొక ప్రవచనమును చెప్పి ఈ అధ్యాయమును ముగించెదను.

## ఇశ్రాయేలు దండెత్తబడవలసియున్నది

నాటకీయతగా జరుగు ఈ సంఘటనకు అవసరమైన దృశ్యముగత సూచనలో ఈయబడినది. మొదటి ప్రపంచ యుద్ధపు సైనిక సమూహములు పాలస్తీనా భూభాగమును విడుదలచేసినవి, యిందునుబట్టి యూదులు తమ మాతృబూమికి చేరగలిగిరి. అనేక సం॥లనుండి బీడులుగావున్న మైదానములను, పర్వత ప్రాంతములను వారు మరల ఫలవంతముగా చేసుకొనిరి, యెహెజ్కేలు 38,39 అధ్యాయములందలి ప్రవచనములకు యిది పేర్కొనదగిన పూర్వ చరిత్ర.

సంక్షిప్తముగా చెప్పవలెననిన ఇటీవల నిర్మించుకొనిన ఇశ్రాయేలు దేసముపై అనేకమంది యితరులతో మిళితమైన ఒక గొప్ప బలమైన సైనిక సమూహములు యుద్ధముచేసిన విషయమును ఈ ప్రవచనము వివరిచుచున్నది. యుద్ధము నెదుర్కొనుటలోని నాటకీయత యేసు రెండవరాకడతో సంబంధము కలిగియున్నది.

ప్రవచనమునకు సంబందించిన రెండు వాక్య వివరములను యెహెజ్కేలు చూపించిచఇిచ్చునానడు. మొదటిదిగా చాల సంవత్సరముల తరువాత - అంత్యదినములందరు అను మాటలను యెహెజ్కేలు తరుచుగా వాడినాడు. ఇదే విషయము బైబిలులో దేవుని రాజ్యము స్థాపించబడినప్పుడు అని చెప్పబడినది. (యెహెజ్కేలు 38:8,16).

రెండవ ముఖ్యాంశమేమనగా ఈ పాడైన స్థలములన్నియు తిరిగివచ్చిన ఇశ్రాయేలీయులతో నింపబడిన పిదప, ఆ భూమి తిరిగి సారవంతమైనప్పుడు ఈ యుద్ధము సంభవించునని వ్రాయబడినది.

చాల దినములైన తరువాత నీవు శిక్షనొందుదువు. సంవత్సరముల అంతములో నీవు ఖడ్గమునుండి తప్పించుకొని, ఆయా జనములలో చెదరిపోయి, యెడతెగక పాడుగా ఉన్న ఇశ్రాయేలీయుల పర్వతములమీద నివసించుటకై మరల సమకూర్చబడిన జనులయొద్దకును, ఆయా జనులలోనుండి రప్పించబడి నిర్భయముగా నివసించు జనులందరి యొద్దకును నీవు వచ్చెదవు (యెహెజ్కేలు 38:8).

ఈ యుద్ధముయొక్క ఆవశ్యకతను చెప్పుచు యెహెజ్కేలు మరియొకసారి ఆ యుద్ధముయొక్క సమయమును చెప్పుచున్నాడు.

వారిని దోచుకొని కొల్లసొమ్ముగా పట్టుకొనుటకై పూర్వము పాడై మరల నివసించబడిన స్థలముల మీదికి తిరిగిపోయెదను. ఆయా జనములలోనుండి సమకూర్చబడి, పశువులును, సరకులునుగలిగి భూమి నట్టనడుమ నివసించు జనుల మీదికి తిరిగిపోయెదను (యెహె. 38:12).

ఈ ప్రవచనము ప్రస్తుత కాలమును సూచించుచున్నదనుట కెట్టి సందేహము లేదు. ఇశ్రాయేలీయులు పాడైన తమ స్థలములకు తిరిగివచ్చి, భూమిని నింపు మరొకకాలములేదు. ఆ సమయము ఇదే అని స్పష్టముగా చెప్పబడుచున్నది.

## దండెత్తివచ్చు వారెవరు?

ఈ యుద్ధము వచ్చు దిశ ముందుగా స్పష్టపరచబడినది. ఇశ్రాయేలు దేశమునకు ఉత్తర దిశనుండి ఈ యుద్ధము చేయువాడు వచ్చునని ఈ ప్రవచనములో రెండుసార్లు చెప్పబడినది. ఉత్తర దిక్కున, దూరమున నున్న స్థలము అని స్పష్టముగా వ్రాయబడినది (యెహె. 38:6,15).

రెండవ ముఖ్య వివరమేమనగా ఈ యుద్ధములో పాల్గొను దేశములు, సైన్యముల పేర్లు పేర్కొనబడినవి. సుమారు క్రీ.పూ. 600 సం॥ల కాలములో పేతురుతో వాటిని పోల్చుట అంత కష్టము కాదు. ఈ యుద్ధమునకు నాయకుడు గోగు అనువాడు. అతనినిగూర్చి యిట్లు వ్రాయబడినది.

మాగోగు దేశపు వాడగు గోగు - అనగా రోషునకును, మెషెకునకు తుబాలునకును అధిపతియైనవాడు... (యెహె. 38:2).

ఇశ్రాయేలీయుల మాగోగు భూమిని గుర్తించుటకు ఎట్టి సందేహమును లేదు. అనాది కాలములో సేథీయుల దేశముగా (గ్రీకు భాషలో) పిలువబబడినదే ఈ మాగోగు దేశము. యూదుల చరిత్రకారుడైన జోసెఫస్ అనునతడు ఈ విధముగా వ్రాసినాడు.

మాగోగు వంశీయులు మాగోగీయులుగా పిలువబడిరి. గాని గ్రీకు భాషలో వారు సెథీయులుగా పేర్కొనబడిరి.

సేథీయులుగా వీరు నల్ల సముద్రపు దక్షిణ దిశనుండి వచ్చిన బానిసలని గుర్తించబడిరి. వీరికి విశ్రాంతిలేదు. ఇచటినుండి వీరు కాకాను పర్వతములవరకు అనగా నల్ల సముద్రము కాస్పియన్ సముద్రము మధ్య భూభాగమంతయు వ్యాపించిరి. యెహెజ్కేలు కాలమును మాగోగు భూభాగమునుగూర్చి అష్షూరీయుల చరిత్రలో పేర్కొనబడినది. వీరికి రాజు గోగు అని కూడా వ్రాయబడినది. పురాతన వాస్తుశాస్త్రజ్ఞుడొకడు సేథీయుల భభాగమునుగూర్చి ఈ విధముగా వ్రాసినాడు.

హెబ్రీయుల కాలములో, అటు తరువాతను ఆ భూభాగము మాగోగు అని పిలువబడినది. మాగోగు రాజైన గోగు యెహెజ్కేలు కాలములో నిజమైన చరిత్రకారుడు. ఈ విషయము అష్షూరీయుల గ్రథములో వ్రాయబడినది. ఇతను సెథీయుల సైన్యాధికారి - నిస్సందేహము.

ఈ విధముగా రాబోవు కాలములో మాగోగు భూమిని ఏలుటకై - తన కాలములోని గోగు అనునతని పేరును సరిగ్గా వ్రాసినాడు యెహెజ్కేలు.

మెషెకునకును, బాలునకును యితడు అధిపతియని కూడా యెహెజ్కేలు పేర్కొనినాడు. అష్షూరీయుల చరిత్రలో ఈ పేరులు కూడా తరుచుగా పేర్కొనబడినవి. పైఎండు పేరులు ముష్కి, తబాలి అని పేర్కొనబడినవి. వీరు నల్ల సముద్రపు దక్షిణ, తూర్పు ప్రాంతాలలోవున్నట్లు అష్షూరీయుల చరిత్రలో పేర్కొనబడినది. క్రీ.పూ. 5వ శతాబ్దములో చరిత్రకు పితామహుని వంటివాడగు హిరోడోటస్ అనువాడు వీరిని మోషోయి, తిబారెనోయి అని పేర్కొనినాడు.

దండెత్తు దేశములు

గోగుతో కలిసివుండే కొన్ని జనాంగములను యెహెజ్కేలు వర్ణించినాడు. గొమెరును అతని సైన్యమంతయును, ఉత్తర దిక్కులలోనుమడు తోగర్మాయును అతని సైన్యమును జనములనేకములు నీతోకూడ వచ్చును. (యెహె. 38:6).

గోమోరు అను గోత్రము పూర్వకాలమున సిమ్మేరులని పేరు పొందినారు. వీరు స్థావరము అందరెరిగినదే. బ్రిటను నిఘంటువులో ఈ విధముగా వర్ణించబడినది.

ఆదికాండము 10వ అధ్యాయములో వ్రాయబడిన వంశావళిలో గోమెరు యాపేతు యొక్క జ్యేష్ఠకుమారునిగా పేర్కొనబడినది. గోగు సైన్యము గ్రీకులకు తెలిసినంత వరకు సిమ్మేరియన్లుగా యెహెజ్కేలు 38:6లో పేర్కొనబడినది. పూర్వకాలమున వారు నల్ల సముద్రము ఉత్తరమువైపున నివసించునట్లు తెలియుచున్నది.

రష్యా దక్షిణ ప్రాంతములో మొట్టమొదట తెలిసిన చారిత్రాత్మక పేరు ఈ సిమ్మేరియనులు... అష్షూరులో వీరు గిమిర్రీయ అనియు, ఆదికాండము కాలములో గొమేరు అనియు పిలూవబడిరి.

వీరు పూర్వకాలము నుండియు సిమ్మేరియనులని పిలువబడినప్పటికిని, నేడు వీరి ఆధునిక నామధేయము క్రైమియా.

వీరు పూర్వకాలము నుండియు సిమ్మేరియనులని పిలువబడినప్పటికిని, నేడు వీరి ఆధునిక నామధేయము క్రైమియా.

యెహెజ్కేలులో వ్రాయబడిన తొగర్మా గోత్రము నేడు అర్మేనియా అని పిలువబడే ప్రాంతములోయుండెడిది. యిది కాకాసస్ ప్రాంతమునకు దక్షిణ దిశగానున్నది. ఆదికాలపు స్థిరనివాసులనుగూర్చి ఈ విధముగా చదివెదము.

వారు సంఖ్యలో చిన్నవారైయుద్ధ సైన్యముగాను, వ్యాపారులుగానువున్నారు. ఆదికాండము 10వ అధ్యాయములో వీరు యాపేతు కుటుంబీకులని, గోమెరు కుమారుడు తొగర్మా అనియు పదే పదే పేర్కొనిరి. తొగర్మావంశమునుగూర్చి వ్రాయబడినదిదియే.

ఆధునిక గోగు

వీటన్నిటిని సంక్షిప్తముగా చూచినప్పుడు యెహెజ్కేలు కాలములోని ఈ భూభాగములన్నియు కడవరి కాలములతో ఇశ్రాయేలు యుద్ధముసిద్ధపడును.

| | |
|---|---|
| మాగోగు | నల్ల సముద్రము ఉత్తర ప్రాంతము |
| మేషెకు, తుబాలు | నల్ల సముద్రపు దక్షిణ, తూర్పు ప్రాంతములు |
| గోమెరు | రష్యా దక్షిణ ప్రాంతము |
| తోగర్మా | అర్మేనియా ప్రాంతము (ఇవన్ని పూర్వము ఇశ్రాయేలుతో యుద్ధముచేసినవే) |

ఈ ప్రక్క పేజీలోని దేశపట్టనము స్టాండర్డ్ బైబిలు నుండి గ్రహించబడినది. యెహెజ్కేలులో పేర్కొనబడిన స్థలములన్నియు సోవియట్ యూనియన్ ప్రాంతములోనేవున్నట్టు స్పష్టముగా తెలియుచున్నది. నిజము చెప్పవలెననిన, వివిధ గోత్రములవారు బైబిలు కాలమునుండి తమ నామధేయాలతోనే వలస పోయినట్టు చూచెదము. అనాటి పేరులకు ఆధునిక పేరులను చాలమంది అధికారికముగా వెల్లడించుచున్నారు. మెషెకు నేటి మాస్కో ముఖ్యపట్టణముగావున్న మాస్కావే. నాటి తూబాలు, నేటి తోబుల్నది, యిది తూర్పునవున్నది. తోబలస్క్ నగరానికి దీని మూలముగానే ఆ పేరు వచ్చినది. దీనినిబట్టి ప్రస్తుత మెషెకు, తూబాలు ప్రాంతములు సోవియట్ యూనియన్కు తూర్పు, పశ్చిమ ప్రాంతములుగా వున్నవి. ఈ ఊహలు ప్రవక్తల మాటలనుబట్టి నిర్దారించబడినవి. ఉత్తర ప్రాంతమునుండి యుద్ధముచేయువాడు వచ్చునని వ్రాయబడినది. ఇదే విధముగా గోమేరు వంశీయులు పశ్చిమ దిశగా ఐరోపాకు వలస వెళ్ళియున్నారు. ప్రవచనుయొక్క అంత్యకాల నెరవేర్పునకిది అంతరార్థమైయున్నది.

తిరిగిచేరిన ఇశ్రాయేలీయులకు సమకాలీనముగా ఒకే ఒక జనాంగమున్నదని ప్రవచనములు చూడకనే చెప్పగలము. గోగు అనగా అధికము, పెద్దది అని భావము. యిది సొవియట్ శక్తి అనుటలో సందేహము లేదు. గనుక అనతి కాలములోనే రష్యాతో ఇశ్రాయేలునకు మధ్య ఆసియాకు యుద్ధము తథ్యమని తలంచగలము. ఈ యుద్ధమును యెహెజ్కేలు ఈ విధముగా వర్ణించినాడు.

సంవత్సరముల అంతములో నీవు ఖడ్గమునుండి తప్పించుకొని, ఆయా జనములలో చెదరిపోయి, యెడతెగక పాడుగాయున్న ఇశ్రాయేలీయుల పర్వతముల మీద నివసించుటకై మరల సమకూర్చబడిన జనులయొద్దకును, ఆయా జనులలోనుండి రప్పించబడి నిర్భయముగా నివసించు జనులందరియొద్దకును నీవు వచ్చెదవు... గాలి వాన వచ్చినట్లును, మేఘము కమ్మినట్లును, నీవును నీ సైన్యమును, నీతో కూడిన బహుజనమును దేశము మీద వ్యాపింతురు... నేను ప్రాకారములు లేని దేశము మీదికి పోయెదను... వారిని దోచుకొని కొల్లసొమ్ముగా పట్టుకొనుటకై, పూర్వము పాడై మరల నివసింపబడిన స్థలముల మీదికి తిరిగిపోయెదను. ఆయా జనములలోనుండి సమకూర్చబడి, పశువులును, సరకులును కలిగి భూమి నట్టనడుమ నివసించు జనుల మీదికి తిరిగిపోయెదను... ఉత్తర దిక్కున దూరముననున్న నీ స్థలములలోనుండి నీవును నీతో కూడ జనములనేకములును గుఱ్ఱములెక్కి బహు విస్తారమైన సైన్యముగాకూడి వచ్చి మేఘము భూమిని కమ్మినట్లు ఇశ్రాయేలీయులగు నా జనుల మీద పడెదరు. అంత్య దినములందరు అది సంభవించును. (యెహె. 38:8,9,11,12,15,16).

సోవియట్ దండ యాత్రకు అంతము

ఇశ్రాయేలుపై రష్యా దండయాత్ర మానవరాజ్య పతనమునకు ప్రారంభము. దేవుని ఓటమి కూడా నశించును మరియు మానవుల విషయములలో దేవుడు బాహాటముగా కలుగజేసికొనును. తన జనులపైన తన భూమిపైన యుద్ధముచేసినవారిపై దేవుడు కఠినముగా ప్రవర్తించునని యెహెజ్కేలు వర్ణించినాడు.

ఆ దినమున గోగు, ఇశ్రాయేలీయుల దేశము మీదికి రాబోవు ఆ దినమున నా కోపము బహుగా రగులుకొనును, ఇదే ప్రభువగు యెహోవా వాక్కు. కాబట్టి నేను రోషమును మహా రౌద్రమువును గలవాడనైయిలాగు ప్రమాణము చేసితిని. ఇశ్రాయేలీయుల దేశములో మహా కంపము పుట్టును. (యెహెజ్కేలు 38:18,19).

యిప్పుడు దేవుడు ఏ విధముగా యుద్ధముచేయునో వర్ణించినాడు. హత్యలు, రోగములు, ప్రళయమైన వానలు పెద్ద పెద్ద వడగండ్లు, అగ్ని గంధకములు, పడి గోగు సైన్యము నశించును (యెహె. 38:21,22).

ఈ విధముగా గోగు - మానవాతీతుడైన వాని చేతిలో ఓడిపోవుటవలన పరలోకములో దేవుడున్నాడని లోకము తెలిసికొనును.

నేను యెహోవానైయున్నానని, అన్యజనులనేకులు తెలిసికొనునట్లును, నేను ఘనత వహించి, నన్ను పరిశుద్ధ పరచుకొని వారియెదుట నన్ను తెలియపరచుకొందును. (యెహె. 38:23).

ఈ సమయములో యేసు తిరిగివచ్చుట

యేసు రాకడయొక్క సరియైన సందర్భములు, సమయములు మనకు తెలియనప్పటికిని, ఈ యుద్దముచెయువాని నాసనము ఈ భూమికి యేసు రాకడ ఒక దానొకొకటి సంబంధించియున్నది. అంత్యకాలములో ఉత్తర దిశనుండి ఇశ్రాయేలు దండయాత్రనుగూర్చి ప్రవక్తయైన దానియేలు కూడా పేర్కొనినాడు. (దాని. 11:40-45). యుద్ధముచెయువాడు ఏ విధముగా నశించునో వర్ణించిన పిదప, అతనికి సహాయమెవరును లేరని చెప్పుచూ, ఇశ్రాయేలీయుల మెస్సయవచ్చునని, మిఖాయేలు (దేవునివలె వున్నవాడు) వలె వచ్చునని వర్ణించినాడు, మరియు మృతుల పునరుత్థానమునుగూర్చి కూడా చెప్పినాడు.

ఆ కాలమందు నీ జనుల పక్షమున నిలుచునట్టి మహా అధిపతియగు మిఖాయేలు వచ్చును. అప్పుడు నీ జనులు రాజ్యముగా కూడిన కాలము మొదలుకొని ఈ కాలమువరకు ఎన్నటికిని కలుగనంత ఆపదకలుగును. అయితే నీ జనులలో గ్రంథమునందు దాఖలైనవారెవరో వారు తప్పించుకొందురు. మరియు సమాధులలో నిద్రించు అనేకులు మేలుకొనెదరు. కొందరు నిత్య జీవమనుగ్రహించుటకును కొందరు నిందపాలగుటకును నిత్యముగా హేయులగుటకును మేలుకొందురు. (దాని. 12:1,2).

ఈ భూమిని పునరుద్ధరించి, దేవుని రాజ్యమును స్థాపించుటకైన ఆయన పనినిగూర్చిన వివరములు రాబోవు అధ్యాయములో విపులముగా తెలిసికొనెదము. ఇప్పుడు ఆయన రాకడ ఊచనలను మాత్రమే చూచెదము. ఇశ్రాయేలీయులపై సోవియట్ దండయాత్ర, యేసు రెండవరాకడ ఒకదానికొకటి సంబంధించినవైనందున రష్యా యొక్క ప్రస్తుత స్థితిని మనము చూచినప్పుడు యేసు రాకడ సమీపించినదని విశ్వసించెదము.

ఐరోపాయొక్క భారీ ఆకారము

రష్యాను వర్ణించుచు, విన్‌స్టన్ చర్చిల్ అనువాడు ఈ మాటను ఆంగ్లములో ప్రయోగించినాడు. ఐరోపాలోని ఒక భాగమైన రష్యా గత నలభై, ఏభై సంవత్సరాలలో చెప్పగలిగినంత గొప్ప అధికారమును కలిగియున్నది. వారు సాధించిన ఘనతలు, వారి సైనిక శక్తి, వారి అత్యధిక ఆర్థిక వనరులు వేరుగా చెప్పనవసరము లేదు. వారి రాజకీయ స్థిరత్వమును గమనించినవారు ఈ లోకములో బలమైన శక్తిగా రష్యాను వర్ణించినారు. ఈ విషయములన్ని సర్వ సాధారణము. మనము ప్రస్తుత పరిస్థితియొక్క అంతరార్థమును గ్రహించుట ముఖ్యము. యూదులు ఇశ్రాయేలుకు తిరిగివచ్చుట, రష్యాయొక్క అధికారము ప్రదర్శించు అవసరత, మధ్య ఆసియాలోని హరించుకు పోయినస్థితి, ఇవన్నియు యేసు రెమడవరాకడకు కనిపెట్టుటకైన సూచనలుగాయున్నవి.

సారాంశము

క్రీస్తు ఈ భూమికి వచ్చుటలో ఆయన రాజ్యమును స్థాపించు ఉద్దేశ్యమని ముఖ్యముగా తెలియుచున్నది. ఆయన రాకడ సమీపముగానున్నదని తెలియజేయు సూచనలనుగూర్చి ఈ అధ్యాయములో చదివితమి.

1వ సూచక క్రియ – సంఘము

మొదట మనము సంఘ స్థితినిగూర్చి చూచితిమి. అంత్య దినములలో విద్యావంతులైన విశ్వాసులలో కూడా నైతిక విలువలు పతనమగునని, తమ సరమైన అలవాట్లు అంతంత మాత్రముగానే యుండునని, పైకి దైవత్వమును కలిగినట్టు నటించుచు, ప్రకృతిని శాసించే శక్తి లేకయుండి, పాపజీవితమును అనుభవించుచుందురని పౌలు ప్రవచించినాడు. స్వకీయానందము, స్వయం తృప్తియే వారికి నిజమైన దేవుడు.

యేసు కూడా తన రాకడ కాలమందలి లోకస్థితినిగూర్చి మాట్లాడినాడు. నోవహు జలప్రళయకాలము వంటి స్థితిలో ఈ లోకమున్నప్పుడు తాను వచ్చెదనని యేసు ముందుగా చెప్పినాడు. ఆ దినములనుగూర్చిన బైబిలు వర్ణనలను చూచితిమి. లోకములో దౌర్జన్యము మితిమీరినందున జల ప్రళయము వచ్చినది. దురాలోచనలు, చెడునడతలు జనులలో వున్నవి. నోవహు కాలమువలెనే, మనుష్య కుమారుని కాలములో వుండునని యేసు వాఖ్యానించినాడు.

అప్పుడు మన కాలమందలి లోకమును మనము పునరుద్ధరించుకొందుము. క్రీస్తును, పౌలును రెండవరాకడనుగూర్చి ఊహించుకొనిన విషయములు ఆధునిక సంఘములో చాల దగ్గర సంబంధమును, పోలికలను కలిగియున్నవి. క్రీస్తు రాకడ నిమిత్తమైన కోతకాలమిదేనని మనకు తెలియబడుతున్నది.

2వ సూచక క్రియ: ఇశ్రాయేలు

రెండవ సూచక క్రియ బైబిలు ప్రవచన క్రియకు పూర్తి భిన్నమైనట్టిది. యూదుల జాతీయ అదృష్టములను, వారి ముఖ్యపట్టణమైన యెరూషలేము అదృష్టమును చూచెదము. రోమనులు యెరూషలేమును ముట్టడించిన పిదప అది చాలకాలమువరకు అన్యులచేతనే పరిపాలింపబడునని, అన్యుల కాలము గతించువరకు అదే పరిస్థితి కొనసాగునని యేసు ముందుగానే చెప్పినాడు. ఈ మధ్యలో యూదులు భూలోకమందంతట చెదరిపోదురని, వారు జాతీయముగా మరణ తుల్యులైవుండెదరని, యెహెజ్కేలు దర్శించిన ఎండిపోయిన ఎముకలవలె వారు పరిపోదురని యేసు చెప్పినారు. వారిలో యిక జీవముండదు. వారు గుర్తింపు లేకయుందురు. తమ ఉనికిని కోల్పోవుదురు. అయినను కాలము సమీపించినప్పుడు యూదులందరు తమ పితరుల దేశమునకు చేరెదరని, అద్భుతరీతిలో వారి జాతీయ అన్యుల ఆధీనమునుండి యెరూషలేము విడిపించబడి, అటు పిమ్మట వారి మెస్సీయ పరిపాలన సాగించునని, ఆయనద్వారానే వారు దేవునితో సమాధానపడెదరని యేసు బోధించినారు.

ముందుగా ఏది చెప్పబడినది, అసలు జరిగినదేమిటి? అను విషయము దేవుడు తన వాక్యములో చెప్పిన విధంగా యూదుల చరిత్రలో జరిగినది. నేడు ప్రపంచ విషయాలతో దేవుని ఆధీన హస్తమున్నదనుటకు ఇశ్రాయేలు పరిస్థితి మనకు సజీవ సాక్ష్యమైయున్నది. యేసు త్వరగా రానైయున్నాడనుటకిది ఒక గురుతు.

3వ సూచక క్రియ – రష్యా

మూడవ సూచక క్రియ నిమిత్తము పాత నిబంధనను చూచెదము. ఇశ్రాయేలీయులు తమ పితరుల దేశానికి తిరిగివచ్చి, యెరూషలేము ఉత్తర దిశగా గొప్ప శక్తితో యుద్ధముచేయుదురని ప్రవక్తలు ప్రవచించిరి. అచ్చట పేర్కొనబడిన పేరులను బట్టి ఆ గొప్ప శక్తి ప్రస్తుతము రష్యా ఆధీనమందున్న దేశాలనుండి వచ్చిన దేవునిగుర్తించెదము. ఆ గొప్ప శక్తితో ఇశ్రాయేలు యుద్ధము చేయునప్పుడు దేవుడు ఇశ్రాయేలు పక్షముగా వుండి, వారికి జయమును చేకూర్చును. దీని ఫలితముగా యూదుల రాజ్యము యూదుల కనుగ్రహిమచబడును. గనుక ఈ కాలములోనే యూదులు తిరిగి వచ్చెదరు.

బైబిలులో వర్ణించబడిన పరిస్థితి యిప్పుడు మధ్య ఆసియాలోవున్నది. ఇశ్రాయేలీయులు తిరిగి వచ్చినయున్నారు. రష్యా ఆర్థికముగా వృద్ధిజెంది, ఈ యుగము వారిలోనే దనికులుగా పేరుగాంచి ఇశ్రాయేలుపై దండెత్తు స్తోమతకలిగియున్నది. రష్యనుల సకల అభివృద్ధి, ఇశ్రాయేలుకు యూదులు తిరిగి వచ్చుట అనునవి యేసు రాకడ సమీపించియున్నదని తెలియజేయుచున్నవి.

తన అనుచరులకు క్రీస్తు సలహా

20వ శతాబ్దపు చివరి భాగములో మనమున్నాము. ప్రపంచము వణకగలుగునట్టి క్రీస్తు రెండవరాకడకు మనము సమీపించుచున్నామనుట కెట్టి సందేహమును లేదు. ఆయన రాకడనుగూర్చి చెప్పబడిన సూచక క్రియలన్నియు ప్రస్తుత స్థితిపై కేంద్రీకరింపబడుచువున్నవి. ఈ లోకముయొక్క నైతిక స్థితి, యూదులు తిరిగి చేరుట, రష్యా ప్రస్తుత స్థితి, యివన్ని చూచినప్పుడు యేసు ఆకస్మికముగా వచ్చినయెడల ఆయనను చుచుజనాంగము మనమెనని తెలియుచున్నది. ప్రభువు నెదుర్కొనుటకు సిద్ధపడి, ఆయనరాకడను కనిపెట్టియుండుమని క్రైస్తవులకు, యేసు అనుచరులకు సలహా యిచ్చుట క్రొత్తనిబంధన గ్రంథములో గొప్ప అంశములలో ఒకటి. దీని ఫలితముగా ఈ అనుచరులు క్రీస్తు రాకడకు సిద్ధముగావుండి, సంతోషములో ఆయనను ఆహ్వానించెదరు.

ఆయననుగూర్చి నీవు కనిపెట్టుచున్నావా? నీవు ఆయన కొరకు సిద్ధముగానున్నవా? ఒలీవల కొండపై ఆయన చేసిన ప్రసంగములోని ముగింపు భాగము ప్రతి క్రైస్తవునికి గొప్ప సలహా, మరియు హెచ్చరికయైయున్నది.

జాగ్రత్తపడుడి, మెలకువగా నుండి ప్రార్థనచేయుడి. ఆ కాలమెప్పుడు వచ్చునో మీకు తెలియదు. ఒక మనుష్యుడు తన దాసులకు అధికారమిచ్చి, ప్రతివానికి వాని వాని పని నియమించి, మెలకువగా నుండుమని ద్వారపాలకునికి ఆజ్ఞాపించి, యిల్లు విడిచి దేశాంతరము పోయినట్టే, ఆ కాలము వుండును. ఇంటి యజమానుడు ప్రొద్దు గ్రుంకివచ్చునో, అర్థరాత్రి వచుఛ్చిునో కోడి కూయునప్పుడు వచ్చునో, తెల్లవారునప్పుడు వచ్చునో, ఎప్పుడు వచ్చునో మీకు తెలియదు. ఆయన ఆకస్మాత్తుగా వచ్చి మీరు నిద్రపోవుచుండుట చూచునేమోగనుక మీరు మెలకువగానుండుడి, నేను మీతో చెప్పునది అందరితోను చెప్పుచున్నాను. మెలకువగా నుండుడనెను (మార్కు 13:33-37).

12వ అధ్యాయము

దేవుని రాజ్యపుయేర్పాటు

దేవుని రాజ్యమును స్థాపించుటకు యేసు ఆకస్మాత్తుగా రానైయున్నాడు. ఈ విషయములో ఏ మాత్రమును సందేహము లేదు. తన స్వకీయ అనుభమునుబట్టి దేవుడు ఈ విషయమునుగూర్చి వాగ్దానము చేసినాడు. చీకటి తొలగినపిదప వెలుగు ఎంత ఖచ్చితముగా వచ్చునో, దేవుని రాజ్యము కూడా అంత ఖచ్చితముగానే వచ్చునని దేవుడు చెప్పినాడు.

ఎప్పడు ఏ విధముగా క్రీస్తు దర్శనమిచ్చునో మనకు చెప్పబడలేదు గాని, ఆయన రాకడ సంభవించిన వెంటనే ఈ సృష్టి అంతయూ పూర్తిగా మారిపోవును.

దేవుని రాజ్యస్థాపన ఒక్క క్షణములోనే సంభవించునది కాదు. మానవుల అరాచకము మూలముగా కొన్ని శతాబ్దములనుండి సంభవించుచున్న చెప్పలేనన్ని కష్టములు కేవలము ఒక్క రాత్రిలో తుడుచుపెట్టుకొని పోవు, లేక ఈ భూమి క్షణకాలములో క్రొత్త భూమిగాను, నిర్మల ఆకాశముగాను, అసమానమైన దినముగాను అప్పటికప్పుడు మారదు. అయితే ఈ మార్పునకు కొంత సమయమున్నదనియు, ఆ సమయములో చెడ్డవన్నియు నశించి, ఒక నూతనమైన, పరిపూర్ణ విధానము ఈ భూమిపైనెలకొల్పబడునని బైబిలు చెప్పుచున్నది. అయినను యిందుకు సంబంధించిన కొంత వివరణమనకు లేఖనములలో కనుపించును, అయినను కొన్ని సంఘటనలనుగూర్చి సమయములు కొన్ని సంశయాత్మకముగానేవున్నది. వేరువిధంగా చెప్పవలెననిన, క్రీస్తు రాకడ సమయములో ఏమి జరుగనైయున్నదో మనకు చెప్పబడినది గాని, అవి ఎప్పడు, ఏ క్రమములో జరుగునో వివరించబడలేదు. ఈ విషయమును దృష్టిలోపెట్టుకొని, ఈ మార్పు జరుగు సమయమందలి రెండు సంఘటనలనుగూర్చి మనము చూచెదము. యించు మొదటిది పునరుత్థానము మరియు పరిశుద్ధులకు బహుమానము, రెండవదిదుర్మార్గమునుగూర్చి ఈ లోకమునకు దేవుడనుగ్రహించు శిక్ష.

పునరుత్థానము మరియు బహుమానము

పునరుత్థానము మరియు నిత్యజీవమునకు అర్హులైనవారు ఆశ్చర్యకరముగా గుమ్మమునొద్ద వేచియుండుట అనునవి 10వ అధ్యాయములో బైబిలు మనకు బోధించుచున్నది. యేసు తన రెండవ రాకడలో జనులను పునరుత్థానులుగా లేపి, తన రెండవరాకడలో జనులను పునరుత్తానులుగా లేపి, తన పరిశుద్ధులకు తీర్పు తీర్చుననునది మొట్ట మొదటి కార్యమైయుండవచ్చును.

దేవునియొక్క జీవిత విధానము తెలిసిన వారందరు క్రీస్తు యొక్క న్యాయపీఠమునకు బద్ధులైయున్నారు. వారిలో కొందరు కొన్ని వేల సంవత్సరముల క్రితమే మరణించియుండవచ్చును, మరికొందరు పరిశుద్ధులు యేసు రెండవరాకడలో జీవించియుండవచ్చును. ఈ రెండు భాగములలోను మరణించినవారు ముందుగా లేపబడెదరు, అటు పిమ్మట జీవించియున్నవారు క్రీస్తుతో ఏకమగుటకు కూడుకొందురు, ఈ సంఘటనలను కొన్ని వాక్యములు వివరించుచున్నవి.

మేము ప్రభువు మాటనుబట్టి మీతో చెప్పునదేమనగా, ప్రభువు రాకడవరకు సజీవులమైనిలిచియుండు మనము నిద్రించినవారికంటె ముందుగా ఆయన సన్నిధిచేరము. ఆర్భాటముతోను, ప్రధాన దూత శబ్దముతోను, దేవుని బూరతోను, పరలోకమునుండి ప్రభువు దిగివచ్చును. క్రీస్తునందుండి మృతులైన వారు మొదటలేతురు. ఆ మీదట సజీవులమైనిలిచియుండు మనము వారితో కూడ ఏకముగా ప్రభువును ఎదుర్కొనుటకు ఆకాశమండలమునకు, మేఘములమీద కొనిపోబడుదుము. కాగా మనము సదాకాలము ప్రభువుతో కూడనుందుము. (1థెస్స. 4:15-17).

మరియు ఆయన గొప్ప బూరతో తన దూతలను పంపును, వారు ఆకాశముయొక్క ఈ చివరనుండి, ఆ చివరవరకు నలుదిక్కులనుండి ఆయన ఏర్పరచుకొనినవారిని పోగుచేతురు. (మత్తయి. 24:31).

ఆ కాలమున యిద్దరు పొలములోవుందురు. ఒకడు తీసికొనిపోబడును, ఒకడు విడిచిపెట్టబడును.

యిద్దరు స్త్రీలు తిరుగలి విసరుచుందురు. ఒకతే తీసికొనిపోబడును, ఒకతే విడిచిపెట్టబడును. (మత్తయి 24:40-41).

ఈ విధముగా దేవుని మార్గమును ఎరిగిన వారందరూ తాను జీవించియుండగానే క్రీస్తు యొక్క తీర్పును పొందుటకు క్రీస్తు సమక్షమునకు కూడి వచ్చెదరు. అవిశ్వాసము, అవిధేయులు మరణ శిక్షణనుభవించెదరని 10వ అధ్యాయములో చూచితిమి. అట్టి వారికి యిది తీర్పు పునరుత్థానము (దానియేలు 12:2, యోహాను 5:29; మత్తయి 25:46) కాని విశ్వాసులైన వారు తన న్యాయాధికారిద్వారా నిత్యత్వమును బహుమానమును పొందెదరు. యిదే విషయమును పౌలు మన దీనశరీరమును తన మహిమగల శరీరమునకు సమరూపముగలదానిగా మార్చును (ఫిలి. 3:21) అని చెప్పుచున్నాడు. ఈ విధముగా పరిశుద్ధులు మహిమశరీరమును దాల్చిన పిదప, క్రీస్తు తన దేవుని రాజ్యమునకు ఏర్పాటు చేయుటలో కోట్లాది మంది అమర్త్యులు ఆయనకు సహాయకులుగా వుండేడివారు

క్రీస్తు మరియు సంపూర్ణులైన ఆయన పరిశుద్ధులు మానవ రాజ్యస్థాపనకై ఉపక్రమించెదరు. నెబుకద్నెజరునకు దర్శనములో కనుపించిన ప్రతిమ ఒక చిన్నరాయి తాకిడికి తునాతునకులైనేలబడిన దేవునియొక్క భవిష్యద్ దర్శనము ఈ విధముగా నెరవేరును. దేవుడు అబ్రాహామునకు, దావీదునకు చేసిన వాగ్దానము సంపూర్ణము కాబడు సమయమిది. అబ్రాహామునకు వాగ్దానముచేయబడినట్టు క్రీస్తు తన శత్రువుల గుమ్మమును ఆధీనముచేసుకొని, యెరూషలెములో దావీదు సింహాసనను పునఃప్రతిష్ఠించును.

## అంతిమ పోరాటము

యిప్పుడు కోట్లాదిమంది యేసును వెంబడించు ప్రజలు ఆయన రెక్కల క్రిందకు వచ్చి చేరెదరని, ఆయన పరిపాలనకు విధేయులయ్యెదరని తలంచవచ్చునుగాని యిట్టి ఆదరణకరమైన యోచన - బైబిలునకు విరుద్ధము. ఈ లోకమునకు నూతన పరిపాలకుడు క్రీస్తే గాని ఆయనకు అధిక భూభాగము వ్యతిరేకము. ఈ కాలములో కనీసము కొన్ని జనాంగము ఆయనను వ్యతిరేకించునని దావీదు ప్రవచించినాడు.

అన్యజనులు ఏల అల్లరిరేపుచున్నారు? జనములు ఏల వ్యర్థమైన దానిని తలవచుచున్నవి? మనము వారికట్లు తెంపుదమురండి, వారి పాశములను మనయొద్దనుండి పారవేయుదమురండి అని చెప్పుకొనుచు, భూరాజులు యెహోవాకును ఆయన అభిషిక్తునికిని విరోధముగా నిలువబడుచున్నారు. ఏలికలు ఏకీభవించి ఆలోచన చేయుచున్నారు.

కాని యిట్టి వ్యతిరిక్తత నిష్ప్రయోజనము మరియు దేవుని ఉగ్రతనలేపును.

ఆకాశమందు ఆసీనుడగువారు నవ్వుచున్నాడు. ప్రభువు వారిని చూచి అపహసించుచున్నారు. ఆయన ఉగ్రుడై వారితోపలుకును. ఆయన ప్రచండకోపముచేత వారిని తల్లడింపజేయును. నేను నా పరిశుద్ధ పర్వతమైన సీయోను మీద నా రాజువు అసీనునిగా చేసియున్నాను. (కీర్తన. 2:1-6).

క్రీస్తుయొక్క రాజరికము వ్యతిరేకించబడుననుట యధార్థము. దీనినిగూర్చి బైబిలు యింకనూ ఏమి చెప్పుచున్నది?

ఉత్తరదేశపు రాజు ఇశ్రాయేలూను నాసనముచేసినప్పుడు బహుష యేసు ఈ భూమిపైతనకు తాను ప్రత్యక్షమగును, మరియు ఈ దేశమును దాని నాక్రమించుకొనిన వారినుండి విడుదల చేయుట ఆయన మొదట కార్యమైయున్నది. యితర భూభాగములనుండి వచ్చు యుద్ధములనుకూడా ఆయన ఎదుర్కొనవలసియున్నది. యిందు దేవుని భూభాగములో ఎదుర్కొనవలసిన యుద్ధములు కొన్ని మానవ పరిపాలనలో నిలిచియున్న పాపము శక్తి మరియు జయింపశక్యముకాని క్రీస్తు శక్తికిని మధ్య జరుగు ఈ గొప్ప పోరాటమునుగూర్చి బైబిలులో అనేకచోట్ల వ్రాయబడినది. ప్రస్తుతము యుద్ధముకొరకైన సిద్ధపాటునుగూర్చి గత అధ్యాయములో చూచియున్నాము. మరియు యిది త్వరలో రానైయున్న క్రీస్తురాకడ కొరకైన సూచనయైయున్నది. యిప్పుడు దీని పర్యవసానమునుగూర్చి చూచెదము. యిది అనేక యుద్ధములలో కూడిన పెద్ద యుద్ధము మరియు గతములో నేను చెప్పినట్టుగా సంఘటనలయొక్క అసలు పరిస్థితిని నిర్ణయించుటకై ప్రవచనములనుఉపయోగించుట చాలకష్టము. అయితే పరిశుద్ధ స్థలమగు యెరూషలేము మొదటిగా శత్రుబారినుండి విడిపింపబడి, ఈ లోకమున యితర ప్రదేశములలో సంభవించు తన ఆధికారమునుగూర్చిన సవాలునుగూర్చి చూచును. వివిధ దశలలో జరుగు యుద్ధములను వివరించకయే ఈ క్రింది పాఠ్యభాగములో అసలు జరుగనైయున్న సమస్త సంఘటనలను మకు వివరించెదను.

మెస్సీయ చేత విడుదల పొందిన అనంతరము యూదులు మరియు యెరూషలేము అంతిమ యుద్ధము నెదుర్కొనును. ప్రవక్తల ప్రవచన విధానమిది.

ఆ దినములలో అనగా యూదావారిని యెరూషలేము కాపురస్థులను నేను చెరలో నుండి రప్పించు కామున అన్యజనులందరిని సమకూర్చి యెహోషాపాతు లోయలోనికి తోడుకొనిపోయి, వారు ఆయా దేశములలోనికి నాస్వాస్థ్యమగు ఇశ్రాయేలీయులను చెదరగొట్టి నా దేశమును తాము పంచుకొనుటనుబట్టి నా జనుల పక్షమున అక్కడ నేను ఆ అన్యజనులతో వ్యాజ్యెమాడుదును. (యోవేలు 3:1-2).

ఏలయనగా యెరూషలేము మీద యుద్ధము చేయుటకు నేను అన్యజనులందరిని సమకూర్చబోవుచున్నాను. పట్టణము పట్టబడును, ఇండ్లు కొల్లపెట్టబడును, స్త్రీలు చెరపట్టబడుదురు, పట్టణములో సగము మంది చెరపట్టబడిపోవుదురు... (జెకర్యా 14:2).

లోకమందంతట యుద్ధమునకైన పెఛీదజ్జ సిద్ధపాటు తరువాత యిది సంభవించును.

అన్యజనులకు ఈ సమాచారము ప్రకటన చేయుడి. యుద్ధము ప్రతిష్ఠించుడి. బలాఢ్యులను రేపుడి, యోధులందరు సిద్ధపడి రావలెను. మీ కఱుూలు చెడగొట్టి ఖడ్గములు చేయుడి, మీ పోటకత్తులు చెడగొట్టి ఈటెలు చేయు, బలహీనుడు - నేను బలాఢ్యుడను అనుకొనవలెను. చుట్టుపట్లనున్న అన్యజనులారా, త్వరపడి రండి; సమకూడి రండి, యెహోవా, నీ పరాక్రమ శాలురను ఇక్కడికి తోడుకొని రమ్ము. (యోవేలు 3:9-11).

ఇంచుమించు హెబ్రీ పదములన్నిటికి ఒక నిర్ధిష్టమైన అర్థమున్నది. యెహోషాపాతు లోయలో ప్రపంచ సైన్యములన్నియు పోగుచేయబడును. ఈ లోయ పేతురులోకూడా చాల భావమున్నది. ఇందలి మొదటి అక్షరాలు యెహో అను మాట యెహోవా లేక యావే అని అర్థము - మరియు షాపాతు అనగా తీర్పు అని అర్థము. ఈ లోయ పేరులో యెహోవా తీర్పు అను భావమున్నది. యిది ఇశ్రాయేలులోని ఒక లోయ అని తెలుపుట మాత్రమే గాక యిది ఒక్క క్షణములో జరుగు సంఘటన అనికూడా తెలుపుచున్నది. క్రొత్త నిబంధన కూడా యీ సంఘటనను వివరించుచున్నది. క్రొత్త నిబంధనలోని ఈ పేరు అందరెరిగినదే. ఈ కాలములో జరుగుచున్న వ్యతిరేకమునుబట్టి యోహాను ఈ విధముగా ప్రవచించినాడు:

అవి సూచనలు చేయునట్టి దయ్యముల ఆత్మలే, అవి సర్వాధికారియైన దేవుని మహాదినమున జరుగు యుద్ధమునకు లోకమంతట ఉన్న రాజులను పోగుచేయవలెనని వారి యొద్దకు బయలువెళ్ళి హెబ్రీ భాషలో హార్ మెగిద్దోనను చోటుకు వారిని పోగుచేసెను. (ప్రకటన 16:14,15).

హార్ మెగిద్దోనను మాటకు భాషాంతరమున తీర్పు లోయలో సమకూడు రాశి అని అర్థము. (థామస్ యురేకా - 3వ సంపుటి 604వ పేజి. యిది పాత నిబంధనలోని యెహోషాపాతు లోయతో సమానము. ఈ రెండును దేవునికి, మానవునికిగల భేదమును చూపును.

తీర్పు తీర్చులోయలో రావలసిన యెహోవా దినము వచ్చేయున్నది. తీర్పుకై జనులు గుంపులు గుంపులుగా కుడియున్నారు... యెహోవా సీయోనులోనుండి గర్జించుచున్నాడు. యెరూషలేములో నుండి తన స్వరము వినబడజేయుచున్నాడు. భూమ్యాకాశములు వణకుచున్నవి. (యోవేలు 3:14,16).

అప్పుడు యెహోవా బయలుదేరి తాను యుద్ధకాలమున యుద్ధముచేయురీతిగా ఆ అన్యజనులతో యుద్ధముచేయును. (జెకర్యా 14:3).

ఆ యుద్ధము యొక్క ప్రతిఫలము మనమెరుగుదుము. విగ్రహములనుగూర్చి బైబిలులో వ్రాయబడిన వాక్యములు నేటికాలమునకు అన్వయించదగును, అయినను ఆధునిక యుద్ధపరికరములతో చూడగలము. దేవుడు తన భూమిని, తన జనులను కాపాడదలచినప్పుడు సమస్త మానవాళికి వ్యతిరేకముగానున్నవన్నియు దేవుని చేతనాశనముచేయబడును.

ఆ కాలమున యెరూషలేము మీదికివచ్చు అన్యజనులందరిని నేను నశింపజేయ పూనుకొనెదను. (జెకర్యా 12:9).

కాబట్టి నేను రోషమును, మహారౌద్రమును గలిగినవాడనై యీలాగు ప్రమాణముచేసితిని. ఇశ్రాయేలీయుల దేసములో మహాకంపము పుట్టును. నీ యెడమ చేతిలో నున్న నీ వింటిని క్రింద పడగొట్టెదను. నీ కుడిచేతిలోనున్న బాణములను

క్రిందపడవేసెదను. నీవును నీ సైన్యమును నీతోనున్న జనులందరును ఇశ్రాయేలు పర్వతము మీద కూలుదురు... నేను యెహోవానైయున్నానని అన్యజనులు అనేకులు తెలిసికొనునట్లు నేను ఘనతవహించి, నన్ను పరిశుద్ధ పరచుకొని వారియెదుట నన్ను తెలియపరచుకొందును. (యెహెజ్కేలు 39:19; 39: 3-4; 38: 23).

యూదాలో దేవుడు ప్రసిద్ధుడు, ఇశ్రాయేలులో ఆయన నామము గొప్పది... అక్కడ వింటి అగ్ని బాణములను, కేడెములను, కత్తులను యుద్ధాయుధములను ఆయన విరుగగొట్టెను... కఠిన హృదయులు దోచుకొనబడియున్నారు. వారు నిద్రనొందియున్నారు, పరాక్రమశాలులందరి బాహుబలము హరించెను, యాకోబు దేవా, నీ గద్దింపునకు రథసారథులకును గుఱ్ఱములకును గాఢనిద్ర కలిగెను. నీవు, నీవే భయంకరుడవు నీవు కోపపడు వేళ నీ సన్నిధిని నిలువగలవాడెవడు? నీవు తీర్చిన తీర్పు ఆకాసములోనుండి వినబడజేసితివి దేశములో శ్రమనొందిన వారినందరిని రక్షించుటకై న్యాయపుతీర్పునకు దేవుడు లేచినప్పడు భూమి భయపడి ఊరకుండెను. (కీర్తన 76:1,3,5-9).

ఈ పై మూడు వాక్యములలో చివరిది చాల ప్రాముఖ్యమైనది. బైబిలులో భవిష్యత్తును గూర్చిన సంగతులు ఊహించని స్థలములలో ఏ విధముగా దాగియున్నవో తెలిసికొనుటకు ఈ వాక్యము గొప్ప ఉదాహరణ. గతములో దావీదు రాజునుగర్చిన కీర్తన యిప్పడు ఒక అంత్యకాల ప్రవచనముగా ఆకస్మాత్తుగా మారినది, దావీదుయొక్క నిత్యసింహాసనము అకస్మాత్తుగా ఏర్పరచబడును. దీనిని మనమెట్లు చెప్పగలము. చివరివచనములోని సంగతులనుబట్టి మనము చెప్పగలము. ఈ భూమిపై శ్రమలనుభవించిన సమస్త జనులను రక్షించుటకై దేవుడు తీర్పు తీర్చటకు ఒకే ఒక సమయమున్నది, అది క్రీస్తు రెండవ రాకడ సమయము. 76వ కీర్తన మిగిలిన భాగమును పూర్తిగా చదువుము. ఈ సమయమునుగూర్చి తెలియజేయు రెండవ దావీదు కీర్తనతో దీనికి చాల సన్నిహిత సంబంధమున్నది.

## దేవుని రాజ్యముయొక్క ముఖ్యభాగము

శత్రువుల బారినుండి పవిత్ర భూభాగము సంపూర్ణ స్వాతంత్ర్యము పొందు సమయమునకు, ఈ అన్ని సంఘటనలకు యెరూషలేము ప్రముఖ రంగ స్థలముగా మారును. ప్రయాణములలో శ్రమలు, అపాయములు చవిచూచిన తరువాత యూదులు యిప్పడు ఆనందోత్సాహముతో స్వాతంత్ర్యము అనుభవించుచున్నారు, యిప్పడు వారి విడుదల కర్తను వారు ఆకస్మాత్తుగా గుర్తించగలుగుతున్నారు. వారి వాగ్దానపు మెస్సయ యేసు మాత్రముకాదని బహుకాలము నుండి యూదులు భావించుచు క్రీస్తును వ్యతిరేకించుచున్నారు కాని వారు ఆయనను తిరస్కరించుట యందలి పొరపాడు, సిలువవేయుటలోని పెద్ద పొరపాటు యధార్థమైనట్టిది.

వారి మెస్సీయ అని దేవుడు పంపిన వానిని యూదులు చంపినందున. ఈ గొప్ప తప్పిదమును యిప్పడు వారు గుర్తించినప్పడు వారి హృదయవేదన ఎంతవరకువున్నదో ఊహించుట అంతకష్టముకాదు. వారు పూర్ణ పశ్చాత్తాపముతోను, తమ్మును తాము నిందించుకొనుచు, మనో భారముతోను, బాహాటముగా విలపించుచు, యేసు నెదుట సాగిలపడెదరు.

దావీదు సంతతివారి మీదను, యెరూషలేము నివాసులమీదను, కరుణనొందించు ఆత్మను విజ్ఞాపనచేయు ఆత్మను, నేను కుమ్మరింపగా వారు తాము పొడిచిన నా మీద దృష్టియుంచి, యొకడు తన యేక కుమారుని విషయమై దుఃఖించునట్లు తన జ్యేష్ఠపుత్రుని విషయమై యొకడు ప్రలాపించునట్లు అతని విషయమై దుఃఖించుచు ప్రలాపింతురు. మెగిద్దోను లోయలో హదద్రిమ్మోను దగ్గర జరిగిన ప్రలాపమువలెనే ఆ దినమున యెరూషలేములో బహుగా ప్రలాపము జరుగును. దేశనివాసులందరు ఏ కుటుంబమునకు ఆ కుటుంబముగా ప్రలాపింతురు, దావీదు కుటుంబికులు ప్రత్యేకముగాను వారి భార్యలు ప్రత్యేకముగాను, నాతాను కుటుంబికులు ప్రత్యేకముగాను, వారి భార్యలు ప్రత్యేకముగాను... ప్రలాపింతురు (జెకర్యా 12:10-12).

ఈ విధముగా జాతీయ పశ్చాత్తాపము, మరియు యేసునుగూర్చిన అంగీకారమునుబట్టి దేవుడు ఇశ్రాయేలీయులను తిరిగి రప్పించి, వారిని దీవించును.

అషూరును, దాని సమూహమంతయు అచటనున్నవి, దాని చుట్టును వారి సమాధులున్నవి, వారందరు కత్తిపాలై చచ్చియున్నారు... అక్కడ ఎదోమును దాని రాజులును

దాని అధిపతులందరును ఉన్నారు; వారు పరాక్రమవంతులైనను కత్తిపాలైనవారియొద్ద ఉంచబడిరి; సున్నతిలేని వారియొద్దను పాతాళములోనికి దిగిపోయిన వారియొద్దను వారును పండుకొనిరి. (యెహెజ్కేలు 32:22,29).

యూదులకు రాజుగా యేసును పొందిన ఇశ్రాయేలు జనాంగము విడుదలనొంది, ఈ భూలోకములో దేవుని రాజ్యముయొక్క ముఖ్యభాగమైనది, వారి ముఖ్య పట్టణము యెరూషలేము. (మత్తయి 5:35, మీకా 4:8). ఈ కేంద్రస్థానములోవుండి క్రీస్తు ఈ లోకవాసులందరిని విధేయులుకండని ఆహ్వానించును. అయితే స్వచ్ఛందముగా క్రీస్తునంగీకరించుటయూ, లేక బలవంతముగా అంగీకరించుట యూ అనునది మన యిష్టముతో కూడినది. క్రీస్తును రాజులకు రాజుగా అంగీకరించవలసియున్నది. రెండవ దావీదు కీర్తనలోని అంశములు కొత్తనిబంధనలోని క్రీస్తు అధికారమునకు సరిపడుచున్నవి. (అపొ.కా. 13:13). యేసు ఈ లోకమునందంతటిని ఏలునని, తమ క్రొత్త రాజునకు విధేయులగుటకు తాను ప్రజలకు సలహాయిచ్చెదనని దేవుడు యేసుకు వాగ్దానముచేసినట్టు మనము చదివెదము.

నేను నా పరిశుద్ధ పర్వతమైన సీయోను మీద నా రాజును ఆసీనునిగా చేసియున్నాను. కట్టడను నేను వివరించెదను. యెహోవా నాకీలాగు సెలవిచ్చెను- నీవు నా కుమారుడవు. నేడు నిన్ను కనియున్నాను. నన్ను అడుగుము, జనములను నీకు స్వాస్థ్యముగాను, భూమిని దిగంతములవరకు సొత్తుగాను ఇచ్చెదను. ఇనుపదండముతో నీవు వారిని నలుగగొట్టెదవు కుండను పగులగొట్టినట్టు వారిని ముక్క చెక్కలుగా పగులగొట్టెదవు కాబట్టి రాజులారా, వివేకులైయుండుడి భూపతులారా, బోధనొందుడి. భయభక్తులు కలిగి యెహోవాను సేవించుడి గడగడ వణకుచు సంతోషించుడి. ఆయన కోపము త్వరగా రవులుకొనును కుమారుని ముద్దుపెట్టుకొనుడి; లేనియెడల ఆయన కోపించును అప్పుడు మీరు త్రోవ తప్పి నశించెదరు. ఆయనను ఆశ్రయించువారందరు ధన్యులు. (కీర్తన 2:6-12).

ఈ విధముగా ఓడిపోయి, క్రొత్త రాజునకు లొంగి శిరసుసజ్వంచుట చాల జనాంగముల వారికి సరిపడదు. యూదులను తన అధికారియైన క్రీస్తును సింహాసనమునుండి త్రోసివేయుటకు ఐక్య ఆలోచన చేయునట్లు స్పష్టమైన వాక్యాధారములున్నవి. ఇశ్రాయేలీయులను మోసగించినట్టు యితర జనాంగములు కూడా యేసునుగూర్చి తలంచెను, ఈయన తన ప్రత్యక్షతద్వారా యెరూషలేమునందలి పవిత్ర స్థలములన్నిటిని అపవిత్రపరచుచున్నాడని తలంచబడును. ఇదే విషయము ప్రకటన గ్రంథములో వివరించబడినది. ఇదే వుద్దేశ్యము రెండవ కీర్తనలోని వచనములు ఈ ప్రకటన గ్రంథములో వాడబడినది. అయితే యిచట ప్రయోగింపబడిన భాష మాత్రము రూపకాలంకారముగాను, ఉపమానరీతిలోను వాడబడినది. క్రీస్తునకును ఈ లోకపరిపాలకులకును అంతిమయుద్ధమున్నదని యిది స్పష్టముగా చెప్పుచున్నది. అయితే ఈ నిత్య పరిశుద్ధులాయనకు సహాయపడెదరు.

మరియు పరలోకము తెరువబడియుండుట చూచితిని. అప్పుడిదిగో, తెల్లని గుఱ్ఱమొకటి కనబడెను. దానిమీద కూర్చుండియున్నవాడు నమ్మకమైనవాడును సత్యవంతుడును అను నామముగలవాడు. ఆయన నీతినిబట్టి విమర్శచేయుచు యుద్ధము జరిగించుచున్నాడు... పరలోకమందున్న సేనలు శుభ్రమైన తెల్లని నారబట్టలు ధరించుకొని తెల్లని గుఱ్ఱములెక్కి ఆయనను వెంబడించుచుండిరి. జనములను కొట్టుటకై ఆయన నోటనుండి వాడిగల ఖడ్గము బయలువెడలుచున్నది. ఆయన యినుపదండముతో వారిని ఏలును; అనేక సర్వాధికారియగు దేవుని తీక్షణమైన ఉగ్రత అను మద్యపుతొట్టి త్రొక్కును. రాజులకు రాజును ప్రభువులకు ప్రభువును అను నామము ఆయన వస్త్రము మీదను తొడమీదను వ్రాయబడియున్నది... మరియు ఆ గుఱ్ఱముమీద కూర్చున్న వానితోను ఆయన సేవతోను యుద్ధముచేయుటకై ఆ క్రూరమృగమును భూరాజులును వారి సేవలును కూడియుండగా చూచితిని... (ప్రకటన 19:11, 14-16, 19).

యిట్టి యుద్ధముయొక్క పర్యవసానము మనమూహించగలము. పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది. (మత్తయి 28:18). యేసు శక్తిని బట్టి, ఆయన రౌద్రము, క్రోధమును బట్టి ఆయనకు వ్యతిరేకమైన శత్రువులు నశించెదరు. ఈ లోకమంతయు ఆయనను అత్యున్నతునిగా అంగీకరించువరకు శత్రునాశనము జరుగవలసినదే.

జనాంగములను లోబరుకొనుటకు, మృతులను సజీవులనుగా లేపుట, విశ్వాసులకు బహుకరించుట, దేవుని రాజ్యమును స్థాపించుట మొదలగు కార్యములు ప్రకటన గ్రంథములో వేరొక చోట వ్రాయబడినవి. యివి హెండిల్ గారిచే వ్రాయబడిన మెస్సీయ అధ్యాయములోని హల్లెలూయస్తుతి కీర్తనలలోని ముఖ్యమాటలైయున్నవి. కాని యివి ఆయన ఈ లోకమునకు తిరిగి వచ్చునప్పుడు సరియైన సందర్భములో వ్రాయబడినవి.

ఏడవ దూత బూర ఊదినప్పుడు పరలోకములో గొప్ప శబ్దములు పుట్టెను. ఆ శబ్దములు - ఈ లోకరాజ్యము మన ప్రభువు రాజ్యమును ఆయన క్రీస్తు రాజ్యమునాయెను; ఆయన యుగయుగములవరకు ఏలునని... వర్తమాన భూతకాలములలో ఉండు దేవుడవైన ప్రభువా, సర్వాధికారీ, నీవు నీ మహాబలమును స్వీకరించి యేలుచున్నావు గనుక మేము నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాము. జనములు కోపగించినందున నీకు కోపము వచ్చెను. మృతులు తీర్పు పొందుటకును, నీ దాసులగు ప్రవక్తలకును పరిశుద్ధులకును, నీ నామమునకు భయపడువారికిని తగిన ఫలమునిచ్చుటకును, గొప్పవారేమి కొద్దివారేమి భూమిని నశింపజేయువారిని నశింపజేయుటకును సమయము వచ్చియున్నదని చెప్పిరి.

తీర్పుదినము

ఈ లేఖనభాగములను పదేపదే చదువుచుండగా, దేవుని ఉగ్రత ఆయన క్రోధాగ్ని మొదలుగు సంగతులు చాలక్రొత్తవిగా కనుపించును. ఏదొక దినమున యేసు ఈ లోకమునకు మరల రానైయున్నాడని చాలామంది అంగీకరించగలరు గాని, జనులను శిక్షించుటకు ఆయన తన శక్తినుపయోగించుననిగాని, దేవుని రాజ్యస్థాపనకొరకు అవసరమైన కొన్ని మార్పులను ఆయన చేయునని గాని చెప్పుట చాల విపరీతమును, దైవ దూషణయగును అనియు భావింతురు. వారు సండేస్కూలులో వినిన శాంతపరుడును సాధుజనుడు, శాంతిపరుడగు యేసుయెక్కడ? సకల ప్రజల రక్షణ కోరినవాడు, ప్రజల పాపములు క్షమించువాడు, ప్రజలయెడల ప్రేమ, దయ గలిగిన దేవుడే ఈ విధముగా చేయునా అని ప్రశ్నించవచ్చు?

దేవునిగూర్చి, క్రీస్తునుగూర్చిన యింతటి గొప్ప ఉద్దేశ్యము బైబిలు బోధలన్నిటిని చదివినంతమాత్రమున లభించదు గాని సర్వోన్నతుడును, సర్వాధికారియునగు దేవునిగూర్చి ఏర్పరచిన కొన్ని వాక్యములను ఎంచుకొని చదువుటద్వారా యిట్టి జ్ఞానములభించును. దేవుడు కేవలము ప్రేమామయుడు, దయాపూర్ణుడు, శాంతికాముకుడు మాత్రమే గాక, దోషులను నిర్దోషులనుగా ఎంచక నీతి న్యాయములను పరిపాలించువాడు (నిర్గమ. 34:7) యిట్టి రెండు విధములైన దేవుని నైజమును క్రొత్త నిబంధనలో పౌలు కూడా వివరించినాడు. దేవునియొక్క అనుగ్రహము, ఆగ్రహమునుగూర్చి పౌలు రోమా 11:22లో వ్రాసినాడు. మరియొక సందర్భములో దేవుడు దహించు అగ్ని అని పాఠకులను హెచ్చరించినాడు (హెబ్రీ 12:29).

యేసు కూడా తన మాట వినిన వారియెడల దయ, కరుణలను చూపుటకు సిద్ధముగానున్నాడు గాని ఆయనను తృణీకరించువారి యెడల ఆయన కఠినముగా ప్రవర్తించువాడైయున్నాడు. ఉదాహరణకు ఆయన రెండవ రాకడలోని విషయములను చూచెదము.

గురుగులు ఏలాగు కూర్చబడి అగ్నిలో కాల్చివేయబడునో ఆలాగే యుగసమాప్తియందు జరుగును. మనుష్యకుమారుడు తన దూతలను పంపును; వారాయన రాజ్యములోనుండి ఆటంకములగు సకలమైనవాటిని దుర్నీతిపరులను సమకూర్చి అగ్నిగుండములో పడవేయుదురు. అక్కడ ఏడ్పును పండ్లుకొరకుటయును ఉండును. (మత్తయి 13:40-42).

గనుక దేవుడు తనయందు విశ్వసించినవారి యెడల ఎంత కృపా, కనికరములు గలిగియున్నాడో, ఆయన నీతి, పాపమును గూర్చి అసహ్యతనుబట్టి తన్ను నిరాకరించినవారి యెడల అంత కఠినముగా యుండును. మానవ కార్యములన్నిటియెడల ఆయన ఓరిమి కలిగియున్నను, నీతిమంతుడై, పాపమునుబట్టి నరుని శిక్షించుటకై ఆయన న్యాయాధికారిగా నుండాలి.

అతని నీతినిబట్టి అతడు బ్రదుకును. దుష్టులు మరణము నొందుటచేత

నాకేమాత్రమైన సంతోషము కలుగునా? వారు తమ ప్రవర్తనను దిద్దుకొని బ్రదుకుటయే నాకు సంతోషము; ఇదే ప్రభువగు యెహోవా వాక్కు (యెహె. 18:23).

యెహోవా దీర్ఘశాంతుడు, మహాబలముగలవాడు. ఆయన దోషులను నిర్దోషులనుగా ఎంచడు.

మానవుడు దేవునిగూర్చి వినుటను తిరస్కరించినప్పుడు, ఆయన ఎంత దీర్ఘశాంతుడైనప్పటికిని, కలుగజేసికొని ప్రతివాని పాపమునుబట్టి శిక్షించును. యిట్టి కార్యమును ఆయన రెండవమారులు ఒకటి జలప్రళయ సందర్భమున, రెండవది సొదొమగొమొర్రలనాశనకాలమున ఆయన జనులను శిక్షించినాడు. మూడవ సారి తన కోపమును ప్రదర్శించుటకు ఆయన మరల రానైయున్నాడు. గనుక బైబిలు సంబంధమైన సుస్పష్టబోధలకు మనము గ్రుడ్డివారుగాను, చెవిటివారుగాను వుండరాదు. చివరి కాలములో దేవుడు గోధుమలను గురుగులను వేరుచేసి, గురుగులను అగ్నిచేత కాల్చనైయున్నాడు. ఆ విధంగా ఈ లోకమును శుద్దీకరించి దేవుని రాజ్యస్థాపనకు జనులను సిద్ధపరచును. నెబుకద్నెజరు దర్శనములో చూచిన ప్రతిమ ఒక చిన్నరాయి మూలముగా కూలిపోయినది, గాని అది నెమ్మదిగాను శాంతముగాను కూలలేదు. అది ఒకేసారి ప్రతిమను కూల్చినది, తరువాత ఆ ప్రతిమ కనబడలేదు.

## దేవునియొక్క న్యాయతీర్పు

చాలమంది చిత్రకారులు చిత్రించిన జన బాహుళ్య సందర్భమొకటున్నది. ఒక భిక్షగాడు, అసహ్యపు ఆకారము గలిగినవాడు తన చేతిలో పురాతన కథ గలిగిన ఒక కాగితము పట్టుకొనినాడు. ఆ గాకితముపై లోకాంతము సమీపమైయున్నది లేక నీ నాశనము నెదుర్కొనుటకు సిద్ధముగానుండు అని వ్రాయబడినది. యిట్టి హెచ్చరికలకు చాలమంది నవ్వెదరు, పిచ్చి వ్రాతలని కొట్టివేస్తారు కాని బైబిలు పరంగా భయంకర సత్యము ఇందు దాగియున్నది. ఈ ప్రపంచము దేవునిని ధిక్కరించినందున అతిభయంకర వినాశనకర పరిస్థితులనెదుర్కొనబోవుచున్నది. యిట్టి దైవిక తీర్పులు లేఖనములలో ప్రామాణికములుగా గెర్తైనబడినప్పుడు, యిట్టి వాటిని ఈ కథలకు అన్వయించుకొనుటకు వీలగును. కాని సత్యము చెప్పవలెననిన, యిట్టి విషయములు పాత క్రొత్త నిబంధనలలో వాక్యోపదేశములకు కేంద్రముగావుండును. అపొస్తలులైన పేతురు, పౌలు, కడమ అపొస్తలుల మాటలనుండియు, యెషయా ప్రవచనము నుండియు నేను మీకు కొన్ని ఉదాహరణలను చెప్పనుద్దేశించుచున్నాను. పాపమునుగూర్చిన దేవుని తీర్పుయొక్క నిజస్వరూపము, అనునవి అసలైన క్రైస్తవుల బోధలకు ప్రాముఖ్యత వహించవలసియుండును.

## పౌలు మరియు రానైయున్న తీర్పు

అంతిమ తీర్పు అది వ్యక్తిగతమైనదిగాని, యావత్ప్రపంచమునకు గాని భవిష్యత్తులో జరుగనున్నదని పౌలు బోధలో ముఖ్యముగా బోధించబడినది. తన పత్రికలలో ఒక దానియందు కఠిన హృదయములనుగూర్చి పౌలు హెచ్చరించినాడు. నీ కాఠిన్యమును, మార్పుపొందని నీ హృదయమును అనుసరించి ఉగ్రత దినమందు, అనగా దేవుని న్యాయమైన తీర్పు బయలుపర్చబడు దినమందు నీకు నీవే ఉగ్రతను సమకూర్చుకొనుచున్నావు. ఆయన ప్రతివానికి వానివాని క్రియలచొప్పున ప్రతిఫలమిచ్చును. (రోమా 2:5,6).

ఈ తీర్పునుగూర్చి పౌలు నిజమైన మాటలలో వివరించినాడు.

అప్పుడతడు నీతిని గూర్చియు ఆశానిగ్రహములను గూర్చియు రాబోవు విమర్శను గూర్చియు, ప్రసంగించుచుండగా ఫెలిక్సు మిగులభయపడి ఇప్పటికి వెళ్ళుము, నాకు సమయమున్నప్పుడు నిన్ను పిలువనంపింతునని చెప్పెను. (అపొ.కా. 24:25).

ఇంతకు ముందు వారెందుకు దేవునితట్టు తిరుగవలసియున్నదో ఏథెన్సు వాసులకు పౌలు వివరించినాడు.

ఎందుకనగా తాను నియమించిన మనుష్యుని చేత నీతిననుసరించి భూలోకమునకు తీర్పు తీర్చబోయెడి యొకదినమున నిర్ణయించియున్నాడు. మృతులలోనుండి ఆయనను లేపినందున దీని నమ్ముటకు అందరికిని ఆధారము కలుగజేసియున్నాడు. (అపొ.కా. 17:31).

పరి, పౌలు థెస్సలొనీకయులకు వ్రాసిన పత్రికలో ప్రభువును తిరస్కరించిన

జనులను, తిరిగి వచ్చిన యేసు ఎంత కఠినముగా శిక్షించునో పౌలు వివరముగా వర్ణించినాడు. యేసు క్రీస్తునకు ఆయన తండ్రికి ప్రేమ, దయ మాత్రమేవున్నదని భావించినవారు, ఈ దైవావేశమాటలను జాగ్రత్తగా పరిశీలించెదరు. యేసును అనుసరించిన వారికి గొప్ప బహుమానము, ఆదరణవున్నదని వివరించుచు, దేవుని తిరస్కరించినవారికి గొప్ప శిక్షవున్నదని కూడా చెప్పుచున్నాడు.

ప్రభువైన యేసు తన ప్రభావమును కనుపరచు దూతలతో కూడ పరలోకమునుండి అగ్నిజ్వాలలలో ప్రత్యక్షమై, దేవుని నెరుగనివారికిని, మన ప్రభువైన యేసు సువార్తకు లోబడని వారికిని ప్రతిదండన చేయునప్పుడు మిమ్మును శ్రమపరచువారికి శ్రమయు, శ్రమపొందుచున్న మీకు మాతోకూడ విశ్రాంతియు అనుగ్రహించుట దేవునికి న్యాయమే. ఆ దినమున తన పరిశుద్ధులయందు మహిమపరచబడుటకును, విశ్వసించినవారందరియందు ప్రశంసింపబడుటకును, ప్రభువు వచ్చినప్పుడు అట్టివారు ఆయన సముఖమునుండియు ఆయన ప్రభావమందలి మహిమనుండియు పారదోలబడి, నిత్యనాశనమను దండన పొందుదురు. (2థెస్సలొ. 1:7-9).

మరియు ఇదే పత్రికలో వారియెడల క్రీస్తు చేయు పనినిగూర్చి వివరించినాడు.

అప్పుడా ధర్మవిరోధి బయలుపరచబడును. ప్రభువైన యేసు తన నోటియూపిరి చేత వానిని సంహరించి తన ఆగమన ప్రకాశముచేత నాశనముచేయును. (2థెస్సలొ. 2:8).

ఈ శిక్షలకు సంబంధించి అగ్ని కాలిపోవుట, దహించబడుట అనుమాటలను గ్రహించితిరా? యేసు క్రీస్తు తిరిగిరానైయున్న ఈ భూమిపై దేవుని తీర్పు కాఠిన్యతనుగూర్చి పౌలునకెట్టి అనుమానములు లేవు. సమస్తమును అతనికి స్పష్టమైయున్నది. దైవావేశమువలన మొదటి శతాబ్దకాలములోని గ్రంథకర్తలు దేవుని రాజ్యస్థాపనకాలమందలి కష్టములు శ్రమలనుగూర్చిన అవగాహనలో వారు పౌలుతో ఏకీభవించుచున్నారా?

అగ్ని కొరకు నిలువచేయబడిన

యేసు ఈ భూమిపెక్కి రానైయున్న అనుభవమును పేతురు చెప్పిన ఈ వాక్యము వర్ణించుచున్నది. ఇతను కూడా తన యజమానునివలెనే ఆదికాలములో జలప్రళయమువలన నాశనముచేయబడిన ఈ భూమిని తన బోధకు మూలాధారముగా చేసికొనినాడు. అంత్యకాలములో రానైయున్న యేసును తిరస్కరించు వారిని గూర్చి ఈ విధముగా చెప్పుచున్నాడు.

ఏలయనగా పూర్వమునుండి ఆకాశముండెననియు, నీళ్ళలో నుండియు, నీళ్ళవలనను సమకూర్చబడిన భూమియు దేవుని వాక్యమువలన కలిగెననియు, వారు బుద్ధిపూర్వకముగా మరతురు. ఆ నీళ్ళవలన అప్పుడున్న లోకము నీటివరదలో మునిగి నశించెను. (2పేతురు 3:5-6).

జలప్రళయమునకు ముందున్న భూమి నశించినదని చెప్పుచు, పేతురు ఈ భూమి ఆకాశము అని చెప్పుట లేదు. ఆ కాలమందలి మానవాళి చేతవృద్ధి పొందింపబడిన దుర్మార్గమును మాత్రమే ఆయన నాశనముచేసెనని అతని భావము. అయితే ఆదిలో సృజించిన భూమి జలప్రళయము తరువాత అతిత్వరలోనే యథాస్థితికి వచ్చి, సారవంతమై విలువైన పంటలనిచ్చినది. పూర్వపు శోభను అది తిరిగి సంతరించుకొన్నది. ఇదే విధముగా యేసు రెండవ రాకడలో మానవ సంఘములు ఆకారము, ప్రభుత్వములు మాత్రమే మారునని, భూమ్యాకాశములు నశించవని పేతురు చెప్పుచున్నాడు. ఇదే విషయమును మరియొక చోట కూడా చదివెదము.

భూమి యొకటే ఎల్లప్పుడు నిలుచును (ప్రసంగి 1:4).

అయితే జలప్రళయ కాలమునుండి జనులతో నిండియున్న భూమ్యాకాశములను దృష్టిలో వుంచుకొని, యేసు రాకడలో వాటినిగూర్చి పేతురు ఏమి చెప్పుచున్నాడో చూడుము.

అయితే ఇప్పుడున్న ఆకాశమును, భూమియు భక్తిహీనుల తీర్పును నాశనమును జరుగు దినమువరకు అగ్ని కొరకు నిలువచేయబడినవై, అదే వాక్యమువలన భద్రముచేయబడియున్నది.

అయితే ప్రభువు దినము దొంగవచ్చినట్టు వచ్చును. ఆ దినమున ఆకాశములు మహాధ్వనితో గతించిపోవును. పంచభూతములు మిక్కటమైన వేండ్రముతో లయమైపోవును. భూమియు దాని మీదనున్న కృత్యములును కాలిపోవును (2పేతురు

3:7,10).

ఈ విధంగా పేతురు పౌలు క్రీస్తుల సందేశాన్ని పునరుద్ఘాటించాడు. క్రీస్తు ఈ లోకమునకు వచ్చిన వెంటనే ఈ లోకము బాధకరమైన విధంగా శుద్ధీకరించబడును. దుర్మార్గులందరు నశించబడెదరు, జలప్రళయకాలమువలెనే మానవ విధానములన్నియు తొలగించబడును.

భూమి బొత్తిగా బద్దలైపోవును

మూడవ ఉదాహరణ పాత నిబంధన నుండి వ్రాయబడినది. ఈ సందేశముకూడా క్రొత్త నిబంధన సందేశము వంటిదే. పూర్తిగా మారిపోయిన భూమియొక్క నిరాకార, అస్తవ్యస్త పరిస్థితిని తెలియజేయు 4 అధ్యాయము (24-27) యెషయా గ్రంథములోయున్నది.

యెహోవా దేశమును వట్టిదిగా చేయుచున్నాడు. ఆయన దాని పాడుగా చేసి కల్లోల పరచుచున్నాడు. దాని నివాసులను చెదరగొట్టుచున్నాడు. దేశము కేవలము వట్టిదిగా చేయబడును. అది కేవలము కొల్లసొమ్మగును. యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు.

భూమి బొత్తిగా బద్దలైపోవుచున్నది. భూమి కేవలము తునకలైపోవుచున్నది. భూమి బహుగా దద్దరిల్లుచున్నది. భూమి మత్తునివలె కేవలము తూలుచున్నది. పాకవలె ఇటు అటు ఊగుచున్నది. దాని అపరాధము దాని మీద భారముగా ఉన్నది. అది పడి యింకను లేవదు. భయంకరమైన వర్తమానము విని పారిపోవువాడు గుంటలో పడును, గుంటను తప్పించుకొను వాడు ఉరిలో చిక్కును (యెషయా 24:13,19,20).

భూమిపైనున్న ప్రజలయొక్క వైతిక పతన మార్గములనుబట్టి ఈ భూమికి నాశనము ఒక శిక్షగా వచ్చును.

లోకనివాసులు ధర్మశాసనములను అతిక్రమించియున్నారు. కట్టడను మార్చి నిత్యనిబంధనను మీరియున్నారు. దాని నివాసుల చేత లోకము అపవిత్రమాయెను. శాపము దేశమును నాశనముచేయుచున్నది. దాని నివాసులు శిక్షకు పాత్రులైరి. దేశనివాసులు కాలిపోయిరి. శేషించిన మనుష్యులు కొద్దిగానే యున్నారు. క్రొత్త ద్రాక్షారసము అంగలార్చుచున్నది. (యెషయా 24:5,6).

కొన్నివేల సంవత్సరములు దేవుడు అవకాశముల నిచ్చినను మానవుడు పశ్చాత్తాపముతో దేవునివైపు తిరుగుట లేదు గనుక ఈ శిక్షలు పడుచున్నవి.

దుష్టులకు దయచూపినను వారు నీతిని నేర్చుకొనరు వారు ధర్మక్షేత్రములో నివసించినను యెహోవా మహాత్మ్యము ఆలోచింపక అన్యాయము చేయుదురు. యెహోవా, నీ హస్తమెత్తబడియున్నదిగాని జనులు దాని చూడనొల్లరు (యెషయా 26:10,11).

గనుక ఈ భూమి లోకము పునరుద్ధరింపబడి, నీతిన్యాయములతో తులతూగుటకు ఏకైక మార్గము దేవుని తీర్పుద్వారా మాత్రమే అని మరువరాదు.

రాత్రివేళ నా ప్రాణము నిన్ను ఆశించుచున్నది నాలోనున్న ఆత్మ ఆసక్తితో నిన్ను ఆశ్రయించుచున్నది. నీ తీర్పులు లోకమునకు రాగా లోకనివాసులు నీతిని నేర్చుకొందురు. (యెషయా 26:9).

అయితే రెండవరాకడ యందంతట అంధకారముకాదు. భూమియొక్క అస్తవ్యస్త పరిస్థితినుండి, బుగ్గి, బూడిదనుండి మానవ రాజ్యధూళినుండి ఒక నూతన వ్యవస్థ పుట్టును. లోకమందలి నాశనమైన నగరములలో, నూతన నగరములు లేచుటకు సహకరించును. ఇదియే దేవుని రాజ్యము. ఈ రాజ్యమును క్రీస్తూ పాలిమచును. ఇందు అందరికి శాంతి సమాధానములు లభించును. గనుక యెషయా ఈ విధంగా చెప్పుచున్నాడు:

ఆ దినమున యూదాదేశములో జనులు ఈ కీర్తన పాడుదురు. బలమైన పట్టణ మొకటి మనకున్నది. రక్షణను దానికి ప్రాకారములుగాను, బురుజులుగాను ఆయన నియమించియున్నాడు. సత్యము నాచరించు నీతిగల జనము ప్రవేశించునట్లు ద్వారములను తీయుడి. ఎవనిమనస్సు నీమీద ఆనుకొనునో వానిని నీవు పూర్ణశాంతిగలవానిగా కాపాడుదువు. ఏలయనగా అతడు నీయందు విశ్వాసముంచియున్నాడు. యెహోవా యెహోవాయే నిత్యాశ్రయదుర్గము యుగయుగములు యెహోవాను నమ్ముకొనుడి. (యెషయా 26:1-4).

స్థిరమైన సందేశము

ఈ భూమియొక్క శిక్షాకాలమును, తీర్పుకాలమును చూడకుండవుండుకై

వెనుకంజవేయుట యనునది మన సాధారణ నైజమని ఈ లేఖనములు చెప్పుచున్నవి. ఈ కష్టకాలమునుగూర్చి, క్లిష్టపరిస్థితినిగూర్చి బైబిలు బోధలయొక్క ఐక్యతను, బలమును గుర్తించుట చాలమంది. పాత నిబంధనలో మనము ఈ సంగతులను చూచెదము.

1. వివిధ లోహప్రతిమ కూలిపోవుట మానవరాజ్య పతనమును సూచించుచున్నది (దానియేలు)

2. ఇశ్రాయేలుయొక్క ఉత్తర రాజులైన శత్రువులను నాశనముచేయుట అంత్యదినములను సూచించుచున్నది (యెహెజ్కేలు)

3. యెహోవా తీర్పు లోయలో ప్రోగుపడిన సకల దేశముల సైన్యములను హతమార్చుట (యోవేలు

4. యెరూషలేమునకు వ్యతిరేకముగా లేచిన రాజ్యములను నాశనముచేయుట (జెకర్యా)

5. ప్రస్తుత మానవ విధానములను నాశనముచేయుటకు, జనాభాను తగ్గించుటకు ప్రపంచవ్యాప్తముగా సంభవించిన భయంకర విపత్తుల ఫలితములు.

6. పైన చెప్పిన ప్రతివిషయములోను దైవిక శక్తి మూలముగా విపత్తులు సంభవించి, తద్వారా దేవుని అధికారమును, ఆయన శక్తిని గుర్తించి, అప్పుడు శుద్ధీకరించబడిన ఈ భూమిపైదేవుని రాజ్యస్థాపనకు సహకరించెదరు.

క్రొత్త నిబంధన ప్రవచనములు కూడా యింతటి ఖచ్చితమైనట్టిదే.

1. తన రెండవ రాకడలో అగ్నితోకూడిన తీర్పుగలదని యేసు చెప్పినాడు.

2. పౌలు కూడా యిదే సమయమునుగూర్చి ప్రకటించినాడు. యిది దేవుడు తన పగ తీర్చుకొను సమయమని, యేసు మండుచున్న అగ్నితో వచ్చునని చెప్పినాడు.

3. అంత్యకాలపు తీర్పును జలప్రళయమునకు పోల్చి పేతురు వివరించినాడు. ఆ కాలములో నీటి వర్షముపడగా, అంత్యకాలములో అగ్నివర్షము కురియునని చెప్పినాడు.

4. దేవుని ఉగ్రతలను తెలియజేయు అనేక యుద్ధములనుగూర్చి ప్రకటన గ్రంథము అనేక మారులు వివరించినది. ఈ లోకరాజ్యములన్నియు రెండవ రాకడలో ప్రభువు రాజ్యములుగా మారునని వ్రాయబడినది.

ఈ పైన పేర్కొనబడిన ప్రవచనములన్నిటిని చూచినప్పుడు మనము ఈ భూమినిగూర్చిన ఊహను పొందగలము. యుద్ధములు, శ్రమలు, కరువులు, భూకంపములు, సాంఘీక దురాచారములు, మొదలగువాటి కారణముగాను, జనాభా నశించుచున్న పట్టణములు, చూచి, పరలోకపు దేవుడు తాను రాజులకు రాజుగా, ప్రభువులకు ప్రభువుగా పంపినవానియందు విశ్వాసముంచువరకు మనకు ఈ శ్రమలు తప్పవని, ఈ భూమినిగూర్చి అవగాన పొందగలము. మెస్సయనుగూర్చిన మరియొక దావీదు కీర్తనను క్రీస్తు స్వయముగా ఉదహరించినాడుఈ యెరూషలేములో దావీదు సింహాసనమును కోరుటకు, మరియు శిక్షింపబడిన జనులను చివరిగా అంగీకరించిన పిదప తాను పరలోకమునుండి దిగి వచ్చెదనని వివరించినాడు.

ప్రభువు నా ప్రభువుతో సెలవిచ్చిన వాక్కు నేను నీ శత్రువులను నీ పాదములకు పీఠముగా, చేయువరకు నాకుడిపార్శ్వమున కూర్చుండుము. యెహోవా నీ పరిపాలన దండమును సీయోనులో నుండి సాగజేయుచున్నాడు. నీ శత్రువుల మధ్యను నీవు పాలనచేయుము.

ప్రభువు నా ప్రభువుతో సెలవిచ్చినవాక్కు – నేను నీ శత్రువులను నీ పాదములకు పీఠముగా చేయువరకు నా కుడిపార్శ్వమున కూర్చుండుము. యెహోవా నీ పరిపాలనదండమును సీయోనులోనుండి సాగజేయుచున్నాడు నీ శత్రువులమధ్యను నీవు పరిపాలనచేయుము. యుద్ధసన్నాహదినమున నీ ప్రజలు ఇష్టపూర్వకముగా వచ్చెదరు. నీ యౌవనస్థులలో శ్రేష్ఠులు పరిశుద్ధాలంకృతులైయుంచువలె అరుణోదయగర్భములోనుండి నీ యొద్దకువచ్చెదరు (కీర్తన 110:1-3).

చివరిగా ఈ కొద్ది పేజీలు వ్రాయుట అంత తేలికకాదు. కష్టములు, బాధలు, మరణమువున్న ఈ భూమిని అర్ధముచేసికొనుట అంత తేలికకాదు. యిందుకు తగిన సాక్షాధారము కూడా లేకుండపోయివుండును. యేసురాకడనుగూర్చి యోచించుచు, దేవుని రాజ్యములో తేలియాడు శాంతి, సంతోషములనుగూర్చి ఆనందించి యుందును. కాని దేవుని తీర్పునుగూర్చిన వాక్యములను నిర్లక్షముగానుండినయెడల నేను అవిధేయుడనై

బైబిలు బోధలను ప్రదర్శించుటలో విఫలుడనైయుండెడివాడను. అన్నిటి కన్న ముఖ్యముగా చివరి కాలములో నశించువారికి హెచ్చరికగా నుండుటకై వీటన్నిటిని నేనెరుగనియెడల దేవుని అగౌరవపరచియుందును.

కాని ఈ అంధకార కాళరాత్రి గతించిన పిదప శోభస్కరమైన శుభోదయము కలుగును. ఇశ్రాయేలు యెరూషలేము కేంద్రముగా క్రీస్తురాజు పాలనలో దేవుని రాజ్యము స్థాపించబడి, ముఖ్యులైన దాని సహాయకులందరు లోకమందంతట విస్తరించెదరు, నెబుకద్నెజరు దర్శనములో ప్రతిమ ఒక చిన్న రాయిద్వారా నాశనమగుటయనగా అర్థమిదియే. అటుపిమ్మట దేవుని ప్రజలు లోకమందంతట విస్తరించెదరు. (కీర్తన 37:22).

బైబిలుననుసరించి ఈ లోకములో దేవునిరాజ్యమునుగూర్చి రెండవ అధ్యాయములో యిదివరలోనే చదివితిమి. యిప్పుడు రెండవ అధ్యాయమునకు త్రిప్పుము అని పాఠకులను కోరుచున్నాను. ఇశ్రాయేలీయుల మెస్సియ పాలనలోని ఈ లోకములో నిండియున్న సంతోషానందములను పొందుమని హెచ్చరించుచున్నాను. అయితే దానికి ముందుగా వెయ్యేండ్ల పిదప స్థిరముగా నిలచియుండి సంపూర్ణరాజ్యమునుగూర్చి లేఖనాధారములను చూచెదము.

13వ అధ్యాయము

## సంపూర్ణ రాజ్యము

ఈ అధ్యాయములో భూమి మరియు మానవునిగూర్చి దేవుని సంకల్పముయొక్క పరిపూర్ణతకు చేరుచున్నాము. పూర్వకాలము మానవ సృష్టి, ఏదేను వనముకాలమునుండి దేవుని ఉద్దేశ్యముయొక్క క్రమక్ర అభివృద్ధినిగూర్చి వెనుకటి పుటలలో చూచితిమి. పాపము ఈ లోకములోనికి ఏ విధముగా ప్రవేశించినదో, మరియు మానవ పాపమును గూర్చిన భయంకర ఫలితమును మనము చూచితిమి, కాని హవ్వ సంతానమునుండి పుట్టిన కుమారుడు రాబోవు కాలములో పాపమును, మరణమును నాశనముచేయును. మొట్టమొదటి ఆశాకిరణమువంటి వాగ్దానము ఇదే అని చూచితిమి.

అబ్రాహామునకు ఒక కుమారుడు కలుగునని, అతడు సకల జనులందరికి దీవెనలు అనుగ్రహించునని దేవుడు అబ్రాహామునకుచేసిన వాగ్దానములనుచూచితిమి. మరియు తన కుమారుడు తనవలెనే రాజైయుండుననియు అతని రాజ్యము అతి గొప్పదేవుని రాజ్యమనియు దావీదునకు చేయబడిన ఆగ్దానమును చూచితిమి. ఈ రాజుయొక్క రాకడ యనునది పాతనిబంధన ప్రవక్తలయొక్క ప్రవచన ఉద్దేశ్యమని యిప్పుడు గ్రహించెదము, మరియు క్రీస్తు జన్మించిన పిదప పూర్వకాలమునుండి కనిపెట్టుచున్న మెస్సియ్య ఇతడేనని స్తుతింపబడినాడు. రాబోవు కాలమందలి దేవుని రాజ్యము చూపించుటయే క్రీస్తు బోధయొక్క పాపక్షమాపణ, నిత్యజీవనము అనుగ్రహించి, దేవుని రాజ్యస్థాపనకు తిరిగివచ్చువరకు కనిపెట్టియుండుమని చెప్పి ఆయన పరలోకము వెళ్ళిపోయినాడు.

యేసుయొక్క రెండవరాకడనుగూర్చి దేవుడిచ్చిన సూచక క్రియలను చదివిన పిదప, ఈ భూమి ఆయన రాకడకు సిద్ధముగానున్నదని ఈ సూచక క్రియలద్వారా గ్రహించుచున్నాము. మృతులైన తన స్నేహితులను లేపుట, తను ప్రేమించినవారిని పోగుచేయుట, వారితో విశ్వాసులైన వారిని నిత్యజీవమనుగ్రహించుట ద్వారా గౌరవించుట మొదలగు విషయములను వ్రాస్తు యేసుయొక్క గొప్ప కార్యములను వివరించు లేఖనభాగములను పరిశీలించితిమి. ఈ పరిశుద్ధులద్వారా మానవ పరిపాలనద్వారా కలుషితమైన ఈ భూమిని ఆయన శద్ధీకరించునని చూచితిమి. చివరిగా క్రీస్తు భావిపరిపాలనా సౌందర్యమును ప్రవక్తలు ఏ విధముగా వర్ణించిరో చూచితిమి. దీనినిగూర్చి 2వ అధ్యాయములో మరింత వివరముగా చదివితిమి.

ఇప్పుడు అసలు విషయమునకు వచ్చితిమి. అనేక సంవత్సరములనుండి నున్న మన సిద్ధపాటు పరిపూర్ణముకాబడినది.

ఆయన రాకడ కాలములో ఈ మానవ రాజ్యము పతనముకాగా, దేవుని రాజ్య ప్రభుత్వము సంపూర్ణాధికారముతో అధిక కాలము నిలుచును. యుద్ధము, కరువు, రోగము, శ్రమలు, మరియు దౌర్జన్యములు అనునవి పాప భూయిష్టమై, దేవుని రాజ్యములో నివసించుచున్న పరిశుద్ధులకు తామెంత ఆనందముగా గడుపుచున్నను గత కాల స్మృతిగానే నిలచిపోవును. జ్ఞానయుక్తమైన యేసు క్రీస్తు నిర్దేశికములో దేవుని ప్రేమించి, విధేయతగా ఆయనకు పరిచర్యచేయుదురు. యేసునుగూర్చిన ప్రవచనములు చివరిగా ఆయన జననకాలములనకు నెరవేరినవి. సర్వోన్నతమైన స్థలములలో దేవునికి మహిమయు, ఆయనకిష్టులైన మనుష్యులకు భూమి మీద సమాధానము కలుగునుగాక అని ఆనాడు దూతలు స్తుతించినవి.

దేవుని రాజ్యస్థాపనతో ఈ భూమిపై దేవుని సంకల్పము సంపూర్ణము కాలేదు. దేవుని రాజ్యస్థాపనలో పాపము, మరణము చాలవరకు తగ్గినను అవి భూమి మీదనుండి తొలగింపబడవు. గనుక వెయ్యేండ్ల కాలములో ఈ భూమి పరిశుద్ధుడైన దేవుడు నివసించుటకును, మానవునితో సంపూర్ణ సహవాసముతోవుండుటకును సరిపడు పరిస్థితులు ఏర్పడలేదు. యింకనూ కొన్ని అభివృద్దులు జరిగిననేగాని ఈ ఉద్దేశ్యము సంపూర్ణముకాదు. ఈ భూగ్రహమునుండి పాప మరణములు పూర్తిగా తొలగించబడవలసియున్నది.

వెయ్యేండ్లకాలములో పాపముయొక్క శక్తి చాలావరకు తొలగించబడునని ప్రకటన గ్రంథములో నేర్చుకొంటిమి. 9వ అధ్యాయములో మనము చూచినప్పుడు సర్పము పాపమునకు గురుతుగా వాడబడినది. ఏలననగా ఈ లోకమునకు పాపమును తెచ్చుటలో ఏదేను వనమునందు సర్పము ఒక పనిముట్టుగా వాడబడినది. ఈ సాదృశ్యమునకు

గురుతుగా క్రీస్తు పాలనలో వెయ్యేండ్ల సర్పము సంకెళ్ళతో బంధించబడునని వ్రాయబడినది. అనగా పాపముయొక్క శక్తి కుదించబడినది గాని అది పూర్తిగా తీసివేయబడలేదు. (ప్రకటన 20:2).

కాని వెయ్యేడ్ల పాలన అనంతరము పాపము మీద నిర్బంధము పూర్తిగా తొలగింపబడును మరియు తిరుగుబాటు ఆత్మ ఈ లోకములో ఉద్భతమగును. దేవుని రాజ్యములోని లోక సంబంధమై, అనిత్యమైన నివాసులందరికి దేవునితోగల సంబంధమునుగూర్చి ఇది ఒక అంతిమ పరీక్షగావుండును. గత వేయి సంవత్సరములనుండి అనంతమైన దీవెనలతో ఆశీర్వదించిన దేవునికి ఈ మానవులు విశ్వాసులుగా వుండెదరా? లేక మానవ రాజ్యపాలనలో గతకాలమందలి భయంకర విషయములను మరచి, తాము దేవునికన్న మిన్నగా పరిపాలించెదమని భావించెదరా? అయితే పాపముయొక్క శక్తి విడుదలనొంది, భూమిపైనున్న తిరుగుబాటు దార్లతో చివరి వెంబడించునని భావించబడినది. సర్పము విడిచిపెట్టబడిన పిదప ఏమి జరిగినదో ప్రకటన గ్రంథము ఈ విధముగా వివరించుచున్నది.

భూమి నలుదిశలయందుండు జనములను, లెక్కకు సముద్రపు ఇసుకవలె ఉన్న గోగు మాకోగు అనువారిని మోసపరచి వారిని యుద్ధమనకు పోగుచేయుటకై వాడు బయలుదేరును. వారు భూమియందంతట వ్యాపించి, పరిశుద్ధుల శిబిరమును ప్రియమైన పట్టణమున ముట్టడివేయగా పరలోకములోనుండి అగ్ని దిగివచ్చి వారిని దహించెను. (ప్రకటన 20:8,9).

అయితే వారు భూమి యందంతట వ్యాపించినప్పటికిని, చివరిగా పరలోకమునుండి అగ్ని దిగివచ్చి, వారిని దహించివేయును.

ఇదే అధ్యాయములో పాపమరణములు శాశ్వతముగా తొలగించబడిన విధానము వర్ణించబడినది. వెయ్యేండ్లపాలన చివరిలో అప్పటికి జీవించియున్న వారందరు, అంతకుముందు మానవరాజ్యకాలములో నిత్యశిక్షననుభవించిన వారివలె, వీరు కూడా తీర్పులో నిలుచుండి మేకలు, గొఱ్ఱెలవలె వేరుచేయబడి, పాపులు నిత్య శిక్షకు పాత్రులు కావలసియున్నది. వేయి సంవత్సరముల పాలన కాలములో చనిపోయిన వారిలోనుండి పునరుత్థానము చెందినవారు విశ్వాసులైనచో నిత్య జీవమునకు తరలించబడెదరు. అచట వెయ్యేండ్ల కాలమునకు ముందున్న పరిశుద్ధులతో వీరు ఏకమయ్యెదరు. అవిశ్వాసులు మరణశిక్షననుభవించెదరు. ఈ సంఘటనలు జరిగిన పిదప లోకసంబంధులైన పాపులెవరు ఈ భూమిపై మిగిలియుండరు. పాపము దాని ఫలితములు ఈ భూమి మీదనుండి తొలగించబడును. అమరులును పరిశుద్ధులైన వారి సృష్టికర్తయొక్క ప్రేమ, శక్తి అను వాటిని బట్టి సంపూర్ణ దైవత్వమును కలిగియుందురు. (ప్రకటన 29:10-15).

ఈ విధముగా పాపము ఎట్టకేలకు తొలగించబడగా, మాన విమోచనయొక్క గొప్ప సంకల్పము ఎట్లకేలకు సంపూర్ణముచేయబడి, దేవునికిని, మానవునికిని మధ్యగల సంబంధమును అడ్డుకొనువాడెవడును లేకుండును. గనుక దేవుని రాజ్యము ఈ విధముగా నిత్యస్థితిని చేరుకొనును. ఈ సంపూర్ణ ఐక్యత ఏవిధముగా సంపాదించబడినదో, అపొస్తలుడైన పౌలు కొరింథీయులకు తాను వ్రాసిన పత్రికలో వివరించినాడు. బైబిలు బోధలన్నిటిని క్రోడికరించి అతడు – పాపము ఈ లోకములో ప్రవేశించి, ఆదామునందున్న వారందరికి మరణమునను గ్రహించినదని వివరించినాడు. అయితే క్రీస్తునందున్న వారికి విడుదల మార్గములను కూడా వివరించినాడు. ఈ సందర్భముగానే అతడు చెప్పుచు మొదట క్రీస్తు నిత్యజీవమును పొందినాడనియు, ఆయనకు విధేయులైన వారందరూ రెండవరాకడలో ఇదే విధముగా దీవించబడెదరని స్పష్టపరచినాడు. దేవుని రాజ్యమును యేసు పరిపాలించునని చెప్పినాడు. ఈ రాజ్యకాలములో ఆయన యితరులకున్నా అన్ని శక్తులను, చివరిగా మరణశక్తిని కూడా నాశనముచేయును అని చెప్పినాడు. యేసుకు విధేయతగా ఉండనిది కేవలము దేవుడు మాత్రమేననికూడా వివరించినాడు. చివరిగా యేసు సంపూర్ణ రాజ్యమును దేవునికి అందించును ఏలననగా ఆయన నిత్యత్వమును పొంది, చివరికి కుమారుడగు క్రీస్తుకూడా దేవుని పరిపాలన క్రిందకు రావలసివచ్చును. ఈ క్రింద పేర్కొనబడిన వచనములను చదివినప్పుడు తన రాజ్యమునకు సంబంధించి దేవునియొక్క ఉద్దేశ్యమంతయు క్రోడీకరించబడినట్టు తెలియును.

ఆదామునందు అందరు ఏలాగు మృతిపొందుచున్నారో, ఆలాగుననే క్రీస్తునందు అందరు బ్రదికింపబడుదురు. ప్రతివాడును తన తన వరుసలోనే బ్రదికింపబడును; ప్రథమ

ఫలము క్రీస్తు; తరువాత క్రీస్తు వచ్చినప్పుడు ఆయన వారు బ్రదికింపబడుదురు. అటుతరువాత ఆయన సమస్తమైన ఆధిపత్యమును, సమస్తమైన అధికారమును, బలమును కొట్టివేసి తన తండ్రియైన దేవునికి రాజ్యము అప్పగించును; అప్పుడు అంతము వచ్చును. ఎందుకనగా తన శత్రువులనందరిని తన పాదములక్రింద ఉంచువరకు ఆయన రాజ్యపరిపాలన చేయుచుండవలెను. కడపట నశింపజేయబడు శత్రువు మరణము. దేవుడు సమస్తమును క్రీస్తు పాదములక్రింద లోపరచియుంచెను. సమస్తమును లోపరచబడియున్నదని చెప్పినప్పుడు ఆయనకు సమస్తమును లోపరచినవాడు తప్ప సమస్తమును లోపరచబడియున్నదను సంగతి విశదమే. మరియు సమస్తమును ఆయనకు లోపరచబడినప్పుడు దేవుడు సర్వములో సర్వమగు నిమిత్తము కుమారుడు తనకు సమస్తమును లోపరచిన దేవునికి తానే లోబడును. (1కొరింథీ. 15:22-28).

సర్వములో సర్వమగు ఆనందమయ సమయమును అర్థముచేసికొనుట మానవ మేథస్సునకందనిది. ఆ గొప్ప గుణములు, భావములు, అవకాశములు మొదలగునవన్నియు సర్వసృష్టికర్తతో నిత్యము ఐక్యత కలిగి జీవించువారికి మాత్రమే తెలియును. ఆ కాలములో నేటి దుర్గుణములు, దుర్మార్గములు ఉండవని, ఆ గొప్ప సమయమును వర్ణించుటకు మాటలు చాలవని లేఖనము చెప్పుచున్నది.

అప్పుడు - ఇదిగో దేవుని నివాసము మనుష్యులతోకూడా ఉన్నది, ఆయన వారితో కాపురముండును, వారాయన ప్రజలైయుందురు, దేవుడు తానే వారి దేవుడైయుండి వారికి తోడైయుండును. ఆయన వారికన్నుల ప్రతి బాష్పబిందువును తుడిచివేయును, మరణము ఇక ఉండదు, దుఃఖమైనను ఏడ్పైనను వేదనయైనను ఇక ఉండదు, మొదటి సంగతులు గతించిపోయెనని సింహాసనములోనుండి వచ్చిన గొప్ప స్వరము చెప్పుట వింటిని. (ప్రకటన 21:3-4).

కాని ప్రకటన గ్రంథములోని చివరి వచనాలు అనగా వెయ్యేండ్లపాలన తరువాత సంభవించు పరిపూర్ణ స్థితినిగూర్చిన వచనాలు నన్ను ఎంతగానో ఆకట్టుకొన్నవి. ఆ వచనములు నాకు చాల ముఖ్యమైనట్టివి. కాని బైబిలునందలి చివరి అధ్యాయము ఆదికాండమునందలి మొదటి కొన్ని అధ్యాయములతో చక్కని సంబంధములను కలిగియున్నవి. కొరింథీయుల పత్రికకు ప్రకటన గ్రంథమునకు మధ్యకొన్ని వందల సంవత్సరముల వ్యత్యాసమున్నది. ఈ రెండు లేఖనములయందలి సంఘటనలు కొన్నివేల సంవత్సరముల తేడాలో చెప్పబడినవి. ఈ సంఘటనలు ఏదెనువనములో జరిగిన సంఘటన అనగా బైబిలు గ్రంథకర్తయగు ఆత్మకు, దాని రచయితలందరు కేవలము నోరువంటివారు మాత్రమే - అనగా ఆత్మవారికి బోధించిన దానిని మాత్రమే వారు వ్రాయగలిగిరని భావము.

పూర్వము ఏదెనువనములో ఆదాము, హవ్వలు సృష్టికర్తతో సహవాస అనుభవమును కలిగియున్నారు. ఆ వనములో ప్రవహించునది జీవజలనది. ఈ వనములో జీవవృక్షమొకటున్నది. నూతనముగా సృజించబడినవీరి విధి ఏమనగా వీరిప్పుడు తమ దేవునికి సేవచేయుచు, దేవుడు సృజించిన సృష్టిపై ఆధిపత్యమును కలిగియుండుటయే, మానవుల పాపక్రియనుబట్టి, ఆజ్ఞాతిక్రమమునుబట్టి ఇదంతయు తారుమారైనది. ఏదెను వనమునుండి ఈ యిద్దరు నెట్టివేయబడినారు, జీవవృక్షము యిక ఫలములనీయలేదు. తొలగించబడినది. వారి నిమిత్తమై శపింపబడిన భూమికి ఈ యిద్దరు నెట్టివేయబడ్డారు. ఈ విధంగా కష్టములు, విచారము, శ్రమలు, మరణములతో కూడిన సుదీర్ఘమైన మానవ చరిత్రప్రారంభమైనది.

ఇందుకు భిన్నముగా బైబిలు చివరి అధ్యాయములో మనకు ఒక దృశ్యము కనబడును. ఏదెనును పోలిన వనమొకటి పేర్కొనబడినది. గతములో పోగొట్టుకొనిన ఆనందము, సంతోషము మానవాళి విశ్వాసము మూలముగా ఈ వచనములో పొందగలము. జీవనది జలముతో ఈ వనము తడుపబడుతున్నది. ఇందు జీవవృక్షమున్నది. దాని పండ్లు, ఆకులు జనములను స్వస్థపరచుచున్నవి. భూమియొక్క శాపము తొలగించబడును, ఆ వనములో దేవుడు నివసించుటకు వీరు పిలువబడెదరు. ఈసారి నిత్యము ఈ భూమిపైవారు అధికారము కలిగియుందురు.

దర్శనసారాంశము ఈ క్రింద వ్రాయబడినది. ఆదికాండమునకు ప్రకటన గ్రంథమునకు సంబంధమును తెలియజేయుమాటలు ఇందున్నవి. ఈ రెండు గ్రంథములు దేవుడు మానవునికి అనుగ్రహించిన ఆది, అంత్యాగ్రంథములైయున్నవి. ఏదెనులో మానవుడు పోగొట్టుకున్న ప్రతివిషయము ప్రకటనలో వ్రాయబడిన దేవుని రాజ్యములో

అధికస్థాయిలో మానవునికి సంపూర్ణముగా అందించబడినది.

మరియు స్ఫటికమువలె మెరయునట్టి జీవజలములనది దేవునియొక్కయు గొఱ్ఱెపిల్లయొక్కయు సింహాసనమునొద్దనుండి ఆ పట్టణపు రాజవీధిమధ్యను ప్రవహించుట ఆ దూత నాకు చూపెను. ఆ నదియొక్క ఈవలను ఆవలను జనములను స్వస్థపరచుటకై వినియోగించును. ఇకమీదట శాపగ్రస్తమైనదేదియు దానిలో ఉండదు, దేవునియొక్కయు గొఱ్ఱెపిల్లయొక్కయు సింహాసనము దానిలో ఉండును. ఆయన దాసులు ఆయనను సేవించుచు ఆయన ముఖదర్శనముచేయుచుందురు; ఆయన నామము వారి నొసళ్లయందుండును. రాత్రి యికనెన్నడు ఉండదు; దీపకాంతియైనను సూర్యకాంతియైనను వారికక్కరలేదు; దేవుడైన ప్రభువే వారి మీద ప్రకాశించును. వారు యుగయుగములు రాజ్యము చేయుదురు. (ప్రకటన 22:1-5).

ఈ సాదృశ్యముద్వారా మానవునికి దేవునియొక్క ప్రకటన వివరణ సంపూర్తియగుచున్నది. బైబిలును పూర్తిగా యిటు, అటు చదివిన పిదప భావికాలమునుగూర్చి కొంత తెలిసికొనగలిగితిమి. సర్వసృష్టికర్తకు, మానవునికి మధ్యగల అనిర్వచనీయమైన ఆనందము ఐక్యత కలిగించినది. ఈ ఆనందము, ఐక్యత దేవునితో మాత్రమేగాక, ఆయన కుమారునితోను, ఆయునయందు సమాధానపడినవారితోను లభించినవి. యిప్పుడు విశ్వాసులనిమిత్తము యేసుచేసిన ప్రార్థన దాని మహిమ, పరిపూర్ణతలను పొందినది.

తండ్రీ, నా యందు నీవును, నీ యందు నేనును ఉన్నలాగున వారును మనయందు ఏకమైయుండవలెనని వారికొరకు మాత్రము నేను ప్రార్థించుటలేదు; వారి శివాజుకజ్యమువలన నాయందు విశ్వాసముంచువారందరును ఏకమైయుండవలెనని వారికొరకును ప్రార్థించుచున్నాను. మనము ఏకమైయున్నలాగున, వారును ఏకమైయుండవలెనని నీవు నాకు అనుగ్రహించిన మహిమను నేను వారికి ఇచ్చితిని. వారియందు నేనును నాయందు నీవును ఉండుటవలన వారు సంపూర్ణులుగా చేయబడి యేకముగా ఉన్నందున నీవు నన్ను పంపితివనియు, నీవు నన్ను ప్రేమించినట్టే వారినికూడ ప్రేమించితివనియు, లోకము తెలిసికొనునట్లు నాకు అనుగ్రహించిన మహిమను వారికి ఇచ్చితిని. (యోహాను 17:21-23).

యిట్టి పరిపూర్ణత కొరకు ప్రియమైన మన రక్షకుడు తన నిజమైన శిష్యులనోట ఈ మాటలనుంచినాడు.

పరలోకమందున్న మా తండ్రీ! నీ నామము పరిశుద్ధ పరచబడునుగాక! నీ రాజ్యమువచ్చుగాక! నీ చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు భూమి యందును నెరవేరునుగాక!

ఇంతవరకు మనము చదివిన బైబిలు లేఖనములు దేవుని రాజ్యమునుగూర్చిన నిజమైన బోధలనుగూర్చి మన నేత్రములు తెరచునుగాక. బైబిలులో ఏ విధముగా వ్రాయబడినదని పెద్దలు కొందరు బైబిలును పరిశీలనగా చదివెదరు. దేవుని వాక్యమును ఆ విధముగా చదువుటకు ఈ పాఠములు మీలో కోరికను పుట్టించగలవు. దేవుని రాజ్యము సాధ్యపరచిన తన కుమారునిద్వారా దేవుడు చూపిన ప్రేమను చవిచూచుటకు ఈ పుస్తకము మిమ్మును మేల్కొలిపియుండునట్లు మీకొరకు ప్రార్థించుచున్నాను.

దేవుని రాజ్యముకొరకు నావలె ఎదురుచూచుచున్న ఈ పుస్తక చదువరులు క్రీస్తు - ప్రభువైతన రాజ్యమును యీ భూమిమీద స్థాపించునప్పుడు ఆ రాజ్యములో కలిసికొని సంతోషించుదాము.

ఈ విధమైన స్పందన మీలో కలిగినప్పుడు - ప్రభువు ప్రార్థనలోని చివరి మాటలను అర్థముచేసికొని, నిత్యజీవమునుగూర్చిన నిరీక్షణానందములో మీరు చెప్పగలరు.

రాజ్యము, బలము, మహిమయు నీవైయున్నవి - ఆమెన్.

అనుబంధము

## మొదటి శతాబ్దమందలి క్రైస్త విశ్వాస సంగ్రహము

వెనుకటి అధ్యాయములలో అసలు క్రైస్తవుల విశ్వాసములనుగూర్చిన అనేక ఉదాహరణలున్నప్పటికిని, మొదటి శతాబ్దపు క్రైస్తవ్యమునుగూర్చిన సంగ్రహణ చరిత్రను తెలియజేయుట కొంత ఉపయుక్తముగానుండును. వీటికి మూలాధారము యూదుల లేఖనములలోని బోధలు అనగా పాతనిబంధన లేఖనములు మూలాధారు. ఇవిగాక క్రొత్తనిబంధనలోని దైవావేశమువలన వ్రాయబడిన లేఖనములు కూడా దీనికి మూలాధారము. ఈ క్రింది మాటలకు సంబంధించిన లేఖన భాగములు క్రీస్తుయొక్కయు, ఆయన శిష్యులయొక్కయు, నేటి 20వ శతాబ్దకాలపు క్రైస్తవులయొక్కయు బోధలలోని బేధములను, పోలికలను పాఠకులు తెలిసికొనుటకు వీలగును.

1. దేవుడు: సమస్తమును సృజించినవాడు, సృష్టికర్తయైన దేవుడు ఒక్కడే. ఈయన అనాదికాలమునుండి అనంతకాలమువరకు జీవించియుండువాడు. ఈయనకు సాటియైన మరియొకడు లేడు. మానవులయెడల ఈ భూమియెడల ఆయనకు ఒక ఉద్దేశ్యమున్నది, అది ఈ భూమి తన సమస్త అపవిత్రతనుండి శుద్ధీకరింపబడినప్పుడు వారితో దేవుడునివసించగలిగినప్పుడు ఆ వుద్దేశ్యము సంపూర్ణమగును.

లేఖనభాగములు: 1తిమోతి 2; ద్వితియో. 6:4; మార్కు 12:23; 1కొరింథీ. 8:6; ఎఫెసీ. 4:6; యోహాను 17:3; యెషయా 45:5; కీర్తన 90:2; 1తిమోతి 6:15,16; సంఖ్యా. 14:21; ఎఫెసీ 1:9,10; ప్రకటన 21:3,4.

2. దేవుని ఆత్మ: దేవుని ఆత్మ దేవుని శక్తిని వర్ణించును. దీనిద్వారా ఆయన తన చిత్తమును జరిగించును మరియు ఈ ఆత్మద్వారానే ఈ సృష్టియందంతట ప్రత్యక్షమగును.

లేఖన భాగములు: ఆది.కా. 1:2; యోబు 26:12,13; కీర్తన 104:30; 139:7-12.

3. పరిశుద్ధాత్మ: ఇది దేవుని శక్తి అనబడును. అద్భుతమునుచేయుట, దైవావేశ ప్రభావము కల్పించుట, ఆదికాలపు క్రైస్తవ పెద్దలకు క్రైస్తవ సత్యములనుగూర్చి సాక్ష్యము చెప్పుటకు ప్రత్యేక నైజవములననుగ్రహించుట, నూతన సంఘమును ఉపదేశించి, నడిపించుట మొదలగు ప్రత్యేక ఉద్దేశ్యములలో ఉపయోగించుటకైన దేవుని శక్తియిది.

లేఖనభాగములు: అపొ.కా. 10:38; యెషయా 61:1-3; 2సమూ. 23:2; 2పేతురు 1:21; అపొ.కా. 1:8; లూకా 1:35; 1కొరింథీ. 12 మరియు 14.

4. యేసు క్రీస్తు: ఈయన దేవునియొక్క జనితైక కుమారుడు, మరియు ఆయన గుణగణములు పరిపూర్ణము కలిగియున్నవాడు. తండ్రి, కుమారుల మధ్య ఒక అద్వితీయ సంబంధము కలిగియున్నప్పటికిని తాను దేవునితో సమానుడనని యేసు ఎన్నడూ ప్రకటించలేదు. మరియు ఆయన శిష్యులు కూడా ఈ విధంగా ఎన్నడూ బోధించలేదు.

లేఖనభాగములు: యోహాను 3:16; మత్తయి 3:17; యోహాను 14:8-11; మత్తయి 1:23; యోహాను 14:24, 28; యోహాను 10:23; 5:30; 1తిమోతి 2:5; 1కొరింథీ. 11:3; 1కొరింథీ 15:27-26.

యేసు పరిశుద్ధాత్మ మూలముగా మరియు గర్భములో ప్రవేశించినందున ఆయన దేవుని కుమారుడు, మరియు కన్య మరియకు జన్మించినందున ఆయన మనుష్య కుమారుడైనాడు. ఆదాము సంతానమునకుండవలసిన మానవ నైజములన్నిటిని ఆయన కలిగియున్నాడు. పాపము నిమిత్తమైన శోధనను కూడా కలిగియున్నాడు గాని ఆయన ఎన్నడూ పాపముచేయలేదు.

లేఖనభాగములు: హెబ్రీ 2:14, 17, 4:15; 1పేతురు 2:22; 1యోహాను 3:5; యోహాను 8:46.

వివరణ: త్రిత్వసిద్ధాంతము అసలైన క్రైస్తవ విశ్వాసులెరుగరు.

త్రిత్వసిద్ధాంతమను ఈ సిద్ధాంతము యితర సిద్ధాంతములవలె అసలు సందేశముయొక్క అంతర్భాగమునుండి ఏర్పడినది కాదు అని చారిత్రాత్మక మూలసూత్రములను తెలిసిన ప్రతి వ్యక్తి అంగీకరించవలసినదే. ఈ విషయము పరి, పౌలునకు కూడా తెలియదు. (గాడ్ ఇన్ క్రిస్టియన్ థాట్ అండ్ ఎక్స్పీరియన్స్ అను గ్రంథములోని 180వ పేజి. దీని రచయిత సెయింట్ పాల్స్ చర్చి డీన్ గారైన డా॥ డబ్ల్యూ ఆర్. మాత్యూస్).

ఇదే విధంగా క్వేకర్ అనబడు విలియమ్ పెన్. అనునతడు త్రిత్వసిద్ధాంతమునుగుర్చి వ్రాసినాడు.

ఇది దానికదే హామీ నిచ్చినప్పటికిని ఈ త్రిత్వసిద్ధాంతము లేఖనానుసారమైనది కాదు. పూర్వకాలపు సువార్త ప్రకటింపబడిన పిదప ఈ సిద్ధాంతము మూడు వమదల సంవత్సరములకు ఆవిర్భవించినది. ఇది అమాయకత్వములో జన్మించి, దుర్మార్గము, సిలువ బలియాగముద్వారా జయింపబడినది. ఇదేవిధముగా విరోధి లేక వ్యతిరేకి అనబడు సాతాను అనునది పాపము, జనము సంస్థలు, దూతలు చివరికి దేవుడు అని వారి వలన ప్రయోగింపబడును.

లేఖన భాగము: వ్యక్తులు: 3:11, 2తిమోతి 3:3; తీతు 2:3 (డయాబోలాస్ అనుమాట అబద్ధికుడు, కొండెగాడు అని తర్జుమా చేయబడినది) మత్తయి 16:23; సంఖ్యా 22:22 (హెబ్రీ భాషలో సాతాను) దినవృ. 21:1తో 2సము. 24:1.

సంస్థలు: 1పేతురు 5:8; ప్రకటన 2:10,13 ( ఆదికాలపు క్రైస్తవులను హింసల పాలుచేసినది మానవాతీత శక్తికాదు, కేవలము రోమా శక్తి).

మరణమును తెచ్చు పాపపు కోరికలు: యోహాను 6:70; యోహాను 13:2; హెబ్రీ. 2:14; వీటికి సమానమైనది రోమా 6:23; యాకోబు 1:14,15; యోహాను 3:5తో సమానము.

9. పాపక్షమాపణ: ఇది యేసు చేసిన సిలువ త్యాగముద్వారా లభించును.

లేఖన భాగములు: యెషయా 53:4-6, 10; మత్తయి 26:28; అపొ.కా. 5:30,31; రోమా 3:25; ఎఫెసీ. 1:7; కొలొ. 1:14; యోహాను 1:7; ప్రకటన 1:5.

10. యేసునందు విశ్వాసము: పాపక్షమాపణ నిమిత్తము పొందవలసిన మొట్టమొదటి విషయము అటుతరువాతనే నిత్యజీవము లభించును.

లేఖనభాగము: యోహాను 3:15,16; అపొ.కా. 4:12; 10:43; 16:31; 26:18; రోమా 3:25; యోహాను 3:23.

11. విధేయత: దేవుడు సర్వోన్నతుడనియొప్పుకొని, ఆయన చిత్తమును జరిగించుటకై శ్రమించినప్పుడు దేవుడు నిత్యజీవమనుగ్రహించుటకు వీలగును. దేవునికి విధేయతయనగా ఆయన ప్రతినిధియగు యేసుయెడల కూడా విధేయతయని భావము.

లేఖనభాగము: ప్రసంగి 12:13, మత్తయి 19:17; యోహాను 14:15,21; రోమా 2:7.

12. బాప్తిస్మము: విశ్వాసికి అవసరమైనట్టి, విశ్వాసమునకు కావలసిన మొదటికార్యము మరియు యేసు విమోచన కార్యమునకు సంబంధించినది.

లేఖనభాగములు: మార్కు 16:15-16; యోహాను 3:5; అపొ.కా. 2:38; 8:12,36,38; 18:8; గలతీ 3:27-29.

అనగా నీటిలో పూర్తిగా మునిగిపోవుట, అనగా క్రీస్తునందు మృతులై సమాధి చేయబడుటయని భావము. దీనిద్వారా గతకాలమందలి పాపములన్నియు నశించును.

లేఖనభాగములు: యోహాను 3:23; అపొ.కా. 8:38; రోమా 3-6; అపొ.కా. 22:16.

13. క్రైస్తవ జీవితము: నరుడు క్రీస్తుకు విధేయుడగునట్లు చేయువిధానమిది. మరియు క్రీస్తు ఆజ్ఞలను గౌరవించుటద్వారా క్రీస్తునంగీకరించుటకైన మూలాధారము ఈ క్రైస్తవ జీవితము. మనము అనుసరించుటకు తగిన మాదిరి యేసు క్రీస్తు జీవితము.

లేఖనభాగములు: మత్తయి 7:21-27; 19:17; 24:45-51; 25:34-46; యోహాను 14:15, 23-24; యోహాను 15:10, 114; ఎఫె. 5:3-6; కొలొ 3:1-5; 1పేతురు 1:14-16; 1పేతురు 2:21; ప్రకటన 22:12

14. యేసు క్రీస్తు మధ్యవర్తిత్వము: క్రీస్తునందున్న వారు దేవునితో పరిచయము కలిగియుందురు. ఈ పరిచయము ప్రార్థనద్వారా కలుగును. క్రీస్తుద్వారా, పశ్చాత్తాపమునుబట్టి పాపక్షమాపణ లభించును. క్రీస్తు తన స్వంత శోధనలను జ్ఞప్తియందుంచుకొనినందున ఆయన గొప్ప బోధకుడును, మన తరపున్యాయవాదియైనాడు.

లేఖన భాగములు: 1తిమోతి 2:5; ఎఫె. 4:32; 1యోహాను 1:9; 2:1; హెబ్రీ 2:17; 4:14-16; 7:24-25.

15. పునరుత్థానము: భవిష్యత్తునుగూరి తెలియని స్థితిలో యుండుటయే మరణము అని

అంటాము. పునరుత్థానమనునది శరీరము తిరిగి ప్రాణముతో జీవించుట అనుదానిపై ఆధారపడియున్నది.

లేఖన భాగములు: మత్తయి 25:14-46; లూకా 3:17; రోమా 14:10; 2కొరింథీ. 5:10; 1తిమోతి 4:1.

17. నిత్యత్వము: విశ్వాసులకీయడిన తీర్పునుబట్టి దేవునిచేత అనుగ్రహింపబడు బహుమానమిది, మరియు నశించి శరీరము కలిగిన పాపి తన పాపములు క్షమించబడిన పిదప యిప్పుడు క్రీస్తుకు కలిగిన మహిమ శరీరమును పొందుటయే నిత్యత్వము.

లేఖనభాగములు: మత్తయి 25:46; దాని. 12:2; యోహాను 6:40; రోమా 2:7; 1కొరింథీ 15:53,54; యోహాను 17:2; 1యోహాను 2:17; రోమా 6:23; 1కొరింథీ 3:12-14; ఫిలి. 3:21.

18. మరణము: పాపములు క్షమించబడని పాపులందరికి అంతిమ గమ్యము సమాధి. సువార్తల నెరుగని వారికి, వాటిని విశ్వాసింపనివారికి, మరియు క్రీస్తును ఎరిగియు ఆయనయెడల అవిశ్వాసులుగావున్నవారికి ఈ శిక్ష తప్పనిసరి.

లేఖన భాగములు: యెషయా 26:13,14; సామెత. 21:16; 2కొరింథీ. 4:3; కీర్తన 49:20; ఎఫీ. 4:17,18; గలతీ 6:8; మత్త. 25:46; కీర్తన 145:35; 2పేతురు 2:12; 2థెస్స 1:9,10; కీర్తన 37:10; 34-38.

19. క్రీస్తు రెండవ రాకడ: క్రీస్తు ఈ భూమిపైకి రెండవసారి రానైయున్నాడనునది క్రైస్తవ ప్రాముఖ్య నిరీక్షణ. ఈ సమయములోనే పునరుత్థానము మరియు తీర్పు సంభవించును.

లేఖనభాగములు: అపొ.కా. 1:10,11; 2తిమోతి. 4:1; మత్త. 16:27; అపొ.కా. 3:20,21; 1థెస్స. 4:16; హెబ్రీ. 9:28.

20. దేవుని రాజ్యము: యేసు రెండవ రాకడలో ఈ భూమికి వచ్చి ఈ లోకమును దాని దేర్జన్యములనుబట్టి శిక్షించి, మానవ రాజ్యములున్న స్థలములో దేవుని రాజ్యమును స్థాపించును. అప్పుడు ఈ లోకమును పాలించు అధికారమును పొందును; పాపపు పరిపాలనా ఫలితముగా జనించిన చెడుగులన్నియు తొలగించబడి, గొప్ప దీవెనకరమైన కాలముగా ప్రవేశపెట్టబడును.

లేఖనభాగములు: అపొ.కా. 7:31; దాని. 2:44; యెషయా 2:2-4; కీర్తన 72; కీర్తన 2; యెషయా 11:9; ప్రకటన 11:15; యెషయా 9:6-7; 1కొరింథీ. 15:24-26; లూకా 1:32,33.

21. అబ్రాహామునకియ్యబడిన వాగ్దానము: దేవుడు ఆదికాలములో అబ్రాహామునకు వాగ్దానముచేసినప్పుడే క్రీస్తు సంపూర్ణకాలములో ఆశీర్వదించబడిన సమయమునుగూర్చి చెప్పబడినది.

ఎ) నీ సంతానమునుండి వచ్చినవాడు తనను వ్యతిరేకించిన వారినందరిని పరిపాలించును.

బి). కానానుదేశమునకు వ్యక్తిగత నిత్యవారసత్వము.

సి) ఆ వారసత్వమును ఆయనతో పంచుకొనుటకు అనంతమైన అసంఖ్యాకులైన సంతానము అతనికి లభించుట.

ఈ వాగ్దానము దేవుని రాజ్యములో ఎప్పుడు సంపూర్ణమగునో చూచెదము.

ఎ) ఈ లోకమును పాలించుటకు యేసు ఈ లోకమునకు తిరిగి వచ్చునప్పుడు.

బి) అబ్రాహాము పునరుత్థానుడై నిత్యజీవము అతనికి అనుగ్రహించబడినప్పుడు.

సి) అబ్రాహాము విశ్వాసమును స్వయముగా చూచినవారందరు, ఆయనతో పాటు ఈ లోక స్వాస్థ్యమును పొందినప్పుడు.

లేఖన భాగములు: గలతీ 3:8, 16; ఆది.కా. 12:1-3; 13:14-17; 22:15-18; హెబ్రీ. 11:8,9; లూకా 1:68-73; 13:28-29; రోమా 4:16; గలతీ 3:29; మీకా 7:20; హెబ్రీ. 6:13-19.

22. దావీదునకీయబడిన వాగ్దానము: యెరూషలేములోని దావీదు సింహాసనము

భావికాలములో తిరిగి అనుగ్రహించబడునని, ఆ సింహాసనము దావీదు వంశములోని ఒకరు ఆక్రమించుకొని, లోకమంతటిని తననీతినిబట్టి పరిపాలించునని దేవుడు దావీదునకు వాగ్దానమీయబడినది. ఆ దావీదు కుమారుడు యేసు క్రీస్తు. ఆయన వాగ్దానమును ఈ యేసు క్రీస్తు నెరవేర్చనైయున్నాడు. తన రాజ్యస్థాపనకు యేసు ఈ లోకమునకు వచ్చినప్పుడు ఆయన ఈ వాగ్దానమును సంపూర్ణముచేయును.

లేఖనభాగములు: 2సమూ.7:12-16; కీర్తన 132:11; యెహెజ్కేలు 21:25-27; యెషయా 9:7; యిర్మీయా 33:15; 19:21; లూకా 1:31-33; మార్కు 15:2; అపొ.కా. 2:29-30; 13:22-23.

23. నీతిమంతులకైన బహుమానము: మానవులలో చనిపోయిన వారికి వారి మరణానంతరము నీతిమంతులకు పరలోకమనియు, దుర్మార్గులకు శ్రమలు, శిక్ష అనియు చాలమంది విశ్వసిస్తారు గాని దీనికి తగిన ఆధారాలు లేవు. ఈ ఆలోచన సరైన క్రైస్తవ్యములో లేదు. బైబిలులో నరకమనగా అది కేవలము సమాధి మాత్రమే. ఈ విషయము చాలసార్లు వివరించబడినది. యెరుషలేము నగరప్రాకారముల వెలుపల నిత్యము మండుచున్న అగ్ని గంధకములున్నట్లు బైబిలులో వ్రాయబడినది. దీనినే గెహెన్నా అని కూడా భక్తులు ఉదహరించారు. దుర్మార్గుల సంపూర్ణముగా నశించెదరనుటకు ఉదాహరణగా అగ్నిగుండము చూపబడినది. ఇది కేవలము ఒక ఉపమానముగా వాడబడినది.

లేఖన భాగములు: నరకము, సమాధి అనుమాటలు సియోల్ అను హెబ్రీ మాటకు సరిపడునట్టివి. ఈ మూడు మాటల భావము ఒక్కటే, యోబు 14:13; యెహె. 32:27; కీర్తన. 9:17, 116:3; సీయోను యొక్క భావము యెషయా 66:24; మార్కు 9:43లో వాడబడినది. సుమారు రెండవ శతాబ్దము మధ్యకాలములోనే క్రైస్తవులు పరలోకము వెళ్ళుట, నరకములో నిత్యశ్రమలు అను మాటలను వ్యతిరేకించినట్టు జస్టిస్ మార్టిర్ అనునతడు తన గ్రథములో వ్రాసినాడు.

చనిపోయినప్పుడు శరీర పునరుత్థానము లేదు, ఆత్మ పునరుత్థానమువున్నదని చెప్పిన క్రైస్తవులు మీకు తారసిల్లినప్పుడు అనగా ఆత్మ పరలోకమునకు కొనిపోబడునని చెప్పినప్పుడు - వారు క్రైస్తవులు అని ఊహించుటకు (ప్రొఫెసర్ నైగ్రెన్‌గారి అగాపే అండ్ ఎరోజ్ గ్రంథమునుండి వ్రాయబడినది).

బైబిలును ఆదివ గ్రీకు, హెబ్రీ భాషలనుండి ఆంగ్లములోనికి తర్జుమాచేసిన విలియమ్ టెండేల్‌గారు ఈ విధముగా వ్రాయుచున్నారు.

పరలోకములోగాని, నరకములోని గాని ఆత్మలనువుంచబడుట అనగా క్రీస్తు, పౌలు అనువారు పునరుత్థానమునుగూర్చి చేసిన వాదనలను నాశనముచేయుటయే యగును.

24. సువార్త: ఈ భూమి, మానవుల విమోచన నిమిత్తము దేవునియొక్క సంకల్పమును తెలియజేయు శుభవార్తను సువార్త అందుము. ఈ శుభవార్తలో ఈ భూమియందు, లేక ఈ లోకమందు దేవుని రాజ్యస్థాపన, మరియు ఒక వ్యక్తి రక్షణను పొందగల విధ్యామమును యేసు బలియాగముద్వారా మనకు మార్గము చూపబడినదనియు చెప్పు మాటలు ఈ సువార్తలోనివి. పౌలు చెప్పినట్లుగా ఒకే ఒక్క సువార్తవున్నది.

లేఖన భాగములు: గలతీ 1:6-9; 3:8; మత్త. 4:23; మార్కు 16:15; మత్త. 24:14; రోమా 1:16; 1కొరింథీ 15:1-3.

ఈ పుస్తక గ్రంథమును తర్జుమా చేయుటయేగాక, ఆ పైచెప్పబడిన 24 సత్యములు క్షుణముగా పరిశీలించి అంగీకరించి మీకందించుచున్నారు గానా, మీ అభిప్రాయములు, మీ అనుమానములు మాకు వ్రాయండి. జవాబునివ్వగలము.

పీటర్ జె. సౌత్‌గేట్ తన జీవితమును బైబిలు విద్యారంగానికి అంకితముచేసి ఎంత శ్రమతో పరిశీలనగాంచిన వ్యక్తి అయితే తన జీవితాంతము వరకు కూడ బైబిలు విధ్యార్థిగానే నేర్చుకొంటూనేవుంటానని అన్నాడు, అందుచేత ఆయన ఎన్నడు కదల్చబడని విశ్వాసముచేత బైబిలు గ్రంథమును అధికార పూర్వకమైన దేవుని వాక్కు నమ్ముచున్నాడు.

పీటర్ సౌత్ గేట్ మరికొన్ని సత్యసంబంధమైన పుసతకములు వ్రాసెను. కాని

వీటన్నిటలో క్రైస్తవ జీవితమును ప్రాముఖ్యమునైన దేవుని రాజ్యమునుగూర్చిన శుభవార్త క్రైస్తవుల ప్రార్థనయైనీ రాజ్యము వచ్చునుగాక అను సత్యమునుగూర్చి ఈ మొదటి పుస్తకము వ్రాసెను.